ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-7-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 155 పేజీలు: 16 వెల: 8.00

నా వార్తలే చదువుతా: యుఎస్ అధ్యక్షుడు ట్రంప్
ఇరాన్‌లో ఖమేనీ అంతిమయాత్ర ఆరంభం
5లో

# అమరావతిని ఎవరూ మార్చలేరు


## అరాచకాలు చేసేవారికి రాష్ట్రంలో చోటు లేదు..

## రౌడీయిజం చేసే వారిని నడిరోడ్డులో నిలబెడతా

## ప్రజా సంక్షేమం, శాంతి భద్రతలే ముఖ్యం

## కుప్పంలో బంగారు గనులు ప్రారంభిస్తాం

## బహిరంగ సభలో సిఎం చంద్రబాబు



శనివారం కుప్పం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

**కుప్పం, జులై 4 ప్రభాతవార్త :** అమరావతి రాజధానికి మద్దతు పలికి ఆపై 2019లో అధికారంలో వచ్చాక మూడురాజధాను లంటూ మూడుముక్కలాటలు ఆడారని, ప్రస్తుతం మావిగన్ అంటున్నారని ఎవరొచ్చినా రాజధాని అమరావతిని మార్చలేరని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మూడు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో 117కోట్లతో నూతన ఆర్టీసీ బస్‌స్టేషన్, డిపో నిర్మాణానికి శ ంకుస్థాపనచేశారు. అనంతరం కుప్పం బస్టాండులో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో అరాచకాలు చేసేవారికి చోటు లేదని, జనం ఒట్లేయరని వ్యాఖ్యానించారు. రౌడీలు, నేరాలు చేసేవారికి అవకాశం ఇవ్వాలా? అని ప్రశ్నించారు. జగన్ మావిగన్ అంటూ ఏంటి నీ పిచ్చిఆటలు అంటూ ప్రశ్నించారు. రాజధాని అమరావతికి పార్లమెంట్ ఉభయసభల్లో బిల్లు పాస్ అయిందని రాజ్యాంగం ఆమోదం కూడా పొందిందన్నారు. అమరావతి దేవతల, ప్రజా రాజధాని అన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం వైఎస్సార్సీ నేతలు పోలీసులపై సైతం దాడులకు దిగుతున్నారన్నారు. తనకు శాంతిభద్రతలు, రాష్ట్రం, ప్రజాసంక్షేమం ఎంతో ముఖ్యం అన్నారు. సంఘ విద్రోహక శక్తులను వదలనని వారి పాలిట సింహస్వప్నంగా మారుతానని పేర్కొన్నారు. రౌడీయిజం చేసేవారిని నడిరోడ్డుపై నిలబెడతానన్నారు.గతంలో జగన్ కోడికత్తి, గులకరాయి డ్రామాలు సానుభూతికోసం చేశారని పేర్కొన్నారు. తనకు రౌడీయిజ ం తెలియదని హత్యలు చేయలేదని సిఎం పేర్కొన్నారు. చాలామంది తనను సౌమ్యుడు అంటారన్నారు. తాను 48 యేళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, ప్రస్తుతం రౌడీలు, నేరస్తులతో రాజకీయం చేయాలి ్స వస్తోందన్నారు.

**తిరుమల పవిత్రతను కాపాడుతున్నాం**

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పవిత్రతను తాము కాపాడుతున్నామని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో కల్తీనెయ్యి, ప్రసాదాలు పంచి దేవుడ్ని సైతం అప్రతిష్ట పాలు చేశారన్నారు. తప్పులు చేసిన వారిపై చర్యలు >>2

## జూ॥ లాయర్ల స్టైపెండ్ 10 వేలకు పెంపు

### కర్నూలు హైకోర్టు బెంచి త్వరలోనే ఏర్పాటు: మంత్రి ఫరూక్

**విజయవాడ, జులై4, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. జూనియర్ న్యాయవాదులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.5,000 స్టైఫండ్‌ను రెట్టింపుచేస్తూ రూ.10,000కు పెంచుతున్నట్లు మంత్రి ఫరూక్ ప్రకటించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు త్వరలోనే జారీ చేస్తామని వెల్లడించారు. రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని, దీనికి సంబంధించి అవసరమైన అన్ని ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ స్పష్టం చేశారు. తన రెండేళ్ల పాలన పురోగతిని వివరిస్తూ ఆయన ఈ ప్రకటన చేశారు. బెంచ్ ఏర్పాటుకోసం కర్నూలులో ఇప్పటికే స్థలాన్ని కేటాయించామని, ప్రస్తుతం హైకోర్టుతో సంప్రదింపులు జరుపుతున్నామని మంత్రి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వానికికూడా దీనికి సంబంధించిన ప్రతిపా దనలు పంపామని, అన్ని అనుమతులు పొంది, త్వరలోనే బెంచ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందని ఆయన హామీ ఇచ్చారు న్యాయవ్యవస్థ బలోపేతం కోసం >>2

# 'వైట్ గట్'పై అప్రమత్తం

## ప్రభావిత రొయ్యల చెరువులనుంచి నమూనాల సేకరణ

## నాణ్యమైన సీడ్, ఫీడ్ మాత్రమే ఉపయోగించాలి

## రైతులకు నష్టం రానివ్వం: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, జులై 4 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఆక్వా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇటీవల రాష్ట్రంలోని పలు ఆక్వా ప్రాంతాల్లో రొయ్యలలో "వైట్ గట్" వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయనే సమాచారం అందిన వెంటనే ప్రభుత్వం అప్రమత్తమై, యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించిందన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా ఉండి మండలం మహదేవిపట్నంలో రైతు పి. మనోజ్ వర్మ చెరువును మత్స్యశాఖ అధికారులు పరిశీలించి, నీరు, రొయ్యలు, ఫీడ్, మల నమూనాలను సేకరించి పరీక్షల కోసం కైకలూరు ప్రయోగశాలకు పంపారని, నీటినాణ్యత పరీక్షలను భీమవరం ల్యాబ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే విధంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు.

జిల్లా జాయింట్ డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లులు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లుగా పనిచేసి ప్రతి ఆక్వా ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచాలని ఆదేశించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని నమోదిత, నమోదుకాని హేచరీలు, ప్రైవేట్ ఆక్వా ల్యాబ్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, నాణ్యతలేని విత్తనం, నాసిరకం ఫీడ్ విక్రయాలు, తప్పుడు ల్యాబ్ నివేదికలు, నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం సహించబోమని మంత్రి స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిపై చట్టపరంగా, శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు "1+1" వంటి ఆకర్షణీయ ఆఫర్ల పేరుతో నాణ్యత లేని రొయ్య పిల్లలను కొనుగోలు చేయవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. తప్పనిసరిగా ధృవీకరించిన హేచరీల నుంచే నాణ్యమైన విత్తనాన్ని కొనుగోలు చేయాలని, చెరువు సామర్థ్యానికి అనుగుణంగా మాత్రమే పిల్లలను వదలాలని సూచించారు. కొనుగోలు చేసిన విత్తనం వివరాలను నమోదు చేసి భద్రపరచుకోవాలని చెప్పారు. చెరువుల నిర్వహణలో బయోసెక్యూరిటీకి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు. ప్రతి పంట అనంతరం చెరువును పూర్తిగా ఎండబెట్టడం, సిల్ట్ తొలగించడం, సున్నం వేయడం, క్రిమి సంహారక చర్యలు చేపట్టడం ద్వారా వ్యాధికారకాలను పూర్తిగా నిర్మూలించాలని తెలిపారు. సిఐబిఎ సూచించిన ఉత్తమ నిర్వహణ పద్ధతులను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ అంశంపై స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ, ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ, నేషనల్ బ్యూరో ఆఫ్ ఫిష్ జెనిటిక్ రిసోర్సెస్ వంటి జాతీయ, రాష్ట్ర స్థాయి సంస్థలతో సమన్వయం చేసి శాస్త్రీయ పర్యవేక్షణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నవీకరించిన ఎస్ఒపిలను రూపొందించి, ఫిషరీస్ యూనివర్సిటీ విద్యార్థుల ద్వారా గ్రామ స్థాయిలో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా >>2



శనివారం జోధ్‌పూర్‌లో కొత్త విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

## 'ఉడాన్' పథకానికి రూ. 28,840 కోట్లు

### కొత్తగా 100 ఏరోడ్రోమ్‌లు, 200 హెలిప్యాడ్‌ల అభివృద్ధి

### -రాజస్థాన్‌లో ప్రధాని మోడీ

**జోధ్‌పూర్,జులై 4:** రాజస్థాన్ అభివృద్ధికి కొత్త ప్రాజెక్టులు మరింత వేగాన్ని అందిస్తాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు.శనివారం రాష్ట్రంలోని పచ్‌ప్రద ఆయిల్ రిఫైనరీతోపాటు జోద్‌పూర్‌లో కొత్తగా సుమారు రూ.480 కోట్ల వ్యయంతో నిర్మించిన విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని ప్రధాని ప్రారంభించారు. 23 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన ఈ భవనం ద్వారా ఏడాదికి 20 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించవచ్చు. రాజస్థాన్ సంప్రదాయ కళాకృతులు, ఆధునిక సదుపాయాల మేళవింపుగా టెర్మినల్‌ను తీర్చిదిద్దారు. దీనివల్ల మార్వార్ ప్రాంతంలో పర్యటకం,వాణిజ్యం, ఉపాధికి కొత్త అవకాశాలు లభిస్తా >>2



## 20 నుంచి వర్షాకాల పార్లమెంటు

### కీలక బిల్లుల ఆమోదం కోసం ఎన్డీయె కసరత్తు

### ఆగస్టు 13 దాకా కొనసాగనున్న సమావేశాలు: కేంద్రమంత్రి రిజిజు

**న్యూఢిల్లీ,జులై 4:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈనెల 20 నుంచి ఆగస్టు 13 వరకు నిర్వహించనున్నారు. మొత్తం 25 రోజుల వ్యవధిలో 19 రోజులపాటు సభా కార్యకలాపాలు కొనసాగనున్నాయి. కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పార్లమెంట్ ఉభయసభల సమావేశాలకు ఆమోదం తెలిపారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారం ఆ విషయాన్ని వెల్లడించారు. వర్షాకాల సమావేశాల తేదీలను కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ సిఫార్సు >>2

## కొన్ని చోట్ల పిడుగుల వానలు

### మరో మూడు రోజులు భారీ వర్షాలు



**విజయవాడ,జులై4, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో వాతావరణ పరిస్థితుల్లో ఆకస్మిక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. బంగాళాఖాతం వాయువ్య ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడుతోంది. భారీ వర్షాలకు కారణమౌతోంది. దీనివల్ల పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉండటంతో పాటు వచ్చే మూడు రోజుల్లో కొన్ని గంటల్లో అకస్మాత్తుగా ఉరుములు, పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. బలమైన ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. తాజాగా వాతావరణ అంచనాల ప్రకారం.. శనివారం అల్పపీడనం ప్రభావంతో అల్లురి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో ఒకటి, రెండుచోట్ల భారీ వర్షాలు, మిగతా చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీటితో పాటు ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, పల్నాడు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓమోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. బాపట్ల, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిస్తాయి. అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై, తేలికపాటి జల్లులు పడొచ్చు. అకస్మాత్తుగా వర్షం కురిసేటప్పుడు పిడుగుల ముప్పు పొంచి ఉంటుందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

# కొడుకు బూడిద ఇప్పించండి

### లేదంటే నడిరోడ్డుపై పెట్రోలు పోసుకొని చనిపోతా: మేజిస్టీరియల్ విచారణలో సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి హెచ్చరిక



**విజయవాడ,జులై 4,ప్రభాతవార్తప్రతినిధి:** గాదె సాయికృష్ణ కేసుకు సంబంధించి మెజిస్టీరియల్ విచారణ కొనసాగుతోంది. నూతన భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)చట్ట నిబంధనలకు లోబడి, మానవహక్కుల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ విచారణ జరపాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. విజయవాడ కృష్ణలంకకు చెందిన సాయికృష్ణ కస్టోడియల్ డెత్ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కృష్ణలంక సిఐ నాగరాజు, మరికొందరు కలిసి సాయికృష్ణను చిత్ర హింసలు గురిచేసి చంపేశారని మృతుడి తల్లి విజయలక్ష్మి ఆరోపించింది. దీనిపై ప్రభుత్వం వెంటనేస్పందించి సిఐ నాగరాజు సస్పెండ్ చేసింది. ఆ తర్వాత ఈ కేసు త్వరితగతిన పూర్తిచేసేందుకు సిట్‌ను ఏర్పాటు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన సిట్ సిఐ నాగరాజును అరెస్ట్ చేసింది. దీంతో పాటు అతడికి సహకరించిన కానిస్టేబుల్స్ అశోక్, నానితో పాటు కృష్ణలంక క్రైమ్ కానిస్టేబుళ్ల బాబురావు, సాంబయ్యను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించింది. ఈ క్రమంలో బిఎన్ఎస్ పరిధిలో జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా జరుగుతున్న మేజిస్టిరియల్ విచారణకు సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి, కుటుంబసభ్యులు వాంగ్మూలం ఇచ్చేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా తన అభిప్రాయాలను, అనుమానాలను సబ్ కలెక్టర్ ఎదుట సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి వినిపించారు. పోలీసులే తన బిడ్డను పొట్టన పెట్టుకున్నారని చెప్పారు.

సాయికృష్ణ గురించి అడిగితే ఫొటోకు దండ వేసుకోమన్నారని ఆమె వాంగ్మూలంఇచ్చారు. అనంతరం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కన్నీటి పర్యంతమయ్యారు.తన కుమారుడు బూడిద ఎక్కడుందో ఇప్పించాలని అధికారులను విజయలక్ష్మి ్మ వేడుకున్నారు. లేదంటే నడిరోడ్డుపై పెట్రోల్ పోసుకుని చనిపోతానని హెచ్చరించారు. తన కుమారుడిని సిఐ నాగరాజు అతి దారుణంగా చంపాడని పేర్కొన్నారు కాళ్లపై మేకులు కొట్టి హింసించి చంపాడని ఆరోపించారు. ఈ కేసులో కొందరిని అరెస్ట్ చేశారని, మిగతా వారి సంగతి ఏంటని ప్రశ్నించారు. సబ్ కలెక్టర్ ఎదుట వివరాలు చెప్పానని, మెజిస్టీరియల్ విచారణకు మళ్లీ పిలుస్తామని వారు చెప్పారని తెలిపారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌పై ఉన్నాయంటున్న బూడిద, ఎముకలు తన కుమారుడువేనని ఏమిటి నమ్మకమని, ఇలాంటివి వారు ఎన్నో చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.

**సిట్‌కు కీలకాధారాలు**

గాదె సాయికృష్ణ కస్టోడియల్ మృతి కేసులో సిట్‌కు కీలకాధారాలు లభించాయి, విజయవాడలోని కృష్ణ లంక పోలీస్ స్టేషన్ టెర్రస్‌పై ఎముకలు, కాలిన బూడిదను పోలీసులు గుర్తించారు. ఇవి సాయి కృష్ణకు సంబంధించినవిగా సిట్ అధికారులు భావిస్తున్నారు. ఫొరెన్సిక్ పరీక్షలకోసం డిఎన్ఎ శాంపిల్స్ సేకరిస్తున్నారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ టెర్రస్‌పై ఎముకలు, >>2

### మంత్రి లోకేష్ నేటి నుంచి

## ద.కొరియా పర్యటన

### పెట్టుబడులపై చర్చలు

### 11దాకా అక్కడే



**విజయవాడ, జులై4, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత్ – దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం చేసేందుకు తమ దేశంలో పర్యటించాల్సిందిగా రిపబ్లిక్ ఆఫ్ కొరియా (దక్షిణ కొరియా) ఎపి విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌ను ఆహ్వానించింది. దక్షిణ కొరియా ఆహ్వానం మేరకు ఈనెల 5 నుంచి 11వతేదీ వరకు ఆరురోజులపాటు మంత్రి లోకేష్ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి లోకేష్ కొరియాలో వివిధ మంత్రిత్వశాఖల ప్రతినిధులతో అధికారిక సమావేశాల్లో పాల్గొంటారు. ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించే లక్ష ్యంతో ఈ అధికారిక సమావేశాలను నిర్వహిస్తున్నామని దక్షిణ కొరియా కాన్సులేట్ జనరల్ (చెన్నయ్) చాంగ్ న్యూన్ కిమ్ మంత్రి లోకేష్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇరుదేశాల నడుమ మరింత సహకారం, సంబంధాల బలోపేతం ఈ పర్యటన కీలక అడుగు కాగలదని భావిస్తున్నట్లు కిమ్ తెలిపారు. ఈనెల 5వతేదీన దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ఇండియా డయాస్పోరా ఆత్మీయ సమావేశానికి హాజరై అక్కడి భారతీయులు, తెలుగువారిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. 6వతేదీన దక్షిణ కొరియా టెక్ స్టార్టప్ సంస్థల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంతోపాటు వివిధ సంస్థలతో పెట్టుబడి చర్చల్లో పాల్గొంటారు. అనంతరం హ్యోసంగ్ భారీపరిశ్రమ సంఘం అధ్యక్షుడు టకేషి యొకోటా, సియోల్ సెమికండక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ టేహ్యూంగ్ లీతో సమావేశమవుతారు. 7వతేదీన ఎల్జీ కెమ్ గ్లోబల్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్, ఎల్జీ ఓవర్ సీస్ కంపెనీస్ హెడ్ యున్ జు కోహ్ ఎల్జీ టవర్స్‌లో ఏర్పాటుచేసిన విందు సమావేశంలో పాల్గొంటారు. ఎల్జీ అనుబంధ సంస్థలకు చెందిన ఉన్నత >>2

## గోదావరి పుష్కరాలు తొలిదశ పనులకు 580 కోట్లు

### - మంత్రి నారాయణ వెల్లడి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జులై 4,ప్రభాతవార్త:** గోదావరి మహా పుష్కరాలు-2027ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో తొలి దశ అభివృద్ధి పనుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా రూ.580 కోట్ల నిధులను వివిధ పథకాల ద్వారా విడుదల చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పి. నారాయణ తెలిపారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్‌లో గోదావరి మహా పుష్కరాల నిర్వహణ, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, నగర మౌలిక సదుపాయాలపై ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ పి. సంపత్ కుమార్, కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘాస్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్‌లతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ గోదావరి మహాపుష్కరాలు ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వివిధ శాఖల పనుల పురోగతిపై ప్రజాప్రతి నిధులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధం, పుష్కరఘాట్లు తదితర మౌలిక సదుపాయా >>2



శనివారం కుప్పం ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్‌ను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# పంజాబ్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ గోల్డీథిల్లాన్ స్పెయిన్‌లో అరెస్టు

**న్యూఢిల్లీ,జులై 4:** పంజాబ్ పోలీసుల యాంటీ గ్యాంగ్‌స్టర్ టాస్క్ ఫోర్స్, కేంద్ర నిఘా సంస్థలు, చండీగఢ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ ఆపరేషన్ ఫలితంగా స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో గోల్డీ ధిల్లాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. కొంతకాలంగా అతడి కదలికలపై నిఘా పెట్టిన అధికారులు చివరకు అరెస్ట్ చేయడంలో విజయం సాధించారు. అతడిని భారత్‌కు తీసుకురావడానికి నేరస్తుల అప్పగింత ప్రక్రియను భారత అధికారులు ప్రారంభించారు. గోల్డీ ధిల్లాన్‌పై చండీగఢ్ సెక్టర్11లోని కుమార్ మెడికల్ హాల్ క్యాషియర్ జనకీ దాస్‌ను జూన్ 13న జరిగిన కాల్పుల్లో హత్య చేసిన కేసు నమోదైంది. ఈ ఘటన నగరంలో తీవ్ర కలకలం రేపింది. అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే నీనా మిత్తల్‌కు బెదిరింపులు చేసిన కేసుతో పాటు కెనడాలో జరిగిన పలు కాల్పుల ఘటనల్లోనూ అతడి ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. గోల్డీ రాజ్‌పురా పేరుతో కూడా గుర్తింపు పొందిన ధిల్లాన్, కెనడాలో ఉన్న ఉగ్రవాదిగా కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రకటించిన గోల్డీ బ్రార్‌కు సన్నిహిత సహచరుడిగా పోలీసులు తెలిపారు. అయితే గోల్డీ బ్రార్, గోల్డీ ధిల్లాన్ ఇద్దరూ వేర్వేరు వ్యక్తులని అధికారులు స్పష్టం చేశారు. చండీగఢ్‌లోని ఓ వ్యాపారిపై జరిగిన ఎక్స్‌టార్షన్, కాల్పుల కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో ఇద్దరి పేర్లూ ఉన్నాయి. 2022లో విదేశాలకు పారిపోయిన ధిల్లాన్, అక్కడి నుంచే పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో తన నేర ముఠాను నిర్వహించినట్లు విచారణలో తేలింది. వసూళ్లు, లక్ష్యహత్యలు, ప్రత్యర్థులపై దాడులు, అక్రమ ఆయుధాలు, మాదకద్రవ్యాల వ్యాపారాన్ని నియంత్రించేందుకు కుట్రలు పన్నినట్లు పోలీసులు తెలిపారు. జాంగీ, సిగ్నల్ వంటి ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌ల ద్వారా తన అనుచరులకు ఆదేశాలు జారీచేస్తూ పోలీసులకుచిక్కకుండా కార్యకలాపాలు కొనసాగించినట్లు అధికారులు పేర్కొన్నారు.

# అమరావతిని ఎవరూ మార్చలేరు

>> చేపట్టామని ప్రస్తుతం భక్తుల మనోభావాలను గౌరవిస్తున్నామన్నారు. ప్రస్తుతం టిటిడి ప్రసాదాలకు డిమాండ్ పెరిగిందన్నారు. సమాజంలో అన్ని మతాలను గౌరవించాలని దాడులు తగవని పేర్కొన్నారు.

**కుప్పంలో బంగారు గనులు ప్రారంభిస్తాం**

కుప్పం సమీపం చిగురుగుంటలో ఉన్న బంగారు గనులను త్వరలోనే ప్రారంభించేలా చర్యలు చేపడతామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే రాష్ట్రంలో ఉన్న రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. భూవివాదాలు లేని వ్యవస్థకు శ్రీకారం చుడతామన్నారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీ, క్యుఆర్ కోడ్‌లతో రైతుల భూరికార్డులు పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వంలో రైతుల పాస్ పుస్తకాలపై ఫోటోలు ముద్రిస్తే తమ ప్రభుత్వం రైతులకు రాజముద్రతో పాస్ పుస్తకాలు అందిస్తోందన్నారు. ఈనెలలోనే తల్లికివందనం పథకం అమలు చేస్తామన్నారు.

**ప్రకృతిసేద్యం శ్రీరామరక్ష**

రాష్ట్రానికి ప్రకృతి సేద్యం శ్రీరామరక్ష అని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. 20 లక్షలమంది రైతులు ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారన్నారు. ప్రజలు కూడా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు. వాతావరణ ంలో మార్పులు సైతం సంభవిస్తున్నాయని గతేడాది వర్షాలు బాగా కురిసి 65శాతం రిజర్వాయర్లకు నీరు చేరిందన్నారు. ఈ యేడాది వర్షాలు లేక ఆల్మట్టి డ్యామ్, కృష్ణా, గోదావరి నదులకు నీరు రాలేదన్నారు. పర్యావరణాన్ని కాపాడితేనే వర్షాలు పడతాయన్నారు. ఇరాన్- అమెరికా యుద్ధంతో పెట్రోల్, డీజిల్, నిత్యాసరాల ధరలు పెరిగాయన్నారు. అంతకుముందు కుప్పం ఏరియా ఆస్పత్రిలో సిఎం చంద్రబాబు 1.70కోట్లతో ఏర్పాటుచేసిన సిటిస్కాన్ సెంటర్‌ను ప్రారంభించారు. కుప్పం టిడిపి కార్యాలయంలో జననాయకుడు సిస్టమ్‌ను పరిశీలించారు. అనంతరం కంగుంది గ్రామంలో 355 మంది రైతులకు 460 ఎకరాల భూపట్టాలను సిఎం చంద్రబాబు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డి, ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం , టిడిపి జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్‌రెడ్డి, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, కుప్పం మండల అధ్యక్షుడు రాజగోపాల్ పాల్గొన్నారు.

# కొడుకు బూడిద ఇప్పించండి

>> బూడిద, అనుమానాస్పద మరకలున్న లాఠీ, పాక్షింగా కాలిన ఇనుప హ్యాండ్ గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు కస్టడీలో పోలీసుల దాడి వల్లే సాయికృష్ణ మరణించాడని సిట్ ఇప్పటికే నిందితుల రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. ఈ కేసులో సస్పెండైన సిఐ నాగరాజును కస్టడీకి తీసుకుని మృతదేహాన్ని తరలించిన వివరాలపై విచారణ జరుపుతున్నారు. తన కుమారుడి మృతదేహం లేదా కనీసం అస్థికలు, బూడిదైనా తనకు ఇవ్వాలని సాయికృష్ణతల్లి విజయలక్ష్మి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విజయవాడ లోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మెజిస్ట్రీరియల్ విచారణకు హాజరైన సందర్భంలోను ఆమె తన వాంగ్మూలాన్ని సమర్పించారు,ఈ కేసులో మరి కొందరు నిందితులన్నట్లు ఆమె ఆరోపిస్తున్నారు.అయితే సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో సిట్ లాకప్ సిసి ఫుటేజీ ధ్వంసం చేసారని అభియోగిస్తుంది.కేసుకు కీలకాధారాలైన మరి కొన్ని సిసి కేమెరాల ఫుటేజీని సిట్ సేకరించిందంటున్నారు. కృష్ణలంక స్టేషన్‌కు సమీపంలోని వీధుల్లోని సిసి కేమోరా ఫుటేజీ,స్మశానికి వెళ్లే దారిలోని ఫుటేజీని సిట్ సేకరించినట్లు సమాచారం.

# ఓటర్ల జాబితా సమగ్ర పునశ్చరణకు పౌరులంతా సహకరించాలి

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వర రావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జులై4, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ఓటర్లందరితో కూడిన సమగ్ర జాబితా రూపకల్పనకు పౌరులందరూ స్వచ్ఛందంగా ప్రభుత్వానికి సహకరించి తమ వివరాలను అందజేయాలని ప్రముఖ ప్రవచనకర్త, రాష్ట్ర ప్రభుత్వ 'విద్యార్థుల నైతిక విలువల' సలహాదారు చాగంటి కోటేశ్వర రావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన తన గృహాన్ని సందర్శించిన బూత్ స్థాయి అధికారికి వివరాలు నింపిన తమ కుటుంబ సభ్యుల సర్ ఎన్ రోల్ మెంట్ ఫారాలను అందజేసారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 15వ తేదీన ప్రారంభమైన ఈ ఓటర్ల జాబితాల సమగ్ర పునశ్చరణ మరియు నూతన నమోదు ప్రక్రియ ఈ నెల 14వ తారీకు వరకు కొనసాగుతుందని పౌరులందరూ తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలన్నింటినీ ఎలాంటి దాపరికం లేకుండా స్పష్టంగా అందజేయాలని కోరారు. దీనివల్ల అర్హులైన ఓటర్లను గుర్తించి, పారదర్శకమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం అధికారులకు తేలికవుతుందని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితా పక్కాగా ఉన్నప్పుడే, రేపటి రోజున ఒక మంచి ప్రభుత్వాన్ని, సరైన ప్రజాప్రతినిధులను ఎంచుకునే అవకాశం ప్రజలకు లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఒక ప్రధానమైన కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని చాగంటి కోటేశ్వరరావు కోరారు. అధికారులు అందజేసిన ఎన్రోల్మెంట్ పత్రాలను సత్వరం పూర్తి చేసి తిరిగి ఇవ్వాలని, రేపు, ఎల్లుండి అని నిరక్ష ్యం చేస్తూ అధికారులను చుట్టూ తిప్పించకుండా వెంటనే ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

పౌరులు త్వరితగతిన స్పందించి సహకరిస్తేనే, ఎన్నికల సంఘం మరియు అధికారులు ఈ కార్యక్రమాన్ని అనుకున్న సమయానికి విజయవంతంగా పూర్తి చేయగలుగు తారని ఆయన స్పష్టం చేశారు. అందులో భాగంగానే తాను కూడా ఈ రోజు తన కుటుంబ వివరాలన్నింటినీ పత్రంలో నమోదు చేసి అధికారులకు అందజేసినట్లు తెలియజేశారు.

దేశ భవిష్యత్తును నిర్ణయించే ఈ ప్రక్రియలో పౌరులందరూ తమ వంతు బాధ్యతగా ఎన్నికల సంఘానికి, ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# 'వైట్ గట్'పై అప్రమత్తం

>> మత్స్యశాఖ అధికారులు యేడు రోజుల్లోగా తనిఖీలు, నమూనాల సేకరణ, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించామని మంత్రి తెలిపారు. రైతులకు అవగాహన కల్పించడంలో లేదా ఆదే శాలఅమలులో నిర్లక్ష్యం వహించిన అధికారులపైకూడా క్రమశిక్షణా చర్యలు తప్పవని స్పష్టంచేశారు. రొయ్యల రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రభుత్వం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసర మైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

# తొలిదశ పనులకు 580 కోట్లు

>> లను శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనుల కోసం తొలి దశలో రూ.580 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అందులో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.150. కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు..సమీక్ష సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా నగరంలో అమలవుతున్న అభివృద్ధి పనులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.పుష్కరాల నాటికి పూర్తి చేయాల్సిన ప్రాధాన్య పనులపై తమ సూచనలు తెలియజేయగా, అన్ని శాఖలు సమన్వయంతో నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి డా పి నారాయణ మాట్లాడుతూ, పుష్కరాలకు ముందుగానే సమగ్ర ప్రణాళికతో నగరంలో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్, యాన్యుటీ మోడల్ తదితర పథకాల ద్వారా తొలి దశలో రూ.580 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు, అందులో రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. జూలై 11 వ తేదీన మరోసారి జిల్లా పర్యటన కు రానున్నట్లు వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రాధాన్యతా పనులను గుర్తిస్తే ఈ నెల 11న పరిపాలనా అనుమతులు (సాంక్షన్లు) మంజూరు చేస్తామని తెలిపారు.గోదావరి నది కాలుష్య నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, నగరంలో రూ.140 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా నదీ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఇరిగేషన్, దేవాదాయ, ఆర్ అండ్ బి శాఖలు పుష్కర పనులను వేగవంతం చేస్తున్నాయని తెలిపారు.ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ గోదావరి పుష్కరాలకు అవసరమైన నిధుల సమీకరణలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు.

# వర్షాకాల పార్లమెంటు

>> మేరకు 2026 పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నిర్వహణకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారని ఈనెల20న ప్రారంభమయ్యే సమావేశాలు ఆగస్టు 13 వరకు కొనసాగుతాయని తెలిపారు. జాతీయ ప్రాధాన్యం కలిగిన అంశాలపై అర్థవంతమైన చర్చలు, సంభాషణలు, నిర్ణయాలకు ఈ సమావేశాలు వేదికగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి పార్లమెంట్ సమావేశాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారిగా ఉభయసభలు సమావేశం కానున్నాయి. బెంగాల్, అసోం,పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో అధికార భారతీయ జనతా పార్టీ విజయాలు సాధించిన నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలపై ఆసక్తి నెలకొంది. మారిన రాజకీయ సమీకరణాల ప్రభావం ఉభయసభల కార్యకలాపాలపై కనిపించే అవకాశం ఉంది.

తృణమూల్ కాంగ్రెస్, శివసేన పార్టీల్లో చోటుచేసుకున్న పరిణామాలు సైతం వర్షాకాల సమావేశాల్లో చర్చనీయాంశంగా మారనున్నాయి. తమను ప్రత్యేక గ్రూపులుగా గుర్తించాలని కోరుతూ 20 మంది తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, ఆరుగురు శివసేన (యూబిటి) ఎంపీలు చేసిన విజ్ఞప్తులపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దీంతో స్పీకర్ తీసుకునే నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. మరోవైపు రాజ్యసభలోనూ రాజకీయ సమీకరణాలు మారాయి. కొత్తగా ఎన్నికైన, తిరిగి ఎన్నికైన ఎంపీలు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అధికార ఎన్డీయేకు సంఖ్యాబలం మరింత అనుకూలంగా మారింది. రాజ్యసభకు చెందిన ముగ్గురు తృణమూల్ కాంగ్రెస్ రెబల్ ఎంపీలు రాజీనామా చేయడంతో ఆయా స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. వీటి ఫలితాలతో ఎగువసభలో బిజెపి మరింత బలం పెంచుకునే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

ఈసారి వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ బిల్లును పరిశీలిస్తున్న జెపిసి జూలై 17న సమావేశమై తన నివేదికను ఆమోదించే అవకాశం ఉంది. ఆ తర్వాత నివేదికను పార్లమెంట్ పరిశీలనకు సమర్పించనున్నారు. తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రులు అరెస్టై వరుసగా 30 రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీలో ఉంటే వారిని పదవి నుంచి స్వయంచాలకంగా తొలగించాలనే ప్రతిపాదన ఈ బిల్లులో ఉన్నట్లు సమాచారం. ఈ నిబంధనపై ఇప్పటికే తీవ్ర రాజకీయ చర్చ జరుగుతోంది. అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలను ఒకే విధంగా 50 శాతం పెంచే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ప్రతిపాదనపై దక్షి ణాది రాష్ట్రాల రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ అంశం కీలకంగా మారింది. మరోవైపు ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీసేందుకు ప్రతిపక్ష పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత సైనికుల ప్రాణనష్టానికి సంబంధించిన అంశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సభను తప్పుదోవ పట్టించారని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ వ్యవహారంలో ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన చర్యలు చేపట్టాలనే డిమాండ్‌ను వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షం ప్రస్తావించే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

05-07-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, ఆరుద్ర కార్తె
పంచమి మ.1.27
శతభిష మ.3.09
వర్జ్యం : రా.9.47-రా.11.27
దు.సా.సా.4.55-సా.5.47
శుభసమయం : ఉ.8.00-9.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** ప్రముఖులతో చర్చలు సాగిస్తారు. ఇంటిలో శుభకార్యాలు. నూతన ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. ఋణాలు తీరుస్తారు.

**వృషభం:** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. కారణం లేని చికాకు మీకు కొంత ఇబ్బంది కలిగిస్తుంది.

**మిథునం:**ఆర్థిక విషయములలో నిజముగా సహాయపడే వారెవరో మీరు గ్రహించగలుగుతారు.ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**కర్కాటకం:**జీవిత భాగస్వామితో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించడం చెప్పదగినది. స్థలాలు కొనుగోలు చేస్తారు.

**సింహం:**దూరప్రాంతాలలోని ఆత్మీయుల క్షేమసమాచారం ఆనందం కలిగిస్తుంది. సంబంధ బాంధవ్యాలు పెరుగుతాయి.

**కన్య :** ఓర్పుతో, నేర్పుతో అందరితో కలిసి పనిచేసే ధోరణి వలన విజయులాదిశగా పయనిస్తారు.బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :**నూతన ప్రయత్నాలలో పురోగతిని సాధిస్తారు. ప్రముఖులను కలుసుకొని కీలక సమాచారం తెలుసుకుంటారు.

**వృశ్చికం:** తనఖా వస్తువులను విడిపించుకుంటారు. మొండి బాకీలు వసూలవుతాయి. ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**ధనుస్సు:** మాటల చాతుర్యంతో ఎంతటి వారినైనా ఆకట్టుకుంటారు. సన్నిహితుల సహాయంతో ముందుకు సాగుతారు.

**మకరం:** కొత్త పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నిర్వహిస్తున్న సంస్థలు అభివృద్ధి పథంలో నడుస్తాయి.

**కుంభం:** కోర్టుకేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. స్పెక్యులేషన్ మధ్యస్థంగా వుంటుంది.

**మీనం:** రాజకీయ అధికార ప్రాప్తి పొందుతారు. నిందారోపణలు రానివ్వకుండా చాకచక్యంగా వ్యవహరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శనివారం పాపికొండల విహార యాత్ర అధికారికంగా ప్రారంభం కావడంతో లాంచీలు బయలుదేరిన దృశ్యం

# మన్యానికి మళ్లీ పర్యాటక సందడి

## రెండు వైపులనుండి ప్రారంభమైన పాపికొండల విహార యాత్ర

**చింతూరు, జులై 4, ప్రభాతవార్త:** మన్యానికి మళ్లీ పర్యాటకుల సందడి మొదలైంది. గత 20 రోజులుగా వివిధ కారణాలతో నిలిచిపోయిన పాపికొండల విహార యాత్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేయటంతో శనివారం అధికారికంగా పునః ప్రారంభం అయింది. పోలవరం జిల్లా వరరామచంద్రపురం మండలం పోచవరం మరియు దేవిపట్నం మండలం గండి పోచమ్మ గుడి వద్ద నుండి శనివారం ఉదయం అధికారికంగా విహార యాత్ర లాంచీలు ప్రారంభం అయ్యాయి. గత 20 రోజులుగా లాంచీలు నిలిచిపోవటంతో పర్యాటకుల సందడి లేక మన్యం ప్రాంతాలు వెలవెలబోయాయి.శనివారం పర్యాటకులు కాస్త పలుచగా ఉన్న గోదావరి నదిలో పాపికొండల విహార యాత్ర మొదలైంది అన్న వార్త పత్రికల్లో, సామాజిక మధ్యమాల్లో ప్రచారం కావటంతో బుకింగులు మొదలైనాయి. 20 రోజులుగా వెలవెల బోయిన ప్రాంతాల్లో మళ్లీ పర్యాటకులు సందడి చేయనున్నారు.అధికారులు, పోలీసులు, ఇరిగేషన్ అధికారులు వారి వారి పరిధిలో అవసరమైన అనుమతి పత్రాలు, లాంచిల ఫిట్నెస్, పర్యాటకుల రక్షణ చర్యలను పరిశీలించి అన్ని సరిగా ఉంటెనే అనుమతులు మంజూరు చేశారు. పర్యాటకుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు అధికారులు ప్రకటించారు.

# 'ఉడాన్' పథకానికి రూ. 28,840 కోట్లు

>> యని ప్రధాని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రాంతీయ వాయు మార్గాల అనుసంధానాన్ని మరింత మెరుగుపరిచేందుకు సవరించిన ఉడాన్ పథకాన్ని కూడా ప్రధాని ప్రారంభించారు. రాబోయే పదేళ్ల కోసం ఈ పథకం కింద రూ.28,840 కోట్లను కేటాయించారు. కొత్తగా 100 ఎయిరోడ్రోమ్‌లు, 200 హెలిప్యాడ్‌లను అభివృద్ధి చేయాలని లక్ష ్యంగా పెట్టుకున్నారు. రాజస్థాన్ ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఉద్యోగాలకు ఎంపికైన సుమారు 54 వేల మందికి నియామక పత్రాలు అందించినట్లు ప్రధాని తెలిపారు. వారికి అభినందనలు తెలియజేశారు. స్వావలంబనతోనే స్వాభిమానాన్ని నిలబెట్టుకోవచ్చని, కొత్త ప్రాజెక్టులతో రాజస్థాన్‌తో పాటు దేశ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. పచ్‌పద్రలో ప్రారంభించిన గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీకమ్‌పెట్రోకెమికల్ కాంప్లెక్స్ దేశ ఇంధన రంగంలో చారిత్రక మైలురాయి అని ప్రధాని అభివర్ణించారు. రాజస్థాన్‌లో ఏర్పాటు చేసిన తొలి రిఫైనరీ కూడా ఇదేనని తెలిపారు. ఈ ప్రాజెక్టు పశ్చిమ రాజస్థాన్ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలను మార్చివేస్తుందని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంతో పాటు రాజస్థాన్ స్వావలంబన సాధించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వాలు కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యేవని ప్రధాని విమర్శించారు. శిలాఫలకాలు వేసిన తర్వాత ప్రాజెక్టులను యేళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచేవారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వాల పనితీరు అందుకు పూర్తి భిన్నంగా ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడంతో బాధ్యత ముగిసిందని భావించకుండా వాటిని సకాలంలో పూర్తి చేసేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తామని తెలిపారు. ఇటీవల రిఫైనరీ ప్రాజెక్టు ప్రాంతంలో జరిగిన ప్రమాదాన్ని ప్రస్తావించిన ప్రధాని, ఆ తర్వాత మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసిన కార్మికులు, అధికారులను అభినందించారు. ఎంత పెద్దసవాలు ఎదురైనా నవభారత్ తన సంకల్పం నుంచి వెనక్కి తగ్గదని వారు నిరూపించారని ప్రశంసించారు. పచ్‌పద్ర కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పెట్రోకెమి కల్స్, పట్టణ రవాణా, రైల్వేలు, జాతీయ రహదారులు, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ పంపిణీ తదితర రంగాలకు ఈ ప్రాజెక్టులు సంబంధించినవి. వీటిలో రూ.13 వేల కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న జైపూర్ మెట్రో రైలు ప్రాజెక్టు

# జూ॥ లాయర్ల స్టైపెండ్ 10 వేలకు పెంపు

>> ప్రభుత్వం తీసుకుంటున్న ఇతర చర్యలను కూడా ఆయన వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 96 కోర్టులను ఏర్పాటు చేయడంతో పాటు న్యాయవ్యవస్థలో 1770 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కోర్టు భవనాలు, న్యాయమూర్తుల నివాస గృహాలు, అతిథి గృహాల నిర్మాణం, అభివృద్ధి కోసం రూ.216 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ఇతర కీలక నిర్ణయాలలో భాగంగా, లా ఆఫీసర్ల పదవీ విరమణ వయస్సును 61 ఏళ్లకు పెంచామని, హైకోర్టు జడ్జిల గ్రాట్యుటీ పరిమితిని రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచామని గుర్తు చేశారు. హైకోర్టులోని ఏజీపీల గౌరవ వేతనాన్ని 25 శాతం పెంచగా, స్పెషల్ జ్యుడిషియరీ మేజిస్ట్రేట్‌ల గౌరవ వేతనాన్ని రూ.30,000 నుంచి రూ.45,000కు పెంచి, వారికి అదనంగా నెలకు రూ.5,000 రవాణా ఖర్చులు మంజూరు చేసినట్లు మంత్రి ఫరూక్ వివరించారు.

# ద.కొరియా పర్యటన

>>స్థాయి ప్రతినిధి బృందాలు ఈ సమావేశానికి హాజరుకానున్నాయి. 8వతేదీన కొరియన్ మెరైన్ అక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 9వతేదీన కొరియన్ పొలిటికల్ ఎఫైర్స్ డిప్యూటీ మినిస్టర్ మిస్. యుయిహే సిసిలియా చుంగ్‌తో భేటీ అవుతారు. అనంతరం కొరియన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్వెస్టిమెంట్స్ డిప్యూటీ మినిస్టర్ కాంచన్ కాంగ్‌తో సమావేశమవుతారు. 10వతేదీన వివిధ సంస్థల ప్రతినిధులతో పెట్టుబడి చర్చలతోపాటు కొరియా ఆటో ఇండస్ట్రీ కోఆపరేషన్ ఏజెన్సీ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారు. అదేరోజు రాత్రి సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్-2026 విజయవంతం చేయాలని కోరుతూ కొరియా కంపెనీల ప్రతినిధులతో రోడ్ షోలో పాల్గొంటారు.

# వీధివ్యాపారుల చట్టం మేరకు నగరపాలికలు, పురపాలికలకు కొత్త మార్గదర్శకాలు జారీ

**విజయవాడ,జులై 4,ప్రభాతవార్తప్రతినిధి:** వీధివ్యాపారుల చట్టం మేరకు నగరపాలికలు, పురపాలికలకు ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. పట్టణ స్థానికసంస్థలు ఇచ్చిన వీధివ్యాపారుల చట్టం మేరకు నగరపాలికలు, పురపాలికలకు కొత్త మార్గదర్శకాలు జారీవీధివ్యాపారుల చట్టం మేరకు నగరపాలికలు, పురపాలికలకు ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. పట్టణ స్థానికసంస్థలు ఇచ్చిన వీధివ్యాపార ప్రణాళికలు ఆమోదిస్తూ నోటిఫికేషన్ ఇచ్చింది. 51 నగరాలు, పట్టణాల్లోని వీధివ్యాపారుల ఉపాధికి ఊతం కలగనుంది. స్థానిక సంస్థలు, వీధివ్యాపార కమిటీల ఏర్పాటుతో సజావుగా వ్యాపారం సాగనుంది. స్థానికంగా ఇబ్బందులు రాకుండా వీధివ్యాపారులకు గుర్తింపు కార్డులు జారీ చేయనుంది. వీధివ్యాపారులకు కేంద్రం నుంచి వచ్చే రుణాల్లో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోనుంది.

# సివిల్ తగాదాలో ప్రియాంక వదిన సాయిరా వాద్రా

**ఉధమ్‌సింగ్‌నగర్, జులై 4:** ఉత్తరాఖండ్‌లోని ఉధమ్ సింగ్ నగర్‌లో ఉన్న 4 హెక్టార్ల వివాదాస్పద భూమి చుట్టూ సాగుతున్న భూ వివాదం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా వదిన సాయిరా వాద్రా మరణించిన భూ యజమాని కుల్సుమ్ ఖాన్ సోదరి, 90 ఏళ్ల వృద్ధురాలు నస్రీన్ సంగాల మధ్య ఈ ఆస్తి తగాదా నడుస్తోంది. కుల్సుమ్ ఖాన్ 2025 డిసెంబర్‌లో అవివాహితగా చనిపోవడంతో, ఆమె ఆ భూమిని విల్లు ద్వారా తనకు రాసిచ్చిందని సాయిరా వాద్రా వాదిస్తుండగా తానే అసలైన వారసురాలినని నస్రీన్ పేర్కొంటున్నారు. ఈ సివిల్ కోర్టు వివాదం పెండింగ్‌లో ఉండగానే, నస్రీన్ తన అనుచరులతో కలిసి ఫామ్‌హౌస్‌లోకి చొరబడి కార్మికులను వెళ్లగొట్టి భూమిని స్వాధీనం చేసుకున్నారని సాయిరా వాద్రా ఆరోపించారు. దీనిపై కిచ్చా కాంగ్రెస్ ఎమ్మెల్యే తిలక్ రాజ్ బెహర్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఫామ్‌హౌస్ వెలుపల భారీ నిరసనకు దిగారు.

కోర్టు పరిధిలో ఉన్న భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు యంత్రాంగం సహకరిస్తోందని ఆరోపిస్తూ భూమిని సీల్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీ సులు నిరసనకారులను అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణంనెలకొంది. ఈ క్రమంలో అధికార యంత్రాంగం పక్షపాతంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆత్మాహుతి చేసుకుంటానని హెచ్చరించారు. ఈ వివాదం ఢిల్లీకి చేరడంతో, సాయిరా వాద్రా ద్వారా ప్రియాంక గాంధీ, రాబర్ట్ వాద్రాలు భూకబ్జాకు ప్రయత్నిస్తున్నారని బీజేపీ జాతీయ ప్రతినిధి ప్రదీప్ భండారీ సంచలన ఆరోపణలు చేశారు. మరోవైపు, ఈ వ్యవహారంపై ఉత్తరాఖండ్ హైకోర్టు తీవ్రంగాస్పందించింది. సివిల్ కోర్టు ఇప్పటికే జూన్ 11న తాత్కాలిక స్టే ఇచ్చినప్పటికీ, మళ్లీ భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 164 కింద సమాంతరంగా ఎగ్జిక్యూటివ్ చర్యలు ప్రారంభించడంపై జస్టిస్ ఆలోక్ మహ్రా నేతృత్వంలోని ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది.

5-7Pg3exHMNWJQEC.qxd:5-7Pg3exHMNWJQEC.qxd 1/1/02 6:24 AM Page 1



## డి.సిఎం పవన్‌ను దూషించిన కేసు
# యూట్యూబర్ జోసెఫ్ రావణ్ మళ్లీ అరెస్ట్

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను దూషించిన కేసులో యూట్యూబర్ జోసెఫ్ రావణ్‌పై రాష్ట్రంలో పలుచోట్ల కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయన వరుసగా నాలుగోసారి అరెస్టయ్యారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంకోర్టు శుక్రవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత అతనికి బెయిల్ మంజూరు చేసింది. కొద్దిసేపటికే శనివారం తెల్లవారు జామున అనకాపల్లి జిల్లా పాయకరావుపేట పోలీసులు మచిలీపట్నంలోనే అతన్ని మళ్లీ అదుపులోకి తీసుకున్నారు.జూన్ 30న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హిందుత్వవాది రాధా మనోహర్ దాస్‌లను లక్ష్యంగా చేసుకుని జోసెఫ్ రావణ్ తన యూట్యూబ్ ఛానల్‌లో అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు అప్‌లోడ్ చేశారు. దీనిపై కూటమి శ్రేణులు, జనసేన నేతలు రాష్ట్రవ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. తొలుత పిఠాపురం పోలీసుల ఫిర్యాదుతో గత బుధవారం హైదరాబాద్‌లో అరెస్టయిన రావణ్‌కు అక్కడి కోర్టు బెయిల్ ఇచ్చింది. అయితే, ఆ వెంటనే కాకినాడ జిల్లా సర్పవరం పోలీసులు మరో కేసులో అతన్ని అరెస్ట్ చేశారు. ఆ కేసులోనూ బెయిల్ లభించింది. ఇదే క్రమంలో శుక్రవారం ఉదయం కృష్ణా జిల్లా మచిలీపట్నం పోలీసులు పాత కేసుల ఆధారంగా రావణ్‌ను అదుపులోకి తీసుకుని, ఇనగుదురు పోలీస్ స్టేషన్‌లో విచారించి మచిలీపట్నం మొబైల్ కోర్టు జడ్జి ఎదుట హాజరపర్చగా రావణ్ తరఫు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు విన్న న్యాయస్థానం అతనికి బెయిల్ మంజూరు చేసింది.ఒంగోలుతో పాటు అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో జనసేన నేతలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఇప్పటికే అక్కడ కేసులు నమోదు కావడంతో మచిలీపట్నం కోర్టు బయట అడుగుపెట్టిన వెంటనే పాయ కరావుపేట పోలీసులు అతన్ని మళ్లీ అరెస్ట్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

**విజయవాడ,జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పశ్చిమ బైపాస్‌పై రోడ్డుపై జరిగిన ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ప్రమాద సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారిని రాజమండ్రికి చెందిన పురోహితుడు దువ్వూరి హరిప్రసాద్, మార్కాపురం జిల్లాకు చెందిన వీఆర్ఏ గురవయ్యగా పోలీసులు గుర్తించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పురోహితుడు హరిప్రసాద్ ప్రయాణిస్తున్న కారులో బ్రేక్, ఎక్సలేటర్ మధ్య కొబ్బరి బొండం ఇరుక్కుపోయింది. దీంతో కారు డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ముందుగా అదే మార్గంలో వెళ్తున్న వీఆర్ఏ గురవయ్య బైక్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో పాటు ముందున్న కంటైనర్‌ను కూడా ఢీకొట్టాడు. ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండటంతో పురోహితుడు దువ్వూరి హరిప్రసాద్, వీఆర్ఏ గురవయ్య ఇద్దరూ ఘటనాస్థలంలోనే మృతిచెందారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# ముగ్గురు మహిళల బలవన్మరణం

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని గూడూరు మండలం అనంతయ్యపేట గ్రామంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో ముగ్గురు మహిళలు హనుమకొండ రజిని కుమారి, మధుబాల, గౌరీదేవి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు మహిళల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన వెనుక కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, వ్యక్తిగత సమస్యలు లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే అంశాలపై గూడూరు పోలీసులు సమగ్ర విచారణ చేపట్టారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తుల నుంచి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# అల్లూరి సీతారామరాజుకు సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నివాళులు

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ నివాళులర్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ అల్లూరి త్యాగం, ధైర్యం, దేశభక్తి భారత జాతికి చిరస్మరణీయమని ముఖ్యమంత్రి కొనియాడారు. అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్భంగా ఆ మహావీరుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాను అని చంద్రబాబు పోస్ట్ చేశారు.ఇక మన్యం వీరుడి పోరాట పటిమ, విప్లవ కార్యాచరణ అనితర సాధ్యమని, తెలుగుజాతికి, దేశానికి స్ఫూర్తిప్రదాతగా నిలిచిన అల్లూరి సీతారామరాజు సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

**పింగళి వెంకయ్యకి సిఎం నివాళులు**

పింగళి వెంకయ్య వర్ధంతి సందర్భంగా సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్‌లు నివాళులు అర్పించారు. మన జాతీయ పతాకాన్ని రూపొందించిన వెంకయ్య దేశభక్తి అపూర్వమన్నారు.

**మాజీ సిఎం రోశయ్యకు చంద్రబాబు నివాళులు**

మాజీ సీఎం రోశయ్య జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. విలువలతో కూడిన రాజకీయాలు, సమర్థ పాలనకు రోశయ్య ప్రతీక అని కొనియాడారు. ప్రజాజీవితంలో రోశయ్య చెరగని ముద్ర వేశారని అన్నారు. రోశయ్య నిబద్ధతతో కూడిన రాజకీయవేత్త అన్నారు.ఆయన ఆర్థిక మంత్రిగాను పనిచేసి మంచి సేవలు అందించారన్నారు.

**అల్లూరికి డి.సిఎం పవన్ నివాళి**



మన్యం వేదికగా విప్లవ పోరాటాన్ని నిర్వహించిన స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలనను ధైర్యంగా ఎదిరించి, గిరిజన ప్రజల హక్కులు, గౌరవం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. **వంగవీటి రంగాకు నివాళి:** విజయవాడ తూర్పు నియోజకవర్గ దివంగత శాసనసభ్యుడు వంగవీటి మోహనరావు(రంగా) జయంతి సందర్భంగా ఆయనకు 'ఎక్స్' వేదికగా పవన్ నివాళి అర్పించారు.ఆశయ సాధన కోసం జీవితాన్ని త్యాగంచేసిన మహనీయుడు రంగా అన్నారు. నిరుపేదలు,బడుగు, బల హీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి మరువలేదన్నారు,

# ప్రకాష్‌రాజ్, జోసెఫ్ రావణ్ సంఘ విద్రోహశక్తులు

## సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** చలనచిత్ర నటుడు ప్రకాష్‌రాజ్, యుట్యూబర్ జోసెఫ్ రావణ్ సంఘవిద్రోహ శక్తులుగా మారారని ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆరోపించారు.ప్రకాష్‌రాజ్‌కు జోసెఫ్ రావణ్‌తో ఏమైనా సంబంధం ఉందా? అనే అనుమానాలు వ్యక్తం చేశారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రకాశ్‌రాజ్, బచ్చలకూరి జోసఫ్ వ్యాఖ్యలపై మంత్రి కందుల ఆగ్రహం వ్యక్తం చేశారు. జస్ట్ ఆస్కింగ్ అంటున్న ప్రకాశ్‌రాజ్,



జోసఫ్ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. అందుకు మా వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. జోసఫ్ ప్రశ్నించగానే జస్ట్ ఆస్కింగ్ అంటూ ప్రకాశ్‌రాజ్ వస్తారు. పవన్ కల్యాణ్ లక్ష్యంగా ఇద్దరూ కలిసి కుట్రలు చేస్తున్నారు. తెర ముందు వీరు ఉంటే, తెర వెనుక ఎవరున్నారో తేలాలి. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లోనే ఈ కుట్ర సాగుతుంది. కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా కుట్రలు చేస్తున్నారు. ఇలాంటి సంఘవిద్రోహ శక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో జస్ట్ ఆస్కింగ్ అని ఎందుకు అడగలేకపోయారు? పవన్ కల్యాణ్‌ను ఒక కుల చట్రంలో బంధించేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. ప్రశ్నించడం అంటే బూతులు తిట్టడం, వ్యక్తిగత విమర్శలు చేయడమా అని కందుల దుర్గేష్ ప్రశ్నించారు.

## 9 మంది డిఎస్పీలకు అదనపు
# ఎస్పీలుగా పదోన్నతి

**విజయవాడ,జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 9మంది డీఎస్పీలు అదనపు ఎస్పీలుగా పదోన్నతి పొందారు.ఈ మేరకు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేసారు. పదోన్నతి పొందిన వారిలో ఎం.రాజగోపాల్‌రెడ్డి, పి.శ్రీకాంత్, టి.శ్రీనివాసులు, జి.శివప్రభాకర్ రెడ్డి,డి.సోమన్న, ఎ.ఎస్.చక్రవర్తి, ఎం.అంబికా ప్రసాద్, ఎస్. వాసుదేవ్, ఎ.నరసింహామూర్తి ఉన్నారు.వీరంతా పోలీసు హెడ్‌క్వార్టర్స్ మంగళగిరిలో రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# విశాఖలో ఆరుగురు బిఎల్‌ఓల సస్పెన్షన్

## విధి నిర్వహణలో నిర్లక్ష్యంపై కలెక్టర్ సీరియస్

**విశాఖపట్నం, జూలై 4 ప్రభాతవార్త:**విశాఖ జిల్లాలో ఆరుగురు సర్‌బూత్ లెవెల్ అధికారుల(బిఎల్‌ఓ)పై జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు.ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్రసవరణ (ఎస్‌ఐఆర్) ప్రక్రియ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఆరుగురు బూత్ లెవల్ అధికారుల్ని (బీఎల్‌వోలు) సస్పెండ్‌చేస్తూ విశాఖకలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. భీమిలి నియోజకవర్గ పరిధిలో భీమిలి అర్బన్‌కు చెందిన బీఎల్వో సువర్ణ (పోలింగ్ స్టేషన్177), వి. వెంకటసాయి శరణ్ (పీఎస్359), దక్షిణ నియోజకవర్గపరిధిలో ఎం.డి.షాహిద్ (పిఎస్66), బి. లక్ష్మీనిహారిక(పీఎస్220), తూర్పు నియోజకవర్గ పరిధిలో చిట్టిబోయిన గంగాజలం (పీఎస్272), చేపలరామాంజనేయులు(పోఎస్‌లు114, 123)పై ఈ చర్యలు తీసుకున్నారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో తమ విధుల్ని సక్రమంగా నిర్వర్తించకపోవడంతో పాటు, రిప్రెజెంటేషన్ ఆఫ్ దిపీపుల్స్ యాక్ట్1950లోని సెక్షన్32 నిబంధనలకు విరుద్ధంగా వారంతా వ్యవహరించినట్టు గుర్తించిన నేపథ్యంలో కలెక్టర్ ఈకఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ఓటరుజాబితా సవరణ ప్రక్రియలో విధి నిర్వహణలో బాధ్య తారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కలెక్టర్ హెచ్చరించారు.

# ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అల్లూరి

## టిటిడి ఆధ్వర్యంలో జయంతి

**తిరుమల,జూలై 4ప్రభాతవార్తప్రతినిధి:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆయన త్యాగం, ధైర్యం, దేశభక్తి నేటి యువతకు ఆదర్శమని మన్యం జిల్లా సీతంపేటకు చెందిన సాంఘిక శాస్త్రఉపాధ్యాయుడు ఆర్. మోహన్‌రావు నాయుడు పేర్కొన్నారు. టిటిడి సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో శనివారం అల్లూరి సీతారామరాజు 129వ జయంతి జరుపుకున్నారు. మోహన్‌రావు నాయుడు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులు తీవ్ర దోపిడీ, అణచివేత, అన్యాయాలకు గురయ్యారని తెలిపారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో గిరిజనులకు అండగా నిలిచిన అల్లూరి సీతారామరాజు వారిని ఏకం చేసి, దురలవాట్లకు దూరం చేసి, యుద్ధ విద్యలు, గెరిల్లా పోరాట పద్ధతుల్లో శిక్షణ ఇచ్చి బ్రిటిష్ పాలకులను ధైర్యంగా ఎదుర్కొన్న మహోన్నత నాయకుడని కొనియాడారు. టిటిడి



డిప్యూటీ ఇఒ ఆనందరాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు తన అసమాన త్యాగం, వీరోచిత పోరాటంతో మన్యానికి చిరస్థాయి కీర్తిని తీసుకువచ్చార న్నారు. ఆయన సేవా స్ఫూర్తిని ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆడిట్ అధికారి వెంకటేశ్వర్లు,అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు టిటిడి సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో అల్లూరి సీతారా మరాజు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అన్నమయ్య విగ్రహానికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు.

# తిరుపతి శివార్లలో చిరుత కలకలం

## ఓ ఇంట్లోకి చొరబడేందుకు యత్నం



**తిరుపతి, జులై 4 ప్రభాతవార్తప్రతినిధి:**శేషాచలం అడవులకు ఆనుకునే ఉన్న తిరుపతి నగర శివార్లలోని కరకంబాడి ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి ఓ చిరుతపులి ఏకంగా ఇంట్లోకి జొర బడింది. ఇంటి ఆవరణలో పూర్తిగా సంచరిం చింది. ఆ ఇంటి ఆవరణలో అమర్చిన సిసి కెమెరాల్లో ఈ దృశ్యాలు కనిపించడంతో ఇంటి కుటుంబ సభ్యులు భయంతో వణికిపోయారు. అందరూ కలసి గట్టిగా కేకలు వేయడంతో చిరుతపులి అక్కడ నుండి అడవిలోకి పరుగులు తీసింది. గత కొంతకాలంగా శేషాచలం అట వీప్రాంతం నుండి చిరుతపులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. ప్రధానంగా అడవికి ఆనుకునే ఉంటున్న కాలనీల్లోకి యధేచ్ఛగా జంతువులు సంచరించడం మామూలైంది. తిరుపతి నగర శివార్లలో చిరుత పులుల సంచారం ప్రజలను భయాం దోళనలకు గురిచేస్తోంది. రేణిగుంట మండలం వెంకటాపురం గ్రామంలో నివాసముంటున్న అధ్యాపకుడు బాలాజీ ఇంటికి అర్ధరాత్రి ఓ చిరుత పులి జొరబడింది. ఇంటి సిసి కెమెరాల్లో గమనించిన కుటుంబసభ్యులు గట్టిగా కేకలు వేయడంతో చిరుత దారిమళ్లి అడవిలోకి వెళ్ళిపోయింది. ఆహారంకోసం ఇలా దారితప్పి వచ్చినట్లు అటవీశాఖ వర్గాలు పేర్కొన్నాయి. చిరుతపులి సంచారానికి సంబంధించిన దృశ్యాలు ఇంటి ఆవరణలో ఉన్న సిసి కెమెరాలో రికార్డయ్యాయి. అర్ధరాత్రివేళ చిరుత పిల్లిలా నక్కినక్కి రావడం, ఇంట్లోకి దూరాలని చూడటం ఆ ఫుటేజీలో కనిపించడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.అటవీశాఖ అధికారులు గ్రామానికి చేరుకుని పరిశీలించారు. ప్రజలు రాత్రివేళల్లో ఒంటరిగా తిరగవద్దని, అప్రమ త్తంగా ఉండాలనిహెచ్చరించారు. చిరుతను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## దేవునిపై విశ్వాసంతో కొండకు..
# అలిపిరి మెట్లెక్కివచ్చిన 116 యేళ్ల అవ్వ



**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** దేవునిపట్ల విశ్వాసం..ఆపై వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలనే పట్టుదల ఆ శతాధిక వృద్ధురాలి వయసు ముందు ఓడిపోయిందనే చెప్పవచ్చు. ఏకంగా అలిపిరి మెట్లదారిలో శతాధిక వృద్ధురాలు అలుపుసొలుపు లేకుండా అమాంతం 3,550 మెట్ల మార్గాన్ని ఎవరి సహాయం తీసుకోకుండా, చేతిలో కేవలం ఒక కర్రను ఆసరాగా పట్టుకుని, గోవిందా. గోవిందా అంటూ ఒక్కో మెట్టు ఎక్కుతూ శనివారం ఉదయం తిరుమల చేరు కున్నారు. ఇప్పుడు ఈ బామ్మ వీడియో యువతలో స్ఫూర్తిని నింపేలా మారింది. ఇంత వృద్ధాప్యంలోనూ లభించిన శారీరక, మానసికశక్తి వేంకటేశ్వరస్వామి అనుగ్రహమేనని తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మరికొందరు మాత్రం ఆమె సంకల్పం, జీవనశైలి, మానసిక దృఢత్వమే కారణంగా భక్తులు చెబుతున్నారు. ఆమె పట్టుదల, ఆత్మవిశ్వాసం, భక్తి చూసిన సహ యాత్రికులు ఆశ్చర్యపోయారు. ఈ ఘటనను చూసిన పలువురు భక్తులు, ఇంత వృద్ధాప్యంలోనూ ఆమెకు లభించిన శారీరక, మానసిక శక్తి వేంకటేశ్వరస్వామి అనుగ్రహమేనని తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఏది ఏమైనా, 116ఏళ్ల వయస్సులో అలిపిరి మెట్ల మార్గంలో తిరుమల చేరిన భీమవ్వ ప్రయాణం ఇప్పుడు వేలాది మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ వీడియోను చూసిన నెటిజెన్లు అభినందిస్తూ పోస్టింగ్స్ పెడుతున్నారు. ఈమె కర్ణాటకకు చెందిన మహిళగా తెలిసింది. 116 ఏళ్ల బామ్మ తన కుటుంబసభ్యులతో కలిసి తిరుమల మెట్లు ఎక్కుతుండటాన్ని చూసిన మరో భక్తురాలు వీడియో తీశారు.

# రావణ్‌పై ఎపిలో కక్షసాధింపు చర్యలు: ప్రకాశ్‌రాజ్

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** యూట్యూబర్ రావణ్‌పై ఏపీలో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని " ఎక్స్" మాధ్యమంగా చలనచిత్రనటుడు,సామాజిక వేత్త ప్రకాశ్‌రాజ్ ఆరోపించారు. ఏలూరులో పవన్ కల్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలు వైరల్ అయిన తర్వాత పిఠాపురం పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. కాకినాడ కోర్టు బెయిల్ మంజూరు చేయగా, వెంటనే సర్పవరం పోలీసులు మరో పాత కేసులో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. రావణ్‌పై మొత్తం 30 కేసులు ఉన్నాయని, ఇది స్పష్టమైన ప్రతీకార చర్య అని ప్రకాశ్ రాజ్ ఆరోపించారు. జనసేన కార్యకర్తలు పోలీస్ వాహనాన్ని అడ్డుకున్న ఘటనను కూడా ఆయన ప్రస్తావిస్తూ ప్రశ్నిస్తే చంపేస్తారా? అని ప్రశ్నించారు. జోసెప్ విషయంలో అరెస్ట్.. బెయిల్.. మళ్లీ అరెస్ట్. మీరు తప్పు చేస్తున్నారని మీకు కోర్టులు స్పష్టంగా చెప్పడం లేదా? మీ కక్షపూరిత రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు" అంటూ ప్రకాశ్ రాజ్ విమర్శలు గుప్పించారు. ప్రశ్నించే వారిని అధికారాన్ని దుర్వినియోగం చేసి అణచివేయడం ఎంతవరకు సాగుతుంది? కోర్టు బెయిల్ ఇచ్చిన వెంటనే మరో కేసు తెరిచి వేధించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.

# తిరుమల సమాచారం



## వారాంతం రద్దీ: శ్రీవారి దర్శనానికి 24గంటలు

**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం సెలవులతో తిరుమల శనివారం ఉదయానికి పూర్తిగా నిండిపోయింది. ఉదయం 5గంటలకే వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్,నారాయణగిరి షెడ్లు నిండి భక్తుల లైన్లు మూడుకిలోమీటర్లు శిలాతోరణం వరకు చేరాయి. దీంతో స్వామివారి దర్శనానికి 24గంటల సమయం నిరీక్షణ తప్పలేదు. ఆదివారం కూడా భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పరిస్థితిని పూర్తిస్థాయిలో అదుపులో ఉంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు. శనివారం ఉదయానికి లక్షమందిపైగా భక్తులు తిరుమలకు చేరారు.శుక్రవారం రాత్రి వరకు 71,668మంది భక్తులకు మహాలఘులో స్వామివారి దర్శనం చేయించారు. శనివారం సాయంత్రం వరకు 43 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నారు.

# 17న ఆణివార ఆస్థానం, 14న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానంపర్వదినం 17వతేదీ శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహిం చనున్నారు.ఆలయం లోపల ఈ వేడుక జరిపిస్తారు.ఈ సందర్భంగా 14వతేదీ మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధిచేయనున్నారు. ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉపఆలయాలు, మహాద్వారం వరకు నీటితో శుభ్రం చేయనున్నారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు, అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. 17వతేదీ ఆలయంలో ఆణివార ఆస్థానం జరగనుంది. ఆ రోజు సాయంత్రం ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి సువాసనల పుష్పపల్లకిపై ఊరేగుతారు. ఈ రెండు పర్వదినాల సందర్భంగా 13వతేదీ సోమవారం, 16వతేదీ గురువారం దర్శనాలకు ఫార్సు లేఖలు స్వీకరించరు. జూలై 17న కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలను రద్దు చేశారు.



# టిటిడి కపిలేశ్వరస్వామి ఉన్నతపాఠశాల విద్యార్థులకు నగదుతో సన్మానం

**తిరుమల,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ తాటితోపువెంకటపతి నగర్‌లో నిర్వహిస్తున్న కపిలేశ్వరస్వామి ఉన్నత పాఠశాల విద్యార్థులకు నగదు సన్మానం చేశారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు పాఠశాల పూర్వ విద్యార్థులు నగదు వెండి డాలర్లతో సన్మానించారు.ఈ పాఠశాలలో చదివిన 10వ తరగతిలో 562/600 మార్కులు సాధించిన ప్పి. జనని ప్రథమ స్థానంలో నిలిచింది.విద్యార్థినికి పూర్వ విద్యార్థులు 25వేల రూపాయలు నగదు బహుమతి, 10గ్రాముల వెండి డాలరు బహూకరించారు. పాఠశాల పట్ల వారికున్న భక్తిని ఔదార్యాన్ని చాటుకున్నారు. రెండవ ర్యాంక్ సాధించిన 545/600 మార్కులు సాధించిన చిరంజీవి విజయ దుర్గకు 10వేల నగదు,10 గ్రాముల వెండి డాలర్‌తో సత్కరించారు.ఈ పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు పండిట్ నాగేంద్ర నాయక్ ఇద్దరు విద్యార్థులకు 1,500రూపాయలు , వెయ్యి వెయ్యి రూపాయలు నగదుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు నంబూరి రెడ్డి దినేష్, దొరబాబు,శివ కృష్ణ,దీనా రెడ్డి ,వసంత, అశోక్ పాల్గొన్నారు. మంచిగా చదువుకుంటే అన్ని సమస్యలకు సమాధానమని మన స్థితిగతులను మార్చే శక్తివంతమైన సాధనమని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే విద్యా సంవత్సరంలో 540 మార్కులు పైబడిన విద్యార్థులకు వెండి డాలర్లతో సత్కరిస్తానని హామీ ఇచ్చారు. బాగా చదివే విద్యార్థులకు ఎల్లవేళలా తాము అండగా నిలబడతామని భరోసా ఇస్తూ ప్రస్తుతం పదవ తరగతిలో ఉన్న విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.కృష్ణమూర్తి పూర్వ విద్యార్థుల సహృదయతను, ఔదార్యాన్ని అభినందించి వారిని దుశ్శాలువలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.టిటిడి యాజమాన్యం కల్పించిన సౌకర్యాలను తల్లిదండ్రులు వారి బిడ్డల కోసం సద్వినియోగం చేసుకొని తమ బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు.

# భార్యపై విచక్షణారహితంగా భర్త దాడి

**తిరుపతి,జులై 4ప్రభాతవార్తప్రతినిధి:**ప్రవర్తన సరిగా లేదని, మాట వినడంలేదని భార్యపై భర్త విచక్షణారహితంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ సంఘటన తిరుపతి నగరం తూర్పు పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల చేను లో చోటు చేసుకుంది. చింతల చేనుకు చెందిన మహిళకు చిత్తూరుకు చెందిన రాజేష్‌తో కొన్నేళ్ళ క్రిందట వివాహమైంది.వీరికి 14యేళ్ల బాలిక, 12 యేళ్ల బాలుడు ఉన్నారు. వివాహమైన రెండు సంవత్సరాలు అత్తమామల సంపాదనలతో కుటుంబం సాగింది.పది సంవత్సరాల నుండి బలవంతంగా పడుపు వృత్తిలోకి దింపి ధనార్జన చేయిస్తున్నారు. ఆమె కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురై ఆ వృత్తిని వదలిపెట్టింది. దీంతో భర్త పెట్టే వేధింపులు తట్టుకోలేక ఆమె పుట్టింటికి చేరింది. భర్త చేసిన తప్పులు బయటపడతాయని మహిళ తమ్ముడుప్రసాద్ తన కూతురిపై అసభ్యంగా ప్రవర్తించాడంటూ మహిళా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులకు ఆశ్చర్యం కలిగించే విషయాలు తెలిశాయి. మామయ్యపై మా నాన్న బలవంతంగా తప్పుగా చెప్పించాడని బాలిక వెల్లడించింది. తనకు సం బంధించిన విషయాలు బయటపెడుతుందని భార్యపై భర్త బంధువులు దాడికి దిగారు. ఆయన స్వప్రయోజనాలకులోను తీసుకొని 50లక్షలతో నిర్మించుకున్న రెండు అంతస్తుల భవనానికి అప్పు తీరే వరకు కాపురానికి రమ్మంటున్నాడని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. 112కు కాల్ చేసిన బాధితురాలు తనకు ప్రాణహాని ఉందని పోలీసులు రక్షణ కల్పించాలంటూ వాపోయింది.

# వ్యవసాయ భూముల బదలాయింపు సులభతరం

## వారసత్వ భూములకు ఆటో మ్యుటేషన్ విధానం

## రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే రెవెన్యూ రికార్డుల్లో వారసుల పేర్లు

## రూ.10లక్షల లోపు విలువైన భూమికి స్టాంప్ డ్యూటీ కేవలం రూ.100

## వీలునామా లేకపోతే రిజిస్ట్రేషన్ సమయంలో ఎఫ్‌ఎంసి తప్పనిసరి

**విజయవాడ,జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌లో వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూముల బదలాయింపు ప్రక్రియను ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. ఇప్పటికే నామమాత్రపు స్టాంప్ డ్యూటీతో రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతించింది. ఈ క్రమంలోనే మరో నిర్ణయం అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. వారసత్వ ఆస్తుల పంపకాల దస్తావేజు రిజిస్ట్రేషన్ పూర్తికాగానే, ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ (రెవెన్యూ రికార్డుల్లో పేరు మార్పిడి) జరిగేలా కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ నిర్ణయంతో భూ యజమానులు మ్యుటేషన్ కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు తప్పనున్నాయి.గతంలో కుటుంబ పెద్ద మరణానంతరం వారసులు తమ పేర్ల మీదకు భూమిని మార్చుకోవాలంటే ఎన్నో ఇబ్బందులు పడేవారు. ముందుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ (ఎఫ్‌ఎంసీ) కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత రెవెన్యూ అధికారులను ఆశ్రయించి మ్యుటేషన్ చేయించుకోవాల్సి వచ్చేది. ఈ ప్రక్రియ ఆలస్యం కావడంతో పాటు, రైతులకు శ్రమ, ఖర్చుతో కూడుకున్నదిగా ఉండేది.తాజా విధానం ప్రకారం, కుటుంబ సభ్యులు తమ మధ్య ఆస్తులను పంచుకుంటూ రాసుకున్న పంపకాల దస్తావేజును సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించిన వెంటనే, ఆ సమాచారం ఆన్‌లైన్‌లో రెవెన్యూ శాఖకు చేరుతుంది. దీని ఆధారంగా రెవెన్యూ రికార్డుల్లో వారసుల పేర్లను నమోదు చేసే ఆటో మ్యుటేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. దీంతో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఏకకాలంలో జరిగిపోతాయి. వీలునామా లేకపోతే ఎఫ్‌ఎంసీ తప్పనిసరి అవుతుంది.అయినప్పటికి ఈ ప్రక్రియలో ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిబంధనను చేర్చింది. కుటుంబ పెద్ద (తాత, తండ్రి లేదా తల్లి) ఎలాంటి వీలునామా రాయకుండా మరణిస్తే, వారసులు ఆస్తి పంపకాల దస్తావేజును రిజిస్ట్రేషన్ చేసే సమయంలో తప్పని సరిగా ఎఫ్‌ఎంసీ సమర్పించాల్సి ఉంటుంది. వీలునామా ఉంటే ఈ నిబంధన వర్తించదు.గతంలో ఏపీ ప్రభుత్వం వారసత్వ భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రూ. 10లక్షల లోపు విలువైన వ్యవసాయ భూమికి కేవలం రూ. 100స్టాంప్ డ్యూటీగా, రూ.10లక్షలు దాటితే రూ. 1,000గా నిర్ణయించింది. ఇప్పుడు రిజిస్ట్రేషన్‌ను మ్యుటేషన్‌తో అనుసంధానించడం వల్ల రైతులకు పూర్తిస్థాయిలో హక్కులు వేగంగా లభిస్తాయి. పట్టాదారు పాస్‌పుస్తకాలు సకాలంలో చేతికి అందడంతోపాటు ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు పొందడంకూడా సులభతరమవుతుంది. ఈ సమీకృత విధానం పరిపాలనలో పారద ర్శకతను పెంచడంతో పాటు, రైతులకు భరోసా కల్పిస్తుందని అధికారులు వివరిస్తున్నారు.

# అమరావతి రైతులను మోసగించిన సిఎం: మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ.జూలై4,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రైతులను సీఎం చంద్రబాబు మోసం చేసారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. అమరావతిలో కట్టడాలకే వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని, రైతులకు ఎప్పుడు న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అమరావతిని అప్పుల కుప్పగా మార్చుతున్నారని, ఎప్పటి లోగా నిర్మాణాలు పూర్తి చేస్తారో చెప్పటం లేదని వ్యాఖ్యానించారు. అసలు అమరావతికి ఎంత ఖర్చు చేస్తున్నారు.. ఎంత అవసరమో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే రూ 50 వేల కోట్లు రాజధాని పేరుతో అప్పులు చేసారని చెప్పు కొచ్చారు. జగన్ పైన విమర్శలు చేసేందుకు.. తిట్టేందుకు ముందుకు వచ్చే మంత్రులు తమ శాఖల పని తీరు గురించి మాత్రం మాట్లాడరని మండిపడ్డారు. మావిగన్ అంటే మంత్రులు భయ పడుతున్నారని వ్యాఖ్యానించారు.సింగపూర్ తరహా రాజధాని నిర్మాణంచేస్తామని, చివరకు మున్సిపాల్టీ చేస్తున్నారని పేర్ని నాని చెప్పుకొచ్చారు. రాజధానిలో పేదలకు ఇచ్చిన 50 వేల పట్టాలు రద్దు చేసారని గుర్తు చేసారు. రాజధాని పేరుతో దోపిడీ ప్రజలకుకళ్లకు కట్టినట్లుగా కనప డుతోందని చెప్పారు. అమరావతి రైతులను కలి సేందుకు వెళ్తేదాడులుచేస్తారని, ఇదేం రాజకీ యమని ప్రశ్నించారు. రైతుల కష్టాలు చూసేం దుకు మళ్లీ అమరావతి వెళ్తాం, రైతులను కలుస్తామని పేర్ని నాని ప్రకటించారు.

# అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవం: ముళ్లపూడి రేణుక

**విజయవాడ జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో వేగంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసహనం, భయంతో కొత్త వివాదాలకు తెరలేపుతున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపూడి రేణుక విమర్శించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజల దృష్టిని అభివృద్ధి నుంచి మళ్లించేందుకే 'మామిగం' వంటి కొత్త రాజకీయ నాటకాలకు శ్రీకారం చుడుతు న్నారని ఆరోపించారు.

గతంలో మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టిన జగన్‌కు ప్రజలు ఎన్నికల్లోనే గట్టి తీర్పు ఇచ్చారని ఆమె గుర్తు చేశారు. అయినప్పటికీ అమరావతిపై మళ్లీ రాజకీయాలు చేయడం ఆయన రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. అమరావతి కేవలం ఒక ప్రాంతం కాదని, అది ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని రేణుక స్పష్టం చేశారు. పార్లమెంట్ ఆమోదించిన చట్టబద్ధ రాజధానిపై ఇష్టానుసార వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ వ్యవస్థల పట్ల గౌరవం లేకపోవడానికే నిదర్శనమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధాని అమరావతి అయితే, జగన్ శాశ్వత నివాసం మాత్రం బెంగళూరు ప్యాలెస్ అని ఆమె విమర్శించారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు కాలేజీలకు వచ్చి ఖాళీగా కూర్చోవల్సిన పరిస్థితి ఏర్పడింది. కాలేజీలు ప్రారంభమై నెల రోజులు దాటినా ఇప్పటి వరకు తెలుగు మీడియం విద్యార్థులకు పుస్తకాలు అందజేయలేదు. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వడంతో వారికి క్లాసులు కొనసాగుతుండగా.. తెలుగు మీడియం విద్యార్థులు మాత్రం ఖాళీగా కూర్చో వల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని 436 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉండగా వాటిల్లో కొన్నింటికి మాత్రమే తెలుగు మీడియం బుక్స్ అందాయి. రాష్ట్రంలోని 85 శాతానికి పైగా ప్రభుత్వ జూనియర్ కాలేజీవిద్యార్థులకు తెలుగు మీడియం బుక్స్ ఇప్పటికీ చేరలేదు. జూన్1నుంచి కొత్త విద్యాసంవత్సరం2026-27 ప్రారంభమైంది. అప్పటినుంచివిద్యార్థులు కాలేజీలకు వస్తున్నారు. మొదటి సంవత్సరంలో ఇప్పటి వరకు సుమారు 62వేల మంది విద్యార్థులు చేరగా..వారిలో 35వేల మంది వరకు తెలుగు మీడియం విద్యార్థులున్నారు. మిగిలిన వారు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులున్నారు. ఈ ఏడాదిలో సిలబస్ కూడా మారింది. ఈ నేపథ్యంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు కొత్త సిలబస్‌ను ప్రింట్ చేసి ఇస్తేనే క్లాసులు బోధించడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ల కొరత తీవ్రంగా ఉంది. మంజూరైన పోస్టుల్లో సుమారు 70శాతం పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. వాటిల్లో గెస్ట్ లెక్చరర్లతో పాఠాలు బోధిస్తున్నారు. యూనివర్సిటీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 11 యూనివర్సిటీల్లో 2500కిపైగా అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోనూ సౌకర్యాలతో పాటు, అధ్యాపకుల కొరత ఉంది. కొద్ది రోజులక్రితం నేషనల్ మెడికల్ కౌన్సిల్ ..ప్రభుత్వమెడికల్ కాలేజీల్లో ఉన్న లోపాలను సరిచేసుకోవాలని సూచించింది. ఈనేపథ్యంలో ఈ ఏడాది కూడా విద్యార్థులకు సమస్యలతోనేస్వాగతంపలికింది.

# సమస్యలతో విద్యా సంవత్సరానికి స్వాగతం

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో 2026-27 విద్యా సంవత్సరం జూన్ 1 నుంచి ప్రారంభమైంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలు జూన్ 1 నుంచి ప్రారంభం కాగా, జూన్ 8 నుంచి డిగ్రీ, పీజీ కాలేజీలు ప్రారంభమయ్యాయి. జూన్ 15 నుంచి పాఠశాలలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతోపాటు అధ్యాపకుల కొరత కూడా కొనసాగుతోంది. ఈ ఏడాది ప్రత్యేకంగా పాఠశాల స్థాయి నుంచి జూనియర్ కాలేజీల వరకు విద్యార్థులందరికీ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను అందించాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15 నుంచి పాఠశాల విద్యార్థులతోపాటు, జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా ఉదయం పూట అల్పాహారం అందిస్తోంది. అయితే ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి కాకుండా విడతల వారీగా మొదలుపెట్టనుంది. ఇదిలా ఉంటే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాల కొరతతోపాటు టీచర్ల కొరత కూడా ఉంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ల కొరతతోపాటు ఇప్పటి వరకు తెలుగు మీడియం విద్యార్థులకు పుస్తకాలు సైతం అందజేయలేదు. ఇక రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పరిస్థితి కూడా ఇందుకు తీసిపోలేదు. ఉన్నవి 129 డిగ్రీ కాలేజీలే అయినా వాటిలో 70 శాతానికిపైగా అధ్యాపకులు లేరు. ఉన్నత విద్యా సంస్థలైన యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూనివర్సిటీల్లో 80 శాతానికి పైగా అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాకతీయ యూనివర్సిటీతోపాటు మరికొన్ని యూనివర్సిటీల్లో చాలా డిపార్ట్‌మెంట్లకు ప్రొఫెసర్లు లేరు. చివరికి హెచ్‌వోడీలుగా అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది నుంచి మరో 2250కి పైగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ క్లాసులను ప్రారంభించడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4679 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ క్లాసులను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు 24,562 ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రీ ప్రైమరీ నుంచి హైస్కూల్, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఎంబీబీఎస్ కోర్సుల వరకు సుమారు కోటి మంది విద్యార్థులు తమ విద్యను కొనసాగిస్తున్నారు. అత్యధికంగా పాఠశాల స్థాయిలో 62లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. సర్కారు స్కూళ్లలో టీచర్ల కొరత అయోమయానికి గురిచేస్తోంది. కేంద్ర విద్యాశాఖ



విడుదల చేసిన సమగ్ర శిక్ష పీఏబీ నివేదిక రాష్ట్ర విద్యా వ్యవస్థలోని ఎన్నో అంశాలను బహిర్గతం చేసింది. రాష్ట్రంలో మొత్తం 30,057 ప్రభుత్వ స్కూల్స్ (69.7 శాతం)ఉండగా, వాటిలో చదువుతున్నది 26.29 లక్షల (35.3 శాతం) స్టూడెంట్స్ మాత్రమే. కానీ రాష్ట్రంలో ఉన్న 12,474 (28.9 శాతం) ప్రైవేటు స్కూళ్లలో 47.52 లక్షల (63.7 శాతం) మంది చదువుతున్నారు. రాష్ట్రంలోని 4,739 ప్రైమరీస్కూళ్లు ఒక్క టీచర్‌తోనే కొనసాగుతున్నాయి. అప్పర్ ప్రైమరీ లెవల్లోనూ సింగిల్ టీచర్ బడుల సంఖ్య 80 నుంచి 93కి పెరిగింది. అప్పర్ ప్రైమరీలో పీపుల్ టీచర్‌రేషియో(పీటీఆర్) 14.8 నుంచి 18.6 శాతానికి పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 11,801 ప్రైమరీ స్కూళ్లలో (60శాతం) 30 కంటే తక్కువ మంది విద్యార్థులే ఉన్నారు. ఒక్క విద్యార్థి కూడా లేని జీరో ఎన్ రోల్‌మెంట్ బడుల సంఖ్య కూడా 1,809 నుంచి 1,997కు పెరిగింది. అప్పర్ ప్రైమరీలోనూ జీరో ఎన్‌రోల్ మెంట్ బడుల సంఖ్య 39 నుంచి 49కి చేరింది. రాష్ట్ర వ్యా



ప్తంగా 6,791 ప్రైమరీ స్కూళ్లలో 15 మంది కంటే తక్కువ మంది స్టూడెంట్లు ఉన్నారు. రాష్ట్రంలో సెకండరీ స్థాయిలో డ్రాపౌట్ రేటు గతేడాది 8 శాతం ఉండగా, ఇప్పుడు 10.5 శాతానికి పెరిగింది. ఇది జాతీయ సగటు 8.2 శాతం కంటే ఎక్కువ. బడుల్లో త్రాగునీరు, కరెంటు లాంటి సదుపాయాలు 95 శాతానికి పైగా బడుల్లో కల్పించినప్పటికీ నాణ్యమైన విద్య అందించడంలో మాత్రం రాష్ట్రం వెనుకబడే ఉందని నివేదిక ఎత్తిచూపింది. రాష్ట్రంలో ఉన్న 14 డైట్ కాలేజీల్లో మంజూరైన 286 పోస్టుల్లో ఏకంగా 151 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలు ఈ ఏడాది కూడా ఫీజుల భారాన్ని మోయక తప్పడం లేదు. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజు నియంత్రణ చట్టం వస్తుందని ఆశతో ఎదురు చూడటం.. తీరా విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి రాకపోవడంతో తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణ చట్టం ఈ ఏడాది 2026-27 కూడా రాలేదు. ఫీజు నియంత్రణ చట్టం ఇప్పటి వరకు రాకపోవడంతో ఈ ఏడాది కూడా రాష్ట్రంలోని సుమారు 12 వేల ప్రైవేటు స్కూల్స్‌లో చదువుతున్న సుమారు 32 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు లక్షల్లో ఫీజులను చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రైవేటు స్కూల్స్‌కి సంబంధించి ఫీజుల వసూలులో హైదరాబాద్ నగరం దేశంలో రెండో స్థానంలో ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ తరువాత ప్రైవేటు స్కూల్స్‌లో అడ్మిషన్లకు లక్షల్లో డొనేషన్లను వసూలు చేస్తుండటమే కాకుండా.. ఏడాది ఫీజు సైతం లక్షల్లో ఉంటుంది. ఇద్దరు పిల్లలను ప్రైవేట్ స్కూల్‌లో చదివించాలంటే ఉద్యోగస్తులు తాము సంపాదిస్తున్న దాంట్లో సగానికిపైగా వారి పిల్లల ఫీజులకే ఖర్చు చేయాల్సి వస్తోంది. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణ కోసం 2017లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతి రావు ఛైర్మన్‌గా కమిటీని ఏర్పాటుచేసింది. అప్పటి నుంచి ఫీజు నియంత్రణ చట్టం కోసం తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. జూన్ 1 నుంచే ప్రారంభమైన జూనియర్ కాలేజీల్లోనూ సమస్యలు నెలకొన్నాయి. ఇంటర్‌బోర్డు అనుమతి లేకుండానే రాష్ట్రంలోని 1000కి పైగా ప్రైవేటు జూనియర్ కాలేజీలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ఇంటర్ బోర్డు అనుబంధ గుర్తింపు కోసం సుమారు 1424 కాలేజీలు దరఖాస్తు చేసుకోగా వాటిలో శనివారం వరకు కేవలం 358 కాలేజీలకు మాత్రమే ఇంటర్ బోర్డు అనుమతి ఇచ్చింది. ప్రైవేటు జూనియర్ కాలేజీలకు సంబంధించి 2025-26విద్యా సంవత్సరంలో 1405 కాలేజీలకు అనుమతి ఇవ్వగా ఇపుడు 358 కాలేజీలకు మాత్రమే గుర్తింపును ఇచ్చింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో తెలుగు మీడియం బుక్స్ లేవు. ●

---

తమిళనాడు

మొదటి 50 రోజులు'విజయ్' వంతమయ్యాయి. అదే సమయంలో రెండో యుద్ధంకూడా మొదలయింది. మే10 న సిఎంగా ప్రమాణం చేసే వరకు విజయ్ సాగించిన సమరం మొదటిదైతే, ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం చేస్తున్న సమరం రెండోది. అది ఇప్పుడు కీలక దశకు చేరుకొంది. మొదటి యుద్ధానికి విజయ్ 'ఇమేజ్' సహకరిస్తే,రెండో యుద్ధం ఆయనసామర్థ్యానికి పరీక్షగా నిలుస్తోంది. 'ద్రవిడ' రంగు, రుచి, వాసన లేని పార్టీగా విజయ్ 'తమిళ వెట్రి కజగం (టివికె) పేరు తెచ్చుకొన్నా, దాదాపుఆరు దశాబ్దాల ద్రవిడ పార్టీల పాలనకు టివికె స్వస్తి పలికినా ఆ పార్టీలోకి వచ్చి చేరుతున్నవారంతా ద్రవిడ పార్టీల మూలాలున్నవారే అన్నది గమనించాల్సిన విషయం. ప్రభుత్వంలో ఉన్నచిన్న, పెద్ద అధికారులందరు కూడా రెండు ప్రధాన ద్రవిడ పార్టీలలో ఏదో ఒకదానికి మద్దతుదారులే. వారికి రుచించని విజయ్ విధానాలుచాలానే కనిపిస్తున్నాయి. మొదటి సారి ముఖ్యమంత్రి కావడం, తాను ప్రారంభించిన పార్టీని మొదటి సారి అధికారంలోకి తేవడంతో ఆ ప్రత్యేకత కనిపించేలా గత నెలన్నర రోజుల్లో విజయ్‌చాలా పథకాలే ప్రకటించారు. అదే సమయంలోనిత్యం తన ప్రభుత్వాన్ని కాపాడుకోవలసిరావడం కూడా అనివార్యమైంది.ఒక వంక రాష్ట్రంలో పాతుకుపోయిన డిఎంకె, అన్నాడిఎంకెలు విజయ్‌ని సిఎం పదవి నుంచి తప్పించడానికి యధాశక్తి ప్రయత్నిస్తున్నాయి. ఇటీవలి ఎన్నికల్లో డిఎంకె ఓడిపోవడంతో పాటు అధిపతి అయిన స్టాలిన్ కూడా ఓడిపోవడం ఆ పార్టీ నేతలకు ఎంత మాత్రం మింగుడు పడటం లేదు. దానితో విజయ్ వైపు నుంచి ఏ చిన్న అవకాశం దొరికినా దానిని ఉపయోగించుకోవాలని డిఎంకె చూస్తోంది. స్టాలిన్ తదనుగుణమైన వ్యాఖ్యలు పలుమార్లు చేశారు కూడా. విజయ్ ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గర పడుతున్నాయనీ, రాజకీయఅనుభవం లేని విజయ్ సంకీర్ణ ప్రభుత్వాన్ని నడపలేడనీ స్టాలిన్ సందర్భం దొరికినప్పుడల్లా బాహాటంగానే విమర్శిస్తున్నారు. దానికి నిదర్శనమా అన్నట్లు విజయ్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర ఒకటి గత వారం వెలుగులోకి వచ్చి పెనుసంచలనం సృష్టించింది. టివికె ప్రభుత్వం పడిపోయినట్లే కొన్ని

# రెండో సమరం!

**ఎ.వి.వి ప్రసాద్**

తమిళ పత్రికలు ప్రచారం చేశాయి. గతనాలుగు రోజులుగా తమిళ మీడియా విజయ్‌భవిష్యత్తుపై భిన్న కథనాలను కుప్పతెప్పలుగా వండి వడ్డిస్తున్నాయి. టివికె పార్టీకి చెందిన పదిమంది ఎమ్మెల్యేలకు రూ.35కోట్ల చొప్పున ప్రత్యర్థి వర్గంఎర వేసిందనీ, 'డీల్' దాదాపు ఖరారైన సమయంలో అది బయటపడిందనీ అంటున్నారు. దానితో తమిళరాజకీయం హఠాత్తుగా కొత్త మలుపు తిరిగింది. ఆ పదిమందిలో ఏడుగురు గోడదూకడానికి సిద్ధమయ్యారనీ, ప్లాన్ ప్రకారం జరిగి ఉంటే విజయ్ ప్రభుత్వం కూలిపోయి ఉండేదనీ ప్రచారమవుతోంది. ఆఎత్తుగడను ఇంటెలిజెన్స్ వర్గాలు సకాలంలో గుర్తించడం వల్ల బాగోతం బయటపడింది.



ముఖ్యమంత్రి విజయ్

వెంటనే పోలీసులు అప్రమత్తమై ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేయడంతో పరిణామాలు మరింత ఆసక్తికరంగా మారాయి. అరెస్టయిన ఆఐదుగురు డిఎంకె మాజీమంత్రి సెంథిల్ బాలాజీ అనుచరులని తేలడంతో కుట్ర ఎక్కడినుండి మొదలయిందో అందరికీ అర్థమైంది. ఓ యూట్యూబర్‌ను కూడా అరెస్టు చేసి పోలీసులు 'ఇంటరాగేట్' చేయడంతో ఇంకా చాలా విషయాలు వెలుగులోకి వచ్చాయి. టివికె ఎమ్మెల్యే ఇళయరాజా, మరికొందరు ఎమ్మెల్యేలతో డిఎంకె అధిష్ఠానం నిరంతరం 'టచ్'లో ఉందనీ, అందుకే స్పీకర్‌కు వ్యతిరేకంగా ఓటింగ్‌లో పాల్గొనవలసిందిగా వారిని కోరారనీ తెలుస్తోంది. స్పీకర్ వ్యతిరేక తీర్మానాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వాన్ని కూల్చాలనే విపక్ష సంకల్పం ఆఖరి దశలోబెడిసికొట్టింది. విజయ్ కూడా 'కొనుగోళ్ల' దారిలోనేవెళ్తున్నారనీ, డిఎంకె, మరికొన్ని పార్టీలలోని ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకొనే పనిలో నిమగ్నమయ్యారనీ అంటున్నారు. కొందరు విపక్ష ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి తిరిగి టివికె నుంచి పోటీ చేయించే వ్యూహం రూపొందించారనీ, అందుకు భారీగా ఖర్చుచేయడానికి కూడా సిద్ధమయ్యారనీ చెబుతున్నారు. ఆ విధంగా సొంతంగా పూర్తి మెజారిటీ సాధించే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.అయితే ఉన్నత స్థాయి అధికారులలో అధిక శాతం డిఎంకె మద్దతుదారులు కావడంతో వారిని తన దారిలోకి తెచ్చుకోవడం విజయ్‌కి పెద్ద తలనొప్పిగా ఉన్నదని పార్టీవర్గాలు అంటున్నాయి. ముఖ్యమంత్రి, మంత్రులు ఎన్ని ప్రకటనలు చేసినా క్షేత్రస్థాయిలో వాటినిఅమలు చేసేది అధికార వర్గమే గనుక వారిని తనవైపుతిప్పుకొనడానికి విజయ్ చాలా కష్టపడవలసి వస్తోందనే అంటున్నారు. ఇటువంటి సవాళ్లు పెరుగుతుండగా, గత శుక్రవారం విజయ్ ప్రభుత్వానికి గవర్నర్ తో కూడా ఢీకొనే పరిస్థితి ఎదురుకావడం మరో ఆసక్తికర పరిణామం. గవర్నర్ అర్లేకర్ మదురైలో సీనియర్ అధికారులతో సమీక్ష జరపడం ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారింది. దానిపై మంత్రి నిర్మల్ కుమార్ ఘాటుగా స్పందించడం, మరికొందరు మంత్రులువంతపాడడం ఇప్పుడు ప్రభుత్వాన్ని ఓ కుదుపు కుదుపుతోంది. ప్రభుత్వ విభాగాల పనితీరుపై గవర్నర్ సమీక్ష జరపడమేమిటని వారు ప్రశ్నిస్తున్నారు. మంత్రి వన్ని అరసు చేసిన విమర్శలు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాయి. సిపిఐ వంటి పార్టీలు కూడా రంగంలోకి దిగడంతో కొత్త వివాదం మరింతగా రాజుకొంటోంది. విజయ్‌కి ఇది నిజంగానే కొత్త తలనొప్పి అనే చెప్పాలి. విజయ్ ప్రభుత్వం ప్రమాణ స్వీకార సమయంలో ముప్పుతిప్పలు పెట్టిన గవర్నర్ ఇప్పుడు కొత్త వివాదానికి కారణమవడం చూస్తే లోక్‌భవన్ నుంచి కూడా విజయ్‌కి ముందుముందు సవాళ్లు ఎదురుకావొచ్చని అర్థమవుతుంది. ఈ రెండో సమరంలో విజయ్ సక్సెస్ కావడం ఆయన వ్యూహరచనపై ఆధారపడి ఉంటుంది. ముందు ముందు సంభవించే పరిణామాలు ఇంకెంత ఆసక్తికరంగా ఉంటాయో దీనిని బట్టే అర్థమవుతోంది. ●

---

బంగ్లాదేశ్

రెండేళ్లుగా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్‌మాజీ ప్రధాని షేక్ హసీనా ఎంతో సాహసోపేతమైన నిర్ణయాన్నే తీసుకున్నారు. ఈ ఏడాదే తాను స్వదేశానికి వెళతానని, బంగ్లా ప్రజల శ్రేయస్సుతోపాటు తన సొంతపార్టీ అవామీ లీగ్ కేడర్ సంరక్షణ కూడా తన బాధ్యత అనిచెపుతున్నారు. చావుకు తాను భయపడేదిలేదని, స్వదేశానికి వెళ్లాలన్నదే తమ అభిమతమని ఈ వారంలో ప్రకటించారు. బంగ్లాదేశ్‌లో కాందిశీకుల రిజర్వేషన్ల నుంచి మొదలైన ఉద్యమంతో ముస్లిం ప్రజానీకం ముస్లిమేతరులు, మైనార్టీలపై దాడులకు పూనుకోవడం, ఆస్తులు విధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఎంత కట్టడి చేసినప్పటికీ హసీనా హయాంలో ఈ ఉద్యమం పాక్‌ప్రేరేపిత ఉద్యమంగానే ముద్రపడింది. ప్రత్యేకించి భారత్ నుంచి బంగ్లాదేశ్‌ను వేరుచేసే లక్ష్యంతోనేహసీనా ప్రభుత్వాన్ని కూలదోశారన్నది అక్కడి మైనార్టీల వాదన. అంతేకాకుండా అమెరికా పరోక్షంగా తనను పదవీచ్యుతి చేసేందుకు కుట్రలుచేసిందని పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ వల్లెవేసినమాటలనే హసీనా కూడా చెప్పుకొచ్చారు. ఏదైతేనేమిరెండేళ్ల క్రితం నిర్బంధ రాజీనామాతో ఆమె అత్యవసరంగా దేశాన్ని వీడి భారత్‌లో ఆశ్రయంపొందుతున్న సంగతి తెలిసిందే. తదనంతరం వచ్చిన నోబెల్ పురస్కార గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలోని కేర్‌టేకర్ ప్రభుత్వం ఆమెను, ఆమె పార్టీని ఎంతగా ఇబ్బందులు పాలుచేయాలో అంతగాను చేసింది. ఈ రెండేళ్ల కాలంలో హసీనా పార్టీ కేడర్ నాయకులు నిర్బంధాలకు గురయ్యారు. వందలాది మందిని జైలుపాలు చేసారు. పార్టీ కేడర్ ఛిన్నాభిన్నం అయింది. ఈలోపు అనుకోకుండా వచ్చిన ఎన్నికల్లో ఆమె ప్రత్యర్థి పార్టీ బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ బిఎన్పీ విజయం సాధించడం మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు తారిక్ అన్వర్ లండన్‌లోని తన ప్రవాసం నుంచి వచ్చి ఎన్నికల్లో పోటీచేసి గెలవడం ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం వంటివి చకచకా సాగిపోయాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే హసీనా ఇప్పుడు హఠాత్తుగా తన స్వదేశం వెళతానని తెగేసి ప్రకటించడం వెనుక జరిగిన హఠాత్పరిణామాలేమిటన్న అంశంపైనే ఇప్పుడు ఎక్కువ చర్చలు సాగుతున్నాయి. భారత్

# మాతృభూమికి 'అవామీ' అధినేత!

**గన్ని మోహన్**

నుంచి ఒత్తిడి పెరుగుతోందా? లేక బంగ్లా ప్రభుత్వం ఆమెను అప్పగించాలని అంతర్జాతీయంగా భారత్‌పై ఒత్తిడిని పెంచుతుందా అన్నది ఒక అంచనా అయితే మరోవైపు అక్కడి స్థానిక ఎన్నికల్లో హసీనా పార్టీ అవామీ లీగ్‌కు పట్టు పెరుగుతున్నదని తెలుస్తోంది.దీనికితోడు నిషేధం ఉన్నప్పటికీ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆమె పార్టీ రివ్వున ఎగిసి పడుతోంది. స్థానిక ఎన్నికల్లో మంచి పట్టుకూడా వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా తారిక్ రెహమాన్ ప్రభుత్వం అవామీ లీగ్ పార్టీని స్థానిక ఎన్నికల్లో పోటీకి అనుమతించింది.అయితే వారు పార్టీ గుర్తుపై కాకుండా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేయాలని షరతులు విధించింది.



షేక్ హసీనా

బంగ్లాదేశ్ ప్రజలకున్న రాజకీయ హక్కులు, దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ, శాంతి భద్రతలు, విముక్తి పోరాటం స్ఫూర్తిని కొనసాగించేందుకే తాను బంగ్లాదేశ్‌కు తక్షణమే వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు బాహాటంగానే హసీనావైఖరి ఉత్కంఠ కలిగిస్తోంది. యూనస్ సర్కార్ హయాంలో మానవాళిపై ఆమె పార్టీ ప్రభుత్వం హయాంలో నిర్వహించిన నేరాలకు సంబంధించి ఆమెకు మరణశిక్ష విధించిన వైనాన్ని అటు బిఎన్‌పి, ఇటు జమాత్ ఇస్లామి పార్టీలు ఆమెను హెచ్చరిస్తున్నాయి. వీటికితోడు అనేక కేసులు ఆమెపై కోర్టుల్లో విచారణకు సిద్ధంగా ఉన్నాయి. వీటిపై స్పందించిన హసీనా 1975లోనే నా తల్లితండ్రులు, సోదరులు ఇంచుమించు మొత్తం కుటుంబాన్ని పోగొట్టుకున్నానని, తనపై హత్యాయత్నాలు కూడా జరిగాయని ఆమె గుర్తుచేసారు. తనను అంతం చేసేందుకు అనేక కుట్రలు జరిగాయని, ప్రతి కుట్రను భగ్నం చేసామని ఆమె చెపుతున్నారు. బంగ్లాదేశ్ ప్రజలవైపు తాను ఉన్నందువల్లనే వారి ఆశీస్సులే తనను రక్షించాయని చెపుతున్న హసీనా ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో తన పార్టీ కేడర్ పోటీ చేసేవిధంగా వారిలో మరింత నైతిక స్థైర్యం నింపేందుకే బంగ్లాదేశ్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. బిఎన్‌పి సర్కారు, యూనస్ కేర్‌టేకర్ సర్కారుపై ఆమె లెక్కలేనన్ని విమర్శలుచేసారు. ఇన్నీ ఆమె చెప్పేందుకు సజావుగానే ఉన్నప్పటికీ బంగ్లాదేశ్‌లో కాలుపెట్టిన వెంటనే ఆమెను అరెస్టు చేయకుండా ఉంటారా? పెండింగ్ కేసులను విచారణ షురూ చేయకపోతారా అన్నదే ఇప్పుడు ఆమె కేడర్‌లో నలుగుతున్న ప్రధాన చర్చ. అన్నింటికంటే ప్రధానంగా అత్యున్నత న్యాయస్థానం యూనస్ హయాంలో ఆమెకు మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఈ కేసు ఇప్పుడు ఎటువెళుతుంది. తారిక్ అన్వర్ ప్రభుత్వం ఈకేసులను కొట్టివేస్తుందా? అంతర్జాతీయ సమాజం తారిక్ సర్కార్‌పై ఒత్తిడి పెంచుతుందా? అన్నదే తేలాల్సి ఉంది. అటు చైనా, ఇటు పాకిస్తాన్‌లవైపే మొగ్గుచూపిస్తున్న తారిక్ అన్వర్ ప్రభుత్వ ధోరణులు చూస్తుంటే చైనా చెప్పినట్లు చేసేందుకు తారిక్ అన్వర్ ప్రభుత్వం తలూపుతున్నదనే భావన రాజకీయ నిపుణుల్లో వ్యక్తం అవుతోంది. అదే జరిగితే భారత్ ఉపేక్షించే పరిస్థితులు ఎంతమాత్రం ఉండవు. తారిక్ అన్వర్ ప్రభుత్వం అంతర్జాతీయంగా తమపై ఒత్తిడి పెంచేందుకే హసీనా వ్యూహాత్మక జిమ్మికులకు పాల్పడుతున్నట్లు చెప్పుకొచ్చినా హసీనా బంగ్లాదేశ్‌లో తిరిగి కాలుమోపడం మాత్రం ఖాయం అన్నది ఖరారయిపోయింది. అపుడు బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్‌పార్టీ నేతలు, కేడర్‌కు కొత్త చైతన్యం వచ్చినట్లవుతుంది. అయితే నిషేధం కొనసాగుతున్న తరుణంలో హసీనా బంగ్లాదేశ్‌కు వెళ్లి ఎలా నెగ్గుకు రాగలరన్నదే ఇప్పుడు అంతుబట్టని ప్రశ్న.అలాగే శిక్షలు పడిన కేసులనుంచి ఆమె ఎలా తప్పించుకోగలరన్నదే మిలియన్‌డాలర్ల ప్రశ్నగా మారుతోంది. ●

---

# ఐరోపా హీట్ డోమ్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు తాజా హెచ్చరిక

**డి జె మోహన రావు**

ఐరోపాను కమ్మేసిన ఈ అసాధారణ వేడి మరో సాధారణ వేసవి కాదు. వాతావరణ మార్పు ఇకపై పర్యావరణ సమస్య మాత్రమే కాదని, అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ వాణిజ్యం, ప్రజారోగ్యం, వలసలు, భద్రతను ఒకేసారి ప్రభావితం చేసే సంక్షోభంగా మారిందని ఈ హీట్‌డోమ్ స్పష్టం చేస్తోంది. ఐరోపా ప్రస్తుతం తన ఆధునిక చరిత్రలోనే అత్యంత తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటోంది. సాధారణంగా ఆహ్లాదకరమైన వేసవులకు పేరుగాంచిన స్పెయిన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, హంగేరీ వంటి దేశాల్లో జూన్, జులై నెలల్లోనే ఉష్ణోగ్రతలు 40నుంచి 45డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతున్నాయి. ఈ అసాధారణ పరిస్థితికి కేంద్రబిందువుగా నిలిచింది హీట్ డోమ్ అనే వాతావరణ వ్యవస్థ. శాస్త్రీయంగా చూస్తే హీట్ డోమ్ అనేది ఒక ప్రాంతంపై బలమైన అధిక పీడన వ్యవస్థ చాలా రోజుల పాటు స్థిరంగా కొనసాగడం వల్ల ఏర్పడే పరిస్థితి. ఈ అధిక పీడన మండలం ఒక మూతలా పనిచేసి భూమి నుంచి పైకి వెళ్లే వేడి గాలిని బయటకు వెళ్లనివ్వదు. బదులుగా ఆ గాలిని మళ్లీ కిందికి నొక్కడం వల్ల వేడి నిరంతరం పేరుకుపోయి ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతాయి. అదే సమయంలో మేఘాల అభివృద్ధి, వర్షపాతం కూడా అణచివేయబడతాయి. సహారా ఎడారి నుంచి వచ్చే వేడి గాలులు చేరితే పరిస్థితి మరింత తీవ్రమవుతుంది. ఇలాంటి హీట్ డోమ్‌లు ఏర్పడటానికి ఎగువ వాయుమండలంలో ఏర్పడే ఒమేగా బ్లాక్ అనే స్థిరమైన గాలి ప్రవాహ నమూనా కూడా ప్రధాన కారణాల్లో ఒకటిగా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈప్రభావం పగటి పూటకే పరిమితం కావడం లేదు. అనేక ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 20డిగ్రీల సెల్సియస్ కంటే దిగువకు పడిపోకపోవడంతో ట్రాపికల్ నైట్స్ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అంటే సూర్యాస్తమయం తర్వాత కూడా చల్లదనం లేకుండా ఉక్కపోత కొనసాగుతోంది. ప్రపంచ సగటుతో పోలిస్తే ఐరోపా దాదాపు రెండు రెట్లు వేగంగా వేడెక్కుతోంది. అందువల్ల ఇలాంటి తీవ్ర ఉష్ణోగ్రత ఘటనలు మరింత తరచుగా, మరింత తీవ్రంగా నమోదవుతున్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఐరోపాలో ఈపరిస్థితులు మరింత ప్రమాదకరంగా మారడానికి అక్కడి భౌగోళిక పరిస్థితులు, మౌలిక సదుపాయాలే ఒక కారణం. అక్కడి భవనాలు తీవ్రమైన చలిని తట్టుకునేలా నిర్మించబడటంతో వేసవిలో వేడిని బయటకు పంపకుండా లోపలే నిల్వ చేస్తాయి. పగటిపూట రహదారులు, కాంక్రీటు నిర్మాణాలు, పట్టణ ప్రాంతాలు గ్రహించిన వేడిని రాత్రిపూట కూడా విడుదల చేస్తుంటాయి. ఫలితంగా ప్రజలకు ఉపశమనం లభించడంలేదు. వృద్ధులు, చిన్నపిల్లలు, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నవారిపై దీని ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. తీవ్ర ఉష్ణోగ్రతలు అదనపు మరణాల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతున్నాయని ప్రజారోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పుల మరో కీలక ప్రభావం క్లైమేట్ మైగ్రేషన్. ఉత్తర ఆఫ్రికా, మధ్య ప్రాచ్యదేశాల్లో తీవ్రమైన వేడి, నీటి కొరత, వ్యవసాయ సంక్షోభం మరింత పెరిగితే లక్షలాది మంది ఐరోపావైపు వలస వెళ్లేపరిస్థితులు ఏర్పడవచ్చు.ఇది ఇప్పటికే సవాలుగా మారిన వలస సమస్యను మరింత తీవ్రతరం చేయడంతో పాటు రాజకీయ, సామాజిక, భద్రతాపరమైన ఒత్తిడిని పెంచే అవకాశంఉంది. ఆర్థికంగా కూడా ఈ ప్రభావం తీవ్రమైనదే. దీర్ఘకాలం కొనసాగే హీట్‌డోమ్ నిర్మాణ, తయారీ, బహిరంగ పనుల రంగాల్లో ఉత్పాదకతను గణనీయంగా తగ్గిస్తుంది. కరువు పరిస్థితులు ఏర్పడితే రైన్, డాన్యూబ్ వంటి ప్రధాననదుల్లో నీటి మట్టాలు తగ్గి జలరవాణాకు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి పరిశ్రమలపై ప్రభావం పడుతుంది. వ్యవసాయ దిగుబడులు తగ్గి ఆహార భద్రతపై ఒత్తిడి పెరుగుతుంది. శీతలీకరణ అవసరాలు పెరగడంతో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతోంది. కొన్ని



ప్రాంతాల్లో తీవ్ర వేడికి రైల్వేపట్టాలు వంగిపోవడం, అడవుల్లో కార్చిచ్చులు చెలరేగడంవల్ల రవాణా, పర్యాటక రంగాలు కూడా దెబ్బతింటున్నాయి. ఇది ఇక ఐరోపాకు మాత్రమే పరిమితమైన వాతావరణ ఘటన కాదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఇంధన భద్రత, అంతర్జాతీయ వాణిజ్యం, సరఫరా గొలుసులపై ప్రభావం చూపుతున్న ప్రపంచస్థాయి సవాలుగా మారింది. ఐరోపాలో పారిశ్రామిక ఉత్పత్తి మందగిస్తే రసాయనాలు, యంత్రాలు, ఆటోమొబైల్ విడిభాగాల ప్రపంచ సరఫరా దెబ్బతింటుంది. గోధుమలు, ఆలివ్ ఆయిల్, వైన్ వంటి వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులు తగ్గడం ప్రపంచ ఆహార ధరలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఐరోపా సమాఖ్య భారత్‌కు మూడో అతి పెద్ద వాణిజ్య భాగస్వామి. 2025లో ఇరుపక్షాల మధ్య వస్తువుల వాణిజ్య విలువ సుమారు12.74 లక్షల కోట్లకు చేరింది. అందువల్ల అక్కడి వాతావరణ సంక్షోభం భారత్‌పై కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఐరోపాలో పారిశ్రామిక ఉత్పత్తి, వినియోగం మందగిస్తే భారతదేశం నుంచి ఎగుమతి అయ్యే వస్త్రాలు ఇంజినీరింగ్ ఉత్పత్తులు, రసాయనాలు, ఆటోమొబైల్ విడి భాగాలు, రత్నాలు, ఆభరణాలకు డిమాండ్ తగ్గవచ్చు. నౌకాశ్రయాలు, అంతర్గత జల మార్గాలు, రైల్వేలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు ఏర్పడితే భారత ఎగుమతులు ఆలస్యమవడంతో పాటు రవాణా వ్యయాలు పెరిగి ఎగుమతిదారుల పోటీతత్వం దెబ్బ తినే అవకాశంఉంది. అయితే ఈ సంక్షోభం కొన్ని అవకాశాలను కూడా సృష్టిస్తుంది. ఐరోపాలో వ్యవసాయ దిగుబడులు తగ్గితే ఆహార దిగుమతుల అవస రం పెరుగుతుంది. దీనిని భారత్ వ్యవసాయ ఉత్పత్తులు, సముద్ర ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతులను విస్తరిం చుకునే అవకాశంగా మలుచుకోవచ్చు. అయితే ఇందుకు ఐరోపా నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు, ఆహార భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. మరోవైపు, తక్కువ కార్బన్ ఉద్గారాలతో తయారైన ఉత్పత్తులకు ఐరోపా మరింత ప్రాధాన్యం ఇస్తోంది. ఇందుకోసం కార్బన్‌బోర్డర్ అడ్జస్ట్మెంట్ మెకానిజం అమలు చేస్తోంది. అధిక కార్బన్ ఉద్గారాలతో తయారైన దిగుమతి ఉత్పత్తులపై అదనపు కార్బన్ వ్యయాన్ని విధించే ఈ విధానం వల్ల భారతీయ ఉక్కు, అల్యూమినియం, సిమెంట్ వంటి ఉత్పత్తుల ఎగుమతుల వ్యయం పెరిగే అవకాశంఉంది. అందు వల్ల భారత పరిశ్రమలు గ్రీన్‌టెక్నాలజీ, ఇంధన సామర్థ్యం, తక్కువకార్బన్ ఉత్పత్తి విధానాల వైపు వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. ఈ కోణంలో చూస్తే, ఐరోపా హీట్ డోమ్ భారత్‌కు ఒక హెచ్చరిక మాత్రమే కాదు, గ్రీన్ తయారీ ద్వారా ప్రపంచ మార్కెట్లో కొత్త అవకాశాలను అందిపుచ్చు కునే అవకాశాన్ని కూడా కల్పిస్తోంది. హీట్ డోమ్‌లు సాధారణంగా వాతావరణ ప్రసరణలో మార్పులు వచ్చిన తర్వాతే బలహీనపడతాయి. 2003, 2022, 2023 హీట్‌వేవ్‌ల నుంచి పాఠాలు నేర్చుకున్న ఐరోపా దేశాలు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, కూలింగ్ సెంటర్లు, హీట్ యాక్షన్ ప్లాన్‌లు, ప్రజారోగ్య చర్యలను బలోపేతం చేశాయి. అయినప్పటికీ, గ్లోబల్‌వార్మింగ్ కొనసాగుతున్న నేపథ్యంలో ఇటువంటి తీవ్రమైన ఉష్ణోగ్రత ఘటనలు మరింత తరచుగా, మరింత కాలం కొనసాగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఐరోపాలో కనిపిస్తున్న ఈ హీట్ డోమ్ ప్రపంచానికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. వాతావరణ మార్పును ఇకపై పర్యావరణ సమస్యగా మాత్రమే చూడలేం. ఇది ప్రపంచ ఆర్థికవ్యవస్థ, ఆహార భద్రత, ఇంధన విధానం, అంతర్జాతీయ వాణిజ్యం, పెట్టుబడులు, వలసలు, జాతీయ భద్రతలను ఒకేసారి ప్రభావితం చేసే బహుముఖ సంక్షోభంగా మారింది. గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలను తగ్గించడం, వాతావరణ అనుకూల మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెంచడం, దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం ఇకపై ఒక ఎంపిక కాదు. ప్రపంచ భవిష్యత్తుకు అత్యవసర అవసరం. ●

5-7Pg5.qxd:5-7Pg5.qxd 1/1/02 6:33 AM Page 1



# సంక్షోభ వేళ.. సరైన నిర్ణయాలు

**• ఇంధన సమస్యలను జాగ్రత్తగా పరిష్కరించాం.. • పశ్చిమాసియా యుద్ధ ప్రభావాన్ని తగ్గించాం: ప్రధాని మోడీ**



**జోద్‌పూర్,జులై 4:** ప్రపంచ ఇంధన సంక్షోభ సమయంలో ఆచరణాత్మక, విధానపరమైన, దౌత్యపరమైన స్థాయిలలో భారతదేశం తీసుకున్న సున్నితమైన, దూరదృష్టితో కూడిన నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రధాని మోడీ అన్నారు. ఈ చర్యలు దేశాన్ని ఒక పెద్ద సంక్షోభం నుండి కాపాడటంలో కీలక పాత్ర పోషించాయి. భారతదేశం తన ఎల్‌పిజి అవసరాలలో సుమారు 60 శాతాన్ని దిగుమతి చేసుకుంటుంది, మరియు ఈ దిగుమతి చేసుకున్న ఎల్‌పిజిలో అధిక భాగం గల్ఫ్ దేశాల నుండి వస్తుంది. పశ్చిమ ఆసియాలో యుద్ధం సరఫరాలకు అంతరాయం కలిగించే ప్రమాదం ఏర్పడింది, ఇది దేశంలో తీవ్రమైన సంక్షోభానికి దారితీసే అవకాశం ఉంది.

**సంక్షోభ సమయంలో ఎల్‌పిజి ఉత్పత్తిలో పెరుగుదల**

మధ్యప్రాచ్య యుద్ధాన్ని ప్రస్తావిస్తూ, ఏప్రిల్ నుండి జూన్ మధ్య కాలంలో పెట్రోల్, డీజిల్ కంపెనీలు మాత్రమే 75 వేల కోట్ల నష్టాన్ని చవిచూశాయని ప్రధాని మోడీ అన్నారు. రాజస్థాన్‌లోని బలోత్రాలో పచ్‌పద్ర రిఫైనరీని ప్రారంభించిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఘనత సాధించినందుకు రాజస్థాన్‌ను అభినందిస్తూ, దేశం దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఇంధన సంక్షోభం పరిష్కారం కోసం ఎదురుచూపులు ఇప్పుడు ముగిశాయని ఆయన అన్నారు. దేశానికి అవసరమైన 90 ఎల్‌పిజి హోర్ముజ్ జలసంధి ద్వారా వచ్చేది. అకస్మాత్తుగా, యుద్ధ పరిస్థితులు ఈ సరఫరాను నిలిపివేశాయి.

కానీ, సవాళ్లను ఎదుర్కోవడం రాజస్థాన్ గడ్డ మనకునేర్పింది. సంక్షోభం ప్రారంభమైన వెంటనే మేము రిఫైనరీపై దృష్టి సారించాము. ఈ మొత్తంతో ఒక రిఫైనరీని నడపవచ్చు. ఏడు రోజుల్లోనే ఎల్పీజీ ఉత్పత్తి పెరిగింది. గతంలో ఉత్పత్తి 35వేల మెట్రిక్ టన్నులు ఉండగా, సంక్షోభ సమయంలో అది 54వేల మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఎల్పీజీని ఉత్పత్తి చేయని రిఫైనరీలు కూడా ఉత్పత్తిని ప్రారంభించాయని గుర్తుచేసారు. దాదాపు 11 లక్షల ఇళ్లకు పిఎన్‌జీ కనెక్షన్లు కూడా అందించబడ్డాయి. 54 వేల మంది యువతకు నియామక పత్రాలు అందజేశారు.

ఈ సమావేశంలో ఆయన రాజస్థాన్‌కు చెందిన సుమారు 54వేల మంది యువకులకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను కూడా అందజేశారు. నియామకాలు పొందిన యువకులందరినీ అభినందిస్తూ, ఈ అవకాశం వారి ఉజ్వల భవిష్యత్తుకు కొత్త బలాన్ని ఇస్తుందని, రాష్ట్ర అభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషిస్తారని ప్రధానమంత్రి అన్నారు.



# నా వార్తలే చదువుతా..

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, జులై 4:** తాను ఖాళీ సమయాల్లో ఎక్కువగా వార్తాపత్రికలే చదువుతానని, అందులోనూ తన గురించి వచ్చిన కథనాలే చూస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. 'స్టోరీ టైమ్ విత్ సెకండ్ లేడీ' పేరిట అమెరికా ఉపాధ్యక్షుడి సతీమణి ఉషావాన్స్ హోస్ట్ చేసిన పాడ్‌కాస్ట్‌లో అధ్యక్షుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైట్‌హౌస్ హిస్టారికల్ అసోసియేషన్ ప్రచురించిన 'ప్రెసిడెంట్స్ ప్లే!' పుస్తకాన్ని చదివి వినిపించారు. అందులో ప్రస్తావించిన మాజీ అధ్యక్షుల ఆసక్తుల గురించి పేర్కొన్నారు. వైట్‌హౌస్ ప్రాంగణంలో నిర్మిస్తోన్న బాల్‌రూమ్ గురించి మాట్లాడారు. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవం (జులై 4) సందర్భంగా ఈ పాడ్‌కాస్ట్ విడియోను ఉష ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ఈ 'ప్రెసిడెంట్స్ ప్లే!' పుస్తకంలో ఒక అధ్యక్షుడు వైట్‌హౌస్‌లో సూపర్ బౌల్ (యేటా జరిగే ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్) లైవ్ చూసిన ఫొటోను పొందుపర్చారు. ఆదృశ్యాన్ని ట్రంప్ ఈ పాడ్‌కాస్ట్‌లో చూపిస్తూ.. 'ఇది చూస్తే నాకు ఒక ఐడియా వచ్చింది. ఫుట్‌బాల్ చూసేందుకు బరాక్ ఒబామా, జో బైడెన్, బుష్ కుటుంబాలను ఆహ్వానిస్తే బాగుంటుందేమో. ప్రెసిడెంట్స్ రీయూనియన్ మాదిరిగా ఉంటుంది. అదే జరిగితే ప్రెస్ హోరెత్తుతుందేమో' అని సరదాగా అన్నారు. అమెరికాకు అధ్యక్షులుగా పనిచేసిన వారు ఖాళీ సమయంలో ఏమి చేసేవారో ట్రంప్ వెల్లడించారు. 'మామూలుగా ఒక అధ్యక్షుడు వైట్‌హౌస్‌లో గడిపే సమయం చాలా తక్కువ. ప్రజల కోసం పనిచేస్తాం కాబట్టి అక్కడ ఉండటం ఒక గౌరవం. బిల్‌క్లింటన్ తన కోసం నిర్మించిన ట్రాక్‌పై జాగింగ్ చేసేవారు. ఈ విషయం నాకు ఇటీవలే తెలిసింది. నేనైతే అలా చేయలేను అనుకుంటా. క్లింటన్ మంచి మనిషి ఆయనంటే నాకు ఇష్టమే' అంటూ కొనియాడారు.



# ఎప్పటికీ జరగని పెళ్లికి టికెట్ బుక్‌చేయాలా?

## సియాగోయల్ స్నాప్‌చాట్‌పై పోలీస్ దర్యాప్తు

**పుణె,జులై 4:** పుణే వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్ హత్య కేసు దర్యాప్తు ముందుకెళుతున్న కొద్దీ విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితురాలు సియా గోయల్‌కు చెందినట్లు చెబుతున్న స్నాప్‌చాట్ చాటింగ్ ఇప్పుడు కీలకంగా మారింది. ఎప్పటికీ జరగని పెళ్లికోసం టికెట్ బుక్ చేయాలంటే నీ ఆధార్ కార్డు పంపు అంటూ సియా తన స్నేహితురాలికి మెసేజ్‌పంపినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ చాట్ నిజమైనదేనా? హత్యకు ముందు పక్కాప్రణాళికలో భాగమేనా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. పెళ్లి ఏర్పాట్లు కొనసాగుతున్నాయనే భావన కల్పించి అనుమానాలు రాకుండా చేసేందుకే విమాన టికెట్లు బుక్ చేయాలని భావించినట్లు అనుమానిస్తున్నారు. అయితే ఈ చాట్ ప్రామాణికత ఇంకా నిర్ధారణ కాలేదని అధికారులు స్పష్టం చేశారు. పోలీసుల దర్యాప్తులో మరో కీలకవిషయం బయటపడింది. సియా గోయల్, చేతన్ చౌదరి తమ ఫోన్లలో కోడ్ భాష, మారుపేర్లతో మాట్లాడినట్లు డిలీట్‌చేసిన డేటా రికవరీలో గుర్తించారు. దర్యాప్తును తప్పుదారి పట్టించేందుకే ఈ పద్ధతి అనుసరించినట్లు భావిస్తున్నారు. ఇద్దరినీ ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారించేందుకు మరో మూడు రోజుల పోలీసు కస్టడీ ఇవ్వాలని పోలీసులు కోర్టునుకోరారు. అయితే కోర్టు ఆ అభ్యర్థనను తిరస్కరించింది. దీంతో సియా, చేతన్‌లను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

# ఖమేనీ అంతిమయాత్ర ఆరంభం



## ఎర్ర జెండాలతో వేలాదిగా వచ్చిన అభిమానులు

## 'డెత్ ఆఫ్ అమెరికా' అంటూ నినాదాలు

**టెహ్రాన్, జులై 4:** ఇరాన్ దివంగత నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ అంతిమయాత్ర అధికారికంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఖమేనీతోపాటు మృతి చెందిన కుటుంబసభ్యుల శవపేటికలనూ మద్దతుదారుల సందర్శనార్థం రాజధాని నగరం టెహ్రాన్‌లో ఉంచారు. వాటిల్లో ఆయన 14 నెలల మనవరాలు జహ్రా మొహమ్మదీ శవపేటిక కూడా ఉంది. దాని పక్కనే ఆ చిన్నారి ఫొటో ఫ్రేమ్‌ను ఉంచారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ నిర్వహించిన సంయుక్త దాడుల్లో 86 యేళ్ల ఖమేనీతోపాటు ఆయన కుటుంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. నాలుగునెలల తర్వాత వీరి అంతిమ సంస్కారాలను నిర్వహిస్తున్నారు. ఇరాన్, ఇరాక్‌లోని ఐదు నగరాల్లో ఏడు రోజులపాటు ఈ అంత్యక్రియలు జరగనున్నాయి. ఖమేనీ పార్థివదేహాన్ని ఆయన సొంత పట్టణం ఇరాన్‌లోని మషహద్‌లో ఈ నెల 9న ఖననం చేయనున్నారు. ఈ రోజు ఆయన భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. ఆయనకు శ్రద్ధాంజలి ఘటించేందుకు వేలాది మంది తరలివచ్చారు. వారంతా ప్రతీకారానికి గుర్తుగా ఎర్ర జెండాలను పట్టుకొని.. 'డెత్ ఆఫ్ అమెరికా' అంటూ నినాదాలు చేసినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. కాగా.. ఖమేనీతో సన్నిహితంగా పనిచేసిన నాయకులు ఉద్వేగానికి గురయ్యారు. విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ ఆయనను గుర్తుచేసుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు.

**ట్రంప్ వ్యాఖ్యలు వివాదాస్పదం..**

ఈ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారు. 'ఇరాన్‌ను చిత్తుగా ఓడించాం. దాంతో వారు రాజీ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మనం మంచివాళ్లం కాబట్టి.. అంత్యక్రియల కోసం వీకాఫ్ ఇచ్చాం' అని సౌత్ డకోటాలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.

**కనిపించని మొజ్తాబా ఖమేనీ..**

కాగా అలీ ఖమేనీ అంత్యక్రియల్లో కుమారుడు మొజ్తాబా ఖమేనీ కనిపించక పోవడం చర్చనీయాంశమైంది. యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి బయటి ప్రపంచానికి కనిపించని ఆయన.. ఇప్పుడు తండ్రి అంత్యక్రియలకూ రాకపోవడం గమనార్హం. పశ్చిమాసియాలో నెలకొన్న అస్థిరతలతో భద్రతాపరమైన ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన తండ్రి అంత్యక్రియలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారని సమాచారం.

# వేడి తీవ్రతతో స్వాతంత్ర్య దినోత్సవ పెరేడ్ రద్దు




**వాషింగ్టన్,జులై 4:** అమెరికా తన 250వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాషింగ్టన్‌లో నిర్వహించాల్సిన సాంప్రదాయ స్వాతంత్ర్య దిన పరేడ్‌ను తీవ్ర వేడి కారణంగా రద్దు చేశారు. ఈ ఉదయం జరగాల్సిన ఈపరేడ్ అత్యధిక ఉష్ణోగ్రత వల్ల రద్దు అయిందని నిర్వాహకులు ప్రకటించారు. జాతీయ వాతావరణ సంస్థ ప్రకారం, సుమారు 16 కోట్ల అమెరికన్లు తీవ్ర వేడి హెచ్చరికలు ఎదుర్కొంటున్నారు. తూర్పు అమెరికాలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాషింగ్టన్‌లోని నేషనల్ మాల్‌లో జరిగే ఉత్సవాలు కూడా వేడి తీవ్రత కారణంగా మధ్యాహ్న భాగం రద్దు చేయాల్సి వచ్చింది. మరోవైపు, వేడిమికి తట్టుకోలేక అస్వస్థతకు గురైన ఒక యువతిని ఆసుపత్రికి తరలించారు. గ్రేట్ అమెరికన్ స్టేట్ ఫేర్ కార్యక్రమాన్ని కూడా తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. న్యూయార్క్‌లో హీట్ ఇండెక్స్ 105 ఫారెన్‌హీట్ (41 డిగ్రీల సెల్సియస్)కి చేరుకుంది. విద్యుత్ గ్రిడ్లపై భారీ ఒత్తిడి పడుతోంది. వేలాది మందికి విద్యుత్ సరఫరా ఆగిపోయింది. ఈ తీవ్ర వేడి అమెరికా స్వాతంత్ర్య దినోత్సవాలు, ఫిఫా వరల్డ్ కప్ మ్యాచ్‌లు, విద్యుత్ వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఫిఫా ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో హైడ్రేషన్ బ్రేకులు తప్పనిసరి చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ వేడిని ఎదుర్కోవడానికి కూలింగ్ సెంటర్లు, స్విమ్మింగ్ పూల్స్ సమయం పొడిగించడం వంటి చర్యలు తీసుకుంటోంది. ఈ ఏడాది అమెరికా స్వాతంత్ర్యానికి 250 ఏళ్లు పూర్తవుతున్న విశేష సందర్భం కావడంతో భారీ ఉత్సవాలకు ప్రణాళిక రూపొందించారు. అయితే ప్రకృతి వైపరీత్యాలు ఆ ఉత్సవాలపై పెను ప్రభావం చూపాయి.

# బలూచిస్థాన్‌లో భారీ ఉగ్రదాడి



## 30 మంది భద్రతా సిబ్బంది మృతి

**గ్వదర్,జులై 4:** పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రాంతంలో మరో భారీ దాడి జరిగినట్లు బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. గ్వదర్ జిల్లాలోని జీవానీ పరిధిలో ఉన్న పన్వాన్ ప్రాంతంలోని పాకిస్థాన్ కోస్ట్ గార్డ్స్ క్యాంపును లక్ష్యంగా చేసుకుని దాడి చేసినట్లు తెలిపింది. ఈ ఘటనలో 30 మందికిపైగా భద్రతా సిబ్బంది మృతి చెందారని, మరికొందరు గాయపడ్డారని పేర్కొంది. బిఎల్ఎ చేసిన ఈ ప్రకటనపై పాకిస్థాన్ సైన్యం లేదా కోస్ట్ గార్డ్స్ నుంచి అధికారిక ధ్రువీకరణ రాలేదు. బలూచ్ లిబరేషన్ ఆర్మీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, తమ మజీద్ బ్రిగేడ్‌కు చెందిన సభ్యుడు పేలుడు పదార్థాలతో నింపిన మాజ్దా వాహనాన్ని కోస్ట్ గార్డ్స్ క్యాంపులోకి తీసుకెళ్లి పేల్చినట్లు బిఎల్ఎ పేర్కొంది. ఈ భారీ పేలుడు కారణంగా కోస్ట్ గార్డ్స్ క్యాంపు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలిపింది. పేలుడు అనంతరం తమ ఫతేహ్ స్క్వాడ్‌కు చెందిన సభ్యులు క్యాంపుపై దాడి చేసినట్లు వెల్లడించింది. పేలుడు నుంచి బయటపడిన భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగించినట్లు పేర్కొంది.

ఘటనలో 30 మందికిపైగా పాకిస్థాన్ భద్రతా సిబ్బంది మృతి చెందినట్లు బిఎల్ఎ ప్రకటించింది. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకుని ఉండవచ్చని, గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నందున మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఘటన జరిగిన వెంటనే పాకిస్థాన్ సైన్యం లేదా కోస్ట్ గార్డ్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తి వివరాలను కూడా బిఎల్ఎ తన ప్రకటనలో వెల్లడించింది. అతడిని అత్తావుల్లా



# ప్రపంచాన్ని తప్పదారి పట్టించేందుకే తెరపైకి సింధుజలాల ఒప్పందం

**న్యూఢిల్లీ,జులై 4:** ఉగ్రవాదానికి పుట్టినిల్లుగా పేరుపడ్డ పాకిస్థాన్, ఇప్పుడు అంతర్జాతీయ సమాజం దృష్టిని మళ్లించేందుకు కొత్త ఎత్తుగడకు తెరలేపింది. తన దేశంలో నెలకొన్న తీవ్ర నీటి సంక్షోభానికి భారత్ కారణమంటూ ఓ కొత్త నాటకాన్ని రక్తికట్టిస్తోంది. దేశంలో భరించలేని ఉష్ణోగ్రతల కారణంగా నీటి కొరత ఏర్పడుతుందన్న భయంతో పాకిస్థాన్ హడావుడిగా ఓ అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది.

సింధు జలాల ఒప్పం దాన్ని భారత్ నిలిపివేయడం వల్లే తమకు ఈ దుస్థితి వచ్చిందని ప్రచారం చేయడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. వాస్తవానికి పాకిస్థాన్‌లో పెరుగు తున్న నీటి కష్టాలకు దాని దశాబ్దాల వైఫల్యాలే కారణం. 2025లో పహల్గామ్‌పై జరిగిన ఉగ్రదాడి తర్వాతే భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపి వేసింది. పహల్గామ్ దాడి తర్వాత సహనం నశించి, "రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవు" అని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఒప్పందాన్ని పునరుద్ధరించేది లేదని భారత్ స్పష్టం చేసింది. ఈ వాస్తవాలను దాచిపెట్టి పాకిస్థాన్ మంత్రులు, బిలావల్ భుట్టో వంటి నేతలు అణుయుద్ధం వస్తుందంటూ బెదిరింపులకు దిగుతున్నారు.

**పాకిస్థాన్ వైఫల్యాలే అసలు కారణం**

పాకిస్థాన్ ఆరోపిస్తున్నట్టుగా ఈ నీటి సంక్షోభం భారత్ వల్ల వచ్చింది కాదు. దశాబ్దాలుగా నీటి యాజమాన్యాన్ని నిర్లక్ష్యం చేయడం, సరైన నిల్వ సామర్థ్యం లేకపోవడం, ప్రావిన్సుల మధ్య అంతర్గత వివాదాలే దీనికి మూల కారణాలు. నీటి ఎద్దడి ఉన్నదేశంలో వరి, చెరకువంటి అధిక నీటిని వినియోగించే పంటలను విరివిగా పండించడం కూడా ఈసంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తోంది.

# 23 మందిని ఉగ్రవాదులుగా ప్రకటించిన కేంద్రం

## వారిలో 17 మంది పాకిస్థానీయులు, ఆరుగురు భారతీయులు

**న్యూఢిల్లీ, జులై 4:** పాకిస్థాన్ గడ్డపైనుంచి ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్న 23 మందిని చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యుఎపిఎ) కింద ఉగ్రవాదులుగా కేంద్రం ప్రకటించింది. వీరిలో జైష్‌ఎమహ్మద్ (జెఇఎం), లష్కరే తోయిబా (ఎల్‌ఇటి)తో పాటు వాటి అనుబంధ సంస్థలకు చెందిన కీలక నేతలు ఉన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఉగ్రదాడులు, ఉగ్రవాదుల నియామకం, నిధుల సమీకరణ, ఆయుధాల అక్రమ రవాణా, సరిహద్దు చొరబాట్లు, ఉగ్ర సంస్థలకు సహకారం వంటి కార్యకలాపాల్లో వీరు పాల్గొంటున్నట్లు పేర్కొంది.

ఈ 23 మందిలో 17 మంది పాకిస్థాన్ పౌరులు, ఆరుగురు భారతీయులు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ నుంచి ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని కేంద్రం తెలిపింది. ఈ జాబితాలో జైష్‌కు చెందిన మసూద్ ఇల్యాస్ కశ్మీరీ, మొహమ్మద్ ముసద్దిక్, ముఫ్తీ మహ్మద్ అస్గర్ ఖాన్, అబ్దుల్లా జెహాదీ వంటి కీలక నేతలు ఉన్నారు. వీరు ఉగ్రవాదుల శిక్షణ, నియామకం, భారత్‌లోకి చొరబాట్లు, దాడుల ప్రణాళికలో కీలక పాత్ర పోషించినట్లు కేంద్రం ఆరోపించింది. 2022 సుంజ్వాన్ దాడి, 2016 నాగ్రోటా ఆర్మీ క్యాంప్‌పై దాడులతోనూ వీరికి సంబంధాలు ఉన్నట్లు పేర్కొంది. లష్కరే తోయిబాకు చెందిన ఫిర్దౌస్ అహ్మద్ భట్, హారూన్ రషీద్ గనాయ్ తో పాటు మరికొందరినీ ఉగ్రవాదుల జాబితాలో చేర్చారు. వీరు ఆయుధాల సరఫరా, యువతను ఉగ్రవాదంలోకి ఆకర్షించడం, దాడులకు అవసరమైన లాజిస్టిక్ సహాయం అందించినట్లు ప్రభుత్వం తెలిపింది.

2019లో యూఏపీఏ సవరణల తర్వాత ఉగ్ర సంస్థలతో పాటు వ్యక్తులను కూడా నేరుగా ఉగ్రవాదులుగా ప్రకటించే అధికారం కేంద్రానికి లభించింది. అదే అధికారాన్ని వినియోగిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# మెసేజింగ్‌యాప్ టెలిగ్రామ్‌కు కేంద్ర ఐటిశాఖ నోటీసులు




**న్యూఢిల్లీ,జులై 4:** పైరసీ కంటెంట్ విషయంలో ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌కు కేంద్ర ప్రభుత్వం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. తమ ప్లాట్‌ఫామ్‌పై చట్టవిరుద్ధంగా చలామణి అవుతున్న పైరేటెడ్ సినిమాలు, ఒటిటి కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని ఆదేశించింది. దీనిపై తీసుకున్న చర్యల గురించి 15 రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నేడు టెలిగ్రామ్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న క్రియేటర్ ఎకానమీ, చిత్ర పరిశ్రమ, బ్రాడ్‌కాస్టర్లు, ఒటిటి ప్లాట్‌ఫామ్‌లు, నిర్మాతలు, పంపిణీదారులను డిజిటల్ పైరసీ బారి నుంచి కాపాడే లక్ష్యంతో కేంద్రం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు విడుదలైన కొద్ది గంటల్లోనే టెలిగ్రామ్ ఛానెళ్ల ద్వారా పైరసీకి గురవుతుండటంతో పరిశ్రమ వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం రంగంలోకి దిగింది.

నీట్‌యూజీ 2026 పునఃపరీక్ష సందర్భంగా మోసాలను అరికట్టేందుకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ జూన్ 22 వరకు టెలిగ్రామ్‌ను తాత్కాలికంగా బ్లాక్ చేసిన విషయం తెలిసిందే. పరీక్షలో అక్రమాలకు పాల్పడేందుకు కొన్ని ముఠాలు ఈ యాప్‌ను వ్యవస్థీకృతంగా వాడుతున్నాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టెలిగ్రామ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ కూడా చుక్కెదురైంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం చట్టప్రకారమే తన అధికారాలను ఉపయోగించిందని, ఈ ఆంక్షలు సమంజసమేనని జస్టిస్ తేజస్ కరియా ధర్మాసనం తీర్పునిచ్చింది. ఒకవైపు టెలిగ్రామ్‌కు పైరసీపై ఆదేశాలు జారీ చేసిన కేంద్రం, మరోవైపు మెటా యాజమాన్యంలోని వాట్సాప్‌పైనా దృష్టి సారించింది. వాట్సాప్ తీసుకురావాలనుకుంటున్న యూజర్‌నేమ్ ఫీచర్‌పై సంప్రదింపులు పూర్తయ్యే వరకు దానిని భారత్‌లో ప్రారంభించవద్దని మెటాను ఆదేశించింది. దీనిపై స్పందించిన వాట్సాప్, ఈ ఫీచర్ ఐచ్ఛికమని, మోసాలు, నకిలీ ఖాతాలను నివారించేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వానికి వివరణ ఇచ్చింది.

# సంక్షిప్త వార్తలు

## ఉమర్‌ఖలీద్, షార్జిల్ ఇమామ్‌ల బెయిల్‌పై తీర్పు రిజర్వు



**న్యూఢిల్లీ,జులై 4:** ఢిల్లీలో 2020 నాటిఅల్లర్ల వెనుక కుట్రకు పాల్పడ్డారన్న ఆరోపణలతో అరెస్టయిన ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్ దాఖలు చేసిన తాజా బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. శనివారం ఇరుపక్షాల వాదనలను విన్న అదనపు సెషన్స్ జడ్జి సమీర్ బాజ్‌పాయ్, తీర్పు వెల్లడిని సాయంత్రానికి వాయిదావేశారు. విచారణ ప్రారంభం కాకుండానే తాము సుదీర్ఘ కాలంగా జైలులో ఉన్నామని, ఇది రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమేనని ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్ తమ పిటిషన్లలో పేర్కొన్నారు. మారిన పరిస్థితుల్లో దృష్ట్యా, విచారణలో జాప్యం జరిగితే కఠినమైన చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యుఎపిఎ) కింద కూడా బెయిల్ మంజూరు చేయవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల పలు కేసుల్లో స్పష్టం చేసిన విషయాన్ని వారు ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు.

## టేలర్ స్విఫ్ట్ వివాహావేడుకలో వజ్రాలగిఫ్టులు!

**న్యూయార్కు,జులై 4:** ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తి రేపిన పాప్ సింగర్ టేలర్ స్విఫ్ట్, అమెరికన్ ఫుట్‌బాల్ స్టార్ ట్రావిస్ కెల్సీల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత మ్యాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఈ జంట ఒక్కటైన విషయం తెలిసిందే. అయితే, పెళ్లికి ముందు రోజు జరిగిన రిహార్సల్ డిన్నర్‌లో అతిథులకు వారు ఇచ్చిన ఖరీదైన బహుమతులు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఈ వేడుకకు హాజరైన ప్రతిఒక్కరికీ వజ్రాలు పొదిగిన షాంపైన్ గ్లాసులు బహుమతిగా ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. మ్యాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లోని ఇన్ఫోసిస్ థియేటర్‌లో ఈ రిహార్సల్ డిన్నర్ జరిగింది. సుమారు 100మంది సన్నిహితులు, కుటుంబ సభ్యులు, సెలబ్రిటీలు ఇందులో పాల్గొన్నారు.

## మమతకు మరోషాక్: రాష్ట్ర అధ్యక్షురాలు రాజీనామా

**కోల్‌కతా, జులై 4:** పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయ సంక్షోభం మరింత తీవ్ర రూపం దాల్చింది. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితురాలిగా గుర్తింపు పొందిన సీనియర్ నాయకురాలు, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు చంద్రిమ భట్టాచార్య తన పదవులన్నింటికీ రాజీనామా చేశారు. శనివారం ఆమె ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కేవలం రాష్ట్ర అధ్యక్షపదవికే కాకుండా, పార్టీ బ్యాంకు ఖాతాల ఆథరైజ్డ్ సిగ్నేచరీగా, ఎన్నికల సంఘం వద్ద పార్టీ ప్రతినిధిగా కూడా తన బాధ్యతల నుంచి ఆమె తప్పుకున్నారు. ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టిఎంసి ఘోర పరాజయాన్ని చవిచూసిన విషయం తెలిసిందే. చంద్రిమ రాజీనామాపై మమత బెనర్జీ వర్గం నేతలు స్పందించారు. పార్టీలో కీలక పదవులను అనుభవించి, ఇప్పుడు ఇలా వ్యవహరించడం సరైనది కాదని ఎమ్మెల్యే కునాల్ ఘోష్ అభిప్రాయపడ్డారు. టిఎంసి క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోతోందనడానికి ఇదే నిదర్శనమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య వ్యాఖ్యానించారు.

## ముస్లిం మైనార్టీలే లక్ష్యంగా కూల్చివేతలు

**న్యూఢిల్లీ, జులై 4:** దేశంలోని రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లో మసీదులు, దర్గాలు, నివాస ప్రాంతాలపై జరుగుతున్న కూల్చివేతల చర్యలు ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్నవేనని జమాత్‌ఎఇస్లామీ హింద్ ఆరోపించింది. సంస్థ ఉపాధ్యక్షుడు సలీం ఇంజినీర్ మాట్లాడుతూ మతపరమైన నిర్మాణాలపై ఎంపికచేసి చర్యలు తీసుకోవడం అత్యంత ఆందోళనకరమన్నారు. అభివృద్ధి, భద్రతపేరుతో చట్టబద్ధమైన విధానాలను పాటించకుండా కూల్చివేతలు చేపడుతున్నారని, ప్రజల్లో భయం సృష్టించే ప్రయత్నమే జరుగుతోందని విమర్శించారు. అలాగే ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కూడా జమాత్‌ఎఇస్లామీ హింద్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

## వైద్యురాలి హత్యకేసులో బీహార్ ఎమ్మెల్యేకు నాలుగేళ్ల జైలు

**పాట్నా,జులై 4:** బీహార్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజు కుమార్ సింగ్‌కు ఢిల్లీ కోర్టు షాకిచ్చింది. మహిళా వైద్యురాలిని చంపిన కేసులో నాలుగేళ్ల జైలు శిక్ష విధించింది. 2018 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జరిగిన సెలబ్రేటరీ ఫైరింగ్‌లో మహిళా వైద్యురాలు డాక్టర్ అర్చనా గుప్తా మృతి చెందిన కేసులో దోషిగా తేల్చిన కోర్టు.. నాలుగేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు ఆయుధ చట్టం ఉల్లంఘన కేసులో మరో రెండు నెలల జైలు శిక్ష విధించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గొగ్నే ఈ తీర్పు వెలువరించారు.

5-7Pg6exHMNWJQE.qxd:5-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1





శనివారం ఫ్లైఓవర్ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్, ఎస్పీ మహేశ్వర రెడ్డి

# నత్తనడకన పనులపై కలెక్టర్, ఎస్పీ ఆగ్రహం

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), జూలై 4 ప్రభాతవార్త**
శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం మండల కేంద్రం జాతీయ రహదారి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడక సాగుతుండటంపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్‌ను సర్వీసు రోడ్డు నుంచి మళ్లించడం పట్ల ట్రాఫిక్ అంతరాయం, ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుతుండంపై నిర్మాణ పనుల తీరును వారు శనివారం పరిశీలించారు. తొలుత హైవే, పంచాయతీ, రెవెన్యూ అధికారులతో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వారు సమీక్ష నిర్వహించారు. అనంతరం ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల వారు స్వయంగా పరిశీలించిగా పనులు నత్తనడకన సాగుతుండడంతో హైవే అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ట్రాఫిక్ మళ్లించే సర్వీసు రోడ్డు గుంత గుంతలుగా ఉండటంతో ఆయన హైవే అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ మళ్లించే సర్వీసు రోడ్డు బాగాలేనందునే ఇటీవల అధికంగా ప్రమాదాలు 30 మంది ప్రాణాలు కోల్పోవడం వలనే ప్రజలు భయాందోళన చెంది ఫిర్యాదులు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ట్రాఫిక్ మళ్లించే సర్వీసు రోడ్డును బాగుచేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడటంతో పాటు, ప్రమాదాలను నివారించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అంతేకాకుండా ప్రయాణీకుల భద్రత దృష్ట్యా మండల కేంద్రంలో పాత ఆర్టీసీ కాంప్లెక్స్ స్థలంలో తాత్కాలిక బస్ షెల్టర్, పాత ఫోస్టాఫీస్ స్థలంలో మరొక బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని హైవే అధికారులకు కలెక్టర్, ఎస్పీ సూచించారు. బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జాప్యం చేస్తే సహించేది లేదని, పనుల వేగవంతం చేయాలని హైవే అధికారులకు వారు సూచించారు. ఈ పరిశీలనలో శ్రీకాకుళం డీఎస్పీ సిహెచ్ వివేకానంద, హైవే పీడీ ప్రభాత్ రంజన్, సీఐ అవతారం, హైవే ఎస్ఇపీఎల్ రాధా కృష్ణ, తహసీల్దార్ ఎస్.కిరణ్ కుమార్, ఎండీఓ ఎం ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కోనలో వైభవంగా నృసింహుని కల్యాణోత్సవం

## రాబడి రూ.5,52,026లు



**రాపూరు (నెల్లూరు), జులై 4, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో పెద్ద ఎత్తున శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులతో శనివారం ఆలయ ప్రాంగణం నిండిపోయింది. పెద్ద ఎత్తున భక్తులు కోనకు చేరుకోని తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున స్వామి వారి మూల మూర్తికి ప్రత్యేకంగా అభిషేకం,గోపూజ, పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారికి ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వైభవంగా స్వామి వారి కళ్యాణాన్ని ఆలయఅర్చక స్వాములు, వేదపండితులు వేదమంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి తిరుచ్చి ఉత్సవం, స్వామి వారికి భక్తులు సమర్పించిన 100 గోడుగులతో, గిరిజన వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి సౌకర్యాలతో పాటు,క్యూలైన్లలో భక్తులకు మంచినీరు,మజ్జిగ పంపిణీ వంటి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణ నిర్వహించారు. శనివారం స్వామి వారికి భక్తుల ద్వారా రూ.5,52,026 రాబడి వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. స్వామి వారి నిత్య అన్నదానానికి విరాళల రూపేణా రూ. 1,40,681లు, శ్రీవారి అభిషేకం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.22,500 లు, నిత్య కళ్యాణం ద్వారా రూ39,000 లు ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.53,700 లు దేవస్థానం వసతి ద్వారా రూ.24,500 లు, తలనీలలు 1437 మంది సమర్పించగా తద్వారా రూ.57,400లు, లడ్డు ప్రసాదాల విక్రయం ద్వారా రూ.1,82,520లు, పులిహోరా విక్రయం ద్వారా రూ.26,420 లు, వడ ప్రసాదం విక్రయం ద్వారా రూ.2,730లు, వాహనాల పూజల ద్వారా రూ. 2,575లు చొప్పున మొత్తం రూ.5,52,026 రాబడి వచ్చినట్లు జనార్ధన్ రెడ్డితెలిపారు.



అల్లూరి చిత్రంపటం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తదితరులు

# 'అల్లూరి' ఆశయ సాధనకు కృషి చేయాలి

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అల్లూరి నామకరణంతో

## కూటమి ప్రభుత్వం గుర్తింపు: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, జూలై 4, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ అల్లూరి ఆశయ సాధనకు కృషి చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయం నందు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం, బ్రిటిష్ వారిని తరిమికొట్టడం కోసం మన్యం వీరుడు అల్లూరి ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అల్లూరి కీర్తిని నిత్యం స్మరించుకునే విధంగా భోగాపురం ఎయిర్పోర్ట్‌కు నామకరణం చేయటం జరిగిందన్నారు. సొంత లాభం కొంత మానుకుని పొరుగువాడికి తోడుపడవోయ్" అనే మాటను నిజం చేస్తూ, మన్యం ప్రజల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం తన రక్తాన్ని ధారపోసిన అల్లూరి సీతారామరాజు అమరత్వం ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆ వీరుడి పోరాటాన్ని, త్యాగాన్ని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. మన్యం ప్రజలను బ్రిటీష్ సైన్యం పెడుతున్న హింసలను చూడలేక, అల్లూరి 1924 మే 7న స్వయంగా తెల్ల ధరలకు లొంగిపోయి ప్రాణాలు త్యాగం చేసిన త్యాగశీలి అల్లూరి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొండపల్లి కొండలరావు కొండపల్లి భాస్కర నాయుడు, రంది చిన్న రాము నాయుడు, ఆకిరి ప్రసాద్, జనసేన నాయకులు మరాపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్కెయు వెబ్‌సైట్‌ను ఆవిష్కరించిన వైస్‌చాన్సలర్



**అనంతపురం, జులై 4 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నూతన అధికారిక వెబ్‌సైట్‌ను వైస్‌చాన్సలర్ ఆచార్య ఎన్.వి.ఆర్. జ్యోతికుమార్ శనివారం విశ్వవిద్యాలయంలో ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయ డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, అనుబంధ కళాశాలలు, పూర్వ విద్యా ర్థులు, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని ఒకే వేదికపై వేగంగా, సులభంగా అందుబాటులో ఉంచే విధంగా వెబ్‌సైట్‌ను ఆధునిక సాంకేతి కతతో రూపొందించినట్లు వైస్ చాన్సలర్ తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రవేశాలు, పరీక్షలు, అకాడమిక్ కార్యక్రమాలు, పరిశోధన, నోటిఫికేషన్లు, పరిపాలనా సేవలు తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు నవీకరిస్తూ అందుబాటులో ఉంచాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వెబ్సైట్‌లో సోషల్ మీడియా లింక్‌లను ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, కూడా పొందుపరిచారు. ఈ సందర్భంగా వెబ్‌సైట్ రూపకల్పనలో కృషి చేసిన సాంకేతిక బృందాన్ని వైస్‌చాన్సలర్ అభినందించారు. కార్యక్రమంలో విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆప్కో.. ఓ బలమైన సహకార ఉద్యమం

## రేపు సంస్థ స్వర్ణోత్సవాలు

## చేనేత సంరక్షణలో వేలాది నేతకుటుంబాలకు భరోసా

**విజయవాడ, జూలై 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ చేనేత పారిశ్రామికుల సహకార సంఘం (ఆప్కో) జూలై 6న స్వర్ణోత్సవాన్ని జరుపుకోనుంది. ఇది కేవలం ఒక ప్రభుత్వ సంస్థగా అర్ధ శతాబ్దం వేడుక మాత్రమే కాదు.. రాష్ట్ర చేనేత సంప్రదాయాన్ని కాపాడుతూ, వేలాది నేత కుటుంబాలకు ఉపాధి, ఆర్థిక భరోసా కల్పించిన ఐదు దశాబ్దాల ప్రయాణానికి గుర్తుగా నిలిచే చారిత్రక సం దర్భం.1976 జూలై 6న హైకో ఫ్యాబ్రిక్స్, రాయా ఫ్యాబ్రిక్స్, ఆంధ్ర హ్యాం డ్లూమ్స్ అనే మూడు ప్రాంతీయ సంస్థలను విలీనం చేసి ఆప్కోను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక చేనేత సహకార సంఘాల ద్వారా తయారయ్యే ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం, నేతలకు నిరంతర ఉపాధి కల్పించడం, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం, సంప్రదాయ చేనేత కళను పరిరక్షిచడం ప్రధాన లక్ష్యంగా ఆప్కో కొనసాగుతోంది.ఐదు దశాబ్దాల కాలంలో ఆప్కో దేశంలోనే ప్రముఖ చేనేత మార్కెటింగ్ సంస్థగా ఎదిగింది. ప్రస్తుతం రాష్ట్రంలోని వెయ్యికి పైగా ప్రాథమిక చేనేత సహకార సంఘాల ఉత్పత్తులను సేకరించి దేశవ్యాప్తంగా సుమారు 80 విక్రయకేంద్రాల ద్వారా వినియోగదారులకు అందిస్తోంది. కాలానుగుణంగా ఈకామర్స్, డిజిటల్ మార్కెటింగ్‌నుకూడా అందిపుచ్చుకుని ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు చేరువయ్యింది.

**చంద్రబాబు నాయకత్వంలో చేనేతకు కొత్త ప్రోత్సాహం:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి కొత్త ఊపునిస్తోంది. నేతన్నల ఆదాయం పెంచడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, సంప్రదాయ చేనేతకు మార్కెట్ విస్తరించడం లక్ష్యంగా పలు నిర్ణయాలు తీసుకుంది. ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించింది. 2025లో ఆప్కో బ్లీచింగ్, డైయింగ్ చార్జీలను గణనీయంగా పెంచింది. బెడ్‌షీట్లు, టవళ్లను నేసే చేనేత కార్మికుల రోజువారీ కూలీలను కూడా పెంచింది. ఈ మార్పుల వల్ల ఒక్కో నేతకు రోజుకు సగటున రూ.108 అదనపు ఆదాయం లభిస్తోంది. ఐదు దశాబ్దాలుగా వేలాది నేత కుటుంబాలకు అండగా నిలుస్తూ, సంప్రదాయాన్ని సజీవంగా ఉంచుతూ, చేనేతకు మార్కెట్ కల్పిస్తూ సాగుతున్న ఆప్కో ప్ర యాణం ఆంధ్రప్రదేశ్ చేనేతచరిత్రలో ఒక స్ఫూర్తిదాయక అధ్యాయంగా నిలిచిపోయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సహకార సంఘం (ఆప్కో) స్వర్ణోత్సవ వేడుకలు సోమవారం సాయంత్రం 4 గంటలకు గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని ఎర్రబాలెంలోని ఆప్కో సముదాయంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, హెచ్ఆర్డీ, ఎల క్ట్రానిక్స్ రియల్ టైమ్‌గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ముఖ్యఅతిథిగా, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ముఖ్య అతిథిగా హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వ చేనేత-హస్తకళల అభివృద్ధి గౌరవ సలహాదారు డాక్టర్ సుచిత్ర ఎల్లా, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. సిసోడియా, చేనేత జౌళిశాఖ కమిషనర్ జి. రేఖారాణి, సంస్థ వైస్‌చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. కన్నబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

# అక్రమ లేఅవుట్‌లకు గ్రావెల్ తరలింపు: ఆర్ఐ ఆకస్మిక తనిఖీ

## మైనింగ్, రెవెన్యూ శాఖల అనుమతులు లేవన్న ఆర్ఐ



**అనుమసముద్రంపేట (నెల్లూరు), జులై 4, ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండలంలోని సర్వే నెంబర్లు 144/38, 144/3సి, 145/1ఎ, 145/2లో జరుగుతున్న లే అవుట్ అభివృద్ధి పనులకు ఎలాంటి రెవెన్యూ, మైనింగ్ శాఖల అనుమతులు లేకుండానే భారీ ఎత్తున గ్రావెల్ తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఈ నేపథ్యంలో శనివారం మైన్స్ శాఖ ఆర్ఐ సి.హెచ్.స్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్థానిక విఆర్ఒ కృష్ణప్రసాద్‌ను వెంట తీసుకొని లే అవుట్ ప్రాంతాన్ని పరిశీలించిన ఆర్ఐ అక్కడ సుమారు 35 టిప్పర్ల మేర చదును చేయకుండా నిల్వ ఉంచిన గ్రావెల్‌ను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఇదే లే అవుట్‌కు గతంలో నక్కలవాగు, అనంతరం ప్రవేటు వ్యవసాయ భూముల నుంచి మట్టి గ్రావెల్ తరలింపుపై ఫిరానయదులు రావడంతో అధికారులు తనిఖీలు నిర్వహించి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత నాలుగురోజులపాటు రవాణా నిలిచిపోయినప్పటికీ గత మూడు రోజులుగా మళ్ళీ భారీ టిప్పర్లతో గ్రావెల్ తరలింపు కొనసాగుతుండడంతో మైన్స్ శాఖ ఈ ఆకస్మిక తనిఖీ చేపట్టింది. గ్రావెల్ తరలింపుదారులు ఎఎంఆర్ సంస్థ నుంచి అనుమతి తీసుకున్నామని చెబుతున్నప్పటికీ మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని మైన్స్ ఆర్ఐ సి.హెచ్.స్వామి స్పష్టం చేశారు. అలాగే ఈ లే అవుట్ అభివృద్ధి పనులకు సంబంధిత శాఖల అనుమతులు న్నాయా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సర్వే నెంబర్లు 144/3బి, 144/3సి, 145/1ఎ, 145/2లో జరుగుతున్న లే అవుట్ అభివృద్ధి పనులకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా లేదా అన్న విషయాన్ని కూడా అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. భారీ టిప్పర్లు ఏఎస్‌పేట ప్రధాన బజార్ మీదుగా జనావాసాల మధ్య నిరంతరం రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొందరు స్థానికులు పోలీసుల సహకారంతోనే టిప్పర్లు వెళుతున్నారని ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై పోలీసు శాఖ నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. ఈ వ్యవహారంలో స్థానికంగా రాజకీయ ప్రత్యర్థులుగా భావించే టిడిపి , వైసిపి నాయకులు ఈ లేఅవుట్ లో ఇరు పార్టీలకు చెందిన కొందరు నాయకులు, భాగస్వాములుగా ఉన్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. మైన్స్ ఆర్ఐ నిర్వహించిన తాజా తనిఖీతో ఈ వ్యవహారం మరోసారి ప్రాధాన్యత సంతరిం చుకుంది. తనిఖీ అనంతరం మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటా యనే అంశంపై స్థానికంగా ఆసక్తి నెలకొంది. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, మైనింగ్, రెవెన్యూ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ శాఖలు సమగ్ర విచారణ చేపట్టి, లే అవుట్ అనుమతులు, గ్రావెల్ తవ్వకం, రవాణాకు సంబంధించిన అనుమతుల వివరాలను బహిర్గతం చేసి నిబంధనల ఉల్లంఘనలు జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పునాది వేసేటప్పుడు లేని ఆక్రోశం ఇప్పుడెందుకు?



**విజయనగరం, జూలై 4 ప్రభాతవార్త:** ప్రత్యక్షంగా ప్రైవేటు స్థలంలో పాగా వేస్తున్నారని తెలిసి ఉదాసీనతలో ఉండి అధికారం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన తరువాత ఆ భవనం ఉన్న స్థలంమాది అని అశోక్ గజపతిరాజు తీరిగ్గా కోర్టును ఆశ్రయించడంతో విజయనగరంలో హాట్ టాక్‌గా మారింది. ఈ వివాదం సీఎం చంద్రబాబు నాయుడు వరకు వెళ్లింది. అయిన రోజురోజుకి వైసిపి టిడిపి వాగ్వివాదం జఠిలంగా మారుతుంది. జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య దశాబ్దాల తరబడి అవగాహన రాజకీయాలు నడుస్తున్నాయని ఓ పెద్ద ఆరోపణ ఎప్పటి నుంచో రాజ్యమేలుతోంది. ఆ తరహా అవగాహన రాజకీయం తాజాగా బెడిసి కొట్టిందేమోనని సామాన్యుల మధ్య గుసగుసలు జోరందుకోవడం గమనార్హం. వైసీపీ అధినేత జగన్ దగ్గర నుంచి చోటా మోటా నాయకులు వరకు ప్రతీ రోజూ కూటమి ప్రభుత్వాన్ని ఏకిపారేస్తుంటే. కూటమి పాలకులు, ఆ పార్టీల శ్రేణులు చేష్టలుడిగి చూస్తున్నారే తప్ప వైసీపీ దూకుడుకు ఎందుకు కళ్లెం వేయలేకపోతున్నారన్నది వేయిమిలియన్ల ప్రశ్న. టీడీపీలో ఒకప్పుడు రాజాధిరాజు స్థాయిలోనే మెలిగిన అశోక్‌కు భూమి కష్టాలు వస్తే ప్రభుత్వం స్పందన అంత పేలవంగా ఉండడానికి కారణం ఏమిటి? అవినీతి కార్యాలపాలకు ఆమడ దూరంలో ఉండే అశోక్ చట్ట నిబంధనలకు పక్కాగా కట్టుబడి ఉంటారన్నది ప్రతీతి. పైగా రాజ్యాంగ బద్ధమైన రాష్ట్ర గవర్నర్ హోదాలో ప్రస్తుతం కొనసాగుతున్నారు. అలాంటి కీలక వ్యక్తి ఓ సామాన్య వ్యక్తి మాదిరిగా తన హక్కు భుక్తమైన భూమి కోసం ఇంత దీనంగా పోరాటం చేయడం వెనుక కిటుకు, మతలబు ఏమిటి? ఈ హక్కు ను అశోక్ సకాలంలో గుర్తించలేకపో యారా? అధికారులు మీనమేషాలు లెక్కించారా? పెద్దా యన దృష్టిలో నేరుగా ఈ అంశాన్ని తీసుకెళ్ల లేదా?తీసుకెళ్లితే ఎటువంటి శషబిషలు లేకుండా చట్టపరమైన స్పష్టమైన ఆదేశాలు ఎందుకు వెలువడలేదు? ఈ స్టార్ వార్‌కి ఎలా ముగింపు పలుకుతారు.

**కోర్టు ఆదేశాల కోసం వదిలేస్తారా:** విజయనగరం రాజుల ఆస్తులు ఆస్తులు ఎన్నో అన్యాక్రాంతమైన ఒక చిన్న స్థలం గురించి పెద్దాయన ఆగ్రహంతో ఊగిసలాడుతున్నారు. అది పక్కాగా ఆయన ఆస్తి కాకపోతే చిరు ఆస్తికోసం పెదవి విప్పరనే ఆలోచన లేకపోలేదు. ఇంత జరిగిన వైయస్సార్సీపి వేసిన పాగాను ఇట్టే తొలగించే అధికారం ఉన్న గత ప్రభుత్వం ప్రజా భవనాన్ని గూర్చి ప్రజల ఆగ్రహానికి గురై ఆ నిందతో వైయస్సార్ ప్రభుత్వం కూలిపోయింది. ఉన్నత ఆలోచనతో చట్టపరంగా తన ఆస్తి తనకు వచ్చేవరకు పోరాటం సాగిస్తున్నారన్నది సత్యం.

# ఎపి సంచార విముక్త జాతుల రాష్ట్ర కన్వీనర్‌గా తాళ్ళూరి ఏకగ్రీవ ఎన్నిక



**జగ్గయ్యపేట, జూలై 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంత సీనియర్ బిసి నేత, చిల్లకల్లు గ్రామానికి చెందిన తాళ్ళూరి వెంకటేశ్వర్లు ఆంధ్రప్రదేశ్ సంచార విముక్త జాతుల (డిఎన్‌టి) రాష్ట్ర కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. అమరావతి రాజధానిలోని ఉండవల్లి అంబేద్కర్ భవన్‌లో జాతీయ డిఎన్‌టి కన్వీనర్ ఎం సుబ్బారావు అధ్యక్షతన ఇటీవల జరిగిన ఏపిలోని 32 సంచార విముక్త జాతుల ప్రతినిధుల సమావేశంలో ఈమేరకు తీర్మానిస్తూ తాళ్ళూరి ఎన్నికతోపాటు 11 సంచార విముక్త జాతులకు చెందిన నాయకులను కో-కన్వీనర్లుగా నియమిస్తూ ప్రకటించారు. ఈసందర్భంగా తాళ్ళూరి మాట్లాడుతూ శక్తివంచన లేకుండా తన వంతు కర్తవ్యాన్ని ఆదర్శవంతంగా అందిస్తానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. కాగా పలువురు సంచార విముక్త జాతుల నాయకులు తాళ్ళూరిని అభినందించారు.

# రేపటి నుంచి ప్రధాని 3దేశాల పర్యటన

## ఆస్ట్రేలియా వస్తే చంపేస్తామంటూ బెదరింపులు: నిఘా సంస్థలు వెల్లడి



**న్యూఢిల్లీ,జులై 4:** ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 6 నుంచి 11 వరకు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో పర్యటించనున్నారు.ఈ 3 దేశాలతో ద్వైపాక్షి క సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా మోడీ ఈ పర్యటన చేయనున్నారని విదేశాంగ శాఖ (ఎంఈఏ) వెల్ల డించింది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ మొదట ఇండోనేషియాను సందర్శిస్తారు. ఆ తర్వాత ఆస్ట్రేలియాకు ప్రయాణమవుతారు. అక్కడ ఆయన ప్రధాన అధికారిక కార్యక్రమాలు మెల్‌బోర్న్‌లో జరుగుతాయి. అనంతరం న్యూజిలాండ్ పర్యటనతో మోడీ తన విదేశీ పర్యటనలను ముగిస్తారని ఎంఈఏ కార్యదర్శి రుద్రేంద్ర టాండన్ తెలిపారు. దాదాపు 40 సంవత్సరాల తర్వాత ఒక భారత ప్రధాన మంత్రి ఆ దేశంలో పర్యటించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. వచ్చేవారం ప్రధాని మోడీ న్యూజిలాండ్ లో తన మొదటి అధికారిక పర్యటన చేయనున్నట్లు ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ శనివారం అధికారికంగా ప్రకటించారు. "భారత ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే వారం న్యూజిలాండ్‌లో తన మొదటి అధికారిక పర్యటన చేయనున్నారని ప్రకటించడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను" అని లక్సన్ తన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అయితే ఈ పర్యటన గురించి కచ్చితమైన తేదీలను ఆయన వెల్లడించలేదు.ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఒకటి అని కొనియాడిన లక్సన్ , న్యూజిలాండ్ ఆర్థిక శ్రేయస్సుకు భారత్ ఎంతో కీలకమైనదని స్పష్టం చేశారు. ఏప్రిల్‌లో కుదిరిన న్యూజిలాండ్ ఇండియా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ద్వారా ఇరుదేశాల మధ్య సంబంధాలను మేము తదుపరి స్థాయికి తీసుకెళ్తున్నాం. ఇది న్యూజిలాండ్ కు మరిన్ని ఉద్యోగాలను, అధిక ఎగుమతులను, బలమైన ఆర్థిక వృద్ధిని అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కొత్త అవకాశాలను తెరుస్తుందని, న్యూజిలాండ్ వస్తు, సేవలకు 1.4 బిలియన్ల (140 కోట్ల) జనాభా కలిగిన భారీ మార్కెట్ ను అందుబాటులోకి తెస్తుందని లక్సన్ అన్నారు. ఇది కివీస్ సమాజంలోకి మరింత ఆదాయాన్ని తీసుకువస్తుందని,కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని, వేతనాలను పెంచుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, న్యూజిలాండ్ ల మధ్య ద్వైపాక్షి క వాణిజ్యాన్ని పెంపొందించడానికి, పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఈ సంవ త్సరం ప్రారంభంలోనే భారత్, న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై సం తకాలు చేశాయి. ఇండోనేషియా పర్యటన నివేదికల ప్రకారం, భారతదేశంలో ప్రజల జీవితాలను, జీవనోపాధిని మార్చడంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) సాధించిన విజ యాన్ని చూసి, ఆ రంగంలో భారత్ తో భాగ స్వామ్యం పట్ల ఇండోనేషియా చాలా ఆసక్తి కనబ రుస్తోంది. ఇందులో భాగంగానే, 2026 జూన్ 7న ఢిల్లీలో 8వ ఇండియాఇండోనేషియా జా యింట్ కమిషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భారత విదేశాంగ మంత్రి (ఈఏఎం) ఎస్.జైశంకర్, ఇండోనేషియా విదేశాంగ మంత్రి సుగియోనో సంయుక్తంగా అధ్యక్షత వహించారు.

**ఆస్ట్రేలియా పర్యటన:** ఇక మోదీ తన ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా, ఇరుదేశాల మధ్య ఉన్న సన్నిహిత వ్యూహాత్మక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ తో ప్రధాని మోడీ ద్వైపాక్షి క చర్చలు జరపనున్నారు. ఇటీవలే గతనెల 26న ఢిల్లీలో జరిగిన ఫారిన్ మినిస్టర్స్ ఫ్రేమ్ వర్క్ డైలాగ్ సందర్భంగా విదేశాంగ మంత్రి జైశంకర్ తన ఆస్ట్రేలియా కౌంటర్ పార్ట్ పెన్నీ వాంగ్ తో సమావేశం కావడం గమనార్హం. ఈ పర్య టనలో అత్యంత ముఖ్యమైన ఘట్టంగా ఈనెల 9న మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో జరగనున్న మెల్‌బోర్న్ మీట్స్ మోడీ అనే భారీ కమ్యూనిటీ ఈవెంట్‌లో ప్రధాని ప్రసంగించ నున్నారు. ఆస్ట్రేలియా ఇండియా ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, విక్టోరియా రాష్ట్ర చరిత్రలోనే భారత్ ఆస్ట్రేలియా కమ్యూనిటీల మధ్య జరిగిన అతిపెద్ద సమ్మేళనాలలో ఒకటిగా నిలుస్తుందని అంచనా.

**ఆస్ట్రేలియా వస్తే చంపేస్తామంటూ మోడీకి బెదరింపులు:** ఇదిలా ఉంటే మోడీ విదేశీ పర్యటనకు ముందే ఆయనకు బెదిరింపులు ఎదురయ్యాయి. ఫేస్‌బుక్ పోస్టులో బెదిరింపులు వచ్చినట్లు దర్యాప్తు ఏజెన్సీలు నిర్ధారించాయి. ఆస్ట్రేలియా వస్తే చంపేస్తామంటూ ప్రధానిమోడీకి బెదిరింపులు వచ్చినట్లు దర్యాప్తు ఏజెన్సీలకు సమాచారం అందడంతో వెంటనే అలర్ట్ అయ్యాయి. ప్రధాని మోడీ ఆస్ట్రేలియా పర్యటనకు ముందు బెదిరింపులు తీవ్ర కలకలం రేపుతున్నాయి. మోడీని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో హత్య బెదిరింపు రావడంతో ఆస్ట్రేలియా అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బెదిరింపు సందేశం పోస్టు చేసిన వ్యక్తికి సంబంధించిన ఐపీ అడ్రస్‌ను గుర్తించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ప్రధాని మోడీ జూలై 8 నుంచి 10 వరకు మెల్‌బోర్న్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ద్వైపాక్షి క చర్చలు జరపనున్నారు.

**ఫేస్‌బుక్‌లో బెదిరింపు సందేశం:** స్థానిక మీడియా కథనం ప్రకారం జూలై 9న మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో జరగనున్న మెల్‌బోర్న్ మీట్స్ మోడీ కార్యక్రమానికి సంబంధించిన ఫేస్‌బుక్ పోస్టు కింద అబు ముస్తఫా పేరుతో ఉన్న ఖాతా నుంచి బెదిరింపు వ్యాఖ్య పోస్ట్ చేశారు. ఈ వ్యాఖ్యలో కార్యక్రమం జరిగే సమయంలో స్టేడియం పైకప్పు మూసి ఉంచడం మంచిది. లేకపోతే ఆయన ఆస్ట్రేలియాకు తన మరణం కోసం వస్తారు. అంటూ హెచ్చరిక చేశారు. ఈ బెదిరింపు పోస్టుకు సంబంధించిన ఐపీ అడ్రస్‌ను పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఇది క్రిమినల్ నేరం కిందకు వస్తుందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేసినట్లు ఆస్ట్రేలియన్ ఫెడరల్ పోలీస్ అధికారికంగా ప్రకటించలేదు. దర్యాప్తు కొనసాగుతున్నందున మరిన్ని వివరాలను వెల్లడించలేమని పేర్కొంది.



# నైపుణ్యాలే భవిష్యత్ విజయానికి పునాది

- ఏఐ యుగంలో విద్యా రంగానికి కొత్త సవాళ్లు
- అల్లూరికి నివాళి
- ఉన్నత విద్యపై అవగాహన

**విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త:** అవంతి విద్యాసంస్థలు అధినేత, మాజీ మంత్రివర్యులు గౌరవనీయులైన ముత్తంశెట్టి శ్రీనివాసరావు మన్యం వీరుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భముగా అల్లూరిని స్మరించుకొని నివాళులర్పించారు. అల్లూరి త్యాగం, ధైర్యం, దేశభక్తి భారత జాతికి చిరస్మరణీయమని కొనియాడారు. మన్యం వీరుడి పోరాట పటిమ, విప్లవ కార్యాచరణ అనితర సాధ్యమని అన్నారు. భవిష్యత్‌లో ఉన్నత విద్య అనేది కేవలం డిగ్రీలు అందించే వ్యవస్థ కాకుండా, నైపుణ్యాలు, సృజనాత్మకత, పరిశోధన, నైతిక విలువలు మరియు సామాజిక బాధ్యత కలిగిన పౌరులను తయారు చేసే వేదికగా మారాలని ఉపదేశించారు. ముఖ్య అతిథిగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ (తరువాయి 8వ పేజీలో)

## అల్లూరి దేశభక్తి, ధైర్యసాహసాలు యువతకు

# స్ఫూర్తిదాయకం

### హోం మంత్రి అనిత

**నక్కపల్లి, జూలై 4, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు దేశభక్తి ధైర్య సాహసాలు నేటి యువత స్ఫూర్తిదాయకమని తన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అల్లూరి విగ్రహానికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహావీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం కేవలం 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి అని పేర్కొన్నారు. అల్లూరి దేశభక్తి, ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి (తరువాయి 8వ పేజీలో)



### హోంమంత్రి అనిత ను సత్కరించిన క్షత్రియ యువకులు



**(నక్కపల్లి, ప్రభాతవార్త)** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను మండలంలోని వేంపాడు, పెద్ద గుమ్మలూరు, డిఎల్ పురం గ్రామాలకు చెందిన క్షత్రియ యువజన సేవా సంఘం సభ్యులు అనిల్ రాజు, కమ్మెల్ల శివరామకృష్ణం రాజు, అయినంపూడి రామకృష్ణ రాజులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.

## అల్లూరి అడుగుజాడలో

# యువత నడవాలి

**నర్సీపట్నం, కృష్ణదేవిపేటలో ఘనంగా అల్లూరి 129వ జయంతి వేడుకలు**

**పర్యాటక కేంద్రంగా కృష్ణదేవిపేట అభివృద్ధి**


### స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం / కృష్ణదేవిపేట, జూలై 4, ప్రభాత వార్త:** మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అడుగుజాడలో యువత నడవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. శనివారం అల్లూరి 129వ జయంతి వేడుకలను నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో అల్లూరి సెంటర్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయాలపై స్పందించి బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడిన మహావీరుడు అల్లూరి అని కొనియాడారు. ఆయన త్యాగాలను, పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అల్లూరి (తరువాయి 8వ పేజీలో)



## దేవస్థానం భూములు
# కొట్టేయాలని పన్నాగం

- ఇద్దరు సర్వేలపై కఠిన చర్యలు చేపట్టాలి
- భారీగా సొమ్ములు చేతులు మారినట్టు అనుమానాలు
- రీ సర్వేలో వెలుగులోకి వచ్చిన బాగోతం



**విశాఖపట్నం, జులై 4 ప్రభాతవార్త** విశాఖలో భూముల రేట్లు ఆకాశాన్ని తాగుతూ ఉండడంతో భూ బకాసుర్లు సింహాచల భూములను సైతం తమ గుప్పెట్లో పెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఇటువంటి చర్యలకు అడ్డుకట్ట వేస్తూ బకాసురుల వ్యూహాలను తిప్పు కొడుతున్నారు. సుమారు 500 కోట్లు విలువచేసే 20 ఎకరాలపైనే కన్నువేశారు. వీటికోసం కొంతమంది అధికారులు తో సైతం మంతనాలు నడిపారు. వీరు వేసిన పాచికలలో వ్యూహాలు బెడిచి కొట్టడంతో వీరికి సంబంధించిన అధికారులపై కూడా ప్రభుత్వం కఠిన చర్యలకు ఆదేశించింది. అయితే అధికారులపై చర్యలు అంతంత మాత్రం ఉందని పలువురు ముక్కున వేల వేసుకుంటున్నారు. మూడేళ్ల క్రిందటే ప్రభుత్వ సిబ్బంది బుచ్చి రాజుపాలెం, మాధవధార మధ్యలో సర్వే నిర్వహించారు. సర్వే నెంబర్ 275లోని సింహాచలానికి చెందిన భూముల్లో సుమారు 20 ఎకరాలు ఓ వ్యక్తివి అంటూ నివేదిక తయారు చేశారు. దాని ఆధారంగా ఆ వ్యక్తి ముందు కోర్టును ఆశ్రయించి భూమిని కాచేయాలని పన్నాగం పన్నాడు. పాత రికార్డులను తనిఖీ చేయడంతో కుట్ర బయటపడింది. ఈ కుట్రలో ప్రభుత్వ అధికారులు కూడా ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తుంది. వారిపై కూడా చర్యలు తీసుకున్నట్లు సమాచారం. రీ సర్వేలో తప్పుడు నివేదిక ఇవ్వడంలో (తరువాయి 8వ పేజీలో)

# 'గ్రేటర్'లో కాసుల కుర్చీలకే కర్చీఫ్..

- జీవీఎంసీ బదిలీల్లో పైరవీ రాజకీయం?
- పదోన్నతి వచ్చినా.. 'పైరవీ' పోస్టే ముద్దు..!

**(ప్రభాతవార్త-విశాఖపట్నం)** జీవీఎంసీలో కొందరు ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్ల వ్యవహారం మరోసారి చర్చనీయాం శంగా మారింది. పదోన్నతి వచ్చినా ఆదాయం ఎక్కువగా వచ్చే పోస్టులను వదలకుండా, పైరవీలతో మళ్లీ కీలక స్థానాలనే దక్కించుకుంటున్నారనే ఆరోపణలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి. తాజాగా 12 మంది మినిస్టీరియల్ ఉద్యోగుల బదిలీల్లో కూడా ఇదే తీరును కొనసాగించారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏడీ అండ్ ఏ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన ఓ ఉద్యోగినికి 2023 నవంబరులో సూపరింటెండెంట్‌గా పదోన్నతి లభించింది. అనంతరం 2024 ఫిబ్రవరిలో ఆమెను ఎస్ఈ (వాటర్ సప్లై) విభాగానికి బదిలీ చేసినప్పటికీ, అక్కడ విధుల్లో చేరకుండా పాత పోస్టులోనే కొనసాగినట్లు ఉద్యోగులు చెబుతున్నారు. ఈ విషయంపై అధికారులకు తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, సాధారణ పరిపాలన విభాగంలోని కొందరు అధికారుల అండదండల వల్లే ఇది సాధ్యమైందనే ప్రచారం సాగుతోంది. తాజా బదిలీల్లో ఆమెను మళ్లీ ఆడిట్ విభాగానికి సూపరింటెండెంట్‌గా నియమించడంపై జీవీఎంసీలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఆర్థిక ప్రాధాన్యం ఉన్న పోస్టులకే ఆమెను నియమిస్తున్నారని, ఆ పోస్టు మరెవరికీ దక్కకుండా చూస్తున్నారనే వ్యాఖ్యలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి. సి-సెక్షన్‌కు (తరువాయి 8వ పేజీలో)

### విశాఖలో 11 మంది ఎస్ఐలకు స్థానచలనం

**విశాఖపట్నం, జూలై 4, (ప్రభాత వార్త):** విశాఖ సిటీ పోలీస్ శాఖలో ఒకేసారి 11 మంది ఎస్ఐలకు స్థానచలనం కలిగింది. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా పోలీస్ స్టేషన్కు మాత్రం ఒక ఎసఐఐ తనకు అక్కడ పోస్టింగ్ వేయాలని అభ్యర్థించడంతో సీపీ ఆయన విజ్ఞప్తిని మన్నించారు. వన్టైన్ ఎస్ఐ ఎస్.కే ఖాదర్ బాషాను ఎంవీపీ స్టేషన్కు బదిలీ చేశారు. కంచరపాలెం నేర విభాగంలో పని చేస్తున్న ఎస్ఐ ఎం.శిరీష్ కుమార్ను వన్ శాంతి భద్రతల విభాగానికి పంపించారు. పద్మనాభం క్రైం ఎస్ఐ జి. వెంకటరావును ఆరిలోవ క్రైం విభాగానికి వేశారు. స్పెషల్ బ్రాంచీ (సీఎస్బీ)లో పనిచేస్తున్న ఎస్.శ్రీకాంత్‌ను ఎయిర్ పోర్ట్ ట్రాఫిక్ విభాగానికి అటాచ్మెంట్ కింద పంపించారు. అక్కడ పని చేస్తున్న కొమర శ్రీనివాసరావు ఎస్ఐని స్పెషల్ బ్రాంచీ విభాగానికి పంపించారు.పదోన్నతిపై విశాఖ రేంజీ నుంచి సిటీకి వచ్చిన ఐదుగురు ఎస్ఐఐలకు విశాఖ సీపీ బగ్చీ పోస్టింగ్లు ఖరారు చేశారు. టీకే మూర్తిని పోలీస్ కంట్రోల్ రూంలో వేశారు. పి.జనార్ధనరావును సిటీ వీఆర్కు వేసి, ఐటీ సెజ్ మధురవాడ విభాగానికి అటాచ్మెంట్ ఇచ్చారు. టి.శ్రీనివాసరావును పద్మనాభం క్రైంకు వేశారు. ఎన్. ధనుంజయ ఆచార్యులును సీసీఎస్ కు, ఎ.రెహమాన్ను సీసీఎస్లో వేస్తూనే సీటీఆర్బీ విభాగానికి అటాచ్మెంట్ ఇచ్చారు. త్రీటౌన్ క్రైం విభాగ ఎస్ఐతో పాటు అటాచ్మెంట్లో పని చేస్తున్న ఎం. రాజారావు అనే వ్యక్తి తనకు మహిళా పోలీస్ స్టేషన్ విభాగం కేటాయించాలని కోరగా సీపీ ఆ అభ్యర్ధనను విని అలాగే చేశారు.

# ఆరుగురు బీఎల్‌వోల సస్పెన్షన్

**సర్ విధి నిర్వహణలో నిర్లక్ష్యంపై విశాఖ కలెక్టర్ సీరియస్**



**విశాఖపట్నం, జూలై 4 ప్రభాత వార్త** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎసఐఆర్) ప్రక్రియ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఆరుగురు బూత్ లెవల్ అధికారుల్ని (బీఎల్‌వోలు) సస్పెండ్ చేస్తూ విశాఖ కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. భీమిలి నియోజకవర్గ పరిధిలో భీమిలి అర్బన్‌కు చెందిన బీఎల్వో సువర్ణ (పోలింగ్ స్టేషన్-177), వి. వెంకటసాయి శరణ్ (పీఎస్-359), దక్షిణ నియోజకవర్గ పరిధిలో ఎం.డి. షాహిద్ (పోఎస్-66), బి. లక్ష్మీ నిహారిక (పీఎస్-220), తూర్పు నియోజకవర్గ పరిధిలో చిట్టిబోయిన గంగాజలం (పీఎస్-272), చేపల రామాంజనేయులు (పోఎస్‌లు-114, 123)పై ఈ చర్యలు తీసుకున్నారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో తమ విధుల్ని సక్రమంగా నిర్వర్తించకపోవడంతో పాటు, రిప్రెజెంటేషన్ ఆఫ్ ది పీపుల్స్ యాక్ట్-1950లోని సెక్షన్-32 నిబంధనలకు విరుద్ధంగా వారంతా వ్యవహరించినట్టు గుర్తించిన నేపథ్యంలో కలెక్టర్ ఈ కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టే వారి బాగోతం
# బయటపెడతాం

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**విశాఖపట్నం, జులై 4 ప్రభాతవార్త** జస్ట్ ఆస్కింగ్ పేరుతో సోషల్ మీడియాలో ప్రశ్నలు వేస్తున్న ప్రకాష్ రాజ్, మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న రావణ్ మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని యలమంచిలి శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్ విమర్శించారు. శనివారం విశాఖ పౌరగ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుందరపు ఈ వ్యవహారంపై తమ వద్ద ఆధారాలు ఉన్నాయని చెబుతూ కొన్ని ఆడియో క్లిప్‌లను ప్రదర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇద్దరూ కలిసి రాష్ట్రంలో మత సామరస్యాన్ని దెబ్బతీసేలా ప్రచారం చేస్తున్నారని అన్నారు. వీరి వెనుక ఆర్థికంగా సహకరిస్తున్న వ్యక్తులు ఉన్నారని, ఆ కుట్రలో తెర వెనుక ఉన్నవారి వివరాలు కూడా త్వరలో బయటపెడతా మన్నారు. రాష్ట్రంలో కుల, మత ఘర్షణలు సృష్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. దేవుడు నోరు ఇచ్చాడని ఇష్టానుసారం మాట్లాడితే చట్టం ఊరుకోదని, చట్టం తన పని తాను చేసుకుంటుందని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు, అసభ్య వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, పోలీసులు ఈ వ్యవహారంపై క్షుణ్ణంగా విచారించాలని కోరారు. పవన్ కళ్యాణ్‌పై కూడా కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణాభివృద్ధి, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారని అలాంటి అభివృద్ధి (తరువాయి 8వ పేజీలో)

## మత్స్య పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉంది
# రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలి

- ఈస్ట్ కోస్ట్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరపున అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్



**విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త:** ఈస్ట్ కోస్ట్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరపున అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ విజయవాడలో మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్‌ని, అలాగే ఎం పెడా చైర్మన్ పి.జవహర్‌ని కలిసి రాష్ట్ర మత్స్య పరిశ్రమ ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యలపై విడివిడిగా వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వాసుపల్లి జానకిరామ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో మత్స్యకారులు, బోట్ యజమానులు, మత్స్య వ్యాపారులు ఎన్నడూ లేని ఆర్థిక సంక్షో భాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిం దని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది అర్హులైన మత్స్యకారులకు ఇప్పటికీ "మత్స్యకార భరోసా" నిధులు అందకపోవడం అత్యంత బాధాకరం అని పేర్కొన్నారు. అదే విధం గా డీజిల్ సబ్సిడీ కార్డులు సక్రమంగా పని చేయకపోవడం, ప్రస్తుతం లీటరుకు కేవలం రూ.9 మాత్రమే సబ్సిడీ ఇవ్వడం వల్ల మత్స్యకా రులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం డీజిల్ ధర రూ.105కు పైగా ఉండగా, ఈ సబ్సిడీ ఏ మాత్రం సరిపోవడం లేదని, డీజిల్ సబ్సిడీని లీటరుకు రూ.25కు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల మాదిరిగా 5,000 లీటర్ల వరకు డీజిల్ సబ్సిడీ అమలు చేయాలని కోరారు.

అదేవిధంగా రాష్ట్రంలో తీవ్ర ఐస్ కొరత కార ణంగా మత్స్య పరిశ్రమ తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటోందని వివరించారు. చేపల వేట పెరిగినా, డిమాండ్‌కు అనుగుణంగా ఐస్ ఉత్పత్తి లేకపోవ డంతో చేపలను నిల్వ చేయడం, రవాణా చేయడం కష్టమై, పెద్ద మొత్తంలో మత్స్య ఉత్పత్తులు పాడైపో తున్నాయని తెలిపారు. దీనివల్ల మత్స్యకారులు, బోట్ యజమానులు, ఎగుమతిదారులు కోట్ల రూపాయల నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రాష్ట్రంలో కొత్త ఐస్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే వారికి ప్రత్యేక సబ్సిడీలు, తక్కువ వడ్డీ రుణాలు, విద్యుత్ సబ్సిడీ మరియు ఇతర ప్రోత్సాహకాలు అందించి ఐస్ తయారీ సామర్థ్యాన్ని పెంచాలని ఎంపెడా చైర్మన్ పి. జవహర్, ఐఏఎస్ గారికి విజ్ఞప్తి చేశారు.

ఈ రెండు వినతిపత్రాలపై మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయుడు, ఎంపెడా చైర్మన్ పి. జవహర్, ఐఏఎస్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. మత్స్యకారుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, అలాగే కేంద్ర మత్స్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

# గాజువాకలో ఉద్రిక్తత!

- ఎమ్మెల్యే పల్లా కార్యాలయం ముట్టడికి ఉక్కు నిర్వాసితుల యత్నం
- గేటు వద్దే అడ్డుకున్న పోలీసులు.. రహదారిపైనే బైఠాయింపు
- ఉద్యోగాలు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ నినాదాలు



**గాజువాక, జూలై 4 ,ప్రభాతవార్త :** గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పార్టీ కార్యాలయం వద్ద శనివారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విశాఖ ఉక్కు నిర్వాసితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చేందుకు ముందుకు దూసుకెళ్లిన నిర్వాసితులను పోలీసులు ప్రధాన గేటు వద్దే నిలిపివేశారు. భారీగా మోహరించిన బలగాలు వారిని లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య నెట్టులాట జరిగి, వాతావరణం వేడెక్కింది.

**రహదారిపైనే బైఠాయింపు.**

పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన నిర్వాసితులు.. కార్యాలయం ప్రధాన గేటు ఎదుట రహదారిపైనే బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాసితుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం కోసం తమ విలువైన భూములను త్యాగం చేసి దశాబ్దాలు గడుస్తున్నా, నేటికీ కనీస సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు (తరువాయి 8వ పేజీలో)

# అల్లూరి జిల్లా ఓటర్ల జాబితా ప్రగతిపై సమీక్ష



**పాడేరు, జులై 4, ప్రభాతవార్త:** అల్లూరి జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2026 కార్యక్రమాల ప్రగతిపై శనివారం కేంద్ర ఎన్నికల కమిషన్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.బి. జోషి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ నిషాంతి. టి, జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ, జిల్లా రెవిన్యూ అధికారి (ఎఫ్ఎసి) ఎంవీఎస్ లోకేశ్వరరావు, ఆర్డీవో భుజంగరావు ఎన్నికల విభాగ అధికారులతో ఎలక్షన్ కమీషన్ అఫ్ ఇండియా వారు నిర్వహించారు. కలెక్టరేట్లో ముందుగా ప్రిన్సిపల్ సెక్రెటరీ,ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా వారికి కలెక్టర్ పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లాలోని భౌగోళిక పరిస్థితులు, ఓటర్ల నమోదు ప్రక్రియ, ఎదురవుతున్న సవాళ్లు, క్షేత్రస్థాయి యంత్రాంగం నియామకంపై చర్చించారు. గిరిజన ప్రాంతాల్లోని సవాళ్లను అధిగమించి, ఏజెన్సీ ప్రాంతమైన అల్లూరి జిల్లాలో ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియలో కొన్ని ప్రత్యేకమైన సవాళ్లుఉన్నాయని కలెక్టర్,అధికారులు కమిషన్ వారికి నివేదించారు. కలెక్టర్ నిశాంతితో పాటు జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడిఎ ప్రాజెక్టర్ అధి.కారి ఆదిత్య వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, ఆర్డీవో భుజంగరావు, కలెక్టరేట్ ఏవో అప్పలస్వామి, ఎలక్షన్ సూపరిం టెండెంట్, కలెక్టరేట్ లీగల్ మెజిస్ట్రేట్ విభాగం రామకృష్ణ, కలెక్టరేట్ కోఆర్డినేటర్ కుమారస్వామి, డిప్యూటీ తాసిల్దార్ పోత్రాజు, ఇతరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి చేతిలో
# యూట్యూబర్ దారుణ హత్య

**విశాఖపట్నం, జులై 4, (ప్రభాత వార్త):** స్నేహితుల మధ్య జరిగిన వివాదం ఓ యూట్యూబర్ హత్యకు దారి తీసింది. పట్టపగలు గురువారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కంచరపాలెం, ఊర్వశి జంక్షన్ ప్రాంతానికి చెందిన బోని మణికంఠ (26), తాటిచెట్లపాలెం సంజీవయ్య కాలనీలో నివాసముంటున్న ఉల్లి సురేంద్ర (27) స్నేహితులు. వీరి కుటుంబాలు సంజీవయ్య కాలనీలో పక్కపక్కనే ఉంటున్నాయి. హతుడు మణికంఠ స్థానికంగా అనాథ (తరువాయి 8వ పేజీలో)

## తోటగరువు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని బాక్సింగ్ లో ప్రతిభ



ఆరిలోవ, జూలై5, ప్రభాతవార్త : తోటగరువు ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుచున్న పైల కుందన సోమశ్రీ అనే విద్యార్థిని బాక్సింగ్ లో గోల్డ్ మెడల్ సాధించి విశాఖనగరం ఆరిలోవ ప్రాంతానికి కీర్తి తెచ్చింది. గత సంవత్సరం బిఎఫ్ఐ నేషనల్ పోటీలలో బాక్సింగ్ విభాగంలో నేషనల్ బ్రాంజ్ మెడల్ గెలవగా ఈ సంవత్సరం పంజాబ్ జలంధర్ లవ్లీ యూనివర్సిటీలో జరిగిన 33-35 కేజీల బాక్సింగ్ విభాగంలో గోల్డ్ మెడల్‌ను సాధించి అందరి మన్నలను అందుకుంది.

## 13వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం



ఆరిలోవ, జులై 4 ప్రభాతవార్త తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు పైనాపిల్ కాలనీలో తూర్పు నియోజకవర్గం శాసనస భ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు చేతులు మీదుగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు 75 లక్షలు రూపాయలు జీవీఎంసీ నిధులతో సిసిరోడ్లు, కాలువల నిర్మాణం పనులు చేపడు తున్నట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ రోడ్లు వేయకముందే మీ యొక్క గృహ సముదాయాల నుండి వచ్చే వేస్ట్ వాటర్, మరుగుదొడ్లకు అనుసంధానం చేస్తూ యూజిడికి కలుపుకొని పనులు చేయించుకోవాలని, దీని నిమిత్తం జీవీఎంసీ వారికి ఒక అంతస్తుకు వెయ్యి రూపా యలు చలానా కట్టి అనుమతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ డి.ఈ.చంద్రమౌళి, ఎ.ఇ.భరత్, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, మాజీ కార్పొరేటర్ శ్రీమతి కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నైపుణ్యాలే భవిష్యత్ విజయానికి పునాది

(7వ పేజీ తరువాయి)

చైర్మన్, టి.నాగప్రసాద్ మాట్లాడుతూ నేటి ప్రపంచంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఉన్నత విద్యా వ్యవస్థ కూడా అనేక మార్పులను చేపట్టింది. ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్ వినియోగం పెరుగుతున్నందున బోధనా విధానాలు, పరీక్షలు, మూల్యాంకన ప్రక్రియల్లో పారదర్శకతను కాపాడటం పెద్ద సవాలుగా మారుతోంది. పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని, పరిశోధన మరియు ఆవిష్కరణలు నూతన సవాళ్ళను అధిగ మించాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమములో అవంతి విద్యాసంస్థలు వైస్ ప్రెసిడెంట్ ముత్తంశెట్టి శివ నందీష్ బాబు, జనరల్ సెక్రటరీ ప్రియాంక, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ గారు, డైరెక్టర్ డా. ఏ.చంద్రశేఖర్, వివిధ విబాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూట్యూబర్ దారుణ హత్య

(7వ పేజీ తరువాయి)

పిల్లలకు చేసే సేవల గురించి వీడియోలు చేస్తూ యూట్యూబ్‌లో పేరు సంపాదించాడు. గురువారం సాయంత్రం సంజీవయ్య కాలనీ పార్క్ సమీపంలో ఇద్దరి మధ్య జరిగిన జరిగిన చిన్నపాటి వివాదం ఘర్షణకు దారి తీసింది. సురేంద్ర కోపంతో ఊగిపోతూ మణికంఠ చాతిపై పిడి గుద్దులు గుద్దాడు. దీంతో ఒక్కసారిగా మణికంఠ కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు అక్కడికి చేరుకొని 108కి సమాచారం అందించారు. 108 సిబ్బంది చేరుకొని అతనిని పరిశీలించగా చనిపోయినట్టు గుర్తించి పోలీసులకు తెలియజేశారు. ఘటనా స్థలానికి కంచరపాలెం సీఐ కోరాడ రామారావు, ఎస్.ఐ. భాస్కరరావు, సిబ్బందితో అక్కడికి చేరుకుని మణికంఠ మృత దేహాన్ని పరిశీలించారు. వివాదానికి గల కారణాలపై పోలీసుల ఆరా తీశారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. నిందితుడు సురేంద్ర పోలీసుల అదుపులో ఉన్నట్టు తెలిసింది. సీఐ కోరాడ రామారావు ఆధ్వ ర్యంలో కంచరపాలెం ఎస్సై భాస్కరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సంపత్ వినాయక ఆలయ హుండీ లెక్కింపు



విశాఖపట్నం, జులై 4 ప్రభాతవార్త శ్రీ సంపత్ వినాయక స్వామి వారి ధర్మ హుండీలు లెక్కింపు శనివారం ఆలయ కార్యాలయంలో నిర్వహించారు. దేవదాయ ధర్మదాయ శాఖ అధికారిణి టి. అన్నపూర్ణ, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కుటుంబ సభ్యులు టి. ఆర్. చోళన్ వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది జి. గోవిందరెడ్డి శివ జ్యోతి వెల్ఫేర్ అసోసియేషన్, సభ్యులు (50) వారిచే నిర్వహించారు. ఈ లెక్కింపు ద్వారా ఈ ఏడాది మే 30వ తేదీ నుండి శనివారం వరకు వరకు 35 రోజులకు రూ, 24,73,781/- ఆదాయం వచ్చింది. వీటితోపాటు 52.200 గ్రాములు వెండి ఆభరణములు సింగపూర్ - 20డాలర్స్, అమెరికా - 15డాలర్స్, కూవైట్ - 22దినర్స్, ఖతార్- 1 రియల్స్, ఒమాన్ -100 బైసా విదేశీ నోట్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆదాయంను యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా, బ్యాంకు అధికారులకు అప్పగించారు ఈ కార్యక్రమంలో డి. వి. వి. ప్రసాదరావు, సహాయ కమిషనర్ కార్యనిర్వహణ అధికారి పాల్గొన్నారు.

## అలరించిన గ్రంధి సిస్టర్స్ గాత్రకచేరి



విశాఖపట్నం జులై 4 ప్రభాతవార్త ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో తన్మయి క్రియేటివ్స్ వారి ఆధ్వర్యంలో " గురు సత్కారం " పేరున గ్రంధి సిస్టర్స్‌చే గాత్రకచేరి జరిగింది. గ్రంధి సోదరీమణులు కుమారి జి.వైష్ణవి కుమారి, జి.జాహ్నవి అన్నమాచార్య సంకీర్తనలను మధురంగా గానం చేసి సభికుల ప్రశంసలను అందుకున్నారు . ఈ సందర్భంగా గ్రంధి సిస్టర్స్ ను ఉత్తమ కళాకారుణిలుగా తీర్చిదిద్దిన వారి గురువు గారైన శ్రీ శారద అన్నమయ్య సంగీత విద్యాలయం వ్యవస్థాపకులు పారుపల్లి సత్యనారాయణ పద్మావతి దంపతులను తదుపరి పారుపల్లి శ్రీరామచంద్రమూర్తి గారిని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంచూరియన్ విశ్వవిద్యాలయం గౌరవ చాన్సులర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు పాల్గొని జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఖేలో ఇండియా క్రీడలతో విశాఖకు జాతీయ గుర్తింపు

ఆనందపురం, జూలై 4, ప్రభాతవార్త : ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా విశాఖ పట్నం జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతోందని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు మతుకుమిల్లి శ్రీభరత్ అన్నారు. ఆనందపురం మండలంలోని గంబీరం గెడ్డ జలాశయం వద్ద శనివారం ప్రారంభమైన అస్మిత దక్షిణ మండల కాయకింగ్--కనోయింగ్ ఛాంపియన్‌షిప్-2026 పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ, దేశంలో క్రీడల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని తెలిపారు. విశాఖపట్నంలో జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణ నగర ప్రతిష్ఠను పెంచడంతో పాటు యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఖేలో ఇండియా వంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల ప్రతిభను వెలికితీసి దేశానికి ఉత్తమ క్రీడాకారులను అందిస్తున్నాయని అన్నారు. జలక్రీడల అభివృ ద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందని తెలిపారు. ఈ ఛాంపి యన్‌షిప్‌లో దక్షిణ భారతదేశంలోని 11 రాష్ట్రాలకు చెందిన సుమారు 400 మంది మహిళా క్రీడాకారిణులు పాల్గొంటున్నారు. విశాఖపట్నంలో తొలిసారిగా ఇంత పెద్ద స్థాయిలో దక్షిణ మండల కాయకింగ్-కనోయింగ్ పోటీల నిర్వహణ విశేషంగా నిలిచిం ది. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారిణులు తమ ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంస్థ నిర్వ హణ సంచాలకుడు భరణి, క్రీడా శాఖ అధికా రులు, వివిధ రాష్ట్రాల జట్టు నిర్వా హకులు, శిక్షకులు, క్రీడాకారిణులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు వంగవీటి మోహనరంగా

మురళీనగర్, జూలై 4, ప్రభాతవార్త: బడుగు, బలహీనవర్గాల వారి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు వంగవీటి మోహనరంగా ఆశయాలని ముందుకు తీసుకెళ్తామని రాధా రంగా రాయల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె బాలాజీ, జై భారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు బొగ్గు శ్రీను తెలియజేశారు. వంగవీటి రంగా 79వ జయంతి సందర్భంగా రాధా రంగా రాయల్ అసోసియేషన్, బొగ్గు శ్రీను మిత్రమండలి ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక అక్కయ్యపాలెం జాతీయ రహదారిపై ఉన్న వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మురళీనగర్‌లో గల వానప్రస్థ వృద్ధశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాదె బాలాజీ,బొగ్గు శ్రీను మాట్లాడుతూ రంగా (1947--1988) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి కాంగ్రెస్ తరపున ప్రాతినిధ్యం వహించిన ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు మరియు ఎమ్మెల్యే. విజయవాడ నగర పరిధిలో ఉన్న అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. అయాన మన మధ్య లేకపోయిన వారి అశాయసాధనకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు శరత్, దినేష్, వినయ్, రవి మరియు బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.



## గాజువాకలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



గాజువాక,జులై 4,ప్రభాతవార్త: బ్రిటిష్ పాలకుల అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజు వాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు కొని యాడారు. అల్లూరి జయంతి సందర్భంగా శనివారం గాజువాక హెచ్.బి. కాలనీలోని అల్లూరి సీతారామ రాజు పార్కులో ఉన్న ఆయన విగ్రహానికి కూటమి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ భోగాపురం అంతర్జాతీయ విమా నాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టి కూటమి ప్రభుత్వం ఆ మహనీయునికి తగిన గౌరవం కల్పించిందన్నారు. బీజేపీ నేత కేఎన్‌ఆర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ భీమవరంలో అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్రంలో అల్లూరి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గాజువాక బీజేపీ సమన్వయ కర్త కరణంరెడ్డి నరసింగరావు, జన సేన నాయకుడు తిప్పల రమణారెడ్డి, జీవీఎంసీ జోనల్ కమిషనర్ శేషాద్రి, టీడీపీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, పులి వెంకటరమణారెడ్డి, జిలకర్ర భువనేశ్వరి, ముమ్మన మురళి తదితరులు పాల్గొన్నారు.

## అపోలోలో విజయవంతంగా 5 మంది రోగులకు సిఎఆర్ - టి సెల్ థెరపీ

ఆరిలోవ, జులై 4, ప్రభాతవార్త అధునాతన క్యాన్సర్ సెల్యులార్ థెరపీలో చారిత్రాత్మక మైలురాయిని అపోలో హాస్పిటల్స్ వైద్య బృందం సాధించింది. మళ్లీ వచ్చి ప్రతిస్పందించని రక్త క్యాన్సర్లతో బాధపడుతున్న ఐదుగురు రోగులకు కైమేరిక్ యాంటిజెంట్ రిసెప్టర్ టి-సెల్ థెరపీని విజయవంతంగా పూర్తి చేసి అధునాతన యాంకాలజీ రంగంలో ఒక విశిష్ట మైలురాయిని హిమాటో ఆంకాలజిస్ట్ డా.రాకేష్ రెడ్డి బోయ నాయకత్వంలో ఆంకాలజిస్ట్ బృందం కలిసి విజయవంతం చేశారు. సీఎఆర్-టి సెల్ థెరపీ కొన్ని దూకుడైన మళ్లీ వచ్చే రక్త క్యాన్సర్లు చికిత్సలో విప్లమాత్మక మార్పులు తీసుకువచ్చింది. సాధారణ చికిత్స విధానాలన్నిటిని పూర్తి చేసుకున్నా రోగులకు ఇది నిజమైన రెండు అవకాశాన్ని అందిస్తుంది.

## ఉక్కునగరం దిగ్బంధం!

- నిర్వాసితుల 'వంట-వార్పు' భగ్నం
- తెల్లవారుజాము నుంచే పోలీసుల ఆంక్షలు.. నేతల అరెస్టులు

గాజువాక, జూలై 4,ప్రభాతవార్త : విశాఖ స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కోసం భూములిచ్చి దశాబ్దాలు గడుస్తున్నా న్యాయం జరగలేదంటూ ఉక్కు నిర్వాసితులు శనివారం చేపట్ట తలపెట్టిన 48 గంటల శాంతియుత 'వంట-వార్పు' నిరసనను పోలీసులు పూర్తిగా భగ్నం చేశారు. ఉక్కునగర్ కొవ్వొత్తుల జంక్షన్ వద్ద జరగాల్సిన ఈ కార్యక్రమానికి తెల్లవారుజాము నుంచే గట్టి నిర్బంధం విధించారు. నిర్వాసితులను ఎక్కడికక్కడ అడ్డుకోవడంతో గాజువాక పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

రహదారులన్నీ బారికేడ్లు....

కార్యక్రమ స్థలానికి వెళ్లే కొవ్వొత్తుల జంక్షన్, గంగవరం, జగ్గు జంక్షన్, వై జంక్షన్ల వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించి, బారికేడ్లు ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుంచి తరలివస్తున్న నిర్వాసితులను మార్గమధ్యంలోనే నిలిపివేశారు. వై జంక్షన్ వద్ద నిర్వాసితులు ముందుకు దూసుకెళ్లేం దుకు ప్రయత్నించడంతో పోలీసులతో తీవ్ర తోపులాట జరిగింది. పలువురు ఉద్యమ నాయకులను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని స్టేషన్లకు తరలించారు.

నిర్వాసితుల డిమాండ్లు ఇవే..

భూములు కోల్పోయి దుర్భర పరిస్థితుల్లో ఉన్న సుమారు 8,500 మందికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

ప్లాంట్ పరిధిలో ఖాళీగా ఉన్న భూముల్లో ప్రతి కుటుంబానికి ఒక ఎకరం కేటాయించాలి.

వన్‌టైమ్ సెటిల్మెంట్ పూర్తయ్యే వరకు నెలకు రూ. 25 వేల చొప్పున జీవన భృతి అందించాలి. 'మా భూములు తీసుకున్నప్పుడు గుర్తొచ్చిన ప్రభుత్వాలకు, ఇప్పుడు హక్కులు అడిగితే పోలీసులు కనిపిస్తున్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును హరించడం అన్యాయం" అని నిర్వాసితులు కన్నీటిపర్యం తమయ్యారు. కూటమి ప్రభుత్వం నిర్బంధా లతో ఉద్యమాన్ని ఆపలేదని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని గడువులోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



నక్కపల్లి, జులై 4 ప్రభాతవార్త : జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి పౌరుడి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం నక్కపల్లి మండలంలో నక్కపల్లి పట్నంతో పాటు వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారుల (బిఎల్ ఓలు) పనితీరును పరిశీలించి, ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లను నమోదు చేయాలని, పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపులను నిబంధనలకు అనుగుణంగా నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ఎన్నికల ప్రక్రియకు మూలాధారమని, అందువల్ల ప్రతి నమోదును అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో చేపట్టాలని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసి, ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పరిశీలనలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, తాసిల్దార్ చిన్నికృష్ణ, ఉపతాసిల్దార్ నారాయణరావు, ఆర్ ఐ రవి, ఎలక్షన్ డిటి విజయ్, తదితర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా శనివారం అల్లూరి సీతారామరాజు నగర్లో గ్రామ కమిటీ సభ్యులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు

## దేవస్థానం భూములు కొట్టేయాలని పన్నాగం

(7వ పేజీ తరువాయి)

కీలకంగా వ్యవహరించిన గోపాలపట్నం మండలం సర్వేయర్ జగదీశ్వర్ రావు, విశాఖ రూరల్ మండలం సర్వేర్ బి సత్యనారాయణ కఠిన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ శాఖ ఆదేశించినట్లు తెలుస్తుంది. వీరితోపాటు మరికొందరి పాత్ర ఉన్నట్లు అధికారుల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. భూ బకాసుర్లకు అనుకూలంగా సర్వే నివేదిక తయారు చేసేందుకు భారీగా సొమ్ములు చేతులు మారినట్లు చర్చలు కూడా జరుగుతున్నాయి. ప్రస్తుతం చర్యలు తీసుకున్న ఇద్దరు సర్వేర్లపై తీవ్ర ఆరోపణలు కూడా ఉన్నాయి.

## గాజువాకలో ఉద్రిక్తత!

(7వ పేజీ తరువాయి)

**నిర్వాసితుల ప్రధాన డిమాండ్లు ఇవే....**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉక్కు కర్మాగారంలో ఉద్యోగ అవకాశం కల్పించాలి. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాలను తక్షణమే కేటాయించాలి. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్వయంగా బయటకు వచ్చి తమ వినతిపత్రాన్ని స్వీకరించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చే వరకు కదిలేది లేదని నిర్వాసితులు భీష్మించుకు కూర్చున్నారు. పరిస్థితి చేయి దాటకుండా పోలీసులు రంగంలోకి దిగి, కార్యాలయ పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## అల్లూరి విగ్రహానికి జీవీఎల్ నివాళి



గాజువాక,జులై 4,ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు విశాఖపట్నం బీచ్ రోడ్డులో ఘన నివాళులర్పించారు. శనివారం అల్లూరి విగ్రహానికి బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు పూలమాల వేసి అం జలి ఘటించారు. దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి చేసిన పోరాటం, ఆయన చూపిన వీరత్వం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేఎన్‌ఆర్ నాగేశ్వరరావు, ఈశ్వరరావు, శ్రీను, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి ఆలోచనలు,ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



పద్మనాభం, జూలై 4, ప్రభాతవార్త: భారతీయుల స్వాతంత్ర్యం, ఆదివాసుల హక్కులు కోసం ఆంగ్లేయులతో పోరాటం చేసి ప్రాణ త్యాగం చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఆలోచనలు, ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భీమిలి నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త మజ్జి చిన్నశ్రీను అన్నారు. పాండ్రంగి గ్రామంలో శనివారం ఎంపీపీ రాంబాబు, పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు ఆధ్వర్యంలో అల్లూరి 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసురాజు, పార్టీ అధ్యక్షులు గాదు శ్రీను, బంకసత్యం, నాయకులు అముజూరి అప్పారావు, బోని సన్యాసినాయుడు, మురళీరాజు, పద్దు, సూరప్పుడు, ఈశ్వరరావు, అల్లు అప్పలరాజు, గాదు అప్పలరాజు, చైతన్య, పాల్గొన్నారు.

## అల్లూరి దేశభక్తి, ధైర్యసాహసాలు యువతకు స్ఫూర్తిదాయకం

(7వ పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జయంతిని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. తెలుగు జాతి ఉన్నంతకాలం అల్లూరి సీతారామరాజు త్యాగం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన ధైర్యం, సాహసం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చలపతిరావు, తాసిల్దార్ చిన్ని కృష్ణ, ఏవో దెందుకూరి సీతారామరాజు, డిప్యూటీ తాసిల్దార్ నారాయణరావు, డిప్యూటీ ఎంపీడీవో జ్యోతి,ఏపిఎం శ్రీనివాసరావు, ఎంఈఓ నరేష్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ ప్రసాద్, తోపాటు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కురందాస నూకరాజు, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, నానేపల్లి రాఘవులు, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చించెలపు పద్దు, అమలకంటి అబద్ధం, మండల టిడిపి ఉపాధ్యక్షులు అయినంపూడి అప్పలరాజు, కోన అప్పలరాజు, తెలుగు యువత మండల అధ్యక్షులు కమెల్ల శివరామకృష్ణరాజు, అయినంపూడి శ్రీను రాజు, రవిరాజు, మునిషా బేగం, గొణ గల రామకృష్ణ, గింజల శ్రీనివాసరావు, నల్లల నరేష్, కొలుకులూరి సురేష్ వర్మ,జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగ సుధాకర్, క్షత్రియ సేవా సంఘం నాయకులు అయినంపూడి బంగారు రాజు (మణిరాజు), క్షత్రియ సేవా సంఘం యువకులు తదితరులు ఉన్నారు.

## 'గ్రేటర్'లో కాసుల కుర్చీలకే కర్చీఫ్..

(7వ పేజీ తరువాయి)

చెందిన ఓ అధికారితో ఉన్న సన్నిహిత సంబంధాలే ఇందుకు కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక తాజా బదిలీల్లో 12 మంది ఉద్యోగుల్లో ముగ్గురికి కీలక పోస్టులు కట్టబెట్టడం కూడా చర్చకు దారితీసింది. ఇటీవల కారుణ్య నియామకాల వ్యవహారంలో అభ్యర్థుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేశారనే ఆరోపణలు ఎదుర్కొన్న సి-సెక్షన్ సీనియర్ అసిస్టెంట్‌ను మాత్రమే బదిలీ చేసి, అదే వ్యవహారంలో పేర్లు వినిపిస్తున్న ఇతర అధికారులను మాత్రం యథాతథంగా కొనసాగించడంపై ఉద్యోగులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

**12 మంది ఉద్యోగులకు బదిలీలు**

జీవీఎంసీ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం 12 మంది మినిస్టీరియల్ ఉద్యోగులను వివిధ విభాగాలు, జోన్లకు బదిలీ చేశారు. ఎం. రత్నరాజును ఏఓ(ఎఫ్) నుంచి పీడీ(యూసీడీ)కి, ఎం. రాధాకృష్ణను మానిటరింగ్ సెల్ నుంచి డి-సెక్షన్, లీగల్ సెల్, బిల్ సెక్షన్ ఇన్‌చార్జిగా, ఎన్. విజయకుమారిని నార్త్ జోన్ నుంచి డీసీ(ఆర్) సెక్షన్‌కు బదిలీ చేశారు. ఎస్. శోభన్‌ను అనకాపల్లి నుంచి భీమిలి జోన్‌కు, కె.గణేష్‌ను డి-సెక్షన్ నుంచి మధురవాడ జోన్‌కు, ఎస్. శ్రీలక్ష్మిని ఎస్ఈ (వాటర్ సప్లై) నుంచి ఆడిట్ సెక్షన్‌కు, పీఎన్ఎస్ ప్రసన్నను గాజువాక నుంచి ఎస్ఈ (వాటర్ సప్లై) విభాగానికి, బి.బి. సన్యాసిరావును మధురవాడ జోన్ నుంచి సెక్రటరీ సెక్షన్, పీడీ(యూసీడీ)కి, కె. రవితేజను సి-సెక్షన్ నుంచి ఈస్ట్ జోన్‌కు బదిలీ చేశారు. అదేవిధంగా ఏ. హేమావతిని ఎస్ఈ (వాటర్ సప్లై) నుంచి సి-సెక్షన్‌కు, ఎల్. రాంప్రసాద్‌ను పెందుర్తి నుంచి డి-సెక్షన్‌కు, ఆర్. రమణకుమార్‌ను ఏడీసీ (పబ్లిక్ హెల్త్) పేషీ నుంచి ఆడిట్ సెక్షన్‌కు బదిలీ చేశారు. బదిలీ అయిన ఉద్యోగులు వెంటనే కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని కమిషనర్ ఆదేశించారు.

## కలెక్టరేట్‌లో అల్లూరి జయంతి వేడుకలు



విశాఖపట్నం, జూలై 4, ప్రభాత వార్త : మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల ను శనివారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి. గోవిందు అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశ స్వాతం త్ర్యం కోసం చేసిన త్యాగాలు, సాహసోపేత పోరాటం చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.వి.రాణి, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది పాల్గొని అల్లూరి సీతారామరాజుకు ఘనంగా నివాళులర్పించారు.

## తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు అల్లూరి సీతారామరాజు

పద్మనాభం, జూలై 4, ప్రభాతవార్త : భారతీయుల స్వాతంత్ర్యం కోసం సాయుధపోరాటం చేసి ప్రాణాలు అర్పించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడని జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ అన్నారు. అల్లూరి జన్మస్థలమైన పాండ్రంగి గ్రామంలో అల్లూరి 129 వ జయంతి ఉత్సవాలను శనివారం సాయంత్రం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రామ రాజు సహకారంతో ఘనంగా నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి, వారి తల్లి సూర్యనారాయణమ్మకి వారు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే అక్కడే ఉన్న కోనేరును విప్లవవీరుల ఉద్యానవనంగా మార్చడానికి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న కోనేరును దేశంలో మెచ్చుకోదగ్గ అన్ని విధాల సుందరీకరిస్తారని అన్నారు. విజయవాడ నుండి వచ్చిన అరవై మంది కళాకారులు ప్రదర్శించిన వప్లవవీరుల నాటకం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మెన్ రామస్వామినాయుడు, ఆర్ డి ఒ సంగీత్ మాదూర్, నాయకులు రమణ,దాము, గంగరాజు, సత్యనారాయణ, బుచ్చిపంతులు, ఎర్రినాయుడు, బి శ్రీను, మహంతి రమణ, సత్యారావు,అధికారులు పాల్గొన్నారు.

## అల్లూరి అడుగుజాడలో యువత నడవాలి

(7వ పేజీ తరువాయి)

భౌతికకాయాన్ని తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించిన కృష్ణదేవిపేటలో అల్లూరి సమాధి ఉందని, గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఈ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేలా జీవో ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం కృష్ణదేవిపేటలో అల్లూరి సీతారామరాజు పార్కును అభివృద్ధి చేశామని, క్షత్రియ సోదరుల సహకారంతో అక్కడ పెద్ద విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశామని అయ్యన్నపాత్రుడు తెలిపారు. ప్రతి ఏటా లంబసింగికి లక్షా అరవై వేల మందికి పైగా పర్యాటకులు వస్తున్నారని, అక్కడికి సమీపంలో ఉన్న కేడీపేట అల్లూరి పార్కుకు కూడా ఆ పర్యాటకులు వచ్చేలా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. జయంతి వేడుకల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనకాపల్లి శాసనసభ సభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర ఎంతో కీలకమైనదని, ఆయన ప్రాణత్యాగం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. గిరిజనులకు పోడు వ్యవసాయం చేసుకోనివ్వకుండా బ్రిటిష్ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులను ఎదుర్కొని, అహింసా మార్గంలో వినని ఆంగ్లేయులను వారి తుపాకులతోనే కాల్చి చంపిన గొప్ప ధీరుడు అల్లూరి అని కొనియాడారు. నర్సీపట్నంలో అల్లూరి విగ్రహాన్ని, సెంటర్‌ను ఏర్పాటు చేసిన క్షత్రియ పరిషత్ సభ్యులను, ఇందుకు ప్రోత్సాహం అందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడిని ఆయన అభినందించారు. నేటి తరానికి, పిల్లలకు అల్లూరి చరిత్ర తెలిసేలా పాఠ్యాంశాల్లో ఆయన పోరాట ఘట్టాలను చేర్చాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకోవాలని కొణతాల రామకృష్ణ కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దాట్ల సూర్యనారాయణ రాజు, జనసేన ఇన్చార్జి సూర్యచంద్ర, ప్రముఖులు గణపతిరాజు సూర్య బంగార్రాజు, జంపన నాగేంద్ర రాజు, క్షత్రియ పరిషత్ సభ్యులు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే కృష్ణదేవిపేటలో జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో వి.వి. రమణ, ఎం.వి.వి. ప్రసాద్, జడ్పీటీసీ రమణమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కవి గవిరెడ్డి వెంకటరమణ, గులగొండ మండలం టిడిపి అధ్యక్షులు చిటికెల వేణుగోపాల్, అడిగర్ల నానిబాబు, గణపతిరాజు సూర్య బంగార్రాజు, సాంస్కృతిక శాఖ అధికారులు మల్లికార్జునరావు, శ్రీనివాస్, ఇతర నాయకులు, విశేష సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టే వారి బాగోతం బయటపెడతాం

(7వ పేజీ తరువాయి)

కొందరికి నచ్చడం లేదని, అందుకే ఆయనను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. జాతీయ వాదం, సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నందుకే లక్ష్యంగా చేసుకుంటు న్నారని సుందరపు వ్యాఖ్యానించారు. 2019 నుంచి 2024 మధ్య జరిగిన ఘటనలపై ప్రకాష్ రాజ్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. డాక్టర్ సుధాకర్ మరణం, కాకినాడలో సుబ్రహ్మణ్యం హత్య, హిందూ దేవాలయాలపై దాడులు వంటి అంశాలపై అప్పట్లో జస్ట్ ఆస్కింగ్ అని ఎందుకు చేయలేదని నిలదీశారు. తాజాగా కూటమి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రశ్నలు వేయడం వెనుక ప్రకాష్ రాజ్ ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు.

## నేటితో ముగియనున్న మాధవధార గ్రామ దేవతల అమ్మవార్ల పండుగలు

మాధవధార, జూలై 4, ప్రభాతవార్త మాధవధారలో జరుగుతున్న గ్రామ దేవతల అమ్మవార్ల పండుగలు నేడు కొత్తమహాలక్ష్మి (కడవల్ల అమ్మవారి) పండుగతో ముగియనున్నాయి. అయితే ముగింపు ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్టు పండుగ కమిటీ సభ్యులు తెలిపారు. ముగింపు ఉత్సవాలకు పలువురు ప్రముఖులు కూడా రానున్నట్టు తెలిపారు. సాయంత్రం కడవలతో మహిళలు ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకొనున్నారు. సాయంత్రం నుంచి ఆలయ ఆవరణలో సంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయనున్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ 1 BHK మరియు 2 BHK ఫ్లాట్స్ అక్కయ్యపాలెం విశాఖపట్నం నందు (3 సంవత్సరాల OLD, SOUTH FACING) అమ్మకము నకు కలవు. MOBILE: 9492532878.

(Ro.No.13440)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

vsp9:vsp9.qxd 04-07-2026 20:54 Page 1






## ప్రభుత్వం దృష్టికి గిరి విద్యాభివృద్ధి సమస్యలు : ఎమ్మెల్సీ



డుంబ్రిగుడ, జూలై 4, ప్రభాతవార్త:

గిరిజన ప్రాంత విద్యాభివృద్ధి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లనున్నట్లు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు అన్నారు. మండలంలో అల్లూరి జయంతిని పురస్కరించుకుని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు అప్పలరాజు నేతృత్వాన ఆయన విస్తత పర్యటన చేశారు. లివిటిపుట్టు, వంతార్ల, చెలిమరవలస, పూలుగుడ, గంగవలస ప్రాథమిక పాఠశాలలో సందర్శించిన ఆయన ఎస్. రాయవరం పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం సహకారంతో గిరిజన చిన్నారులకు విద్యా సామాగ్రి కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో సుందర్రావు, ఆ సంఘ రాష్ట్ర నాయకులు సూర్యనారాయణ, దేవినాయుడు, శ్రీనివాస్, సత్యనారాయణ, సన్యాసమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## డుంబ్రిగుడలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

డుంబ్రిగుడ, జూలై 4, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఆ సంఘం మండల అధ్యక్షుడు సూర్యప్రకాష్ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళి అర్పించారు. ఆదివాసీల హక్కుల పోరాట స్పూర్తిదాత, స్వాతంత్ర సమరయోధుడిగా మహానేత అల్లూరి అని కొనియడారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని గిరిజనచట్టాల హక్కుల పరిరక్షణకు తోడ్పాటునిద్దామని ప్రతిజ్ఞను చేశారు. సంఘం మండల ఉపాధ్యక్షుడు అర్జున్, నాయకులు నవసూర్య, అభిషేక్, అవినాష్, సాంబమూర్తి, అనిల్ పాల్గొన్నారు.

## 6న కించుమండలో పీజీఆర్ఎస్

డుంబ్రిగుడ, జూలై 4, ప్రభాతవార్త:

మండలంలో అమలవుతున్న మండల స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రతి సోమవారం పంచాయతీ కేంద్రాల్లో నిర్వహించనున్నామని ఎంపీడీఓ లాలం సీతయ్య తెలిపారు. ఈనెల 6న కించుమండ పంచాయతీ కేంద్రంగా పీజీఆర్ఎస్ను నిర్వహిస్తామన్నారు. ఇదే క్రమంలో 13న కురిడి, 20న సాగరతోపాటు వచ్చే నెలలో నిర్వహించనున్న పీజీఆర్ఎస్ ప్రక్రియను ప్రకటిస్తామన్నారు. మండల స్థాయి అధికారులతోపాటు స్వర్ణ గ్రామ పంచాయతీ, పీడీవోలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఓటు నమోదులో భాగస్వాములు కావాలి : మాజీ ఎమ్మెల్సీ

డుంబ్రిగుడ, జూలై 4 , ప్రభాతవార్త:



కూటమి ప్రభుత్వం ఎన్నికల కమిషన్ చేపడుతున్న ఓటు నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అరకు నియోజకవర్గ పరిశీలకులు, మాజీఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు పిలుపునిచ్చారు. పనసపుట్టు మోడల్ కాలనిలో ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొరతో కలిసి పర్యటించిన ఆయన ఇంటింటికెళ్లి ఓటు నమోదు పత్రాలను అందజేస్తూ గిరిజనులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు సుబ్బారావు నాయకులు సింహాద్రి, భీమరాజు, వెంకటరావు, రామునాయుడు పాల్గొన్నారు.

## 30న కనీస వేతనం చెల్లించాలని కలెక్టరేట్ వద్ద ధర్నా



అరకులోయ, జూలై 4, ప్రభాతవార్త :

జిసిసి సోప్ యూనిట్ కార్మికుల కనీస వేతనంకై ఈనెల 30న కలెక్టరేట్ వద్ద జరగనున్న ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని సిఐటియు కోరింది. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీ వేజ్, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30 న అల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు శనివారం కనీస వేతనాల పెంపు కై జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక జిసిసి సోప్ యూనిట్ కార్మికులను కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సింహాద్రి, సోప్ యూనిట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్, సత్యారావు, జ్ఞానమని పాల్గొన్నారు.

## పాడేరు పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా రామారావు

పాడేరు,జూలై4,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్(ఎస్ హెచ్ ఓ) ఎస్.రామారావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన రామారావు అనకాపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ పాడేరు స్టేషన్‌కు పదోన్నతిపై వచ్చారు. 2009 బ్యాచ్‌కు చెందిన రామారావు బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ కృషిచేస్తానని పేర్కొన్నారు. ఇప్పటి వరకు పాడేరు ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించిన దీనబంధును విశాఖపట్నం రైల్వేకు సిఐగా బదిలీ చేయడంతో ఆయన రిలీవ్ అయ్యారు.

## వైభవంగా పంచముఖ ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ట



పాడేరు,జూలై4, ప్రభాతవార్త:



వైభవంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం. వేద పండితుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో స్వామివారిని ప్రాణ ప్రతిష్ట అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి, ఆలయ ధర్మకర్తలు కొట్టగుల్లి సింహాచలం నాయుడు రమాదేవి,కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నర్సింగరావు,కొట్ట సుబ్బారావు, శ్యామల,పంచముఖ ఆంజనేయ స్వామి వారి విగ్రహ దాతలు ,ఆలయ ప్రధాన, కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం వైదేహి దంపతులు, సిద్ధ నాతి కొండలరావు, సింహ వాహన దాతలు: పెంట ఆనంద్ నాగలక్ష్మి, కలస ప్రతిష్టా: సుగ్గి రాము బేబీ ఉపాధ్యక్షులు కొట్ట గుల్లి రామారావు భాగ్యలక్ష్మి,ఓంశాంతి విజయ అక్కయ్య,కిముడు ప్రభాకరరావు, కాత్సాయని, గంగ పూజారి శివకుమార్,వి రాజు బాబు, గాయత్రి, మాజీ ఉప సర్పంచ్ భూరెడ్డి రామునాయుడు పూసర్ల గోపి,,కొమ్మోజి వెంకటరమణ, భూరెడ్డి నాగేశ్వరరావు వుడా త్రినాథ్ ,కొట్టగుల్లి పోతురాజు, యాదగిరి శ్రీనివాసరావు, కోనే శివ, కూడా సురేష్ కుమార్,సత్యవరపు సోమరాజు, దాసరి నావు, మోహన్ బొడ్డేటి ఆనందరావు, సీతారాం, గిరి, వర్తక సంఘం పెద్దలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం సభ్యులు, ఆధ్యాత్మిక సేవా సంఘం సభ్యులు, భక్తులు ప్రజానీకం పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా అల్లూరి జయంతి

అరకు రూరల్, జూలై 4, ప్రభాత వార్త:




మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్భంగా శనివారం అరకులోయ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వీసం ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో వీసం ప్రసాద్ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ పాలనకు ఎదురు నిలిచి అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన త్యాగం, దేశభక్తి, సేవాభావం నేటి తరానికి స్ఫూర్తిదాయ కమని తెలిపారు. అల్లూరి సీతారామరాజు ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ సేవకు, దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, సి.వి.ఏ.పీ. యూనిట్ సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

పాడేరు,జులై 4,ప్రభాతవార్త:



మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు,ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం కోసం, ముఖ్యంగా గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ వారితో పోరాడిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు. ఆయన కేవలం 18 సంవత్సరాల వయస్సులోనే సన్యాసిగా మారి, దేశమంతటా పర్యటించి వలసరాజ్యాల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, సెక్షన్ సూపరింటెండెంట్, ఏపీసి చైర్మన్ వెంకట రమణ, మాజీ ఎంపీపీ బొర్ర విజయ రాణి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**జిల్లా పోలీసు కార్యాలయంలో ..**

అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు కార్యాలయంలో మన్యవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్లూరి సీతారామరాజు జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ (అడ్మిన్) వై.శృతి హాజరై, అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పుష్పమాల సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్‌డీపీఎస్ వింగ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పైడప్ప నాయుడు, స్పెషల్ బ్రాంచ్, డీసీఆర్బీ, ఐటీ కోర్, జిల్లా పోలీసు కార్యాలయానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసు కానిస్టేబుళ్లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో ఘనంగా అల్లూరి జయంతి

### కల్లూరు జయంతి వేడుకల్లో పాల్గొన్న చైర్పర్సన్ సుభద్ర



ముంచంగిపుట్టు , జూలై 4 (ప్రభాతవార్త):



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అల్లూరి సీతారామరాజు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని సుభద్ర పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తన వ్యక్తిగత నిధులతో ఏర్పాటు చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆమె శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పాడేరు మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విగ్రహావిష్కరణ అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, జె సి ఎస్ కన్వీనర్ అరబీరు జగబంధు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు ఉద్యోగ సంఘాలు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 20 ఏళ్ల నాటి కల.... ఫలించిన వేళ

### జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర - మూర్తి చొరవతో అల్లూరి విగ్రహం ఏర్పాటు

### జడ్పీ చైర్ పర్సన్ సొంత నిధులతో .. అంగరంగ వైభవంగా విగ్రహావిష్కరణ







ముంచంగిపుట్టు, జూలై 4 , (ప్రభాతవార్త):

మండలంలో యువత తమ ప్రాంతం ప్రజల కోసం పోరాటం చేసి ప్రాణ త్యాగం చేసిన ఆ మహనీయుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించాలని కొంతమంది యువత అల్లూరి యూత్ పేరిట సంఘంగా ఏర్పడి 20 ఏళ్ల క్రితం కన్న కల శనివారం నెరవేరింది. ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర- మూర్తి దంపతుల సహకారంతో ఇది సాధ్యమైంది. వారి వ్యక్తిగత నిధులను వెచ్చించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముంచంగిపుట్టు మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు పార్కులో పోరాటయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముంచంగిపుట్టు లో సామాజిక మాధ్యమాల్లో ఎక్కడ చూసినా 20 ఏళ్ల నాటికల నెరవేరింది అంటూ వాట్సప్ స్టేటస్, ఫేస్ బుక్ స్టోరీల్లో కూడా ఇవే వార్తలు కనిపించాయి. తమ ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కలల కన్న యువత సుభద్ర -మూర్తి దంపతుల ద్వారా నెరవేరడంతో వారంతా హర్షం వ్యక్తం చేశారు. పార్టీలు, ఉద్యోగ సంఘాలు, పెద్దలు, చిన్నలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ మన దేశ స్వాతంత్రం కోసం ముఖ్యంగా గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ వారితో పోరాడిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని ఆయన కేవలం 18 సంవత్సరాల వయసులోనే సన్యాసిగా మారి దేశమంతటా పర్యటించి వలస రాజ్యాల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. మన్యం ప్రాంతంలో స్థిరపడి గిరిజనులకు ఒక మార్గదర్శిగా నిలిచారని ఆమె కొనియాడారు. గిరిజన ప్రజల సంక్షేమం కోసం వారి హక్కుల రక్షణ కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి నిలిచినందుకే ఆయనను ప్రజలు ప్రేమతో మన్యం వీరుడు అని పిలుచుకునే వారిని ఆమె గుర్తు చేశారు. అత్యంత ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులలో అల్లూరి సీతారామరాజు ఒకరని ఆయన ఆశయాలు విలువలు నేటి తరానికి ఆదర్శనీయమని ఆమె పేర్కొన్నారు. మన జిల్లా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ అల్లూరి సీతారామరాజు చూపిన బాటలో నడవాలని ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా సుభద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం, మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీరి సమక్షంలో జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు వివిధ పార్టీల నాయకులు విద్యార్థులు అన్ని రంగాలకు చెందిన ప్రజలు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో టిడిపి నేత సుబ్బారావు, శ్యామల దంపతులు

పాడేరు,జూలై4, ప్రభాతవార్త:



గిరికైలాస క్షేత్రంలో శనివారంవైభవంగాపంచముఖ శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహో త్సవం ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ పంచముఖ శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు,శ్యామల దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## తెల్ల దొరల గుండెల్లో పితూరి.. అల్లూరి..!

### మండలంలోని పలుచోట్ల అల్లూరి 129వ జయంతి వేడుకలు



కొయ్యూరు, జులై 4, ప్రభాతవార్త:

స్వతంత్ర పోరాట చరిత్రలో నిలిచిపోయిన మన్నె వీరుడు అల్లూరి అని ఎంపీడీవో జిడివి ప్రసాద్ అన్నారు. శనివారం మంపలో మాజీ ఎంపీటీసీ బి.శివరామరాజు ఆధ్వర్యంలో అల్లూరి 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపీడీవో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ -అల్లూరి స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆగురు సత్తిబాబు, ఎస్ కె వి భాస్కర్ పాఠశాల హెచ్‌ఎం పివి కుమార్, కోసూరు రాంబాబు వీఆర్వో మరియమ్మ పంచాయతీ కార్యదర్శి అరుణ గ్రామస్తులు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు. అలాగే రత్నంపేటలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా అల్లూరి 129వ జయంతి వేడుకలు నిర్వహించారు అనంతరం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు సంపరి శివకుమార్ అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ లు లింగేటి శంకరరావు, దిబ్బ శంకర్రావు బిజెపి గిరిజన మోర్చా జిల్లా నాయకులు అరిమెల రాజు, బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జుర్ర గౌరీ పార్వతి గ్రామస్తులు పార్టీ అబ్రహం దేవుడు దూరి లక్ష్మి గంగరాజు సతీష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే రామరాజుపాలెంలో లోత భీమరాజు, దుచ్చరి చిట్టిబాబు నేతృత్వంలో జయంతి వేడుకలు నిర్వహించారు.

## అల్లూరి స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల పోరాటం కొనసాగించాలి

### ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు అప్పల నరస పిలుపు

పాడేరు,జూలై4,ప్రభాతవార్త :



అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా పాడేరు కాఫీ హౌస్ లో నిర్వహించిన సభలో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస మాట్లాడుతూ, అల్లూరి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆదివాసీల హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలో భాగంగా రద్దు చేసిన జీఓ నెం.3కు ప్రత్యామ్నాయం జిఓ ఇచ్చి ఆదివాసీ లాకు నూరు శాతం రిజర్వేషన్ అమలు చేయాలాని డిమాండ్ చేశారు .ఆదివాసీ సమాజం చాలా కాలంగా ఈ హామీ అమలు కోసం ఎదురు చూస్తోంది. ప్రభుత్వం తన మాటకు తప్పకుండా ఈ జీఓను పూర్తి స్థాయిలో అమలు చేసి ఆదివాసీ యువతకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఇప్పటికి అనేకమంది ఆదివాసీ నిరుద్యోగ యువత ఉద్యోగం, ఉపాధి లేక తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 2026 డిఎస్సీ నిర్వహణ కూడ ప్రభుత్వం సన్నద్ధం చేస్తున్న తరుణం లో నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ చాలా కీలకం అన్నారు. కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు వి దాస్ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ టీచర్స్ యూనియన్ నాయకులు గంప వెంకటరమణ, వందేమాతరం శ్రీను, సీత్తక్క రోజా, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## డౌనూరు సచివాలయంలో సబ్సిడీ వరి విత్తనాలు పంపిణీ



కొయ్యూరు,జులై 4, ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం వ్యవసాయ రైతంగానికి 90 శాతం సబ్సిడీతో అందిస్తున్న వరి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ ఇన్చార్జి బోనంగి సత్యవతి కోరారు. శనివారం మండలంలో డౌనూరు సచివాలయంలో రైతులకు వరి విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు ఆర్థిక అభివృద్ధి చెందాలని సంకల్పంతో కూటమి ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో వరి విత్తనాలను అందజేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ రైతు పక్షపాతి అని, రైతు శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోకల దేవి, కొనేపు శివ, వైస్ సర్పంచ్ రాజబాబు, కూడా చిన్న రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధంగా ఎంపీపీ పాఠశాల భవనాలు..!

### అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు : బోనంగి సత్యవతి

కొయ్యూరు, జులై 4, ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనిలో భాగంగానే మండలంలో అనేక నూతన పాఠశాల భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని టీడీపీ మండల క్లస్టర్ ఇంచార్జ్ బోనంగి సత్యవతి అన్నారు. మండలంలో డౌనూరు పంచాయతీ పరిధిలో గల రామాపురం, రొబ్బ సింగి, రెల్లలపాలెం ఎంపీపీ పాఠశాలలను సర్వ శిక్ష అభియాన్. నిధులు రూ.13.5 లక్షల చొప్పున నిధులతో సకాలంలో గుత్తేదారులు నిర్మించారని సత్యవతి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధిని ముందుకు తీసుకువెళుతుందని అనేదానికి ఈ అభివృద్ధి పనులే ఉదాహరణని ఆమె అభిప్రాయపడ్డారు. అలాగే సకాలంలో పాఠశాలలను నిర్మించి అప్పగించిన ఇంజనీరింగ్ అధికారులకు గుత్తేదారులకుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అల్లూరికి నివాళులర్పించిన మాజీ ఎంపీ మాధవి



కొయ్యూరు, జూలై 4, ప్రభాతవార్త :

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్భంగా మండలంలోని శరభన్నపాలెం గ్రామానికి చెందిన, అరకు పార్లమెంటు మాజీ సభ్యురాలు గొడ్డేటి మాధవి, భర్త నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ కృష్ణదేవి పేటలోని అల్లూరి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి పోరాట స్ఫూర్తిని ఆమె కొనియాడారు.

## ఎరువుల దుకాణంలో వ్యవసాయ అధికారులు తనిఖీలు

మాకవరపాలెం, జూలై 4, ప్రభాతవార్త :



రైతులకు అధిక ధరలతో ఎరువులు విక్రయిస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు శనివారం మండలంలోని జి.కోడూరు వెంకటరమణ జనరల్ స్టోర్స్ ను నర్సీపట్నం వ్యవసాయ సహసంచాలకులు టి. శ్రీదేవి, స్థానిక వ్యవసాయ అధికారి డి.అప్పారావుతో కలిసి తనిఖీలు నిర్వహించారు. కోడూరు ఎరువులను దుకాణంలో అధిక ధరలకు అమ్ముతున్నారఅంటూ రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. వెంకటరమణ జనరల్ స్టోర్స్ లో నిల్వ ఉన్న 46 టన్నుల యూరియాను అమ్మకం నిలుపుదల చేసి నోటీస్ ఇచ్చినట్టు తెలిపారు. తదుపరి ఎరువులు షాపుపై ఇటువంటి ఫిర్యాదులు పునరావృతం అయితే షాపును సీజ్ చేయడం జరుగుతుందని అధికారులు హెచ్చరించినట్లు తెలిపారు.

## నెహ్రూనగర్‌లో విఎంఆర్‌డి నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులు



ఎలమంచిలి, జూలై 4, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని నెహ్రూ నగర్ వీధిలో వి.ఎం.ఆర్.డి నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులను కూటమి నాయకులు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, జనసేన పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు బోద్ధపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, సుబ్బయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి





(నక్కపల్లి, ప్రభాతవార్త):

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి వేడుకలను నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు నివాళులర్పించిన పాయకరావుపేట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు కంబాల జోగులు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వైఎస్ఆర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ భారత స్వతంత్ర సమర చరిత్రలో అల్లూరి సీతారామరాజు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని వారు అన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురిని క్షత్రియ సేవా సంఘం సభ్యులు యువకులు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి బంగారు రాజు (మణిరాజు), మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, వాణిజ్య విభాగం నియోజకవర్గ కన్వీనర్ ఎల్లేటి సత్యనారాయణ, విశ్రాంతి ఉపాధ్యాయులు బు ద్ధరాజు దశరథరాజు, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, రాష్ట్ర రైతు సంఘం కార్య దర్శి సూర్యకాసులు గోవిందు, తల్లా భార్గవ్, అల్లాడ కొండబాబు, ఏడిద నూకరత్నం, చంటరాజుతోపాటు టిడిపి నాయకులు అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, శ్రీను రాజు, తదితరులు ఉన్నారు.

## పేదల పెన్నిధి వంగవీటి రంగా : మాజీ ఎమ్మెల్యే జోగులు



**(నక్కపల్లి ,ప్రభాతవార్త):** పేదల పెన్నిధి కాపు ఉద్యమానికి ఊపిరి పోసిన పోరాటయోధుడు విజయవాడ పేరు భారతదేశం నలుమూలల గుర్తుకొస్తే స్వర్గీయ వంగవీటి రంగా పేరు గుర్తుకు వచ్చే విధంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని పాయకరావుపేట నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద స్వర్గీయ వంగవీటి రంగా జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు, మాజీ సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను, పొడగట్ల వెంకటేశ్వరరావు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు సంఘం సురకాసుల గోవిందు, వాణిజ్య విభాగం నియోజకవర్గం కన్వీనర్ ఎల్లేటి సత్యనారాయణ, తల్లా భార్గవ్, అల్లాడ కొండబాబు, కోమర్తి బాబురావు, వీ. చంటి రాజు ఉన్నారు.

vsp10:vsp10.qxd 04-07-2026 21:10 Page 1






## అనకాపల్లిలో నూతన బాలకృష్ణ బస్టాప్ ప్రారంభం

### మరిన్ని బస్‌షెల్టర్ల నిర్మాణానికి చర్యలు : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి , జూలై 4, (ప్రభాత వార్త):



పట్టణంలో ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో నూతనంగా నిర్మించిన మాజీ ముఖ్యమంత్రి, నట సార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు – బాలకృష్ణ బస్టాప్‌ను శనివారం మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ , గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, ఇంచార్జ్ జోనల్ కమిషనర్ తులసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా తమ స్వచ్ఛంద సహకారంతో బస్టాప్‌ను నిర్మించిన దాతలను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని బస్ షెల్టర్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అనకాపల్లి ప్రవేశ ప్రాంతమైన జలగలమధుం వద్ద విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో బస్సుల కోసం రోడ్డుపై వేచి ఉండాల్సిన పరిస్థితి ఉన్నందున అక్కడ ఒక ఆధునిక బస్ షెల్టర్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా గుండాల జంక్షన్ వద్ద ఒక బస్ షెల్టర్, రైల్వే స్టేషన్ సమీపంలో మరో బస్ షెల్టర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అనంతరం బస్సు షెల్టర్ బస్సు ఎక్కి ప్రయాణం చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు, ఎన్టీఆర్–బాలకృష్ణ అభిమానులు, కూటమి నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యా బోధనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు



అనకాపల్లి, జూలై 4, (ప్రభాత వార్త):

ఉపాధ్యాయులు పాఠశాలలోని ఇతర పనుల కంటే విద్య బోధనకు అధిక ప్రాధాన్యత ఇచ్చి, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు కోరారు. అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీ ముత్రాసు కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విధిగా యూనిఫామ్ వేసుకోవాలని కోరారు. సమయానికి పాఠశాలకు రావడంతో పాటు అన్ని సబ్జెక్టుల్లో ఉన్నతంగా రాణించే విధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులకు అవసరమైన వస్త్రాలు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, బెల్టు, సాక్సులు అంద జేస్తున్నామన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకాన్ని అందజేస్తున్నామన్నారు. మండల విద్యాశాఖ అధికారి బికేఎస్ విశ్వేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎంఏఎల్ కళాశాలలో అల్లూరి జయంతి వేడుకలు

అనకాపల్లి, జూలై 4, (ప్రభాత వార్త):



స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సాగర్ మాట్లాడుతూ విద్యార్థులకు అల్లూరి జీవిత విశేషాలను వివరించారు. అల్లూరి చిన్నతనం నుండి విప్లవ భావాలను అలవరచుకున్నారు. విప్లవం ద్వారానే బ్రిటిష్ వారి నుండి స్వతంత్రం సంపాదించవచ్చని నమ్మారు అని తెలిపారు. మన్యం చట్టాలు, గిరిజన హక్కులు హరించటానికి బ్రిటిష్ వారు చేసిన చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. కళాశాల అధ్యక్ష, కరెస్పాండెంట్ కృష్ణ పేరాజు, వెంకట రామారావు, ఏ ఓ డాక్టర్ జయబాబు, ఫిజికల్ డైరెక్టర్ నాయుడు, సూపరింటెండెంట్ అనురాధ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర నర్సింగ్ కాలేజ్ జీఎన్‌ఎం విద్యార్థినుల ఘన విజయం



అనకాపల్లి, జులై 4 , (ప్రభాత వార్త):

ఇటీవల విడుదలైన జిఎన్ఎం పరీక్షా ఫలితాలలో శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ కాలేజ్ 1వ, 2వ, 3వ సంవత్సరా లకు చెందిన విద్యార్థినులు అత్యధిక మార్కులు సాధించి కళాశాలకు కీర్తి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను కళాశాల యాజమాన్యం శనివారం ఘనంగా సన్మానించింది. కరస్పాండెంట్ పోలమరశెట్టి అచ్చం నాయుడు, చైర్మన్ పొలమరశెట్టి నరేంద్ర కుమార్ , ప్రిన్సిపల్ రోజా విద్యార్థినులకు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినులందరికీ అభినందనలు. ఇదే స్ఫూర్తితో ముందు ముందు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొని విద్యార్థినులను అభినందించారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



అనకాపల్లి, జులై 4, (ప్రభాతవార్త):

భారత స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అనకాపల్లి గూడ్స్ రోడ్ వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారాపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు త్యాగం, ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అల్లూరి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పలకా రవి, మండల అధ్యక్షులు తాతారావు, నర్సింగ్ యాదవ్, స్వరూప్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డైట్ ఇంజినీరింగ్, టెక్నాలజీ గ్రాడ్యుయేషన్ డే

అనకాపల్లి, జూలై 4, (ప్రభాత వార్త):




దాడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ , టెక్నాలజీ (అటానమస్)లో 2026 సంవత్సరంలో పట్టభద్రులైన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జేఎన్‌టీయూజీవీ వైస్–చాన్సలర్ ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు ముఖ్య అతిథిగా, గౌరవ అతిథి డాక్టర్. దిలీప్ కుమార్ చెరుకూరి, సీఈవో – మెడివ్యాలీ – ఆంధ్రప్రదేశ్ – మెడ్ టెక్ జోన్ – ఏ.పి హాజరయ్యారు. ముందుగా అతిథులు చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వైకుంఠరావు మాట్లాడుతూ, 2026 పట్టభద్రులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ విద్యా ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి జీవితంలో కొత్త దశలోకి అడుగుపెడుతున్నారని తెలిపారు. తదుపరి కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ, గ్రాడ్యుయేషన్ డే ప్రతి విద్యార్థి జీవితంలో ఒక మధురమైన మైలురాయని పేర్కొన్నారు. విద్యార్థులు విజ్ఞానంతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ , సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన, డాక్టర్. దిలీప్ కుమార్ చెరుకూరి మాట్లాడుతూ, నేటి ఈ పోటీ ప్రపంచంలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మకత నిరంతర అభ్యాసం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన , ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు, (వైస్–చాన్సలర్, జేఎన్‌టీయూజీవి మాట్లాడుతూ, ఉన్నత విద్య ద్వారా పొందిన జ్ఞానాన్ని సమాజ శ్రేయస్సుకు వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. సాంకేతిక విజ్ఞానం, ఆవిష్కరణలు, పరిశోధన , నైతిక విలువలతో కూడిన వృత్తి జీవితాన్ని నిర్మించుకోవాలని, జీవితాంతం నేర్చుకునే దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 383 పట్టభద్రులకు డిగ్రీ పట్టాలు ప్రదానం చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విత్తనాలు పంపిణీ



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

ఖరీఫ్‌లో భాగంగా నక్కపల్లి పిఏసిఎస్ పరిధిలో ఉన్న రైతులకు వరి విత్తనాలను పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి చేతులమీదుగా శనివారం రైతు సేవా కేంద్రం వద్ద పంపిణీ చేశారు. మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, ప్రగడ వీరబాబు,కూటమి నాయకులు కొప్పిశెట్టి శ్రీను, తోలేటి శ్రీను, ఎలమంచిలి బుజ్జి, పాము గణేశ్వరరావు, తోట అప్పారావు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా వంగవీటి రంగా జయంతి



(నక్కపల్లి, ప్రభాతవార్త):

పేదల పెన్నిధి,కాపు ఉద్యమ నిర్మాత, స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలను మండలంలోని ఉపమాక గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి హరిబాబు, ప్రగడ వీరబాబు,తోట అప్పారావు, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వాసు, తదితరులు ఉన్నారు.

### బాలిక ఉన్నత పాఠశాలలో

## నూతన తరగతులను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఎలమంచిలి , జూలై 4, ప్రభాతవార్త:



పట్టణములోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష నిధుల ద్వారా రూ.69.30 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన అదనపు తరగతి గదులు, బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్‌లను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ప్రధానమంత్రి మోదీ , ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బూట్లు, యూనిఫాంలను పంపిణీ చేశారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో సుమారు 800 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగేలా అన్ని విధాలుగా కృషి చేస్తాం. ఈ పాఠశాలను మరింత అభివృద్ధి చేసి ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దుతామని, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను కూడా పాఠశాలలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం అని అన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కర్రీ ఝాన్సీ, బాలికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల, విద్యార్థులు , ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థినులతో ముచ్చటించిన ఎమ్మెల్యే సుందరపు**



పట్టణములోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలను శనివారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినిల తో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ముచ్చటించారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం, విద్యాబోధన గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఎంతో రుచికరంగా ఉందంటూ, ఉపాధ్యాయులు విద్యాబోధన సమగ్రంగా అర్థమయ్యే రీతిలో చెబుతున్నారంటూ తెలిపారు.

## పోరాట వీరుడు .. అల్లూరి ఆదర్శప్రాయుడు

మాకవరపాలెం, జూలై 3, ప్రభాతవార్త :



బ్రిటిష్ పాలకుల దాస్య శృంకాల నుంచి గిరి పుత్రుల స్వేచ్ఛ కోసం వెన్ను విరిచి పోరాడి, ప్రాణత్యాగం చేసిన అల్లూరి ఆదర్శప్రాయుడని టిడిపి సీనియర్ నాయకులు అల్లురాము నాయుడు అన్నారు. ఈ మేరకు శనివారం అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్భంగా మండల పరిషత్ సముదాయంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి కట్టించారు. మండల టిడిపి అధ్యక్షులు ఆర్విపాత్రుడు ఆధ్వర్యంలో జరిగిన అల్లూరు జయంతి వేడుకల్లో భాగంగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసిన టిడిపి నాయకులు ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి మాతృభూమి స్వేచ్ఛ కోసం, పోరాటం సాగించి, గిరిపుత్రులకు అండగా నిలిచి ప్రాణత్యాగం చేసిన యోధుడుగా నిలిచారన్నారు. తన పోరాట ప్రతిమతో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అల్లూరి నేటితరం మానవాళికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రుత్తల నందకిషోర్, సిద్ధాబత్తుల శ్రీను, అడిగర్ల శ్రీనివాసరావు, లాలం రాము, దుబాసి వెంకటగిరి, పైల విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం ఎస్ఐఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి : కలెక్టర్



ఎలమంచిలి, జూలై 4, ప్రభాతవార్త:

పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ ఐ ఆర్ )సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి పోలింగ్ స్టేషన్ వారీగా ఎన్యుమరేషన్ ఫారాలు సేకరణ, డిజిటైజేషన్ పురోగతి, రోజువారి లక్ష్యాల సాధన, పెండింగ్ పనులు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని నిర్నిత గడువులోగా 100% లక్ష్యాలని పూర్తి చేయాలని ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అధికారి, సూపర్వైజర్, బి ఎల్ ఓ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, ఈ ఆర్ ఓ మండలాల వారీగా పురోగతిని సమీక్షించి, వెనుకబడిన పోలింగ్ స్టేషన్ లపై ప్రత్యేక దృష్టి సాధించి, ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డిఓ, ఈ ఆర్ ఓ, ఏ ఈ ఆర్ వో లు, అదనపు ఏ ఈ ఆర్ వో లు, ఎలమంచిలి, రాంబిల్లి, అచ్చుతాపురం, మునగపాక మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్, ఎన్నికల సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్ ప్రారంభం

అగనంపూడి, ప్రభాత వార్త :



మండలంలోని ఇస్లాంపేట ఉన్నత పాఠశాల లో గురువారం డైనింగ్ హాల్ ( భోజనశాల ) ప్రారంభించారు. ఎస్సేన్ ఎలక్ట్రానిక్ సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జూ= నిధులతో (3లక్షలు ) నిర్మించిన డైనింగ్ హాల్ ను ఎస్సేన్ సంస్థ యజమానులు ఖఎమా రాజు, జ.స్వరూప్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమం చేపట్టడం దైవ సంకల్పమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు వల్ల కలిగే ఆనందానికి అవధులు ఉండవన్నారు. పాఠశాల ఎవీ గేదెల ప్రమీల మాట్లాడుతూ 7 వందల మంది విద్యార్థులకు ఉపయోగపడే డైనింగ్ హాల్ నిర్మించిన సంస్థ యాజమాన్య ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మంత్రి రవి, దావుద్, కమిటీ వైస్ ఛైర్పర్సన్ విమల, సభ్యులు వాజిదా బేగం, రోషణహర, రహీంన్నీసా, సీనియర్ ఉపాధ్యాయులు ముజాహిల్ హక్, ఆనందరావు, యూ. నూకరాజు పాల్గొన్నారు.

## తామరం పాలసొసైటీ అధ్యక్షుడిగా ద్వారపురెడ్డి నాయుడు



మాకవరపాలెం , జూలై 4, ప్రభాతవార్త :

తామరం పాలసొసైటీ అధ్యక్షులుగా ద్వారపురెడ్డి నాయుడు ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం జరిగిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికల్లో నాయుడు విజయం సాధించారు. తామరం పాల సొసైటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ద్వారపురెడ్డి నాయుడును, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ద్వారపురెడ్డి అయ్యన్న, మండల వైసీపీ సీనియర్ నాయకులు గొంతెన హరిబాబు, గ్రామపెద్దలు ప్రసాదు, శ్రీధర్, అభినందించారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు హరిబాబు మాట్లాడుతూ తామరం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ద్వారపురెడ్డి నాయుడు ఆధ్వర్యంలో సొసైటీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తపరిచారు. పాల రైతుల సంక్షేమం కోసం సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన నాయుడు మరింత కృషి చేయాలన్నారు. ద్వారపురెడ్డి నాయుడు మాట్లాడుతూ తామరం పాల సొసైటీ రైతులు తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సొసైటీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



అగనంపూడి, ప్రభాతవార్త:

అగనంపూడి మెయిన్ రోడ్డులో మహాత్మా గాంధీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జగన్నాథ స్వామి ఆలయ చైర్మన్ కర్ణం పైడ్రాజు, హాస్పటల్ డైరెక్టర్ కోసూరి తాతారావు పాల్గొని అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామారావు, ముత్యాల అప్పారావు, సంతోష్, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ స్ఫూర్తి.. తరతరాలకు తరగని ఆస్తి

### అల్లూరి జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్న, ఎమ్మెల్యే కొణతాల, కలెక్టర్

గొలుగొండ , జులై 4, ప్రభాతవార్త:



బ్రిటిష్ సామ్రాజ్య గుండెల్లో రైళ్లు పరిగెత్తించి, మన్యం గిరిజనుల హక్కుల కోసం ప్రాణాలర్పించిన విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు శనివారం కృష్ణదేవిపేటలోని అల్లూరి స్మృతి వనంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తదితరులు పాల్గొని అల్లూరి, గంటందొర సమాధుల వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.

**మన్యం వీరుడి పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: స్పీకర్**

సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. కేవలం 27 ఏళ్ల చిన్న వయసులోనే అల్లూరి సీతారామరాజు సాధించిన విప్లవం ప్రపంచ చరిత్రలోనే అపూర్వమైనదని కొనియాడారు. మన్యం గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలను అడ్డుకుని వారికి బాసటగా అల్లూరి నిలిచారన్నారుఃదానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

**బ్రిటీష్ వారిని ఎదురించిన మొనగాడు అల్లూరి: ఎమ్మెల్యే కొణతాల**

అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు తెలుగు జాతి రోషాన్ని, పౌరుషాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని అన్నారు. నిరక్షరాస్యులు, అమాయకులైన గిరిజనులను ఏకతాటిపైకి తెచ్చి, వారిలో దేశభక్తిని నూరిపోసి ఒక సైన్యంగా మార్చడం అనితర సాధ్యమైన విషయమని కొనియాడారు.

**యువతకు అల్లూరి ఒక రోల్ మోడల్: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చరిత్ర పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోయిందని చెప్పారు. దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన అల్లూరి జీవితాన్ని నేటి విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మంచి వాతావరణంలో విద్యార్థులు నేర్పించాలన్నారు. వేడుకల్లో జాయింట్ కలెక్టర్ సూర్య మాన్ పటేల్ , ఎస్పి తుసీర్ సిన్హా, ఆర్డీవో రమణ, పర్యాటకశాఖ ఈఈలు రమణ, విజయ భాస్కర్ రెడ్డి, డిఇ సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎం. వి. వి. ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు పాల్గొని మన్యం వీరునికి జేజేలు పలికారు.

**అల్లూరి పార్కులో ఘనంగా పుస్తకావిష్కరణ**

మన్యం విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర, ఆయన సాగించిన సాయుధ పోరాట విశేషాలపై ప్రముఖ ప్రొఫెసర్ రేగులు మల్లికార్జున రావు రచించిన 256 పేజీల సమగ్ర పుస్తకాన్ని శనివారం స్థానిక అల్లూరి పార్కులో ఘనంగా ఆవిష్కరించారు.

## చీడిగుమ్మలలో అల్లూరి జయంతి



గొలుగొండ , జులై 4, ప్రభాతవార్త:

అల్లూరు విప్లవస్ఫూర్తి ప్రతి ఒక్క యువకుడు ఆదర్శంగా తన భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా బాట వేయాలని మాజీ జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. అల్లూరి 129వ జయంతి సందర్భంగా చీడిగుమ్మలలో ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా స్మరించారు. అల్లూరి సీతారామరాజు విశాఖ మన్యంలో చేసిన పోరాటం ఎప్పటికీ ఎన్నటికీ చెరగనిదని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాడేరు డిడి కార్యాలయంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్

పాడేరు,జూలై4, ప్రభాతవార్త:

ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటి) అర్హులైన వారినిహాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌గా గ్రేడ్ 2 పోస్టులకు 10 శాతం బదిలీ కోటా ద్వారా ఎంపిక చేయడానికి సర్టిఫికేట్ వెరిఫికేషన్కు పాడేరు గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు (డిడి)కార్యాలయానికి ఈనెల 5వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు హాజరు కావాలని పాడేరు గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు పీబీకే పరిమళ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్కు అన్ని అసలు విద్యార్హత సర్టిఫికెట్లు,సర్వీస్ రిజిస్టర్, (ఎంట్రీలతో)హాజరు కావాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హులైన ఎస్జీటి లకు మాత్రమే వర్తిస్తుందనీ డి డి స్పష్టం చేసారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్కు హాజరు కాకపోతే, ? హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 పోస్టుకు బదిలీ కావడానికి ఆసక్తి లేనట్లుగా పరిగణిస్తామణి డిడి పరిమళ పేర్కొన్నారు. జాబితాలో ఉన్న అభ్యర్థి అయితే, ఆదివారం ఉదయం 10గంటలకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు సర్వీస్ రిజిస్టర్తో తప్పనిసరిగా హాజరు కావాలనీ డిడి సూచించారు..

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



పాడేరు,జులై4,ప్రభాతవార్త:

మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఐటీడీఏ ప్రాంగణంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్యవర్మ కార్యాలయ ప్రాంగణంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం, గిరిజనుల హక్కుల కోసం అల్లూరి చేసిన పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా కొనియాడారు. అల్లూరి సీతారామరాజు చూపిన పోరాట పటిమ, దేశభక్తి నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం. మన్యం ప్రజల హక్కుల కోసం ఆయన సాగించిన రంప తిరుగుబాటు చరిత్రలో నిలిచిపోతుంది. ఈరోజు ఇక్కడ ఆయనను స్మరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు చేసిన సేవలకు కొనియాడారు. కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి హేమలత, ఐటీడీఏ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొని అల్లూరి చిత్రపటానికి, విగ్రహానికి పూలంజలి ఘటించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అల్లూరికి ఘన నివాళులు

పాడేరు,జూలై4,ప్రభాతవార్త;



పాడేరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో: స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా నిర్వహించారు. అల్లూరి 129వ జయంతిని పురస్కరించుకొని, కళాశాల ఆవరణలో ఉన్న విగ్రహానికి పూలమాలవేసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు నివాళులర్పించారు ఏజెన్సీ ప్రాంతానికి ఆయన చేసిన సేవను కొనియాడారు.

## కూలిపోయిన బ్రిడ్జిను పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు



(నక్కపల్లి, ప్రభాతవార్త):

గోడిచర్ల నుంచి కొత్తూరు మీదిగా వెళ్లే రహదారి మధ్య మార్గంలో హఠాత్తుగా కూలిపోయిన బ్రిడ్జి పరిస్థితిని ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. ఈ విధంగా బ్రిడ్జి కూలిపోవడానికి గల కారణాలను మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ పరిశీలించడానికి వచ్చిన పంచాయతీరాజ్ అధికారులు డి. కుమార్ రాజా లకు వివరించారు. దెబ్బతిన్న చోట మరమ్మతులు చేసేందుకు కల్వర్టు నిర్మాణం చేపట్టేందుకు నాలుగు రోజులు సమయం పడుతుందని గ్రామస్తులకు చెప్పారు. దెబ్బతిన్న కల్వర్టు వద్ద రెండు వైపులు మట్టి రోడ్డు వేయడానికి అవకాశం లేకుండా పోయిందని తెలియజేశారు. వేగవంతంగా పనులు పూర్తిచేసి రాకపోకలు జరిగేటట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## 12న గవర విద్యార్థులకు ప్రోత్సాహకాలు

విశాఖపట్నం, జూలై 4, (ప్రభాతవార్త);

గవర జాతి లో అక్షరాస్యత నిర్మూలనే ధ్యేయంగా కేంద్ర గౌరీ సేవా సంఘం దశాబ్దాల కాలంగా విద్యను ప్రోత్సహిస్తుందని సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగా కేంద్ర గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 12న ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం ఉదయం రైల్వే న్యూ కాలనీ లోని కేంద్ర గౌరీ (గవర ) సేవా సంఘం కార్యాలయంలో ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్ని అన్ని విధాలా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వారికి ప్రోత్సాహిక బహుమతులిచ్చి సత్కరించేందుకు కార్యవర్గం నిర్ణయించినట్టు తెలిపారు. టెన్త్ (సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ), ఈ ఏడాది ఇంటర్ సెకెండియర్ అన్ని గ్రూపుల్లో (ఇంగ్లిష్, తెలుగు మీడియం) 80శాతానికి పైగా మార్కులు సాధించిన వారికి, పాలీసెట్, ఎంసెట్, నీట్, ఐఐటీ, గేట్, ఐసెట్, ఈసెట్, ఏఐఈఈఈ, ఏయూసెట్, లాసెట్, ఏపీఆర్‌జేసీ, పీజీసెట్ ఉత్తమ ర్యాంకులు కనబర్చిన వారికి ఈ పథకంలో అర్హుల్ని చేస్తామని తెలిపారు. అర్హులంతా ఈ నెల 8వ తేదీలోగా రైల్వే న్యూకాలనీలో ఉన్న కేంద్ర గౌరీ సేవా సంఘం కార్యాలయంలో దరఖాస్తులందజేయాలని, మార్కుల జాబితా జెరాక్సు కాపీల్ని పొందుపర్చాలని సూచించారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఆడారి లచ్చ అప్పారావు, కోశాధికారి కొణతాల.వి.కె శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు వేగి సత్యనారాయణ, బొడ్డేటి అప్పారావు, పెంటకోట సంజీవరావు నాయుడు, సహాయ కార్యదర్శులు సదరం పురుషోత్తం, ఆడారి పారుపల్లి రవి, మళ్ళ రవికుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మళ్ళ రమణ, బొడ్డేటి దుర్గా ప్రసాద్, పి గణేష్, పీల హరిప్రసాద్, ఐతంశెట్టి సురేష్, సూరిశెట్టి కమలేశ్వరరావు పాల్గొన్నారు.

### వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయం

# ప్రసాదాల తయారీ పోటులో కునారిల్లుతున్న పారిశుద్ధ్యం

**జగ్గయ్యపేట, జూలై 4, ప్రభాతవార్త :** పంచనారసింహ క్షేత్రాల్లో విశిష్టమైన, కృతయుగం నుండి కూడా భక్తులకు దర్శనం అందించే అతి ప్రాచీన శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రసాదాల తయారీలో నెలకున్న నిర్లక్ష్యం పట్ల భక్తులు మండిపడుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోని వేదాద్రి గ్రామంలో పవిత్ర కృష్ణానది తీరంలో అలరారుతున్న శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం అత్యంత విశిష్టమైనది. మంత్రులుగాని, జడ్జీలతోపాటు ప్రభుత్వంలోని పలుశాఖల ఉన్నతాధికారులు గాని, వివిధిలుగా తప్పని సరిగా వేదాద్రి క్షేత్రాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని వెళ్తుంటారు. ఈక్షేత్రానికి వంశపారంపర్య ధర్మకర్తలుగా పూర్వ ముక్త్యాల జమీందారీ పాలకులు, నేటి కెసిపి సిమెంట్స్ అధినేతలు భక్తి ప్రపత్తులతో ఆలయ ఉత్సవాలు వేడుకల్లో భాగస్వాములవుతుంటారు. అయితే లడ్డూ ప్రసాదాల తయారీకి ఉపయోగించాల్సిన (గ్రేడ్-1 వస్తువులకు బదులు నాసిరకం వస్తువులతో మనకు ఇక్కడ దర్శనమిస్తున్నాయి. లడ్డూ ప్రసాదాల తయారీ ప్రాంతంలో పరిశుభ్రత లోపించటమే కాకుండా కనీస నిబంధనలు కూడా పాటించకుండా చేతులకు గ్లౌజులు, తలకు పాలిథిన్ క్యాప్స్ వంటివి వినియోగించకపోవటం భక్తులకు ఆశ్చర్యం కలిగిస్తోంది. తయారయిన లడ్డూలను ఫ్లోర్‌పైనే కుప్పలుగా పోసి ఆరబోస్తుండటం, ఈగలు, దోమలు చేరుతున్న దృశ్యాలు వికారాన్ని కలిగిస్తున్నాయని భక్తులు అంటున్నారు. పోటు వంశపా [illegible] లోకి వెళ్ళటంతోనే భరించలేని [illegible] షన్ కలిగిస్తు_ందని భక్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. స్వామివారి ఆలయ ప్రాంగణంలోని అద్దెదుకాణాల ద్వారా, భక్తుల ద్వారా భారీ మొత్తంలో ఆదాయం లభిస్తున్నప్పటికీ నాణ్యత, సరైన తూకం, పరిశుభ్రత పాటించని లడ్డూలను స్వామివారికి నివేదించటం, భక్తులకు లడ్డూ రూ.15లు వంతున అమ్ముతూ వేయటం ఇక్కడ కొనసాగుతోంది. జరుగుతున్న నిర్లక్ష్యం, వర్షిని ఆరోపణల గురించి స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కు కూడా ఫిర్యాదులు అందాయి. రాజగోపాల్ మీడియాతో మాట్లాడుతూ స్వామివారి ఆలయంలో ఇలాంటి నిర్లక్ష్య ధోరణి సరికాదని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఆడిట్ నివేదికలను పరిశీలించటంతోపాటు ఆలయ ఆదాయ, వ్యయాలపై కూడా విజిలెన్స్, ఏసిబి వంటి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని భక్తులు కోరుతున్నారు. ఆలయ ప్రతిష్ఠను భంగపరుస్తున్న వారిపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారపార్టీ సహకారం, సామాజిక వర్గాల సపోర్టు వంటి బలాల ధీమాతోనే సంబంధిత యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలకు బలం చేకూరుతోంది.



లడ్డూలు తయారుచేసే పోటు గదుల్లోని దుస్థితి. పరిశుభ్రత లేని గదులు.

# 12న మెగా జాబ్‌మేళా

**విజయవాడ, జూలై 4, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధిసంస్థ, బిజినెస్ నెట్‌వర్క్(బిఎన్ఐ) ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 12వతేదీ విజయవాడ మొగల్రాజపురంలోని పి.బి.సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్‌లో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, బిఎన్ఐ ప్రతినిధులు జెహెచ్. దేశాయ్, ఆచంట మేఘనలు తెలిపారు. బిఎన్ఐ సంస్థ పదవ వార్షికోత్సవం సందర్భంగా 100 కంపెనీలతో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 10వతరగతి, ఇంటర్ మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బి.టెక్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్, ఫార్మసీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాలలోపు అభ్యర్థులు ఈజాబ్‌మేళాలో పాల్గొనటానికి అర్హులుగా తెలిపారు. ఎంపికయిన వారికి రూ.12వేల నుండి రూ.50వేల వరకు నెలసరి వేతనంలభిస్తుందన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని రెజ్యూమ్, ఆధార్, పాస్‌కార్డు, ఆధార్‌కు లింక్‌అయిన ఫోన్, సర్టిఫికెట్లతో హాజరుకావాలని,పూర్తివివరాలకు కళ్యాణ్- 8333908080,నరేష్-9032633548, కిషోర్-9985759304లలో సంప్రదించాలని మేఘన సూచించారు.

# ఇన్నర్‌వీల్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**విజయవాడ, జూలై 4, ప్రభాతవార్త :** ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ 302 డిస్ట్రిక్ట్ 2026-27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవాడ గుణదలలోని రోటరీ హాల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులుగా జి.శ్యామల, కార్యదర్శిగా వి.ఎల్.సరోజల తోపాటు కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమానికి డాక్టర్ ఉష పంతుల ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గం మంది కార్యక్రమాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఛైర్మన్ డాక్టర్ ఏ.రాణి రత్నకుమారి, పిపిపి ఎల్. శ్రీరంగ, జి.రత్న, సునంద, ఐఆయషైన్, పి.వాణి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కొత్తగా చేయబోయే సేవాకార్యక్రమాలపై చర్చించారు.

# దేవస్థాన ఆస్తుల పరిరక్షణే ధ్యేయం: ఇఒ శీనా నాయక్

## దుర్గమ్మకు రు.3లక్షల16వేల విలువైన బంగారు నెక్లెస్



బంగారునెక్లెస్ అందించిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూలై 4, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయానికి సంబంధించిన ఆస్తుల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. శనివారం ఆయన ఆలయానికి సంబంధించిన సోలార్ ప్లాంట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గూధవల్లి జాతీయరహదారి వద్ద వున్న ఆలయ భూములను పరిశీలించి అక్కడ ముళ్లకంపలు తొలగించాలని, దేవస్థాన భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఇంద్రకీలాద్రికి సంబంధించిన భూముల వివరాలను పట్టికగా దేవస్థానంలో భక్తుల సమాచారం కోసం ప్రదర్శనగా వుంచాలని ఆదేశించారు. పాతపాడు సోలార్ ప్లాంట్‌ను సందర్శించిన ఆయన లక్ష్యానికి మించి 1.20 లక్షల యూనిట్ల విద్యుదుత్పత్తి జరుగుతోందని అధికారులు తెలపగా, ఇంద్రకీలాద్రి వినియోగం 1లక్ష యూనిట్లు పోను మిగిలిన 20వేల యూనిట్ల విద్యుత్‌పై ఏపి సిపిడిసిఎల్ నెట్‌మీటరింగ్ పనులపై సమీక్షించారు. విద్యుత్‌శాఖాధికారులతో సమీక్షించుకుంటూ పనులు త్వరితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో దేవస్థాన ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



పాతపాడు సోలార్ ప్లాంట్ పరిశీలిస్తున్న ఇఒ శీనా నాయక్

**దుర్గమ్మవారి బంగారు నెక్లెస్:** దుర్గమ్మవారికి రు.3లక్షల 16వేల విలువైన 21 గ్రాముల బంగారు నెక్లెస్‌ను తాడేపల్లికి చెందిన టి శ్రీధర్ శనివారం అందించారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, అధికారులు దాతలకు అమ్మవారి చిత్రపటం ప్రసాదము అందచేశారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో నిర్వహించే నిత్యాన్న దాన పథకమునకు ఖమ్మంకు చెందిన అల్లరి దుర్గారావు, శివదీక్షిత దంపతులు రూ.1,11,111లు విరాళమును ఆలయ అధికారులకు అందచేయగా దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, అధికారులు దాతలకు అమ్మవారి చిత్రపటం ప్రసాదము అందచేశారు.

# దేశ ఆర్థిక క్రమశిక్షణకు రోశయ్య ప్రణాళికలే ఆదర్శం

### రోశయ్య 93వ జయంతి వేడుకలో తెలంగాణ కార్మిక మంత్రి గడ్డం వివేక్

### రోశయ్య జీవితం తెరిచిన పుస్తకం : తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్



గరికిపాటి నరసింహారావు దంపతులను ఘనంగా సత్కరిస్తున్న వివేక్, ప్రభాకర్, మహేష్‌కుమార్‌గౌడ్, టి.జి.వెంకటేష్, దామోదర్‌గుప్తా, శ్రీనివాసగుప్తా, దైవజ్ఞశర్మ, ఎ.నరసింహారెడ్డి, లక్ష్మీనారాయణ, వాణీప్రసాద్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 4, ప్రభాతవార్త :** కొణిజేటి రోశయ్య సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థికశాఖ మంత్రిగా అత్యధికసార్లు బడ్జెట్ రూపకల్పన చేసి రాష్ట్ర ఆర్థిక క్రమశిక్షణతో వ్యవస్థను విజయవంతంగా నడిపించి దేశానికి ఆదర్శంగా నిలిచారని తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ గనులశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్ట్, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రోశయ్య 93వ జయంతి సభ అధికారికంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జి.వివేక్ ఇతర అతిథులతో కలిసి రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిప్రకాసనంచేసి ఘననివాళులర్పించి, ప్రముఖ ప్రవచనకర్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత, ఆధ్యాత్మికవేత్త డా. గరికిపాటి నరసింహారావు దంపతులను ఘనంగా సత్కరించి ప్రసంగించారు. విలువలతో కూడిన రాజకీయవేత్తగా ఎన్నో పదవులు హుందాగా నిర్వహించిన రోశయ్య రాజకీయ నాయకులందరికీ రోల్‌మోడల్ అన్నారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు రోశయ్య ప్రతిపక్ష నాయకుడుగా బడ్జెట్‌లో ఉన్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన ప్రశ్నలు, సలహాలు అందించేవారని చెప్పారు. రాష్ట్ర ఆర్థికమంత్రిగా రాష్ట్రాన్ని అభ్యుదయమార్గంలో పయనింపజేస్తూ అవసరమైన సంక్షేమపథకాలను సక్రమంగా అందిస్తూ ముందుకు నడిపించారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం గురించి కొట్లాడినప్పుడు ఇరురాష్ట్రాల భవిష్యత్తు ఆలోచించడమని ఉద్బోదించే వారని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారం, ఉపయోగం కోసం అర్ధరాత్రి కూడా సెక్రటేరియట్‌లో ఉండి ఫైల్స్ క్లియర్ చేసేవారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్లు,రవాణా, బిసి సంక్షే మశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థి రాజకీయాల్లో ఎన్ఎస్‌యుఐ నాయకుడిగా ఉన్ననాటి నుండి యువకుడిగా ఆయనతో సన్నిహితంగా అనేక సందర్భాల్లో ఎన్నో విషయాలు చర్చించే విషయంలో, రాజకీయ అవగాహన చేసుకోవడంలో కొణిజేటి రోశయ్యకు ఏకలవ్య శిష్యుడుగా నేర్చుకున్నానని, అలాగే ఆర్థికంగా క్రమశిక్షణ ఉంటే కుటుంబానికి, వ్యక్తులకే కాదు రాష్ట్రానికి, దేశంలో ఆర్థికశాఖ మంత్రులకు, ఆర్థిక వ్యవహారాలు చూసే ప్రతీ ఒక్కరికీ రోశయ్య జీవితం ఒక తెరిచిన పుస్తకం, మార్గదర్శకత్వమని స్పష్టం చేశారు.

అనంతరం రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు కోలేటి దామోదర్‌గుప్తా ప్రసంగించారు. ఉప్పల శ్రీనివాసగుప్తా మాట్లాడుతూ 14సార్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టి ఆర్థిక వ్యవస్థకే వన్నెతీసుకొచ్చి దేశంలోనే ఎన్నో ముఖ్యరాజకీయ పదవులు అలంకరించి ఏమంత్రి చేయలేని పనిని రోశయ్య చేశారన్నారు. ఎదిగేకొద్దీ ఒదిగుండాలని తదితర ఆశయాలు కొనసాగిస్తే అత్యున్నతస్థాయికి చేరుకుంటామని స్పష్టం చేశారు. అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ రోశయ్య జయంతి వర్ధంతులను అధికారికంగా జరుపుతున్నా మనవంతుగా తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కెఎస్ఆర్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్‌ను ఈ సంవత్సరమే ఏర్పాటు చేశామని, దానిద్వారా ప్రతీ సంవత్సరం మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని నిర్ణయించుకోగా ఈ సంవత్సరం 200మంది విద్యార్థులకు ఈరోజు ఇదే వేదిక నుండి అందజేస్తున్నట్లు ప్రకటించారు. చివరిగా మంత్రులు జి.వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్‌లు, బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే వినోద్, ఎ.వాణీప్రసాద్, కెవిపి.రామచందర్‌రావు, టి.జి.వెంకటేష్, కోలేటి దామోదర్‌గుప్తా, అమరవాది లక్ష్మీనారాయణ, కాల్వ సుజాత, గణేష్‌గుప్తా, కె.మల్లికార్జున్, కొణిజేటి శివసుబ్బారావు, డా. ఏనుగు నరసింహారెడ్డి, దైవజ్ఞశర్మ తదితరులు కెఎస్ఆర్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించి, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు.



# విహెచ్‌ను పరామర్శించిన మాజీ గవర్నర్ దత్తాత్రేయ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** సోమాజిగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ కాంగ్రెస్ నేత, రాష్ట్ర ప్రభుత్వ బిసి సంక్షేమ శాఖ సలహా దారులు వి. హనుమంత రావును శనివారం మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పరామర్శించినారు. ఆస్పత్రిలోని వైద్యనిపుణులతో మాట్లాడి విహెచ్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొన్నారు. దత్తాత్రేయ విహెచ్‌తో మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

# దోస్త్ ద్వారా 1,17,658 మంది డిగ్రీలో చేరిక

### నాన్‌దోస్త్ కాలేజీల్లో చేరిన 21,034 మంది

### డిగ్రీ మొదటి సంవత్సరంలో 1,38,692 మంది

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2026 ద్వారా మూడో విడత ముగిసేనాటికి 1,17,658 మంది కాలేజీల్లో చేరారు. ఇప్పటికే రెండు విడతల్లో కేటాయింపులు చేయగా.. జూన్ 25న మూడో విడత కేటాయింపు చేశారు. మూడో విడత కేటాయింపు సందర్భంగా కాలేజీల్లో చేరడానికి ఈ నెల 4(శనివారం) వరకు అవకాశం కల్పించారు. గత రెండు విడతల్లో సీటు పొందిన విద్యార్థులు కూడా ఈ నెల 4లోపుగా కాలేజీల్లో చేరాలని దోస్త్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం వరకు రాష్ట్రంలో దోస్త్ ద్వారా 1,17,658 మంది కాలేజీల్లో చేరినట్టు తెలిసింది. నాన్ దోస్త్ కాలేజీల్లో 21,034 మంది చేరారు. మొత్తంగా 2026- 27 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో 1,38,692 మంది చేరారు.

# పోలీసు ఉద్యోగాల భర్తీల్లో టిజిఎస్‌పికి మొండి చెయ్యి

### తొలిసారిగా ఒక్క కానిస్టేబుల్ పోస్టు కూడా భర్తీకాని వైనం

### సివిల్, ఎఆర్ విభాగాల్లో గ్రేటర్ పరిధిలోని కమిషనరేట్లకే ప్రాధాన్యత

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేల పోలీసు ఉద్యోగాల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలంగాణ స్పెషల్ పోలీసు విభాగానికి కానిస్టేబుళ్ల కేటగిరిలో మొండి చెయ్యి ఎదురయ్యింది. మొత్తం ఐదు వేల పోస్టుల భర్తీలో అధికారుల కేడర్‌లో సివిల్ ఎస్ఐలు 148, సాయుధ బలగం ఎస్ఐలు 14, టిజిఎస్‌పి ఎస్ఐలు 12, అంబర్‌పేట్‌లోని ప్రత్యేక సాయుధ బలగం సెంట్రల్ పోలీసు లైన్స్ (సిపిఎల్ ) ఎస్ఐలు మూడు వుండగా ఫింగర్ ప్రింట్ బ్యూరోలో 23 ఏఎస్ఐ పోస్టులు వున్నాయి. ఇక క్షేత్రస్థాయిలో కీలకంగా వుండే కానిస్టేబుల్ పోస్టుల్లో సివిల్ విభాగంలో 3697 వుండగా సాయుధ బలగంలో 1052 వున్నాయి. దీని తరువాత సిపిఎల్‌లో 24, పోలీసు రవాణా శాఖలో డ్రైవర్ పోస్టులు 20, మెకానిక్ పోస్టులు ఏడు వున్నాయి. పోలీసు శాఖలో ఎప్పుడు భర్తీలు జరిగినా కానిస్టేబుల్ కేటగిరిలో 40 శాతం అంతకు పైగా టిజిఎస్‌పికి కేటాయించడం ఆనవాయితీగా వస్తోంది. దీని తరువాత సివిల్ విభాగం ఆ తరువాత సాయుధ బలగం విభాగాలకు కేటాయింపులు వుండేవి. స్పెషల్ పోలీసు బెటాలియన్లలో కానిస్టేబుళ్ల కొరత తీవ్రంగా వుండడం గమనార్హం. ఈ విభాగంలో గల అన్ని బెటాలియన్లలో కలిపి మూడు వేలకు పైగా పోస్టులు ఖాళీగా వున్నాయని తెలిసింది. అయితే తాజా నోటిఫికేషన్‌లో ఈ విభాగానికి ఎస్ఐ కేడర్‌లో 12 పోస్టులు మాత్రం కేటాయించి కానిస్టేబుల్ పోస్టుల్లో ఎలాంటి కేటాయింపులు చేయలేదు. ఇలా ఎందుకు జరిగిందనే దానిపై అధికారుల నుంచి స్పష్టత కొరవడింది. టిజిఎస్‌పి నుంచి ఖాళీలకు సంబంధించి నివేదిక పోలీసు నియామక మండలితో పాటు సర్కారు వద్ద వుండడం గమనార్హం.


అయినప్పటికీ కేటాయింపుల్లో కానిస్టేబుల్ పోస్టుల విషయంలో ప్రాధాన్యత ఇవ్వలేదు. ఇలా జరగడం ఇదే తొలిసారిగా టిజిఎస్‌పి విభాగం అధికారులు చెబుతున్నారు. ఇక సివిల్ కానిస్టేబుళ్ల పోస్టుల విషయానికి వస్తే ఖాళీల సంఖ్య 15 వేలకు పైగా వుండగా భర్తీలు 3697 మాత్రమే చేబడుతున్నారు. మిగతా పోస్టుల భర్తీ ఎప్పుడన్నదీ తెలియరావడం లేదు. ఈ భర్తీల్లో రెండు వేల పోస్టులు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లకు కేటాయించనున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లో కానిస్టేబుల్ పోస్టులు మూడు వేలకు పైగా ఖాళీగా వుండగా మిగతా మూడు కమిషనరేట్లలో 1500 పైగా వున్నట్లు సమాచారం.

అంటే ఈ నాలుగు కమిషనరేట్లలో కూడా పూర్తిస్థాయిలో భర్తీలు జరగడం లేదన్న మాట. ఇక సాయుధ బలగంలో భర్తీ కానున్న 1052 పోస్టుల్లోనూ 700 పైబడి పోస్టులు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లకు కేటాయించనున్నటు సమాచారం. ఈ లెక్కన అటు సివిల్, ఇటు సాయుధ బలగంలో జరగనున్న భర్తీలలో రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు అరకొరగానే వుండనున్నాయని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో వున్న ఖాళీలను 70 శాతం భర్తీ చేయాలంటే 20 వేల పోస్టులయినా రిక్రూట్ చేయాలని అధికారులు చెబుతున్నారు. నిరుద్యోగులు కూడా దీనినే డిమాండ్ చేస్తున్నారు. అయితే పోలీసు శాఖ మలివిడత భర్తీ చేబట్టాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఈ భర్తీల్లో 15 వేలకు పైగా పోస్టులను రిక్రూట్ చేసే వీలుందని సమాచారం.

# పెట్రోల్‌లో ఇథనాల్.. డీజిల్‌లో ఐసోబ్యుటనాల్

### 15 శాతం మిశ్రమానికి కేంద్రం నిర్ణయం

**న్యూఢిల్లీ, జులై 4:** దేశంలో ఈ20 పెట్రోల్‌పై చర్చ జరుగుతుంటే కేంద్రం మరో నిర్ణయాన్ని ప్రకటించింది. డీజిల్‌లో 15 శాతం ఐసోబ్యూటనాల్ కలిపేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శనివారం వెల్లడించారు. పెట్రోల్, డీజిల్ వంటి శిలాజ ఇంధనాల్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడాన్ని తగ్గించాలని, ఆధునిక స్వచ్ఛమైన చమురును వాడాలనే కేంద్ర లక్ష్యంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గడ్కరీ వెల్లడించారు. చమురు దిగుమతుల్ని తగ్గించేందుకు కేంద్రం ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలని కేంద్రం నిర్ణయించింది. పెట్రోల్‌లో కలిపినట్లుగా ఇథనాల్‌ను డీజిల్‌లో నేరుగా కలపడానికి వీలుకాదు. అందువల్ల ఇథనాల్ నుంచి ఐసోబ్యూటనాల్‌ను ఉత్పత్తి చేస్తారు. దీన్ని డీజిల్‌లో కలుపుతారు. త్వరలో డీజిల్‌లో ఐసోబ్యూటనాల్‌ను 15 శాతం కలపబోతున్నారు. ఇకపై పూర్తి డీజిల్ కాకుండా 85 శాతం డీజిల్, 15 శాతం ఐసోబ్యూటనాల్ కలిపిన చమురు అందుబాటులోకి వస్తుంది. ఐసోబ్యూటనాల్‌ను డీజిల్‌కు పూర్తి ప్రత్యామ్నాయంగా కూడా వాడుకోవచ్చని గడ్కరీ అన్నారు. ప్రస్తుతం ఐసోబ్యూటనాల్ మిక్సింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, దేశీయ చమురు భద్రతలో ఇదొక ముందడుగు అని గడ్కరీ అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ప్రస్తుతం దీన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే రెండు జనరేటర్లను ఇలా విజయవంతంగా వాడినట్లు చెప్పారు. డీజిల్‌లో ఐసోబ్యూటనాల్ కలపడం వల్ల డీజిల్ వినియోగం తగ్గుతుందని, దీనివల్ల విదేశాల నుంచి క్రూడాయిల్ దిగుమతులు తగ్గుతాయన్నారు. ఇటీవలి కాలంలో పెట్రోల్‌లో ఇథనాల్ కలుపుతూ కేంద్రం చేపట్టిన చర్యల వల్ల రూ.1.9 లక్షల కోట్ల విదేశీ మారక నిధులు మిగిలాయిన నితిన్ గడ్కరీ వెల్లడించారు. దీనివల్ల కర్బన ఉద్గారాలు కూడా తగ్గుతాయన్నారు. కేంద్ర నిర్ణయంపై ప్రజల నుంచి, నిపుణుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ పెట్రోల్ వల్ల వాహనాల మైలేజ్ తగ్గుతుందని, త్వరగా పాడయ్యే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో కేంద్రం నుంచి ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.




# స్టెరాయిడ్స్ ఇంజక్షన్ల అమ్మకాలపై బి2బి సంస్థకు తెలంగాణ పోలీసుల తాఖీదులు

### కొరియర్ కంపెనీల పాత్రపై విచారణ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో వెలుగు చూసిన స్టెరాయిడ్స్ ఇంజక్షన్ల అక్రమ విక్రయాలపై పోలీసు శాఖ తీవ్రంగా స్పందించింది. వైద్యుల సిఫార్సుల మేరకు దీర్ఘకాలిక రోగులకు ఇవ్వాల్సిన వీటిని జింలలో ఫిట్‌నెస్ కోసం వచ్చే యువతకు ఇష్టానుసారం కొందరు అమ్ముతున్న ఉదంతాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేయడం సంచలనం రేపింది. హైదరాబాద్‌లో పట్టుబడ్డ స్టెరాయిడ్స్ ఇంజక్షన్లు యు పి, పంజాబ్‌ల నుంచి దిగుమతి అయినట్లు గుర్తించిన పోలీసులు ఇందుకుగానూ ప్రముఖ ఆన్‌లైన్ బిజినెస్ సంస్థ బి2బికి నోటీసులు జారీ చేశారు. దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్ వ్యాపారంలో పేరొందిన బి2బి (బిజినెస్ 2 బిజినెస్) సంస్థ ద్వారా జింల నిర్వాహకులు స్టెరాయిడ్స్ ఇంజక్షన్లను ఆర్డర్ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఆర్డర్ చేసే క్రమంలో అడ్డగోలు పత్రాలను, నకిలీ వైద్యుల సిఫార్సుల లేఖలను జింల నిర్వాహకులు ఉపయోగించినట్లు పోలీసులు తేల్చారు. ఈ విషయంలో అన్ని అంశాలను పరిగణలోకి తీసుకోవాల్సిన బి2బి సంస్థ నాంకే వాస్తేగా వ్యవహరించిందని పోలీసుల విచారణలో తేలింది. దీంతో బి2బి నుంచి వివరణ తీసుకోవాలని పోలీసులు నిర్ణయించారు. భవిష్యత్తులో స్టెరాయిడ్స్ ఇంజక్షన్లను రవాణా చేయవద్దని పోలీసులు ఆదేశించారు. మరోవైపు స్టెరాయిడ్స్ ఇంజక్షన్ల స్మగ్లింగ్‌లో కొరియర్ కంపెనీల పాత్ర కూడా వుండడంతో వాటిపైనా చర్యలు తీసుకోవాలని పోలీసులు నిర్ణయించారు. స్టెరాయిడ్స్ ఇంజక్షన్లను యుపి, పంజాబ్ నుంచి హైదరాబాద్‌కు రావడంలో ఏ ఏ కొరియర్ కంపెనీల పాత్ర వుందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇందులో అనుమానాస్పదంగా వున్న కొన్ని కంపెనీలకు పోలీసులు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఇందులో కొరియర్ కంపెనీలు కాసులకు కక్కుర్తిపడి నేరం చేసినట్లయితే వాటిపై చర్యలు తీసుకోవాలని పోలీసులు నిర్ణయించారని సమాచారం.

# ఉల్లి కొనుగోలు ధర 13 శాతం పెంపు

### క్వింటాల్ రూ.2,125కు చేరిన రేటు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త :** ధర తక్కువగా ఉండటంతో నష్టాల్లో ఉన్న ఉల్లి రైతులకు కేంద్రం శుభవార్తను అందించింది. మార్కెట్లో ఉల్లి ధరల స్థిరీకరణ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా, కేంద్ర బఫర్ స్టాక్ సేకరణ కోసం ఉల్లి కొనుగోలు ధరను ఏకంగా 13 శాతం పెంచుతూ శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. తాజా సవరణతో ఉల్లి కనీస కొనుగోలు ధర ఇప్పుడు క్వింటాలుకు రూ.2,125 కు చేరింది. గతంలో కేంద్ర ప్రభుత్వం క్వింటాల్ ఉల్లికి రూ.1,875 మద్దతు ధరగా చెల్లించేది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, రైతుల పెట్టుబడి వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ధరకు అదనంగా రూ.250 పెంచింది.

ఈ ప్రస్తుత మార్కెటింగ్ సీజన్లో కేంద్ర ప్రభుత్వం ఉల్లి కొనుగోలు ధరలను పెంచడం ఇది ఐదో సారి కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన నాఫెడ్, ఎన్సీసీఎఫ్ ద్వారా రైతుల నుంచి నేరుగా ఈ పెంచిన ధరలకే బఫర్ స్టాక్ సేకరించనున్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహిరంగ మార్కెట్లో మధ్యవర్తుల దోపిడీ తగ్గి, ఉల్లి రైతులకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూరనుందని కేంద్ర అధికారవర్గాలు వెల్లడించాయి.

# 20 యేళ్లలో రేవంత్ అద్భుత రాజకీయ ప్రస్థానం

## జడ్పీటీసి నుంచి సిఎం దాకా అలుపెరుగని నాయకుడు

### శుభాకాంక్షలు తెలిపిన పిసిసి చీఫ్ మహేష్‌గౌడ్

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం జడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి వరకు 20 ఏళ్లలో అద్భుతమైన రీతిలో సాగిందని ఇది ఆయన నాయకత్వపటిమకు నిదర్శనమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మిడ్జిల్ మండల జడ్పీటీసీగా స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించి మొక్కవోని ధైర్యంతో అనేక రాజకీయ వత్తిళ్లను తట్టుకొని ధీరోదత్త రాజకీయాలు చేసి తన లక్ష్యాన్ని సాధించిన రేవంత్‌రెడ్డి మరిన్ని మంచి పదవులు అధిరో హించాలని ఆయన ఆకాంక్షను వ్యక్తీకరించారు.
స్థానిక సంస్థల ప్రతినిధిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యే గా ఎంపీగా, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, టిపిసిసి అధ్యక్షులుగా రాజకీయాల్లో అన్ని వ్యవస్థలలో పని చేసిన గొప్ప అనుభవం ఉన్న నాయకులు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. రెండున్నర యేళ్ల ప్రజా పాలనలో ముఖ్యమంత్రి గా అత్యంత ప్రజామోదం పొంది దేశంలో ఏ రాష్ట్రంలో చేయనంత సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేసి మంచి ఆదరణ పొందిన రేవంత్ రెడ్డికి నా అభినందనలు అంటూ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

**సిఎంకు శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్‌అలీ**

జడ్పీటీసి సభ్యునిగా ప్రారంభమైన మీ రాజకీయ ప్రస్థానం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదగడం మీ అంకితభావం, పట్టుదల, ప్రజాసేవ పట్ల మీ అచంచల నిబద్ధతకు నిదర్శనం అని ముఖ్యమంత్రికి శుభా కాంక్షలు తెలుపుతూ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఒక పత్రికా ప్రకటన చేశారు. గత రెండు దశాబ్దాలుగా మీ నాయకత్వం ప్రజలకు స్ఫూర్తినిస్తూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి విశేష సేవలందిస్తోందని కొనియాడారు.మీ సమర్థవంతమైన నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి, ప్రగతి, సుసంపన్నత సాధించాలని ఆకాంక్షిస్తూ, ఈ అరుదైన మైలురాయి సందర్భంగా మరోసారి హృదయ పూర్వక అభినందనలు మరియు శుభా కాంక్షలు తెలియజేస్తున్నాను అని షబ్బీర్ అలీ ప్రకటనలో పేర్కొన్నారు.

**గాంధీభవన్‌లో స్వీట్లు పంపిణీ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు దశాబ్దాల రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా గాంధీ భవన్ లో శనివారం స్వీట్లు పంపిణీ చేసి కార్యకర్తలు, నేతలతో కలసి సంబరాలు చేసుకున్నారు. ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన 20 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని, అయినా తన లక్ష్యం విడలేదని కొనియాడారు. తన లాంటి నేటి యువ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి లైఫ్ జర్నీ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.
తాము సీఎం రేవంత్‌రెడ్డిని ఆదర్శం గా తీసుకుని రాజకీయాల్లో కొనసాగుతున్నానని మెట్టు సాయికుమార్ తెలిపారు.

# తెలంగాణ పర్యాటక సంస్కరణలకు నీతి ఆయోగ్ ప్రశంస

## రాష్ట్ర విధానాలు దేశానికే ఆదర్శం: మంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జులై 4:** పర్యాటక, ఆతిథ్య రంగ అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలను నీతి ఆయోగ్ ప్రశంసించడం రాష్ట్రానికి దక్కిన గౌరవమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల నీతి ఆయోగ్ విడుదల చేసిన 'అన్‌లాకింగ్ గ్రోత్ ఇన్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ' నివేదికలో పర్యాటక రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న విధానాలను ప్రత్యేకంగా ప్రస్తావించడం ఆనందదాయకమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పరంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను ఇతర రాష్ట్రాలు కూడా పరిశీలించాలని నీతి ఆయోగ్ సూచించడం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు లభించిన గుర్తింపేనని అన్నారు.
హోటళ్ల నిర్మాణానికి సంబంధించి నిబంధనల సరళీకరణ, పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు, భూమి వినియోగంలో వెసులుబాటు, ఫ్లోర్ ఏరియా రేషియో పెంపు, పార్కింగ్ నిబంధనల సరళీకరణ, సింగిల్ విండో విధానం బలోపేతం వంటి చర్యలు తెలంగాణలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ పర్యాటక విధానం-2025 2030 ఇప్పటికే విశేష ఫలితాలను ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ఇప్పటికే వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు మార్గం సుగమమైందని తెలిపారు.
గతంలో కూడా తెలంగాణ పర్యాటక రంగంలోని పలు ఉత్తమ కార్యక్రమాలు, పర్యాటక ప్రాంతాలకు నీతి ఆయోగ్ నివేదికల్లో స్థానం దక్కిందని మంత్రి గుర్తు చేశారు. తాజాగా మరోసారి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తెలంగాణను ఆదర్శంగా పేర్కొనడం రాష్ట్ర పర్యాటక రంగం సరైన దిశలో ముందుకు సాగుతోందనడానికి నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో పెట్టుబడిదారులకు మరింత అనుకూలమైన విధానాలు అమలు చేస్తూ, ప్రపంచ స్థాయి పర్యాటక మౌలిక వసతులు కల్పించి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

# రెండు దశాబ్దాల ప్రజాజీవితంపై సిఎం రేవంత్‌కు మంత్రులు పొన్నం, సీతక్క, దామోదర శుభాకాంక్షలు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** ప్రజా జీవితంలో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో విజయవంతంగా 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో రాష్ట్ర మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగిస్తున్న పాలన మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. జడ్పీటీసీగా ప్రారంభమైన రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం ఆయన పట్టుదల, ప్రజల పట్ల నిబద్ధత, నిరంతర కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి పదవిని ప్రజా సేవకు వేదికగా మలుచుకుంటూ, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడిగా ఎదిగారని కొని యాడారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేదలు, ఆదివాసి గిరిజనులు, బలహీన, అణగారిన వర్గాల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ, సంక్షేమం అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని మంత్రులు అభిప్రాయపడ్డారు.ప్రజా జీవితంలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, అనతికాలంలోనే ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం ఒక వ్యక్తి రాజకీయ ఎదుగుదల మాత్రమే కాదని.. ఆయన కృషి, పట్టుదల, నిరంతర పోరాటం, ప్రజాసేవ పట్ల అంకితభావానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రెండు దశాబ్దాల ప్రయాణం నేటి యువతకు ఆదర్శప్రాయమని, భావితరాలకు స్ఫూర్తిదాయకమని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ జీవితానికి పునాది వేసిన మిడ్జిల్ గడ్డను మరువకుండా అక్కడే కృతజ్ఞత సభ నిర్వహించడం ముఖ్యమంత్రి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. పదవులు, హోదా మారినా... ప్రజలతో ఉన్న అనుబంధాన్ని మరువకుండా కృతజ్ఞత చాటుకోవడం ఆయన సంస్కారానికి నిదర్శనమన్నారు.

# ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

### ఎంపిలకు తపస్ వినతిపత్రాలు

**హైదారబాద్, జులై 4, ప్రభాతవార్త:**ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు తపస్ నేతలు శనివారం ఎంపీలకు వినతిపత్రాలను సమర్పించారు. యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ విషయంలో రాజ్యాంగబద్ధమైన చిక్కులు తొలగించాలని కోరుతూ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కోవా లక్ష్మణ్‌కి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కి వినతిపత్రాలు ఇచ్చినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఓడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, రాష్ట్ర సంఘటన కార్యదర్శి హనుమంతరావు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దుబాసి భాస్కర్‌లు తెలిపారు. టెట్‌పై ఉద్యమంలో మొదటి దశలో భాగంగా పిఆర్‌సీ, డీఏ, పెండింగ్ బిల్లుల ప్రకటన కోసం మండలస్థాయిలో నిరసన కార్యక్రమం చేసి తహసీల్దార్‌ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మెమోరాండంను ఇచ్చినట్టు తెలిపారు. ఈ నెల 14 వరకు సమస్యల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోతే జిల్లా కలెక్టరెట్ల వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

# విద్యుత్ వివాదాల పరిష్కార వేదిక చైర్‌పర్సన్లు

### దరఖాస్తుకు గడువు తేదీ 18

### ఉత్తర తెలంగాణ విద్యుత్ సంస్థ నోటిఫికేషన్

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారుల వివాదాల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) 1 (వరంగల్), సీజీఆర్ఎఫ్ 2 (నిజామా బాద్) కేంద్రాల చైర్‌పర్సన్ల నియామకానికి ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్) నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తుకు తుది గడువు జూలై 18గా నిర్ణయించింది. విద్యుత్ బిల్లుల్లో వివాదాలతో పాటు, విద్యుత్ సరఫరా, కొత్త కనెక్షన్ల జారీలో జాప్యం, రీ కనెక్షన్, కేటగిరీ, పేరు, చిరునామా మార్పిడి వంటి అంశాలపై వినియోగదారుల నుంచి విజ్ఞప్తులు స్వీకరించాల్సి ఉంటుంది. ఆ విధంగా వచ్చిన వాటిపై విచారణ జరిపి తీర్పులు వెలువరించాలని వెల్లడించింది. ఆసక్తి గల అర్హులు పూర్తి వివరాలను టీజీఎన్‌పీడీసీఎల్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా పరిశీలించవచ్చు. ఈ చైర్‌పర్సన్లకు సంబంధించి జిల్లా జడ్జిగా లేదా జ్యుడీషియల్ అధికారిగా 20 ఏళ్ల పాటు సేవలందించిన వారు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్లు/ చీఫ్ జనరల్ మేనేజర్లు (ఎలక్ట్రికల్) అర్హులని వెల్లడించింది. వయోపరిమితి కనీసం 55 ఏళ్లు ఉండాలి, అదే సమయంలో 63 ఏళ్లు మించరాదని స్పష్టం చేసింది. ఎంపికైన వారు మూడేళ్ల పాటు లేదా 65 ఏళ్లు వచ్చే వరకు ఏది ముందైతే అది ఈ చైర్‌పర్సన్ల పదవిలో కొనసాగుతారు.

# డిఎంఇ(అకడమిక్)గా డాక్టర్ రమాదేవి నియామకం

### ఉత్తర్వులిచ్చిన ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎద్యుకేషన్(డీఎంఈ) అకడమిక్‌గా డాక్టర్ ఎం రమాదేవిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ పనిచేస్తున్న డాక్టర్ ఎం రమాదేవికి తాత్కాలిక పదోన్నతిపై డిఎంఇగా ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో డిఎంఇగా పదోన్నతి పొం దిన నేపథ్యంలో డిఎంఇ(అకడమిక్)గా పోస్టింగ్ ఇస్తూ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ జిఒ నంబర్ 291ను జారీ చేశారు. 0

# ఖమ్మం విజయ డెయిరీ మూసివేత!

### వరంగల్‌కు తరలించాలని నిర్ణయం

### ప్రైవేటు సంస్థకు భూమి లీజుకు అవకాశం

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** ఖమ్మంలోని విజయ డెయిరీ భవితవ్యం అగమ్యగోచరంగా ఉంది. ప్రభుత్వం దాని కార్యకలాపాలను మూసివేయాలని యోచిస్తుండటంతో పాటు, డెయిరీకి చెందిన విలువైన భూమిని ప్రైవేట్ సంస్థలకు లీజుకు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఖమ్మంలో 10 ఎకరాల స్థలంలో తెలంగాణ పాడి అభివృద్ధి సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఈ డెయిరీ నడుస్తోంది. రోజుకు 20 వేల లీటర్ల పాలను శుద్ధి చేసే సామర్థ్యంతో దీన్ని 1977 నవంబర్‌లో ప్రారంభించారు. దాదాపు 50 వేల మంది పాడి రైతులు ఈ డెయిరీకి పాలు సరఫరా చేసి జీవనోపాధి పొందుతున్నారు. అలాగే ఖమ్మం డెయిరీ ఆధ్వర్యంలో కొత్తగూడెం, ఎల్లందు, కామేపల్లి, కల్లూరు, సత్తుపల్లి, ఎర్రుపాలెంలో సుమారు 280 పాల సేకరణ కేంద్రాలతో పాటు, ఆరు బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్లు కూడా పనిచేస్తున్నాయి. అయితే డెయిరీ కార్యకలాపాలను వరంగల్‌కు తరలించాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలియవచ్చింది. దీంతో పాడి రైతుల జీవనోపాధి దెబ్బతినడంతో పాటు, సిబ్బంది భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడనుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే సికింద్రాబాద్‌లోని లాలపేటలో ఉన్న విలువైన విజయ డెయిరీ భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు లీజుకు ఇచ్చింది. తాజాగా ఖమ్మం డెయిరీలో కూడా అదే తరహా ప్రణాళిక రూపొందిస్తుననట్లు సమాచారం. ఖమ్మం విజయ డెయిరీని మూసివేయడం, ఇక్కడ సేకరించిన పాలను వరంగల్‌కు తరలించడం, అక్కడి నుంచి పాలు సేకరించడం వల్ల ఉత్పత్తి వ్యయాలు పెరగడంతో పాటు, వినియోగదారులపై ఆర్థిక భారం పడుతుందని పాడి రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# కల్తీ ఆహారపదార్థాల కట్టడికి నిరంతర తనిఖీలు చేపట్టాలి

### ఆహార భద్రతపై సిఎస్ సంజయ్‌జాజు సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 4:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆహార భద్రతా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, కల్తీ ఆహార పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం తనిఖీలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. సచివాలయంలో శనివారం సిఎస్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్ కంట్రోలర్ విభాగం, ఫుడ్ సేఫ్టీ విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల అమలు, నాణ్యతలపై నిరంతరం తనిఖీలు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఉన్న రెండు విభాగాలను ఏకతాటిపై నడిపేందుకు తగిన ప్రతిపాదనలను వారం రోజుల్లోగా సిద్ధం చేయాలని సిఎస్ సూచించారు. దీంతో ఆయా విభాగాలు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అవకాశం ఉందన్నారు. ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధానాన్ని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా తగిన విధంగా అమలు చేసేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన కేసులు, వాటి పురోగతి, సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సిఎం సలహాదారు, ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డిజిపి సి.వి.ఆనంద్, సిఎంఒ ప్రిన్సిపల్ సెక్రటరీలు శేషాద్రి, ఎన్.శ్రీధర్, జిఎడి ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీం, అడిషనల్ డిజి(ఇంటెలిజెన్స్) విజయ్‌కుమార్, వైద్యశాఖ ప్రిన్సి పల్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తూ, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, వైద్యశాఖ కమిషనర్ సంగీతా, డ్రగ్ కంట్రోలర్ డిజి అవినాష్ మొహంతి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోలీసు అకాడమిలో రవాణా శాఖ ఎంఎంవిఐ పాసింగ్ పెరేడ్



రవాణా శాఖ ఎంఎంవిఐ పాసింగ్ పెరేడ్ అనంతరం వారితో ఫొటో దిగిన రవాణా శాఖ అదనపు కమిషనర్ రమేష్

### ముఖ్యఅతిథిగా హాజరైన రవాణా శాఖ అదనపు కమిషనర్ రమేష్

**హైదారబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు అకాడమిలో రవాణా శాఖ అసిస్టంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ల (ఎఎంవిఐ) పాసింగ్ ప రేడ్ శనివారం ఘనంగా జరిగింది. హిమాయత్ సాగర్‌లో గల అకాడమిలో జరిగిన ఈ పరేడ్‌కు రవాణా శాఖ అదనపు కమిషనర్ రమేష్ ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐదు నెలల పాటు కొనసాగిన 15 మంది ఎఎంవిఐ శిక్షణలో అనేక అంశాలను అకాడమి అధికారులు నేర్పారని ర వాణా శాఖ అదనపు కమిషనర్ రమేష్ ఈ సందర్భంగా తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అధికారులను ఆయన అభినందించి సర్టిఫికేట్లను ప్రధాన ం చేశారు. దేశంలోని అత్యుత్తమ పోలీసు శిక్షణా సంస్థగా గుర్తింపు పొందిన రాష్ట్ర పోలీసు అకాడమిలో తమ అధికారులు శిక్షణ పొందడం గొ ప్పగా వుందని ఆయన తెలిపారు. రాష్ట్ర పోలీసు అకాడమిలో ఉన్నత ప్రమాణాలతో శిక్షణ వుంటుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో రహ దారి భద్రతకు పెద్ద పీట వేస్తున్నామని, ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. శిక్షణ పొందిన అధికారు లు ఉద్యోగంలో ఉన్నతంగా రాణించాలని, ప్రభుత్వ లక్ష్యాలను అందుకోవాలని ఆయన సూచించారు. విధి నిర్వహణలో రాజీపడకుండా వుండా లని ఆయన కోరారు. విలువలు, నిజాయితీ, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, వృత్తిపరమైన ప్రతిష్టను, గౌరవాన్ని కాపాడాలని రమేష్ కోరా రు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజిని వాడాలని, తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు రోడ్డు భద్రత పై వివరించాలని, సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించాలని ఆయన కోరారు. శిక్షణ సమయంలో అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్‌తో పాటు ఇతర అధికారులు, తమ విభాగం కమిషనర్ ఇలంబర్తి అందించిన సహకారం ఎంతో విలువైనదిగా ఆయన తెలిపారు. అనంతరం జరిగి న కార్యక్రమంలో శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి ఆయన ట్రోఫీలు అందించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# 6 నుంచి 14 వరకు అప్రెంటిస్‌షిప్ కమ్ జాబ్‌మేళా

### ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నిర్వహణ స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ సహకారంతో ఏర్పాటు

**హైదారబాద్, జులై 4, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ నెల 6 నుంచి అప్రెంటిషిప్ కమ్ జాబ్ మేళాను నిర్వ హించను న్నారు. ఈ జాబ్ మేళాను ఈ నెల 14 వరకు నిర్వహించ నున్నట్టు ఇంటర్ విద్య డైరక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
రీజినల్ డైక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఆర్‌డీఎస్‌డీఈ) సహకారంతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్య క్రమం స్కిల్‌ఇండియా మిషన్ అండ్ నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్(ఎన్ఏపీఎస్-2) ఆధ్వర్యంలో యువర్ స్కిల్స్, యువర్ ఫ్యూచర్, అవర్ మిషన్ అనే థీమ్‌తోజరుగుతుందని తెలిపారు. వృత్తి విద్యార్థులు, కొత్తగా ఉత్తీర్ణులైన యువతను ప్రముఖ పరిశ్రమలతో అనుసంధానం చేసి అప్రెంటిషిప్స్, ఉద్యోగ అవకాశాలను కల్పించడం ప్రధాన ఉద్దేశమని ఇంటర్ విద్య డైరెక్టర్ స్పష్టం చేశారు.
యువతకు ఉపాధి అవకాశాలు, మేళాకు హాజరయ్యే అభ్యర్థులకు తక్షణ ఇంటర్వ్యూలు, నిపుణుల కెరీర్ మార్గదర్శ కత్వం, పారామెడికల్, నాన్‌పారామెడికల్ రంగాల్లో వివిధ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులకు అప్రెంటిషిప్ టట్టం, 1992 ప్రకారం నెలకు రూ. 9,600/ స్టైఫండ్ అందజేయబడుతుందని తెలిపారు. 2023-26 బ్యాచ్‌లకు చెందిన ఒకేషనల్ విద్యార్థులు అర్హులైని ప్రకటించారు. అదీకూడా అప్రెంటిషిప్‌పూర్తి చేసిన వారు మాత్రమే అర్హులని ప్రకటించారు.
ఈ నెల 6న ఎస్‌కెపిఎం ప్రభుత్వ వృత్తి జూనియర్ కళాశాల, కుత్బుల్లాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, ఈ నెల 7న కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాల, మారేడ్‌పల్లి, సికిందరాబాద్, ఈ నెల 13న ప్రభుత్వ వృత్తి జూనియర్ కళాశాల, హన్మ కొండ, ఈ నెల 14న ప్రభుత్వ వృత్తి జూనియర్ కళాశాల, మహబూబ్‌నగర్, నల్గొండ. ఉదయం పారా మెడికల్ విభాగంలో, మధ్యాహ్నం నాన్ పారా మెడికల్ విభాగంలో జాబ్ మేళాను నిర్వహించ నున్నట్టు తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సమస్యలను పరిష్కరించాలి

### ఇంటర్ విద్య డైరెక్టర్‌కు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదారబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అలాగే 2023 బ్యాచ్ అధ్యాపక సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 డిమాండ్ చేసింది. అసోసియేషన్ నేతలు శనివారం ఇంటర్ విద్య డైరెక్టర్ అభిలాష అభినవ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వస్కుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తెలిపారు.
రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. కాలేజీల్లో పనిచేస్తున్న 2023 బ్యాచ్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కోరినట్టు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు చేస్తున్న విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్నం భోజన పథకాన్ని స్వాగతిస్తున్నామని, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అమలు చేస్తున్న ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన పథకాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని, అతిథి అధ్యాపక పోస్టులను రెన్యువల్ చేసి, ఖాళీగా ఉన్న వాటిని వెంటనే భర్తీ చేయాలన్నారు.
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల మంచినీటి కొరకు ఏర్పాటుచేసిన మంచినీటి శుద్ధి యంత్రాలలో కొన్ని కళాశాలలో పనిచేయట్లేదు వాటిని రిపేర్ చేయాలని కోరారు. 2023 బ్యాచ్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాన్నారు. 20 సంవత్సరాలు పైగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి, విద్యా బోధనకు కృషి చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చర్లను జీవో నెంబర్ 16 ప్రకారం 2023 మే నెలలో క్రమబద్ధీకరించడం జరిగిందని, కానీ వీరికి సెకండ్ ఇంక్రిమెంట్ చేసే విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్స్ నుంచి డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వెళ్లడానికి డిగ్రీ కళాశాలల కమిషనర్ ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరిగిందన్నారు. ఇంటర్ విద్య డైరెక్టర్ స్పందిస్తూ సాను కూలంగా పరిష్కరిస్తామన్నారని అసోసియేషన్ నేతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మూడు నెలలపాటు అన్న, అక్క మెంటార్‌షిప్

### 6 నుంచి టెన్త్ వరకు విద్యార్థులకు ఎఐ, డిజిటల్ లెర్నింగ్ తరగతులు

### మార్గదర్శకాలు జారీ చేసిన పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్‌నికోలస్

**హైదారబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) అండ్ డిజిటల్ లెర్నింగ్ క్లాసులను బోధించ నున్నారు. ప్రభుత్వ పాఠశాలలతోపాటు జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లో చదువుతున్న 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలలపాటు ఈ క్లాసులను బోధించనున్నారు. జులై నుంచి సెప్టెంబర్ వరకు మూడు నెలలపాటు కొనసాగించనున్నారు. డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులు ఈ క్లాసులను బోధించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రోగ్రామ్‌ను అన్న అక్క మెంటర్‌షిప్‌గా కొనసాగించాలని నిర్ణయించి పాఠశాల విద్య శాఖ అందుకు సంబంధించిన మార్గదర్శకాలను పాఠశాల విద్య శాఖ డైరక్టర్ నవీన్ నికోలస్ జారీ చేశారు. జులై నుంచి సెప్టెంబర్ వరకు ఈ మెంటర్‌షిప్‌ను కొనసాగించనున్నారు. దశల వారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని నిర్ణయించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ పేరుతో ఏఐ క్లాసులను బోధించనున్నా రు. ప్రతి విద్యార్థికి ఇంటర్న్‌షిప్‌లో 30 గంటలపాటు ఏఐకి సంబంధించిన ప్రాక్టికల్ క్లాసులను బోధించనున్నారు.

# రోశయ్య రాజకీయ నిబద్ధత కలిగిన ఆదర్శమూర్తి

### పిసిసి చీఫ్ మహేశ్‌గౌడ్

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య రాజకీయ నిబద్ధత కలిగిన ఆదర్శమూర్తి అని ఆయన జీవితం అనుసరణీయమని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రోశయ్య ప్రజా జీవితంలో నిజాయితీ, నిబద్ధత, రాజకీయ విలువలకు ప్రతీకగా నిలిచారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన రోశయ్య సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, విలువలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని రోశయ్యకు ఘన నివాళులర్పించారు.



ఉన్నత విద్యామండలి ముందు ధర్నాకు దిగిన ఎంపి ఆర్.కృష్ణయ్య

# పెండింగ్ ఫీజు బకాయిలను తక్షణమే చెల్లించాలి: ఆర్.కృష్ణయ్య

### ఉన్నత విద్యామండలి ముందు భారీ ధర్నా

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నత విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా మారిందని, ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని రాజ్య సభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. మూడు సంవత్సరాలుగా పేరుకుపోయిన 8 వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా రూ. 300 కోట్లు చెల్లిస్తే ఏమూలాకు సరిపోతాయని ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న రూ. 8 వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి ముందు బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్ల గొర్ల మోదీ రాందేవ్ యాదవ్, బీసీ యువజన సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజుల బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్, బిజెపీ, వామపక్షాలు, ప్రజాసంఘాలు, బీసీ విద్యార్థులు పడుతున్న బాధలు పై పోరాడాలని కోరారు. ఆచరణలో సాధ్యం కానీ జీవో నెంబర్ 9 ను వెంటనే తొలగించి పాత పద్ధతిని కొనసాగించాలన్నారు.

5skl13:5skl13.qxd 04-07-2026 22:03 Page 1



# ‘సర్’లో బిఎల్ఏల పాత్ర చాలా ముఖ్యం



ఇచ్ఛాపురం, జూలై 4, ప్రభాతవార్త :

రాష్ట్రంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్‌లో బిఎల్ఏల పాత్ర ముఖ్యమని ఎచ్చెర్ల బిజెపి ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు అన్నారు. నియోజకవర్గ బి ఎల్ ఏల రెండురోజుల కార్యకర్తలు శిక్షణ సమావేశం బిజెపి పట్టణ అధ్యక్షులు సాలిన ఢిల్లీరావు అధ్యక్షతన స్థానిక వీకేపీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్ ముఖ్య వక్తగా బిఎల్ఏ అవస్యకత, దాని వలన కలిగే ప్రయోజనాలు తెలియపరిచారు. అలాగే మాజీ జిల్లా అధ్యక్షులు భిర్లంగి ఉమామహేశ్వరరావు జిల్లా కోశాధికారి క్రిష్ణ ప్రసాద్ ప్రసంగించారు. జిల్లా ఉపాధ్యక్షురాలు మంగి లక్ష్మి, మండల అధ్యక్షులు, బిఎల్ఏ 2 కార్యకర్తలు, కంచిలి మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ తెంబూరు కృష్ణారావు, స్థానికులు హాజరయ్యారు. ఎం ఎల్ ఏ ని శాలువాతో సత్కారం చేసి పుష్పగుచ్ఛం అందించారు.

# శాంతినికేతన్ హైస్కూల్‌లో అల్లూరి జయంతి



ఇచ్ఛాపురం, జూలై 4, ప్రభాతవార్త :

స్థానిక శాంతినికేతన్ స్కూల్‌లో స్కూల్ ఛైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి అధ్యక్షతన అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మేనేజర్ కె.సి.పూరి, ఉపాధ్యాయులు సురేఖ, పద్మజ, శాంతి, యశోద, ప్రమీల, పార్వతి, సరోజిని, శిరీష, సద్గుణరావు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం



కవిటి, జూలై 4, ప్రభాతవార్త :

మండలం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అలాగే ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులకు రిటైర్డ్ బోటనీ లెక్చరర్ ప్రగడ వెంకటరమణ తన భార్య కీర్తిశేషులు ప్రగడ కళ్యాణి జ్ఞాపకార్థం రూ. 13,500 నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ప్రతిభను ప్రోత్సహిస్తూ ఈ బహుమతులు అందిస్తున్నామని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, ఎసఎంసీ ఛైర్మన్ మోహన్‌రావు, మాజీ సర్పంచ్ ఆరంగి మధుబాబు, మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్, ఉషోదయ యువజన సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



కవిటి, జూలై 4, ప్రభాతవార్త :

మన్యం వీరులు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఇద్దివానిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలోనూ, కవిటి కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోనూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ వ్యక్తుల్లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఒకరంటూ కొనియాడారు. బ్రిటిష్ వారు మనల్ని పరిపాలించేటప్పుడు మన్యం వీరునిగా అల్లూరి సీతారామరాజు అనేక పోరాటాలు చేసి స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిందు మాధవి ఏవో రాణి, హెచఎం ఉరిటి సంతోష్, తెప్పల రవి, బి.లక్ష్మణమూర్తి, సర్వేశ్వరరావు, కళ్యాణి రాజ్యలక్ష్మి రాజేశ్వరితో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



సీతంపేట, జూలై 4, ప్రభాతవార్త :

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా శనివారం సీతంపేటలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య సమరంలో మన్యం ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలు, గిరిజనుల సంక్షేమం కోసం పోరాటం చిరస్మరణీయం. నేటి తరానికి ఆయన జీవితం స్ఫూర్తిదాయకం. అన్నారు దేశభక్తి, ధైర్యం, సేవాభావం అనే విలువలను ప్రతి యువకుడు అల్లూరి జీవితం నుంచి నేర్చుకోవాలి. ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీఓ జి.చిన్నబాబు, తహసిల్దార్ శ్రీకన్య, ఎంపీడీవో బిబి మిశ్రా, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ. ఇమరక పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్లాం పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ



నరసన్నపేట, జూలై 4, ప్రభాతవార్త:

ఉర్లాం ఉన్నత పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు, పాఠశాల అవసరాల నిమిత్తమై కలర్ ప్రింటర్‌తో పాటు 10 కుర్చీలు బహుకరించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.భారతి పూర్వ విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు ఆర్.అప్పలస్వామి, వీరభద్రరావు, శ్రీనివాసరావు, శివరామకృష్ణ, భూపతిరావు, గిరిజా శంకర్, జగదీశ్వరరావు, ఎస్.రామారావు, విశాలాక్షి , తదితరులు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

# ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

నరసన్నపేట, జూలై 4, ప్రభాతవార్త:

స్థానిక వీరన్నాయుడు కాలనీ బహిరంగ ప్రదేశంలో కోతముక్క (పేకాట) ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు గుర్తించి దాడి నిర్వహించారు. వారి వద్ద నుండి మొత్తం రూ.2,520/- నగదును స్వాధీనం చేసుకొని, ఐదుగురు వ్యక్తులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రజలు ఎటువంటి జూద కార్యకలాపాలకు, మత్తు పదార్థాల అక్రమ రవాణాకు పాల్పడకుండా చట్టాలను గౌరవించాలని, ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు (6309990847) తెలియజేయాలని నరసన్నపేట పోలీసులు విజ్ఞప్తి చేశారు.


# జనసేన పార్టీ పదవుల రేస్‌లో తట్టికల అప్పలనాయుడు



వీరఘట్టం, జూలై 4, ప్రభాతవార్త :

జనసేన పార్టీ తరఫున పాలకొండ మండల స్థాయి పదవుల రేసులో పాలకొండ మండలంలోని నవగాం గ్రామానికి చెందిన యువకుడు తట్టికల అప్పలనాయుడు ఉన్నారు. అనునిత్యం ప్రజల మధ్యే ఉంటూ, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయి నుంచే ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎంతో శ్రమిస్తున్నారు. అలాగే, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ముందు నుండి పార్టీ పెద్దల వద్ద క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ఎదిగి నేడు ఈ స్థాయికి వచ్చారు. ప్రస్తుతం పాలకొండ మండల స్థాయి పదవుల రేసులో ముందుండి బలమైన నాయకునిగా నిలిచారు. పార్టీ పట్ల నిబద్ధత, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజల మద్దతు కూడగట్టుకుని ముందుకు సాగుతున్నారు అప్పలనాయుడు, నిరంతరం సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా మన్ననలను అందుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అన్ని విధాల మండల స్థాయి పదవులకు అర్హుడుగా ఉన్న అప్పలనాయుడుకు మంచి పదవులు కట్టబెట్టాలని జనసేన శ్రేణులు ,ఆయన అభిమానులు గంపెడాశతో ఎదురుచూస్తున్నారు. ఈ విషయంలో పార్టీ పెద్దలు ఆలోచన చేసి అప్పలనాయుడుకు బాధ్యతలు కట్టబెడితే పార్టీ మరింత బలోపేతం కాగలదని వారంతా ఆశిస్తున్నారు. ఆయనకు ఈ బాధ్యత దక్కాలని జనసేన శ్రేణులు మరియు అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. పార్వతీపురంలో నాగేంద్రబాబుని కలసి తాను నిర్వహించే సేవా కార్యక్రమాలను కూడా ఆయనకు వివరించారు.

# కోటపాడులో నవ ధాన్యాలతో ప్రకృతి వ్యసాయం



సంతబొమ్మాళి, జులై 4, ప్రభాతవార్త:

కోటపాడు గ్రామానికి చెందిన అభ్యుదయ, ఆదర్శ రైతు నవ ధాన్యాలతో ప్రకృతి వ్యవసాయం ప్రారంభించారు. వరి పంట దమ్ముకు ముందు నవధాన్యాలు వేసి పచ్చిరొట్ట ఎరువుగా భూమిలో కర్బన శాతం పెంచే దిశగా ప్రకృతి వ్యవసాయం ప్రారంభించారు. తన వరి ప్రదర్శన క్షేత్రంలో నవధాన్యాలతో పాటు అదనంగా చింత పిక్కలు కలిపి పొలంలో వేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం కార్యకర్తలు, వి ఏ ఓ పర్యవేక్షణలో వేయడం జరిగింది. ఇప్పుడు ఈ పొలంలో ఆర్ జి ఎల్ 7045 రకం వరి చిరు సంచులు పరిశీలిస్తున్నట్టు రైతు కోత మధుసూదనరావు తెలిపారు.

# సవర సిద్ధమనుగు ఆశ్రమ పాఠశాలను యథావిధిగా కొనసాగించాలి

## సీతంపేట ఐటిడిఏ ఎదుట తల్లిదండ్రుల ఆందోళన



సీతంపేట, జూలై 4, ప్రభాతవార్త:

సవర సిద్ధమనుగు గిరిజన ఆశ్రమ పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జారీ చేసిన మెమోను చూపిస్తూ ఐటిడిఏ అధికారులు ఆశ్రమ పాఠశాలను మూసివేసి విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుంటున్నారని ఆరోపించారు. సవరసిద్ధమనుగు గిరిజన ఆశ్రమ పాఠశాలలో గత 20 సంవత్సరాలుగా మా ఆదివాసీ ప్రాంత గిరిజన బిడ్డలు ఉచితంగా విద్య, వసతి, భోజనం పొందుతున్నారు. ఇక్కడ చుట్టుపక్కల 20 గిరిజన గ్రామాల నుండి 200 మంది విద్యార్థులు చదువుతున్నారు. తల్లితండ్రులు చేసిన ఆందోళనకు సంఘీభావంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి సంఘీభావం వ్యక్తం చేశారు. అనంతరం ఐటీడీఏ పిఓ పవర్ స్వప్నిల్ జగన్నాథ్‌కు వినతిపత్రం అందజేశారు.

# భవానిపై వైకాపా పోరుబాట

## విద్యార్థుల నుంచి అధిక ఫీజు వసూలుపై నిలదీత



కంచిలి, జూలై 4, ప్రభాతవార్త:

ఆంపురం పంచాయతీ పద్మతుల వద్ద గల భవాని ఐటిఐపై వైకాపా నాయకులు పోరుబాట చేపట్టారు. ఐటిఐపై విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాడంతో విషయం తెలుసుకున్న ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఇన్‌చార్జ్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి, జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, స్థానిక నాయకుడు కొత్తకోట చంద్రశేఖరంలు స్పందించి ఐటిఐ కి వెళ్లి అక్కడ ఉంటున్న విద్యార్థులతో మాట్లాడి వారి నుంచి అధిక ఫీజు వసూళ్లపై సమాచారం సేకరించి సిబ్బందిని నిలదీశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 14,500 రూపాయలు ఫీజు వసూలు చేయాల్సి ఉన్నప్పటికీ విద్యార్థుల నుంచి అదనంగా ఎక్కువ వసూలు చేయడంతో ప్రశ్నించారు. అలాగే కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు త్రాగే నీరు,మరుగుదొడ్లు కల్పించాల్సి ఉన్నప్పటికీ అటువంటివి ఏవి కనిపించకపోవడంతో సిబ్బందిపై విరుచుకు పడ్డారు. విద్యార్థుల నుంచి అధిక పీజీ వసూలు చేసి వారికి ఇబ్బందులు గురి చేయడం సరికాదని అన్నారు.

# ఐటిఐలో నిర్వహించే జాబ్‌మేళాలో 30 మంది ఎంపిక

సీతంపేట, జూలై 4, ప్రభాతవార్త:

జిల్లాలో అర్హులైన నిరుద్యోగులకు ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో శనివారం సీతంపేట ప్రభుత్వ ఐటిఐలో నిర్వహించే జాబ్ మేళాకు 130 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 30 మందికి ఎంపిక చేయడం జరిగిందని ఐటిఐ ప్రిన్సిపాల్ ఎం.గోపాలకృష్ణ తెలిపారు. టాటా అడ్వాన్స్ 6, అపోలో 2, అన్నపూర్ణ ఫైనాన్స్ 7, టాటా ఎలక్ట్రానిక్స్ 2, జీబ్రానిక్స్ 2, హెటెరో 6, కేఫ్ 1 అభ్యర్థులు ఎంపికయ్యారని వీరందరికీ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు

# సేవా కార్యక్రమాల్లో దూసుకుపోతున్న జనసేన మోహన్‌రావు



వీరఘట్టం, జూలై 4, ప్రభాతవార్త:

సేవా కార్యక్రమాలే తమ పరమావధిగా మలుచుకొని గ్రామస్థాయి నుండే జనసేన పార్టీని ముందుకు తీసుకు వెళ్తున్నారు మండలంలోని తెట్టంగి గ్రామానికి చెందిన పి.జె మోహన్ రావు. ఈయన నిరంతరం ప్రజల మధ్యే ఉండి వారికి అవసరమయ్యే కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈయన ఇటీవల తెట్టంగి గ్రామంలో హెల్త్ క్యాంపులను నిర్వహించడమే కాకుండా రోగులకు అవసరమయ్యే మందులను కూడా ఉచితంగా అందజేశారు. గ్రామంలోని పాఠశాల్లో ఒకటి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు ,ప్లాంకులు వారికి అవసరమయ్యే వస్తువులను అందజేసి వారి మన్ననలను కూడా పొందారు. అదే విధంగా నిరు పేదలకు భోజనాలు సరఫరా చేయడమే కాకుండా, ఉచితంగా దుస్తులను అందజేసి వారికి అండగా నిలిచారు. మోహన్ రావు అంతటితో ఆగకుండా వృద్ధాప్యంతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఆహారం సరఫరా చేస్తూ తానున్నానంటూ వారికి చేయూతనిచ్చి అండగా నిలిచారు మోహన్ రావు. పార్టీలో నిబద్ధత కలిగిన నాయకునిగా పార్టీ పెద్దలు అప్పజెప్పిన పార్టీ అజెండాను కచ్చితంగా అమలు చేస్తూ అందరిచే శభాష్ అనిపించుకున్న ఏకైక జనసేన నేతగా నిలిచారు మోహన్ రావు. అందరికీ ఆదర్శంగా ఉండి జనసేన పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తున్న ఆయన్ను పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రత్యేకంగా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు .భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాల నిర్వహించాలని వారంతా ఆకాంక్షిస్తున్నారు. పార్వతీపురం వచ్చిన నాగేంద్రబాబును ఆయన స్వయంగా కలిసి తాను నిర్వహించే సేవా కార్యక్రమాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు కూడా.

# కృష్ణాష్టమి ఉత్సవాల సన్నాహక సమావేశం



కంచిలి, జూలై 4, ప్రభాతవార్త:

కంచిలి గ్రామంలోని శ్రీకృష్ణ దేవాలయం ప్రాంగణంలో రానున్న శ్రీకృష్ణాష్టమి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పాల్గొని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు.

# రైతులకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు




కవిటి, జూలై 4 ప్రభాతవార్త

రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నట్లు మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్ తెలిపారు. శనివారం మండలం డి.గొనపపుట్టుగ గ్రామంలో సమగ్ర భూ సర్వే అనంతరం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి సమక్షంలో అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫోటోతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం వల్ల రైతులు ఆందోళన చేపట్టారని అన్నారు. కానీ నేడు సమగ్ర భూ సర్వే చేపట్టి రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పొందల కృష్ణారావు, ఏఎంసీ ఛైర్మన్ మణిచంద్ర ప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షులు బాసుదేవ్ ప్రధాన్, మాజీ ఏఎంసి అధ్యక్షులు పండిదేవ్, ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ కుమార్ పట్నాయక్‌లతో పాటు పలువురు రెవిన్యూ అధికారులు, గ్రామ పెద్దలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు

## -కార్యాలయానికి వెళ్తే కస్సుమంటారు -ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



ఆమదాలవలస, జూలై 4, (ప్రభాతవార్త)

అయ్యా... ఎమ్మెల్యే గారు... మా సచివాలయ ఎం ఎల్ పీహెచఓ తప్ప మిగతా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. మధ్యాహ్నం భోజనం పేరుతో కార్యాలయం విడిచి వెళ్లిపోతారు. ఏదైనా పనిపై సచివాలయానికి వెళ్తే చిరాకు పడుతూ ఇక్కడికి మీరు వస్తే పని కాదని ఆఫీసుకు వెళ్లాలని. ఈ కార్యాలయానికి, ఆ కార్యాలయనికి వెళ్లాలని సమాధానం ఇస్తూ దాట వేస్తూ వెళ్లిపోతున్నారని కొందరు కత్యాచార్యులపేట గ్రామస్తులు ఎమ్మెల్యే ఎదుట ఏకరువు పెట్టారు. గ్రామస్తుల ఫిర్యాదుతో సచివాలయ సిబ్బందిని సమయపాలనపై ఎమ్మెల్యే ప్రశ్నించారు. సమయానికి వస్తున్నామని సిబ్బంది చెప్పుకొచ్చారు. ఫేషియల్ అటెండెన్స్ వివరాలు తీసుకురావాలని డిజిటల్ అసిస్టెంట్‌ను ఆదేశించడంతో ఆయన ఫేషియల్ అటెండెన్స్ వివరాలు తీసుకురావడంతో సిబ్బంది అంతా 10:30 నుండి 11.05 సచివాలయానికి చేరటం సాయంత్రం 5 ముందే వెళ్లిపోవటాన్ని ఎమ్మెల్యే గుర్తించారు. ఫేషియల్ అటెండెన్స్‌పై ఎమ్మెల్యే ఉద్యోగులను నిలదీయగా కొంతమంది సిబ్బంది పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే గౌరవం లేదు. ప్రజలంటే భయం లేదు ఏమిటి మీ పనితీరు బహిరంగంగా ప్రజలు ఇలా చెబుతుంటే మీ మీద ఎందుకు చర్య తీసుకోకూడదంటూ మండిపడ్డారు. ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తుంటే మీరు ప్రజలతో ఇలా వ్యవహరించడంతో ప్రభుత్వానికి ఎలా మంచి పేరు వస్తుందని నిలదీశారు. అందరూ ఈ ప్రాంతం వారే కదా ఎందుకు ఆలస్యంగా వస్తున్నారని ప్రజా సమస్యలు ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని లేదంటే శాఖా పరమైన చర్యలకు ఆదేశిస్తానని ఎమ్మెల్యే ఎమ్మెల్యే గట్టిగా హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదన్నారు. ఈరోజు నేను 10 గంటలకు వస్తానని సమయం ఇచ్చాను.. మీరు చూస్తే 10:00 దాటే వచ్చారు. నేను వస్తానన్న రోజే మీరు ఇంత లేటుగా వస్తే మిగతా రోజులు మాట ఎలా ఉంటుందో అర్థం అవుతుందని సచివాలయ సిబ్బంది తీరు మార్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయం పది గంటలు అయితే మీరు 11 గంటల వరకు ఎలా వస్తారని అంటూనే సిబ్బంది 10 గంటలకు రాకపోతే సచివాలయానికి తాళాలు వేయాలని గ్రామస్తులకు ఎమ్మెల్యే సూచించారు. అన్ని సచివాలయాలకు తనిఖీ చేయాలని ఫేషియల్ అటెండెన్స్ పరిశీలన చేసి ఆల్ సీన్‌గా హాజరయ్యే ఉద్యోగులకు మెమోలు జారీ చేయాలని ఎంపీడీవోకు ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో సచివాలయ సిబ్బంది బిక్కముఖం వేశారు.

# శ్రీకాకుళం వార్త





గుంటూరులో నేను ఇంజనీరింగ్ చదివిన ఆర్.వి.ఆర్ అండ్ జె.సి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన స్నాతకోత్సవానికి హాజరయ్యాను. ఒడిశా గవర్నర్ కె.హరిబాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.నన్ను గౌరవ అతిథిగా ఆహ్వానించారు. విద్యార్థులతో సంభాషించడం, ఎన్నో సమకాలీన అంశాలను నేర్చుకోవడానికి ఒక మంచి అవకాశం. ఇదొక చక్కని, చిరస్మరణీయమైన రోజు. కాలేజీ యాజమాన్యానికి నా ధన్యవాదం.

ప్రభాతవార్త-శ్రీకాకుళం

# ముగిసిన ఏఐపిటిఐఎస్-2026 అంతర్జాతీయ సదస్సు




రాజాం, జూలై 4, ప్రభాతవార్త:

జీఎంఆర్ఐటీ డీమ్డ్ టు బి యూనివర్సిటీ, రాజాంలో 2026 జూలై 3, 4 వ తేదీలలో నిర్వహించిన రెండవ అంతర్జాతీయ సదస్సు ‘ఏఐ పవర్డ్ టెక్నాలజీ ఇంటెగ్రేషన్ ఫర్ సస్టైనబిలిటీ ఏఐ పి టి ఐ ఎస్ శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు పరిశోధకులు, అధ్యాపకులు, పారిశ్రామిక నిపుణులు, విద్యావేత్తలు, పరిశోధన విద్యార్థులకు తమ పరిశోధన ఫలితాలను ప్రదర్శించడానికి, పరస్పరం ఆలోచనలు పంచుకోవడానికి, అలాగే కృత్రిమ మేధస్సు ఏఐ మెషిన్ లెర్నింగ్, క్వాంటం అప్లికేషన్లు మరియు ఇంజినీరింగ్ సాంకేతికతలను సుస్థిర అభివృద్ధితో అనుసంధానించే అంశాలపై చర్చించేందుకు ఒక అంతర్జాతీయ వేదికగా నిలిచిందని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేసారు. సదస్సు రెండవ రోజు పర్యావరణం మరియు పునరుత్పాదక ఇంధనాలు, కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ మరియు క్వాంటం అప్లికేషన్లు, అలాగే సైన్స్, ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ అనే మూడు ప్రధాన విభాగాలలో ఆఫ్‌లైన్ మౌఖిక పరిశోధన పత్రాల ప్రజెంటేషన్లు నిర్వహించబడ్డాయి. ఈ సాంకేతిక సమావేశాల్లో సుస్థిర ఇంధన వ్యవస్థలు, మేధో ఆధారిత ఆటోమేషన్, అధునాతన కంప్యూటింగ్, డేటా ఆధారిత నిర్ణయాలు మరియు బహుళశాఖల ఇంజినీరింగ్ పరిష్కారాలకు సంబంధించిన పరిశోధనలు, విధానాలు, నమూనాలు మరియు ఆచరణాత్మక అనువర్తనాలపై విస్తృత చర్చలు జరిగాయి. హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన ఈ సదస్సు ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రూపాల్లో పాల్గొనే అవకాశం కల్పించబడటంతో వివిధ విద్యాసంస్థలు, ప్రాంతాల నుండి ప్రతినిధులు పాల్గొని అకాడమిక్ పరస్పర సహకారాన్ని మరింత విస్తరించారు. సదస్సు కన్వీనర్లు డా. కె.లక్ష్మణరావు మరియు డా. కె.శాంతారావు సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వారందరికి, నిర్వాహక బృందాన్ని, పాల్గొన్న ప్రతినిధులను కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సెషన్ చైర్స్ గా వ్యవహరించిన నిపుణులను ముఖ్య అతిధి పవన్ కుమార్ ఘనంగా సన్మానించారు, దేశ విదేశాలనుంచి పాల్గొన్న పరిశోధకులకు సర్టిఫికెట్స్‌ను అందించారు. డా. కె.శాంతారావు వందన సమర్పణ చేసిన కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా ఎం వి నాగేశ్వరరావు, డీన్‌లు డా జి.శశి కుమార్, డా ఆర్ ఎల్ నాయుడు, డా పీ రమణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైట్ గట్‌పై ప్రభుత్వం ఫుల్ అలర్ట్ : అచ్చెన్న




టెక్కలి, జూలై 4 , ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ఆక్వా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇటీవల రాష్ట్రంలోని పలు ఆక్వా ప్రాంతాల్లో రొయ్యలలో “వైట్ గట్” వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయనే సమాచారం అందిన వెంటనే ప్రభుత్వం అప్రమత్తమై, యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించిందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం మహదేవిపట్నంలో రైతు పి.మనోజ్ వర్మ చెరువును మత్స్యశాఖ అధికారులు పరిశీలించి, నీరు, రొయ్యలు, ఫీడ్, మల నమూనాలను సేకరించి పరీక్షల కోసం కైకలూరు ప్రయోగశాలకు పంపారని, నీటి నాణ్యత పరీక్షలను భీమవరం ల్యాబ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే విధంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. జిల్లా జాయింట్ డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, ఎఫ్‌డిఓలు, ఎఐఎఫ్‌లు, విఎఫఏలు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లుగా పనిచేసి ప్రతి ఆక్వా ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించినట్లు చెప్పారు. రైతులు “1o1” వంటి ఆకర్షణీయ ఆఫర్ల పేరుతో నాణ్యత లేని రొయ్య పిల్లలను కొనుగోలు చేయవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. తప్పనిసరిగా ధృవీకరించిన హేచరీల నుంచే నాణ్యమైన విత్తనాన్ని కొనుగోలు చేయాలని, చెరువు సామర్థ్యానికి అనుగుణంగా మాత్రమే పిల్లలను వదలాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా మత్స్యశాఖ అధికారులు ఏడు రోజుల్లోగా తనిఖీలు, నమూనాల సేకరణ, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించామని మంత్రి తెలిపారు. రైతులకు అవగాహన కల్పించడంలో లేదా ఈ ఆదేశాల అమలులో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా క్రమశిక్షణా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రొయ్యల రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రభుత్వం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

# రైతాంగానికి ఊరట... కురిసిన వర్షం

కోటబొమ్మాళి, జూలై 4, ప్రభాతవార్త:

జూన్ నెల చివరి వారంలో మండలంలోని పలు పంచాయతీల్లో రైతులు వరి వెదజల్లారు. అయితే అప్పటి నుంచి వర్షాలు లేని కారణంగా ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. జూలై మొదటి వారంలో చెదురుమదురు వర్షాలు కురవడంతో రైతాంగానికి ఊరట లభించింది. ముఖ్యంగా కొత్తపల్లి, సరియపల్లి, దంత, మహాసాహెబ్ పేట పంచాయతీ, తాటిపర్తి తదితర మెట్ట ప్రాంత రైతాంగానికి ఈ వర్షం ఎంతైనా ఉపకరించింది. ఈ సంవత్సరం సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో వ్యవసాయాధికారులు విస్తృతంగా గ్రామాల్లో పర్యటిస్తూ రైతులకు తగు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. సాగునీటిని పొదుపుగా వినియోగించాలని, స్వల్పకాలిక వరి వంగడాలు వేయాలని, వాణిజ్య పంటలు వేసుకోవడం వలన రైతులకు లాభదాయకంగా ఉంటుందని వ్యవసాయ అధికారులు సూచనలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం పడుతున్న వర్షాలు రైతాంగానికి అనుకూలంగా ఉన్నాయి.

# పొనుగుటివలసలో కార్డెన్‌సెర్చ్



సంతకవిటి, జూలై 4, ప్రభాతవార్త:

సంతకవిటి మండలం పొనుగుటివలస గ్రామంలో శనివారం ఎస్సై ఆర్.గోపాలరావు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. 120 ఇళ్లను, వాహన పత్రాలు తనిఖీ చేశారు. పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు 8 స్వాధీనం చేసుకున్నారు. సంతకవిటి మండలం, వంగర మండలం ఎస్సై షేక్ శంకర్, రెండు స్టేషన్‌లకు సంబంధించిన సుమారు 20 మంది పోలీసులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై గోపాలరావు మాట్లాడుతూ గంజాయి, ఎవరైనా అక్రమంగా వ్యాపారం చేసిన చట్టపరంగా శిక్షిస్తామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే ఆ వాహన యజమానిపై కూడా చర్య తీసుకుంటామని తెలిపారు.

# ఏపీఎల్‌లో సత్తా చాటిన సాత్విక్‌కు ఘన సన్మానం



కంచిలి, జూలై 4 ప్రభాతవార్త:

రాష్ట్రస్థాయి ప్రతిష్ఠాత్మక ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌లో భీమవరం బుల్స్ జట్టు తరఫున ఆకట్టుకునే ప్రదర్శనతో తన ప్రతిభను చాటుకున్న యువ క్రికెటర్ బెందాళం సాత్విక్‌కు స్వగ్రామంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, విశ్వశాంతి క్రికెట్ సంఘం సభ్యులు శోభన్ బాబు, టి.వి. రమణ, భోగేశ్వరరావు, తమరాల రమణమూర్తి, సూర్యనారాయణ, చైతన్య, అజేయ్, మణి, శివలు సాత్విక్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని సాత్విక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

5 -7Pg9th cheli.qxd:5 -7Pg9th cheli.qxd 1/1/02 6:27 AM Page 1



# చింతాకు సాక్షిగా..



## పులిహోరలో..

**కావలసినవి :** చింతచిగురు-కప్పు,పొడి అన్నం- రెండు కప్పులు, వేరుసెనగ పప్పు-మూడు పెద్ద చెంచాలు, సెనగపప్పు-రెండు పెద్ద చెంచాలు, ఆవాలు-అర టీ స్పూను, మినప్పప్పు-పెద్ద చెంచా, పసుపు-కొద్దిగా, కరివేపాకు-నాలుగు రెబ్బలు, ఎండు మిర్చి-మూడు, నూనె-తగినంత, ఉప్పు-రుచికి సరిపడా, ఇంగువ-చిటికెడు. **తయారీ :** అన్నం (ఉడుకుతున్నప్పుడే ఒక చెంచా నూనె, చిటికెడు ఉప్పు కలిపి) పొడిగా వండి చల్లార్చాలి. అర టీ స్పూను నూనెలో చింత చిగురును పచ్చివాసన పోయేవరకు చిన్నమంటపై వేయించి పక్కనుంచాలి. అదే కడాయిలో నూనె వేసి ఎండుమిర్చి వేరుసెనగ గింజలు, సెనగపప్పు, మినపప్పు, ఆవాలు, కరివేపాకు పసుపు, ఇంగువ ఒక్కొకనకటిగా వేగనిచ్చిత తాలింపుని చిగురుతో పాటు అన్నంలో కలిపితే సరి.



## కొబ్బరి పచ్చడిలో..



**కావలసినవి :** చింతచిగురు-కప్పు, తాజా కొబ్బరి ముక్కలు- కప్పు, పసుపు-చిటికెడు, ఉప్పు- తగినత, పచ్చి మిర్చి- అయిదు, ఎండుమిర్చి-ఏడు, ఆవాలు-అరచెంచా, మినప్పప్పు- చెంచా, మెంతులు-కొద్దిగా, ఇంగువ- చిటికెడు, నూనె- మూడు చెంచాలు. **తాలింపు కోసం:** ఆవాలు, జీలకర్ర, మినప్పప్పు- చెంచా చొప్పున, కరివేపాకు- రెండు రెమ్మలు, ఎండుమిర్చి- ఒకటి. **తయారీ :** బాణలిలో నూనె పోసి కాగాక చింత చిగురు, కొబ్బరి ముక్కలు, ఉప్పు, పచ్చిమిర్చి తప్ప మిగిలినవన్నీ వేసుకుని ఎర్రగా వేయించుకోవాలి. అవి చల్లారాక మిక్సీలో వేసి ఓసారి తిప్పాలి. ఈ మిశ్రమానికి మిగిలిన పదార్థాలు కూడా చేర్చి మెత్తగా రుబ్బు కోవాలి. దీనికి చివరగా తాలింపు వేస్తే పచ్చడి తయారవుతుంది. అన్నంలోకి ఈ పచ్చడి చాలా బాగుంటుంది.



## చిన్న చేపలతో ..

**కావలసినవి :** చిన్న చేపలు-అరకిలో, చింత చిగురు-పావు కప్పు, ఉప్పు-రుచికి సరిపడా, ధనియాలపొడి-చెంచా, పసుపు కొద్దిగా, కారం-మూడు చెంచాలు, టొమాటో-చిన్నది, ఉల్లి పాయలు-మూడు, పచ్చి మిర్చి- నాలుగు, కరివేపాకు-రెండు రెబ్బలు. **తయారీ :** ముందుగా చేపల్ని శుభ్రంగా కడిగి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు చింతాకుని చేత్తో పొడిలా నలిపి అందులోకి వేసుకోవాలి. ఆపై సన్నగా కోసి పెట్టుకున్న ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కల్ని, ధనియాల పొడి, కారం, ఉప్పు, పసుపు అన్నీ సంగం చొప్పున అందులో వేసి కలిపి మూత పెట్టి ఓ గంట పక్కనుంచాలి. ఈలోగా పొయ్యి వెలిగించి బాణలీలో ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమర్చి వేయించాలి. అవి రంగు మారాక మిగిలిన ఉప్పు, పసుపు, కారం, ధనియాలపొడి వేసి మూతపెట్టేయాలి. కాస్త నూనె పైకి తేలాక కలిపి పెట్టు కున్న చేపల్ని కూడా వేసి గరిటె పెట్టకుండా గిన్నె పైకి ఎత్తి కదపాలి. ఇలా చిన్న మంటమీద కాసూపు మగ్గనిచ్చాక నీళ్ల పోసుకోవాలి. అవన్నీ ఆవిరై కూర దగ్గర పడ్డాక కొంచెం కొత్తిమీర చల్లుకుంటే సరి.



## మటన్‌తో ..

**కావలసినవి :** చింత చిగురు-కప్పు, మటన్-అర కేజీ, ఉల్లిపాయలు-నాలుగు, పచ్చిమిర్చి- ఐదు, ఉప్పు, కారం-రుచికి తగినంత, అల్లం వెల్లుల్లి పేస్ట్-పెద్ద చెంచా, పసుపు- చిటికెడు, ధనియాల పొడి, గరం మసాలా- రెండు పెద్ద చెంచాల చొప్పున, నూనె- కొద్దిగా, జీలకర్ర- చెంచా, బిర్యానీ ఆకులు- మూడు.

**తయారీ :** మటన్‌ని కడిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత చింత చిగురును శుభ్రం చేసుకుని చేతులతో నలిపి పొడి చేసు కోవాలి. ఇప్పుడు, ఉల్లి, పచ్చిమిర్చిలను సన్నగా కోసి పెట్టుకోవాలి. కుక్కర్‌లో కొద్దిగా నూనెపోసి కాగాక.. జీలకర్ర, బిర్యానీ ఆకులు, ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు వేసి రంగు మారే వరకూ మగ్గనివ్వాలి. ఆపై వెల్లుల్లి పేస్టుని చేర్చి పచ్చివాసన పోయే వరకూ ఉంచి, తర్వాత మటన్ వేసి మూత పెట్టాలి.ఇది మగ్గాక ఉప్పు, కారం, పసుపుతో పాటు రెండు నిమిషాలాగి ధనియాలపొడి, గరం మసాలా, కొత్తిమీర తరుగు కూడా చల్లి మూత పెట్టాలి. ఇందులో నీళ్ల పోసి నూనె పైకి తేలే వరకూ మంట మధ్యస్థంగా ఉంచి అడుగంట కుండా తిప్పాలి. అప్పుడు కొన్ని నీళ్ల పోసి మూతకు విజిల్ పెట్టి ఆరు కూతలు వచ్చే వరకూ ఉడికించాలి. చల్లారాక ముక్క ఉడికిందో లేదో చూసి చింత చిగురు కలిపి మరో ఆరేడు నిమిషాలు సిమ్‌లో ఉంచి ఉడకనివ్వాలి. ఈ కూరను వేడి వేడి అన్నంలోకి తింటే భలే రుచిగా ఉంటుంది. దింపేయాలి. ★

## నీటి స్వచ్ఛతకు.. !



తాగ దానికి, వంటకు ఉపయోగించే నీళ్ల పరిశుభ్రంగా ఉంటే సగం జబ్బులు రావు. నీటి కాలుష్యాన్ని నివా రించ దానికి వాటర్ క్యాన్ తెప్పించు కుంటాం కదా! దానికి వాటర్ డిస్పెన్సర్ బిగిస్తే నీళ్ల పరిశుభ్రంగా ఉంటాయి. వంపడం తేలికవుతుంది. పనయ్యాక తీసి ఇంకోదానికి అమర్చవచ్చు. ఇది మేలురకం ప్లాస్టిక్‌తో రూపొందడం హానికరం కాదు. దీన్ని శుభ్రపరచడమూ సులువే. □

## అమ్మయ్యాక అందంగా ..



అమ్మతనం మనలో ఎన్నో మార్పులు తీసుకొస్తుంది. ఈ దశలో అటు శారీరకంగానే కాదు.. ఇటు సౌందర్య పరంగానూ పలు మార్పులు రావడం గమనించచ్చు. ముఖ్యంగా ముఖంపై మొటిమలు- మచ్చలు, చర్మంపై పిగ్మెంటేషన్-స్ట్రెచ్ మార్క్స్, విపరీతంగా జుట్టురాలి పోవడం.. ఇలా తొలిచూలు వారు అందం పరంగా వివిధ రకాల సమస్యల్ని ఎదుర్కొంటుంటారు. బిడ్డ పుట్టాక తల్లుల శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్. వంటి హార్మోన్ల స్థాయిలు ఒక్కసారిగా పడిపోవడమే ఇందుకు కారణ మంటున్నారు నిపుణులు. అలాగని ఈ సమస్యల్ని పరిష్కరించుకోలేమా అంటే.. అందుకు చిన్న చిన్న చిట్కాలను పాటించాలని సూచిస్తున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం..

**ఎలాంటి సమస్యలొస్తాయంటే..**

గర్భిణిగా ఉన్న సమయంలో హార్మోన్ల స్థాయుల్లో పెరుగుదల కారణంగా జుట్టు రాలడం తగ్గిపోతుంది. అదే డెలివరీ తర్వాత హార్మోన్ల స్థాయులు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడం/ తగ్గుదల వల్ల జుట్టు రాలడం అధికమవు తుంది. అయితే ఇది తాత్కాలికమే అని మహా అయితే 6-12 నెలల పాటు ఈ సమస్య ఎక్కువగా ఉండచ్చంటు న్నారు. ప్రసవం తర్వాత హార్మోన్లలో మార్పులు, ఒత్తిడి, అలసట.. వంటివన్నీ ముఖంపై మొటిమలు రావడానికి కారణమవుతాయి. ముఖ్యంగా ఈ దశలో ప్రొజెస్టరాన్ హార్మోన్ స్థాయుల్లో వచ్చే మార్పుల వల్ల సెబేషియస్ గ్రంథులు ఎక్కువ నూనెల్ని విడుదల చేస్తాయి. తద్వారా ముఖంపై మొటిమలు, వాటి తాలూకు మచ్చలు ఏర్పడు తుంటాయి. ప్రసవం తర్వాత సౌందర్యపరంగా వచ్చే మరో సమస్య పిగ్మెంటేషన్/మెలస్మా. ఈ క్రమంలో చర్మంపై నల్లటి ప్యాచుల్లాంటి మచ్చలు ఏర్పడడం గమనించవచ్చు. ఇక బిడ్డ పుట్టాక నిద్రలేమి, హార్మోన్ల స్థాయుల్లో మార్పులు, విపరీతమైన అలసట.. వంటివన్నీ కళ్ల ఉబ్బడం, కళ్లకింది నల్లటి వలయాలు ఏర్పడడం వంటి సమస్యలకు దారితీస్తాయి.

**ఈ చిట్కాలతో తిరిగి అందంగా...** ప్రసవానంతరం ఎదురయ్యే మొటిమల సమస్యను దూరం చేసుకోవలంటే రోజుకు రెండుసార్లు గాఢత తక్కువగా ఉండే క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇక ఇలాంటి వారు ఉపయోగించే ఫేస్‌ప్యాక్స్‌లో కలబంద, యూకలిప్టస్ ఆయిల్. వంటి పదార్థాలను చేర్చుకుంటే ఫలితం ఉంటుంది. అంతేకాదు.. బయటికి వెళ్లేటప్పుడు మాయిశ్చరైజర్ రాసుకోవడం తప్పనిసరి. అది కూడా ఆయిల్ రహితమైనదై ఉండాలన్న విషయం గుర్తుపెట్టుకోండి. పిగెమంటేషన్ సమస్యను తొలగించుకోవడానికి ప్రస్తుతం మార్కెట్లో ప్రత్యేకమైన మాయిశ్చరైజర్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిని నిపుణుల సలహా మేరకు వాడితే సరి. ★

అంతర్వాణి

## క్షమాగుణం ఉండాల్సిందే..

ఒక తండ్రికి ఇద్దరు కుమారులు ఉన్నారు. అతనికి మిక్కిలి ఆస్తి ఉంది. ఒకరోజు చిన్న కుమారుడు 'నాన్న ఆస్తిలో నాకు రావాల్సిన వాటాను ఇవ్వండి..నేను మీవద్ద ఉండలేను' అని కోరాడు. అందుకు ఆ తండ్రి 'సరే'నని కుమారులిద్దరికీ ఆస్తిని పంచి ఇచ్చాడు. చిన్న కొడుకు ఆస్తిని తీసుకెళ్లి, దూరదేశానికి వెళ్లిపోయాడు. తనవద్ద ఉన్న డబ్బుతో జల్సాలు చేసి, చెడు ఆలవాట్లతో ఆస్తి మొత్తాన్ని ఖాళీ చేసుకున్నాడు. అతడివద్ద డబ్బు లేకపోవడంతో స్నేహితులందరూ అతడిని వదిలేశారు. దేశంలో అకస్మాత్తుగా కరువు వచ్చింది. ఆ చిన్న కుమారుడు ఆ దేశం లోని ఒక వ్యక్తివద్దకు వెళ్లి ఉద్యోగం ఇవ్వమని అడిగాడు. అతడు తన వద్ద ఉన్న పందుల మందను మేపేందుకు ఆ యువకుడిని నియమించాడు. కరువుతో అతడికి ఎవరూ తిండి పెట్ట లేదు. చివరికి పందులు తినేపొట్టుతో తన కడుపు నింపుకోవాలని ఆశించాడు. కానీ అది కూడా దొరకలేదు. అప్పుడు ఆ కుమారుడికి తన తండ్రి గుర్తుకు వచ్చాడు. 'నా తండ్రి వద్ద పనివారు చాలామంది ఉన్నారు, వారు మా నాన్నవద్ద ఆహారాన్ని సమృద్ధిగా తింటున్నారు. నేను అయితే ఆకలితో చచ్చిపోతున్నాను.. కాబట్టి నేను మళ్లీ నాన్న వద్దకు వెళ్లి, క్షమించమని వేడుకుంటాను' అని మనసులో అనుకుని తండ్రి వద్దకు వెళ్లాడు.

దూరం నుంచి ఆ తండ్రి చిన్నకుమారుడిని చూచి, ఆదరించాడు. ఆనందంతో గొప్ప వేడుకలను చేశాడు. పొలం నుంచి ఇంటికి వచ్చిన పెద్ద కుమారుడు ఇంట్లో జరుగుతున్న వేడుకల్ని చూశాడు. కోపంతో అలిగి, బయటికి వెళ్లిపోయాడు. నాన్న బ్రతిమిలా డినా లోపలికి రాడు. తండ్రికి క్షమాగుణం అన్నకు లేదు. తన తమ్ముడు చెడిపోతే, జాలితో ఆదరించి, సరి చేసేందుకు ప్రయత్నించలేదు. నేడు చాలా మంది క్రైస్తవులు ఇలాగే ఉన్నారు. ఇంట్లోనే ఉంటారు, తల్లి దండ్రుల వద్ద జీవిస్తారు. కానీ అమ్మానాన్నల మనసును గ్రహించ లేరు. సొంత తోబుట్టువులను చేరదీసి, ఆశ్రయాన్ని ఇవ్వలేరు. తమ్ముడు పాపం చేశాడు, తగిన శాస్తి జరిగిందని అనుకుంటున్నాడు. తానే నీతిమంతుడిగా అనుకున్నాడు. కానీ చివరికి తప్పు చేసిన చిన్న కుమారుడు ఇంట్లోకి ప్రవేశిస్తే, నీతిమంతుడిగా భావిస్తున్న పెద్దకుమారుడు వెలుపలనే ఉండి పోయాడు. 'తన సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును.. ద్రోహీ అని చెప్పువాడు నరకానికి లోనగును' (మత్తయి 5:22). కాబట్టి అందరినీ ప్రేమిద్దాం, క్షమించేందుకు వెనుకడుగు వేయవద్దు.

- పి.వాణిపుష్ప

తెర

## హర్ష్ రోషన్, ప్రియాంక ఆచర్ జంటగా నూతన చిత్రం ప్రారంభం



తెలుగు సినిమా రంగంలో ఐకానిక్, పేరెన్నికగన్న నిర్మాణ సంస్థల్లో ఒకటైన ఈవీవీ సినిమా ప్రతిష్ఠాత్మకంగా తాజాగా ఓ వైవిధ్యమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. లెజెండరీ దర్శకుడు ఈ.వి.వి. సత్య నారాయణ స్థాపించిన ఈ బ్యానర్‌పై గతంలో చాలా బాగుంది, మా ఆవిడ మీద ఒట్టు మీ ఆవిడ చాలా మంచిది, 'తొట్టి గ్యాంగ్', 'అత్తిలి సత్తిబాబు ఎల్‌కేజీ', 'ఫిట్టింగ్ మాస్టర్', నువ్వంటే నాకిష్టం, కితకితలు వినోదాత్మక చిత్రాలు ప్రేక్షకులను అలరించాయి. ఇప్పుడు ఈ లెజెండరీ బ్యానర్‌పై ఈవీవీ గారి తనయుడు ఆర్యన్ రాజేష్ మరో నిర్మాత ఎన్.వి. కృష్ణారెడ్డి తో కలిసి ఓ సినిమా నిర్మంచబోతున్నారు. నిజ జీవిత కథ ఆధారంగా ఓ ఇంటెన్స్ లవ్ డ్రామాగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో హర్ష్ రోషన్ హీరోగా, ప్రియాంక ఆచర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. కోర్ట్ చిత్రంతో మంచి ప్రశంసలు అందుకున్న హర్ష్ రోషన్, తెలుగు సినిమాలో ప్రతిభావంతులైన యువ నటుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఇప్పుడు మరో భావోద్వేగ కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.ఈ చిత్రానికి అరుణ్ బాలాజీ, శ్రీ రంజని సంయుక్తంగా దర్శకత్వం వహిస్తారు. నిజ జీవిత భావోద్వేగాలు, సంబంధాల నేపథ్యంలో ఈ ప్రేమకథను వారు రూపొందించారు. ఈ సినిమా ఇటీవల శుభ ముహూర్తంలో పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది.

## 10న తెలుగులో యాక్షన్ థ్రిల్లర్ 'ఐ, నోబడీ'



మలయాళ టాప్ స్టార్ పృథ్వీ రాజ్ సుకుమారన్ కి తెలుగు లోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. రెగ్యులర్ మాస్ మసాలా సినిమాలు కాకుండా తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిలో సినిమా లు చేస్తుం టారు. రాజమౌళి మహేష్ బాబు కాంబినేషన్లో రూపొందుతున్న ప్రఖ్యాత చిత్రం వారణాస్తి లో కూడా ఆయన ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ తాజాగా నటించిన చిత్రం 'ఐ, నోబడీ' విభిన్న కథాంశాలతో ప్రేక్షకులను అలరిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు నిస్సాం బషీర్ దర్శకత్వంలో జాతీయ అవార్డు గ్రహీత పార్వతి తిరువోతుతో కలిసి పృథ్వీరాజ్ సుకుమా రన్ నటించిన అత్యంత ఆసక్తికరమైన యాక్షన్ థ్రిల్లర్ 'ఐ, నోబడీ' జూలై 9న మలయాళం లోనూ, జూలై 10న తెలుగులోనూ గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ ఈ సినిమాపై భారీ అంచనాలను నెల కొల్పాయి. ఒక సాధారణ బ్యాంకు ఉద్యోగి రాజు జీవితంలో అనూహ్యంగా జరిగిన సంఘటనలతో కథ ప్రారంభమవుతుంది. భావోద్వేగాలు, సస్పెన్స్, యాక్షన్ అంశాలను సమపాళ్లలో మేళవించిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆద్యంతం ఉత్కంఠకు గురిచేసేలా రూపొందింది. .పృథ్వీరాజ్ సుకుమారన్, పార్వతి తిరువోతు, హాకీమ్ షాజహాన్, అశోకన్ తదితరులు నటించిన ఈ చిత్రానికి దర్శకత్వం: నిస్సాం బషీర్, కథ - స్క్రీన్‌ప్లే - సంభాషణలు: సమీర్ అబ్దుల్, ఛాయాగ్రహణం: దినేష్ పురుషోత్త మన్ , సంగీతం: జేక్స్ బిజాయ్, నిర్మాతలు: ముకేష్ ఆర్ మెహతా, సుప్రియా మీనన్, సి.వి.సారథి. 9న పెయిడ్ ప్రీమియర్స్ తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రానికి మంచి క్రేజ్ ఉండడంతో, ఈ నెల 9 న పెయిడ్ ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నారు నిర్మాతలు.

## '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' టీజర్ విడుదల



ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' టీమ్... మీడియాకు టీజర్‌ని ప్రదర్శించింది. ఈ కార్య క్రమంలో సినిమాలో నటించిన ఇతర నటీనటులతో పాటు డా. శివరాజ్‌కుమార్, డాలీ ధనంజయ, ప్రియాంక మోహన్, అదితి బాలన్, దర్శకుడు హేమంత్ ఎం.రావు, నిర్మాత వైశాక్ జె గౌడ, ఛాయాగ్రాహకుడు అద్వైత గురు మూర్తి, సంగీత దర్శకుడు చరణ్ రాజ్, ప్రొడక్షన్ డిజైనర్ విశ్వాస్ కశ్యప్ పాల్గొన్నారు. టీజర్‌లో '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' మూవీ వరల్డ్‌ని అద్భుతంగా చూపించారు. చిత్రాన్ని స్పై డ్రామాగా తెరకెక్కించారు. లెజెండరీ డా.రాజ్‌కుమార్ 'సీఐడీ999'ని గుర్తుచేస్తూ, నివాళులర్పించేలా ఉందిప్రతి ఫ్రేమ్‌లోనూ తన దర్శకత్వ ప్రతిభను చూపించారు హేమంత్‌రావు. నటీనటుల నుంచి, టెక్నీషియన్ల నుంచి అత్యంత గొప్ప ప్రతిభను రాబట్టుకున్నారు. ఈ ఏడాది విడుదల వుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'కి ప్రత్యేక స్థానం ఉంది. ఈ సినిమాను హేమంత్ ఎం రావు డైరెక్ట్ చేశారు. వైశాఖ్ జె గౌడ నిర్మించారు. వైశాఖ్ జె ఫిల్మ్స్ పతాకంపై తెరకెక్కింది. చరణ్ రాజ్ సంగీతం అందించారు. అద్వైత్ గురుమూర్తి ఛాయాగ్రాహకుడిగా పనిచేశారు. విశ్వాస్ కశ్యప్ ఈ సినిమాకు ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరించారు. సురేష్ కాస్ట్యూమ్స్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేశారు. టీజర్ విడుదల కార్యక్రమంలో దర్శకుడు హేమంత్ ఎం.రావు మాట్లాడుతూ 'నా తొలి చిత్రం గోది బన్నా సాధారణ మైకట్టు'కి నిర్మాతను వెతుక్కోవడానికి నేనెంతో కష్టపడ్డాను. పదేళ్ల సినిమా జర్నీలో నాకు వైశాఖ్ జె గౌడలాంటి గొప్ప నిర్మాత దొరికారు. నిర్మాత వైశాఖ్ జె గౌడ మాట్లాడుతూ 'పదకొండేళ్లప్పటి నుంచి నేను సినిమాలకు పెద్ద ఫ్యాన్‌ని. మరీ ముఖ్యంగా శివన్నకు వీరాభిమానిని. ఆయన సినిమాలు చూస్తూ పెరిగాను. నాకు అత్యంత స్ఫూర్తిని పంచిన హీరో. కన్నడ సినిమా ఇండస్ట్రీకి 92 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం ఉంది. అన్నారు. డా. శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి లెజండరీ యాక్టర్‌కీ ఓ గురువుండాలి. దర్శకులు అలాంటి పాత్రనే పోషిస్తుంటారు.

## 'కామాఖ్య' నుంచి 'ఏముందో ఏమో'సాంగ్ రిలీజ్



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో అభినయ కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న థ్రిల్లింగ్ 'కామాఖ్య'. మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ PVT LTD బ్యానర్ పై వడ్డేపల్లి శ్రీ వాణీనాథ్, యశ్వంత్ రాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్, ఫస్ట్ సింగిల్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఏముందో ఏమో సాంగ్ ని రిలీజ్ చేశారు.ఈ హార్ట్ టచింగ్ మెలోడీ ప్రేమ, ఎదురుచూపుల భావాలను ఎంతో అందంగా ఆవిష్కరిస్తుంది. హరి చరణ్ హృదయాన్ని తాకే వాయిస్‌తో పాడిన ఈ పాటకు జ్ఞాని మధురమైన ట్యూన్ అందించారు. అనంత శ్రీరామ్ రాసిన అర్థవంతమైన లిరిక్స్ ఈ సాంగ్‌కు మరింత అందాన్ని తీసుకొచ్చాయి. ఈ చిత్రానికి రమేష్ కుశేందర్ రెడ్డి డీవోపీ, వరప్రసాద్ ఎడిటర్.

## 'శ్రీనివాస మంగాపురం' 30న గ్రాండ్‌గా రిలీజ్



'శ్రీనివాస మంగాపురం' 30న గ్రాండ్‌గా రిలీజ్ సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు అన్న కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని అజయ్ భుపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగాపురం' సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానిని కూడా ఈ చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో సీనియర్ నటుడు డాక్టర్ మోహన్ బాబు పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నారు. నిర్మాత పి. కిరణ్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని అశ్వినిదత్ సమర్పిస్తున్నారు. ఈ రోజు చిత్ర బృందం సినిమా విడుదల తేదీని ప్రకటించింది. ఈ చిత్రం జూలై 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. అజయ్ భూపతి శ్రీనివాస మంగాపురంను సరికొత్తగా తెరకెక్కిస్తు న్నారు. తన మార్క్ ఇంటెన్సిటీకి అందమైన ప్రేమకథ, పవర్‌ఫుల్ యాక్షన్‌ను జోడిస్తూ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందుతోంది. జయకృష్ణ ఐఎస్‌సి సినిమాటోగ్రఫీని నిర్వహించగా, జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తు న్నారు. మాధవ్ కుమార్ గుళ్ళపాటి ఎడిటర్‌గా వ్యవహరి స్తుండగా, సాహి సురేష్ ప్రొడక్షన్ డిజైనర్. రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడంతో ప్రచార కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయడానికి చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## 'కిల్లర్' నుంచి జ్యోతి పూర్వజ్ బర్త్ డే పోస్టర్ విడుదల



బిజినెస్ సర్కిల్స్‌లో ఆసక్తి కలిగిస్తున్న మూవీ, బిగ్ డిస్ట్రిబ్యూటర్స్, బయ్యర్స్‌తో జరుగుతున్న బిజినెస్ డిస్కషన్స్ త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతున్న 'కిల్లర్' సినిమా జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సెన్సేషనల్ సై ఫై థ్రిల్లర్ మూవీ 'కిల్లర్'. మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను ధ్యానం నాన్న ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్ పై పూర్వాజ్ , పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. ఉర్వీశ్ పూర్వజ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. వీఎఫ్ఎక్స్ వర్క్స్ సహా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.ఈ రోజు సూపర్ టాలెంటెడ్ హీరోయిన్ జ్యోతి పూర్వజ్ బర్త్ డే సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ 'కిల్లర్' చిత్రం నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు'కిల్లర్' సినిమాలో ప్రేక్షకులు మర్చిపోలేని ఒక ప్రపంచాన్ని డైరెక్టర్ పూర్వాజ్ క్రియేట్ చేస్తున్నారు. ఆయన ఈ సినిమాకు దర్శకత్వం వహించడంతో పాటు సీఎన్‌ఏ ఇంటిగ్రేషన్, రాయ్ ప్రోటోకాల్ కోసం వర్క్ చేసే సైంటిస్ట్‌గా కనిపించబోతున్నారు. 'కిల్లర్' సినిమా ప్రోగ్రెస్ గురించి డైరెక్టర్ పూర్వాజ్ మాట్లాడుతూ మా 'కిల్లర్' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. భారీ వీఎఫ్ఎక్స్ షాట్స్ ఉండటం వల్ల కొంచెం ఎక్కువ సమయం పట్టింది. ఇప్పుడు వీఎఫ్ఎక్స్ వర్క్స్ కూడా పూర్తయ్యాయి.

5vzm15:5vzm15.qxd 04-07-2026 22:41 Page 1



## పవన్‌పై అనుచిత వ్యాఖ్యలు .. పోలీసులకు ఫిర్యాదు



**విజయనగరం, జూలై 4 ప్రభాతవార్త:**

సోషల్ మీడియా వేదికగా డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురించి, సనాతన ధర్మాన్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ 'ప్రశ్న రావణ్'పై విజయనగరంలో జనసేన శ్రేణులు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. జనసేన నేత గురాన రాధిక నేతృత్వంలో పార్టీ ప్రతినిధులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా గురాన రాధిక మాట్లాడుతూ.. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో కొందరు యూట్యూబర్లు సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ విమర్శల పరిధి దాటి, వ్యక్తిగత దూషణలకు దిగడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా నాయకులను, పార్టీ అధినేతను లక్ష్యంగా చేసుకుని 'ప్రశ్న రావణ్' చేసిన వ్యాఖ్యలు సమాజానికి చెడు సంకేతాలు పంపుతున్నాయని, ఇలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, సనాతన ధర్మాన్ని , నాయకులను కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని జనసేన శ్రేణులు హెచ్చరించాయి. కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 9న జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

**విజయనగరం, జూలై 4, ప్రభాతవార్త:**

జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జూలై 9 గురువారం ఉదయం 11.00 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించుటకు నిర్ణయించినట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఇ.నాగలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వివిధ శాఖలకు సంబంధించిన అంశాలపై సమావేశంలో సమీక్ష నిర్వహించి, ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలపై చర్చించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై, సమావేశం విజయవంతం చేయాలని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కోరారు.

## కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**గరుగుబిల్లి, జూలై 4, ప్రభాతవార్త:**

కాలానుగుణంగా వచ్చే వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది నియంత్రణ చర్యలు మరింత పటిష్టంగా చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సామల భాస్కరరావు పేర్కొన్నారు. గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరును శని వారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర రావు పరిశీలించారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వైద్య సహాయం నిమిత్తం వచ్చే వారికి అంది స్తున్న వైద్య సేవలు పరీక్షల వివరాలను రిజిస్టర్ల ద్వారా పరిశీలించారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ ఎన్.ఎం.కె. తిరుమలప్రసాద్కు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలలో ఎప్పటి కప్పుడు వైద్య శిబిరాలను నిర్వహించి తనిఖీలు నిర్వహించడంతోపాటు కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ కు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు తెలియజేశారు. జిల్లా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన అన్ని మందులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు కొరత లేదని వెల్లడించారు.గ్రామ పంచాయ తీల పరిధిలోని వైద్య సిబ్బంది సిజ నల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రస్తుత సీజన్ దృష్ట్యా ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ఆహార పదార్థాలపై మూతలు ఉంచు కోవాలన్నారు. ఈపరి శీలనలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు , తదితరులు ఉన్నారు.

## యువకుడి అదృశ్యం



**విజయనగరం, జూలై 4, ప్రభాతవార్త :**

శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం గంగన్నపేట గ్రామానికి చెందిన గౌడు జాగృతి, అనే యువకుడు, విజయనగరం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంటూ, ఈ నెల రెండు గురువారం మధ్యాహ్నం నుంచి అదృశ్యమైనాడు.వివరాలు లోనికి వెళితే యువకుడు, బిటెక్ పూర్తిచేసి విజయనగరంలో చదువుకునేందుకు అద్దె ఇంట్లో ఉన్నాడు,ఈయనతో పాటు మరో ఇద్దరు యువకులు అదే గదిలో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నారు.. జాగృతి గత మూడు రోజులుగా కనిపించకపోవడంతో, గురువారమే యువకులు కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలియజేశారు, హుటాహుటిన తల్లి కనకమ్మ విజయనగరం చేరుకొని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, పోలీసులు అన్ని ప్రాంతాల్లో తిరిగి సి.సి కెమెరాలు పరిశీలించారు, అయినప్పటికీ యువకుని ఆచూకీ తెలియరాలేదు, అలాగే కుటుంబ సభ్యులు కూడా విజయనగరం లోని పలు ప్రాంతాల్లో పరిశీలించగా ఎక్కడా యువకుని ఆచూకీ లభ్యం కాలేదు, పోలీసులు దీనిపై ముమ్మర పరిశీలన జరపాలని యువకుని తల్లి కోరుకుంటుంది.

## ఘనంగా విప్లవ వీరుడు అల్లూరి జయంతి



**నెల్లిమర్ల, జులై 4, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 116వ జయంతి కార్యక్రమం స్థానిక ఎంఇఓ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ 1 ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి , ఎంఈఓ 2 సిద్ధాంతం త్రినాథరావు ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్యం వీరుడు 1827 లో పద్మనాభం మండలం పాండ్రంకి గ్రామంలో తమ అమ్మమ్మ గారి ఇంట్లో పుట్టారని తెలిపారు. మన్యం ప్రాంతంలో బ్రిటిష్ వారు చేస్తున్న అరాచకాలను ఎదుర్కోవడానికి సాయుధ పోరాటం చేపట్టారని తెలిపారు. స్వాతంత్ర సమరంలో ఆయన ఒక యోధునిగా నిలిచారని తెలిపారు. 1924లో సొంత మనుషుల ద్రోహం వలన బ్రిటిష్ వారి ఫిరంగుల తూటాలకు బలి అయ్యారని వివరించారు. ఏం. ఆర్. సి సిబ్బంది, సి ఆర్ ఎం టి లు, ఐ ఈ ఆర్ టి పాల్గొన్నారు.

## సీతారాములను దర్శించుకున్న ఎన్నికల కమిషనర్ శివజ్యోషి

**నెల్లిమర్ల, జులై 4, ప్రభాతవార్త :**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శివ జోషి శనివారం సందర్శించారు. సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. అర్చకులను ఆలయ చరిత్ర అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఇ.వో వై. శ్రీనివాసరావు దేవాదాయ సిబ్బంది పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్డీవో సుధా సాగర్, తాసిల్దార్ కే. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## కుస్తీలో సత్తా చాటిన గరివిడి విద్యార్థి

### హర్యానాలో జరిగే జాతీయ పోటీలకు శివచరణ్

**గరివిడి,జూలై 4, ప్రభాత వార్త:**

గరివిడికి చెందిన యండ శివ చరణ్ అనే ఇంజనీరింగ్ విద్యార్థి కుస్తీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 23 ఏళ్ల వయస్సు, 72 కిలోల విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పట్టువదలని విక్రమార్కునిలా సత్తా చాటి స్వర్ణ పతాకాన్ని కైవశం చేసుకున్న శివ చరణ్ ఈ నెల 10,11 తేదీల్లో హర్యానా లో జరిగే జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు.కేవలం చదువుకే పరిమితం కాకుండా దేహదారుఢ్యం లోనూ రాటుదేలి, కష్ట తరమైన రెజ్లింగ్ ఆటను ఎంచుకొని నిరంతర సాధన ,కృషి,పట్టుదల,దృఢదీక్షతో కుస్తీలో పట్టు సాధించి జాతీయ పోటీలకు శివ చరణ్ ఎంపికవడం ముదావహం. గరివిడి కీర్తి రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప జేసిన ఈ విద్యార్థి ,జాతీయ పోటీల్లోనూ సత్తా చాటి పసిడి పతకం అందుకోవాలని,గరివిడి ముద్దుబిడ్డగా ఖ్యాతి గడించాలని అభిలషిద్దాం. గత మూడేళ్ళుగా రాష్ట్ర స్థాయి పోటీల్లో రెండు రజిత పతకాలు, ఒక పసిడి పతకం కైవసం చేసుకున్న చరణ్ మరిన్ని పతాకాలు సాధించాలని ఆశిద్దాం.కాగా శివ చరణ్ తండ్రి డాక్టర్ యండా శ్రీనివాసరావు శ్రీకాకుళం లో ఒక ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. అదే కళాశాల లో శివ చరణ్ ఇంజనీరింగ్ విద్య నభ్యసిస్తున్నారు. జాతీయ రెజ్లింగ్ కి ఎంపికైన యండాకు పలువురు అభినందనలు తెలిపారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ శ్రీనివాస్

**దత్తిరాజేరు, జులై 4, ప్రభాత వార్త :**



మండలంలోని పోరలి వ్యవసాయ పరపతి సంఘం గోడౌన్‌లో నిల్వ ఉంచిన ఎరువులను వ్యవసాయ సహాయక సంచాలకులు జి శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి గోవిందమ్మతో కలిసి శనివారం పరిశీలించారు ముందుగా ఎరువులకు సంబంధించి స్టాక్ రికార్డులన్నీ పరిశీలించారు యూరియా డి ఏ పి కాంప్లెక్స్ ఎరువులును నూతన విధానంలో ఈపాస్ ఏ పి ఏ ఐ ఎం ఎస్ ద్వారా రైతులకు ఎరువులను పంపిణీ చేయాలని పిఎసిఎస్ సిబ్బందికి ఆదేశించారు ఎరువులు పంపిణీలో ఎటువంటి తప్పిదాలు జరగకూడదన్నారు రైతులకు సకాలంలో ఎరువులను అందించాలన్నారు కార్యక్రమంలో పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్కు అరుదైన గుర్తింపు

**గరుగుబిల్లి, జూలై 4, ప్రభాతవార్త:**



ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ కార్డియా లజిస్ట్ గుర్తింపు పొందిన డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ రావుకు మరో అరుదైన గౌరవం దక్కింది.ఈ మేరకు డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ రావుకు ప్రముఖ సిలికాన్ ఇండియా మ్యాగజై భారతదేశంలోని టాప్ 10 ఇంటర్వెన్ష నల్ ప్రముఖ సిలికాన్ ఇండియా మ్యా గజైన్ భారతదేశంలోని టాప్ 10 ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులలో ఒకరిగా గుర్తింపు ఇవ్వడం జరిగింది.ప్రతిష్ఠాత్మక గౌరవం ఆయన 35 సంవత్సరాలకు పైగా ఇంట ర్వెన్షనల్ కార్డియాలజీ రంగంలో అందించిన విశిష్ట సేవలకు, అపార నైపుణ్యానికి, రోగుల పట్ల చూపిన అపూర్వమైన కరుణకు, అలాగే గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవ గాహన పెంపొందించేందుకు చేసిన నిరంతర కృషికి లభించిన గొప్ప గుర్తింపు. డాక్టర్ గుల్లసూర్య ప్రకాష్ తన నిస్వార్థసేవాభావంతో వేలాది మంది జీవితాల్లో ఆశను నింపి, ఆరోగ్యాన్ని అందించిన మహోన్నత వైద్యునిగా డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ రావు నిలి చారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈఅరుదైన గౌరవం డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ రావుకు దక్కడం రావుపల్లి గ్రామానికి ఎంతో గర్వకారణం. ఈ విజయాన్ని సాధిం చిన డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కు హృద యపూర్వక అభినందనలు. భగవం తుడు ఆయనకు ఆయురారో గ్యాలు ప్రసాదించి, మరెన్నో సంవత్సరాలు మానవాళికి సేవ చేసే శక్తిని ఇవ్వాలని పలువురు మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నారు. అదే విధంగా ప్రము ఖ కార్డియా లజిస్ట్ డాక్టర్ గుల్లసూర్యప్రకాష్ రావును ప్రముఖ సిలికాన్ ఇండియా మ్యా గజైన్ భారత దేశంలోని టాప్ 10 ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులలో ఒకరిగా గుర్తింపు ఇవ్వడం పట్ల ఉమ్మడి విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు, రావుపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), మాజీ సర్పంచ్ గుల్ల కాశీనాయుడు, గుల్ల అన్నపూర్ణమ్మ, గుల్ల శంకర్రావు మాస్టారు, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సతివాడలో వంగవీటి మోహన రంగా జయంతి



**నెల్లిమర్ల, జులై 4, ప్రభాతవార్త**

మండలంలోని సతివాడ గ్రామంలో కాపు నాయకుడు, స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి కార్యక్రమం శనివారం నాడు ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన సేవా స్ఫూర్తిని స్మరిస్తూ నిర్వాహకులు పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వితరణ గా పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఆల్తి నల్లిబాబు, రామచంద్ర తదితరులు మాట్లాడుతూ మోహన రంగా ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, గ్రామ పెద్దలు ఆల్తి నల్లిబాబు , ఆల్తి రామచంద్ర ,మీసాల శ్రీను, చందక రామకృష్ణ కాపు సంఘం ప్రతినిధులు లక్ష్మణరావు,ఆకలి రమణ,ఆల్తీ కృష్ణ,గొర్లి మణికంత,పాల్గొని విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన్నట్లు వారు తెలిపారు.

## రక్తదానం .. ప్రాణదానంతో సమానం : ప్రిన్సిపాల్

**చీపురుపల్లి ,జూలై 4, ప్రభాతవార్త :**



యువతి యువకులు చేస్తున్న రక్తదానం ప్రాణదానంతో సమానమని చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ లలిత అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ,ఎస్ఎఫ్ఐ.విజయనగరం వారి సహకారంతో ఉచిత రక్త శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలలు చెందిన విద్యార్థులు సుమారు 27 మంది ఉచితంగా రక్తదానాన్ని జరిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లలిత మాట్లాడుతూ యువతరం రక్తదానం చేయడం వలన వారి వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సామాజిక సేవలో భాగంగా పలువురు ప్రాణాలు కాపాడే దాతలుగా చరిత్రను నిలుస్తారని ఈ సందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థినీ విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన 27 మంది విద్యార్థులు హాజరై 350 ఎమ్ ఎల్ ప్యాకెట్లను వితరణంగా అందజేశారు. రక్తహీనత కారణంగా పలువురు రోగాల బారిన పడుతుండడంతో విద్యార్థిని విద్యార్థులు ఈ స్వయంగా రక్తదాన శిబిరానికి హాజరు కావడం అభినందనీయమన్నారు. సీనియర్ అధ్యాపకులు పి మల్లేశ్వరరావు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కే జ్వాలాముఖి, ఎన్ ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఎస్ అధికారులు విజయ్ శ్వరరావు, సర్వజన ఆసుపత్రుల వైద్యులు డాక్టర్ ఝాన్సీ రాణి వైద్య సిబ్బంది లలితా లక్ష్మి ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు జగదీష్ వెంకటేష్ రమేష్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఆకస్మిక తనిఖీ .. గడువులోగా సర్ పనులు పూర్తిచేయాలి

### జాయింట్ కలెక్టర్ ఆర్. వైశాలి



పాచిపెంట, జూలై 4 ప్రభాతవార్త : మండలంలో కొత్తవలస మిర్తివలస , పాచిపెంట గ్రామాల్లోఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ) పనులను జాయింట్ కలెక్టర్ ఆర్ వైశాలి శనివారం క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పై గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న సర్ కార్యక్రమాల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ, పంపిణీ, సేకరణతో పాటు వాటి పరిశీలన, కంప్యూటరీకరణ ప్రక్రియలు జరుగుతున్న తీరును నిశితంగా తనిఖీ చేశారు. పూర్తిచేసినకొన్ని దరఖాస్తులను యాదృచ్ఛికంగా (రాండమ్‌గా) పరిశీలించి, వాటిలోని వివరాల ఖచ్చితత్వాన్ని సరిచూశారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితిపై సమీక్ష జరిపారు. ఆన్‌లైన్ డేటా ఎంట్రీలో ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా, అత్యంత జాగ్రత్తగా మరియు త్వరితగతిన డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు.సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, బి.ఎల్.ఓలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ప్రతిరోజూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, పెండింగ్‌లో ఉన్న గడువు ముగిసేలోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.అవసరమైతే ప్రతీ ఇంటికీ వెళ్లి సర్వే నిర్వహించి, మిగిలిపోయిన దరఖాస్తులను సేకరించాలని, రోజువారీ లక్ష్యాలను సాధిస్తూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ మొత్తాన్ని నిర్ణీత కాలపరిమితిలోగా పూర్తి చేయాలని బి.ఎల్.ఓలు, సూపర్‌వైజర్లను ఆదేశించారు. అదేవిధంగా పై గ్రామాల్లో సిబ్బందికి సహకరించిన మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మతల బలరాం, మండల టిడిపి అధ్యక్షులు కే పోల్ నాయుడుకు జెసి అభినందనలు తెలిపారు. ఆమె వెంట మండల తహసిల్దార్ రవి పాల్గొన్నారు.

## సర్ పనులు గడువులోగా పూర్తిచేయాలి

**పార్వతిపురం, జూలై 4, ప్రభాతవార్త :**



నర్సిపురం సచివాలయంలో యూనిట్ ఇన్చార్జ్ గొట్టాపు వెంకట రమణ ఆధ్వర్యంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పనులను ఆర్డీఓ, ఎమ్మార్వో శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇప్పటికే నింపిన కొన్ని దరఖాస్తులను పరిశీలించి, వాటిలోని వివరాల ఖచ్చితత్వాన్ని సరిచూశారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితిపై సమీక్ష జరిపారు. ఆన్‌లైన్ డేటా ఎంట్రీలో ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా, అత్యంత జాగ్రత్తగా మరియు త్వరితగతిన డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, బి.ఎల్.ఓ లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ సేకరించి, గడువు ముగిసేలోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.అవసరమైతే ప్రతీ ఇంటికీ వెళ్లి సర్వే నిర్వహించి, మిగిలిపోయిన దరఖాస్తులను సేకరించాలని, రోజువారీ లక్ష్యాలను సాధిస్తూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ మొత్తాన్ని నిర్ణీత కాలపరిమితిలోగా పూర్తి చేయాలని బి.ఎల్.ఓలు, సూపర్‌వైజర్లను ఆదేశించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ గొట్టాపు వెంకటరమణ భూత్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన కర్రోతు



**భోగాపురం, జూలై 4, ప్రభాతవార్త :**

పోలిపల్లిలో ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ ు నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు తన ఇంటివద్ద ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఈరోజు 16 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 10,57,036/- రూపాయలను బాధితులకు ఇవ్వడం జరిగింది.

**లబ్ధిదారుల వివరాలు**

1.భోగాపురం మండలం భోగాపురం గ్రామానికి చెందిన బావిశెట్టి నర్సింగరావు కి రూ. 1,24,800/-
2.భోగాపురం మండలం రాజాపులోవ గ్రామానికి చెందిన కిలారి నర్సింగరావు కి రూ.20,795/-
3.భోగాపురం మండలం భోగాపురం గ్రామానికి చెందిన ఆళ్ల సౌధమిని కి రూ. 49,509/-ది4.భోగాపురం మండలం ముక్కాం గ్రామానికి చెందిన చల్లపల్లి తాతలు కి రూ. ది39,201/-5.భోగాపురం మండలం రాజాపులోవ గ్రామానికి చెందిన కిలారి ఉష కి రూ. 73,390/-6.భోగాపురం మండలం భోగాపురం గ్రామానికి చెందిన ఇనుపుగుర్తి తాతాజీరూ.ది72,266/-ది7.భోగాపురం మండలం రావాడ గ్రామానికి చెందిన జీరు జయలక్ష్మి కి రూ.ది59,734 కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, క్లస్టర్ ఇంచార్జి లు పిన్నింటి శ్రీను, టీడీపీ నాయకులు కోరాడ తాతారావు, నడిపిల్లి శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

## తెల్లదొరల గుండెల్లో భయం పుట్టించిన అగ్నిజ్వాల

### అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్బంగా ఘన నివాళులు

**సాలూరు, జూలై 4, ప్రభాతవార్త :**



స్వాతంత్ర్య సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతిని టీడీపీ మండల అధ్యక్షులు ఆముదాల పరమేసు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. శనివారం మంత్రి సంధ్యారాణి క్యాంపు కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలదండ వేసి అంజలి ఘటించారు. అనంతరం పరమేసు మాట్లాడుతు గత బ్రిటిష్ పాలన ఎదిరించి తెల్లదొరల గుండెల్లో నిద్రపోయిన ఒక మహోజ్వాల అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు.అలాగే ఆయన త్యాగాలు చిరస్మరణీయం అని అందుకే అల్లూరి జయంతి ఆంధ్రప్రదేశ్ అంతట ఘనంగా నిర్వహిస్తారని స్పష్టం చేశారు. టీడీపీ లీడర్స్ కోట.లక్ష్మణ్, బందాపు.సతీష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు



**కురుపాం, జులై 4, ప్రభాతవార్త:**

కురుపాం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మండల అధ్యక్షులు బోటు అనిల్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు,గిరిజనుల ఆరాధ్య దైవం అన్నారు. గిరిజనుల హక్కుల కోసం, భారతదేశ స్వతంత్రం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడు అని అన్నారు.కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బాలంకి, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ గెంబలి ప్రదీప్ , ఓబీసీ మోర్చా మండల మండల అధ్యక్షులు పొట్నూరు శ్రీనివాసరావు,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు కొండ గొర్రె గోపాల్, కార్యకర్త విద్యాసాగర్ పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి

**రామభద్రపురం, జులై 4, ప్రభాత వార్త**



మండలంలో మన్యం వీరుడు,స్వాతంత్ర సమరయోధుడు బ్రిటీష్ వారిని గడగడ లాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజని నాయుడువలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె సి రాజు విద్యార్థులకు సూచించారు. శనివారం పాఠశాలలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి ని విద్యార్థులు నిర్వహించారు.సీతారామ రాజు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం హెచ్ ఎం జె సి రాజు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనను ఎదిరించి మన్యం ప్రజల కోసం పోరాడిన విప్లవీరుడు సీతారామ రాజని అన్నారు.గిరిజనులతో కలిసి ధైర్య సాహసాలను ప్రదర్శించి రంపా తిరుగుబాటు చేసి కేవలం 27 సంవత్సరాల వయసులోనే బ్రిటీషువారు చేతిలో వీరమరణం పొందిన ధీశాలి అల్లూరి సీతారామ రాజని అన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు రాజమ్మ,,జగదీశ్వర, కృష్ణం నాయుడు, ఎన్ వి రమణ , విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి పాటుపడింది తెదేపా



**కొమరాడ, జూలై 4 ,ప్రభాతవార్త:**

పేదల సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రభుత్వ విప్,కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు.శనివారం కొమరాడలో మండల పార్టీ కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు అధ్యక్షతన నూతనంగా నిర్మించిన మండల పార్టీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమానికి హాజరైన అరుకు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అధ్యక్షులు తేజవతి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో సమిష్టిగా పనిచేసి అధిక స్థానాలలో గెలుపొందాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఎం వెంకటేష్,మాజీ జడ్పిటిసి ,కురుపాం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఎస్ పావని, ఉపాధ్యక్షురాలు లావణ్య లత తెదేపా నాయకులు డి వెంకట్ నాయుడు, ఎన్ మధుసూదన్ రావు ,పి వెంకట్ నాయుడుతోపాటు ఎంపిటిసిలు మాజీ సర్పంచులు క్లస్టర్ ,బూత్ ఇన్చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పైప్ కనెక్షన్లు తొలగింపు

**దత్తిరాజేరు, జులై 4, ప్రభాతవార్త :**

మండలంలోని పెదకాథ గ్రామపంచాయతీలో 50 అక్రమ పైప్ కనెక్షన్ తొలగించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి గణేష్ తెలిపారు. శనివారం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎక్కడైతే పైపుకు అక్రమంగా కనెక్షన్ పెట్టారో అవన్నీ తొలగించడం జరిగిందన్నారు జిల్లా అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో వెంటనే గ్రామంలోని అక్రమ పైప్ కనెక్షన్ తొలగించామన్నారు. ఇక నుంచి ఎవరైనా అక్రమ పైపు కనెక్షన్ పెట్టినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.

## ఎల్. కోటలో ఘనంగా అల్లూరి జయంతి

**లక్క వరపు కోట జులై 4, ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామ రాజు 116వ జయంతి కార్యక్రమం తహసీల్దార్ కా ర్యాలయంలో శనివారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొని అల్లూరి సీతారామ రాజు విగ్రహం కి పూలమాలు వేసి నివాళులులు అర్పించారు. తహసీల్దార్ హరి డిప్యూటీ తహసీల్దార్ టి రమేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన్యం వీరుడు 1827 లో పద్మనాభం మండలం పాండ్రంకి గ్రామంలో తమ అమ్మమ్మ గారి ఇంట్లో పుట్టారని తెలిపారు. మన్యం ప్రాంతంలో బ్రిటిష్ వారు చేస్తున్న అరాచకాలను ఎదుర్కోవడానికి సాయుధ పోరాటం చేపట్టారని తెలిపారు. స్వాతంత్ర సమరంలో ఆయన ఒక యోధునిగా నిలిచారని అన్నారు . 1924లో సొంత మనుషుల ద్రోహం వలన బ్రిటిష్ వారి ఫిరంగుల తూటాలకు బలి అయ్యారని వివరించారు.అల్లూరి దేశ భక్తిని త్యాగ నిరతిని ఆదర్శం గా తీసుకుని యువత ప్రజలు ముందుకు సాగాలి అని దేశం కోసం దేశ రక్షణ కోసం దేశ పౌరులు ఏళ్లప్పుడు సిద్ధంగా ఉండాలి అని పిలుపునిచ్చారు. తహసీల్దార్ హరి కార్యాలయ సిబ్బంది ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## మద్యం తాగి ఒడిశా వాసి మృతి

**సాలూరు, జూలై 4, ప్రభాతవార్త :**

ఒడిశా రాష్ట్రం నుంచి ఆంధ్రాకు పనికోసం వచ్చిన యువకుడు మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే ఇటీవలే కొరాపుట్ నుంచి నరేంద్రజానీ అనే యువకుడు సాలూరు రావడం ఇక్కడ బిర్యానీ రెస్టారెంట్లో పనికి చేరడం జరిగింది. అలాగే గురువారం రెస్టారెంట్ కు వీక్లీఆఫ్ కావడంతో తను నివాసం ఉంటున్న టాపిన్ టౌన్ డిపార్ట్మెంటల్ స్టోర్ రెండో అంతస్తు మేడపై రూమ్ లో ఉదయం నుంచి రాత్రి వరకు మద్యం సేవించడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడని తెలుస్తోంది.దీంతో శుక్రవారం ఉదయం నరేంద్రజానీ చలనం లేకుండా ఉండడంతో అతని రూమ్ మేట్స్ గమనించి మృతి చెందినట్లుగా వీఆర్వో వంశీకి టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి కంప్లైంట్ చేసారు.ఈ మేరకు కేసునమోదు చేసి ఆ ఒడిస్సా వాసి మృతికి కారణం ఏమిటని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అనిల్ కుమార్ స్థానిక విలేకరులకు తెలిపారు.

## కేసలిలో వర్షానికి విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాచిపెంట, జూలై 4, ప్రభాతవార్త :**

కురుస్తున్న వర్షాలు వల్ల కేసలికి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం కలగడంతో విద్యుత్తు వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గమనించిన టిడిపి అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు విద్యుత్ సిబ్బందికి సహకరించి ముఖద్వారంలో చెట్లను తొలగించి వైర్లును పునరుద్ధించడంతో విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. విద్యుత్ సిబ్బంది టిడిపి గ్రామ అధ్యక్షులు ఆకులు శ్రీనివాసరావు, సాయి కార్యకర్తలకు విద్యుత్తు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

05-07pg10.qxd:05-07pg10.qxd 1/1/02 6:29 AM Page 1



ఆట



## యూనివర్సల్ బేబీ బాస్ ఆగయా
# వస్తూనే సచిన్ రికార్డు బ్రేక్

**మాంచెస్టర్, జులై 4:** క్రికెట్ బుడ్డోడు, వరల్డ్ బేబీ బాస్ వైభవ్ సూర్యవంశీ ఎట్టకేలకు టీమిండియా తుది జట్టులోకి అరంగేట్రం చేశాడు. వస్తూ వస్తూనే రికార్డుతో ఎంట్రీ ఇచ్చాడు. క్రికెట్ గాడ్ సచిన్ తెండూల్కర్ రికార్డును బ్రేక్ చేశాడు. కేవలం 15 ఏళ్ల 99 రోజుల వయస్సులోనే టీమిండియాకు ఆడిన అతిపిన్న క్రికెటర్‌గా వైభవ్ అరుదైన ఘనత అందుకున్నాడు.

ఇంతకు ముందు ఈ రికార్డు సచిన్ పేరిట ఉండేది. బ్యాటింగ్ మాస్ట్రో 16 ఏళ్ల 205రోజుల వయసులో టీమ్ ఇండియా తరఫున అంతర్జాతీయ మ్యాచ్ ఆడగా.. అతనికంటే ఏడాదిన్నరముందే వైభవ్ సూర్యవంశీ తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడేశాడు.

### ఎలాంటి బెరుకు లేకుండా...

ఇక తొలి అంతర్జాతీయ మ్యాచ్ అంటే ఓ రకమైన బెరుకు, ఒత్తిడి. వైభవ్ టెంపర్‌మెంట్ చూస్తే మరో మ్యాచ్ అన్నంతగా తేలికగా తీసుకున్నాడు. ఎక్కడా భయం, ఒత్తిడి కనిపించలేదు. తాను ఎదుర్కొన్న తొలిబంతి నుంచే ఎదురుదాడికిప్రయత్నించాడు. అయితే మూడో బంతికి సింగిల్‌తో పరుగుల ఖాతా తెరిచిన బుడ్డోడు...అర్చర్ వేసిన తొలి బంతినే ఫైన్‌లెగ్ మీదుగా భారీ సిక్స్ బాదేశాడు. ఒక టాంగ్‌వేసిన మరో ఓవర్ తొలి బంతిని కూడా మిడ్ వికెట్ మీదుగా స్టాండ్స్‌లోకి పంపాడు. ఇక స్పిన్నర్ విల్ జాక్స్ ఓవర్‌లో భారీ షాట్ ఆడేందుకు స్టెప్ అవుట్ కాగా, కీపర్ స్టంప్ చేశాడు. పది బంతుల్లో రెండు సిక్స్‌లతో చేసింది 14 పరుగులైనా... తొలి వికెట్‌కు 50 పరుగుల శుభారంభం అందించాడు. అంతర్జాయ మ్యాచ్‌లు ఆడే సత్తా తనకుందని వైభవ్ చాటిచెప్పాడు.

# మెస్సీ రికార్డుల మ్యాజిక్



**మియామి,జులై 4:** ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ రికార్డుల మోత మోగించాడు. అటు గోల్స్‌తో పాటు ఆడిన మ్యాచ్‌ల పరంగా సరికొత్త మైలురాళ్లను అందుకున్నాడు. రెండు వేర్వేరు ఫిఫా వరల్డ్ కప్ ఎడిషన్లలో ఏడు చొప్పున గోల్స్ సాధించిన తొలి ఫుట్‌బాలర్‌గా మెస్సీ నిలిచాడు. 2022 ఖతార్ వరల్డ్ కప్‌లో 7 గోల్స్ చేసిన అర్జెంటీనాను ఛాంపియన్‌గా నిలబెట్టిన మెస్సీ..ఇప్పుడు ఈ టోర్నీలోనూ అదే జోరును ప్రదర్శిస్తున్నాడు.

కాబో వెర్డేతో మ్యాచ్‌తో ఫిఫా టోర్నమెంట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా మెస్సీ నిలిచాడు. ప్రపంచకప్‌లో అతనికి ఇది 30వ మ్యాచ్. ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో వరుసగా 8 మ్యాచ్‌లలో గోల్స్ చేసిన మొదటి ఆటగాడిగా మెస్సీ మరో చరిత్ర సృష్టించాడు. 29వ నిమిషంలో మెస్సీ చేసిన గోల్‌తో ఈ అరుదైన ఫీట్‌ను అందుకున్నాడు. ఈ తాజా గోల్‌తో ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో మెస్సీ ఖాతాలో మొత్తం 20 గోల్స్ చేరాయి. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాకు వ రుసగా రెండోసారి ఫిఫా కప్ అందించే దిశగా జట్టును మెస్సీ ముందుండి నడిపిస్తున్నాడు. అలాగే గోల్డెన్ బూట్ రేసులో మెస్సీ ఏడు గోల్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఫ్రాన్స్ స్టార్ ఎంబాపే 6 గోల్స్‌తో రెండో స్థానంలో ఉన్నాడు. ఇక 2018లో అర్జెంటీనా మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన స్కలోనీ.. కోచ్‌గా 100వ అంతర్జాతీయ మ్యాచ్ మైలురాయిని చేరుకున్నారు. స్కలోనీ మార్గదర్శకత్వంలోనే అర్జెంటీనా జట్టు కోపా అమెరికా, ఫిఫా ప్రపంచకప్ వంటి ప్రతిష్టాత్మక టోర్నీలను గెలుచుకుంది.

# భారత్‌ను ఓడించిన బెతెల్
## రెండో టి20లో ఇంగ్లాండ్ 4 వికెట్ల విజయం

మాంచెస్టర్, జులై 4: అయిదు టీ ట్వంటీ సిరీస్ లోభాగంగా మాంచెస్టర్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లో టీమిండియా పరాజయం పొందింది. జాకబ్ బెతెల్(46 బంతుల్లో 76 నాటౌట్; 5 ఫోర్లు, 5 సిక్స్‌లు) ఒంటిచేత్తో ఇంగ్లాండ్‌కు 4 వికెట్ల విజయాన్ని అందించాడు. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 190 పరుగులు చేయగా, ఈ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ మరో ఓవర్ ఉండగానే 6 వికెట్లు కోల్పోయి అందుకుంది.

టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసిన భారత్‌కు ఓపెనర్లు వైభవ్(14), అభిషేక్ (24 బంతుల్లో 43) 50 పరుగుల మెరుపు ఆరంభం ఇచ్చారు. అయితే 15 రన్స్ తేడాతో ఓపెనర్లను కోల్పోయి కష్టాల్లో పడ్డ టీమిండియాను ఇషాన్ కిషన్(40 బంతుల్లో 49), కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(22 బంతుల్లో 37) ఆదుకున్నారు. 13ఓవర్లలో 130 పరుగులకు చేర్చారు. డాసన్, కుర్రాన్ దెబ్బతీయడంతో చివర్లో వేగంగా పరుగులు సాధించలేకపోయింది. తిలక్ వర్మ 11 బంతుల్లో 2 సిక్స్‌లతో 24 పరుగులు చేయడంతో భారత్ 190 పరుగులకు చేరింది.

### దెబ్బతీసిన అర్ష్‌దీప్

191 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్‌ను తొలి ఓవర్లోనే అర్షదీప్ దెబ్బతీశాడు. ఓపెనర్లు ఫిల్ సాల్ట్, జాస్ బట్లర్‌లను డకౌట్‌గా




పెవిలియన్‌చేర్చాడు. కెప్టెన్ హ్యారీబ్రూక్(15బంతుల్లో 39) క్రీజ్‌లో ఉన్నంత సేపు మెరుపులు మెరిపించాడు. బ్రూక్స్ అవుటైన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన టామ్ బాంటన్(32బంతుల్లో 39) అండగా జాకబ్ బెతెల్(76నాటౌట్)చెలరేగాడు. నాలుగో వికెట్‌కు 67రన్స్ జోడించి ఆదుకున్నాడు. అర్ధ సెంచరీ తర్వఆత బౌలర్లపై సిక్స్‌లు, ఫోర్లతో మరింతగా బెతెల్ విరుచుకుపడ్డాడు. భారత్ గెలుపు ఆశలపై నీళ్లుచల్లాడు. టీమిండియా నుంచి గెలుపును లాక్కొని వెళ్లాడు. దీంతో 19 ఓవర్ల లోనే ఇంగ్లాండ్ లక్ష్యాన్ని అందుకుంది. భారత బౌలర్లలో అర్షదీప్ మూడు వికెట్లు... హర్షిత్ రాణా, అక్షర్ పటేల్, వరుణ్ తలా ఓ వికెట్ పడగొట్టారు. కెప్టెన్‌గా శ్రేయాస్ మూడో పరాజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు.

# సెల్ఫ్ గోల్‌తో కాబో వెర్డే ఔట్ - ప్రిక్వార్టర్స్‌కు అర్జెంటీనా
## ముగిసిన రౌండ్-36 * ప్రిక్వార్టర్ సేజ్‌కు చేరిన సాకర్ వరల్డ్ కప్ * నేడు బ్రెజిల్, నార్వే మ్యాచ్

*సాకర్ వరల్డ్ కప్ ప్రి క్వార్టర్ ఫైనల్ స్టేజ్‌కు చేరుకుంది. శనివారంతో ముగిసిన రౌండ్-36 స్టేజ్‌లో అర్జెంటీనా, ఈజిప్ట్, కొలంబియా విజయాలతో ముందంజ వేశాయి. ప్రి క్వార్టర్ ఫైనల్‌కు హాట్ ఫేవరెట్లు అర్జెంటీనా, పోర్చుగల్, బ్రెజిల్, ఫ్రాన్స్‌తో పాటు కెనడా, మొరాకో, పరాగ్వే, నార్వే, మెక్సికో, ఇంగ్లాండ్, స్పెయిన్, అమెరికా, బెల్జియం, ఈజిప్ట్, స్విట్జర్లాండ్, కొలంబియా జట్లు చేరుకున్నాయి. ప్రిక్వార్టర్ ఫైనల్లో తొలి మ్యాచ్ లో కెనడా, మొరాకో తలపడుతుండగా, మిగతా రెండు మ్యాచ్‌ల్లో పరాగ్వేతో ఫ్రాన్స్, బ్రెజిల్‌తో నార్వే ఆడతాయి. ఫిఫా ప్రపంచకప్‌కు అతిథ్యమిస్తు మూడు దేశాలు అమెరికా, కెనడా, మెక్సికో ప్రిక్వార్టర్ ఫైనల్ చేరడం విశేషం.*



తొలి సాకర్ ప్రపంచకప్‌లోనే అద్భుత ఆటతీరుతో ఆకట్టుకున్న కాబో వెర్డే జట్టు ఆటగాళ్లు

**మియామి,జులై 4:** సాకర్ వరల్డ్ కప్‌లో ఎంట్రీ ఇచ్చిన తొలిసారే సంచలన ఆటతీరుతో నాకౌట్ స్టేజ్‌కు చేరుకున్న చిన్న దేశం కాబో వెర్డే పెద్ద ఆటే కనబరిచింది. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాకు చుక్కలు చూపించింది. ప్రపంచ ఛాంపియన్లను 120 నిమిషాలకు పైగా ఉక్కిరిబిక్కిరి చేసింది. చివరకు సెల్ఫ్ గోల్‌తో ఫిఫా కప్ నుంచి నిష్క్రమించింది. కెప్టెన్ లియోనెల్ మెస్సితో పాటు అనుభవం కలిగిన అర్జెంటీనా చివరకు 3-2తేడాతో కాబో వెర్డేపై అతికష్టంగా విజయం సాధించి ప్రిక్వార్టర్స్‌కు చేరుకుంది. లియోనెల్ మెస్సీ సారథ్యంలోని అర్జెంటీనా ఈ మ్యాచ్‌లో మూడుసార్లు ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. పట్టుదలగా ఆడిన కేప్ వెర్డే జట్టు మొదటి రెండు సార్లు గోల్స్ చేసి స్కోరును సమం చేసినప్పటికీ, మూడో గోల్ మాత్రం చేయలేకపోయింది. మ్యాచ్ అనంతరం కాబో వెర్డే పోరాటానికి ప్రేక్షకులు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు.

### మెస్సీ మెరుపుగోల్

మొదటి అర్ధభాగంల 29వ నిమిషంలో అర్జెంటీనా తరఫున లియోనెల్ మెస్సీ తొలిగోల్ చేయగా, ఆట మొదలైన గంటకు కేప్ వెర్డే తర ఫున డెరోయ్ దువార్టే అర్హతగా గోల్ చేసి స్కోరును సమంచేశాడు. నిర్ణీత సమయం ముగిసేసరికి ఆట 1-1తో సమంగా ఉండటంతో, రిఫరీ అదనంగా మరో 30 నిమిషాల ఎక్స్‌ట్రా టైమ్ కేటాయించారు. ఎక్స్‌ట్రా టైమ్ తొలి భాగం ఆరంభంలో లిసాండ్రో మార్టినెజ్ గోల్ చేసి అర్జెంటీనాను 2-1 లీడ్‌లోకి తీసుకెళ్లాడు. కొద్ది సేపటికే కాబ్రాల్.. టాప్ కార్నర్‌లోకి రాకెట్ లాంటి అద్భుతమైన షాట్‌ను సంధించి స్కోరును 2-2తో సమం చేశాడు. ప్రస్తుత ఫిఫా కప్‌లో ఇదిఅత్యుత్తమ గోల్‌గా నిలిచింది. ఇక పెనాల్టీ షూటౌట్ తప్పదనుకుంటున్న దశలో అర్జెంటీనాకు గోల్ లభించింది. మెస్సీ పంపిన క్రాస్‌ను రొమెరో హెడర్‌తో గోల్‌గా ప్రయత్నం చేయగా, ఆ బంతి డైనీ బోర్జెస్‌కు తగిలి ఓన్ గోల్‌గా మారింది. దీంతో అర్జెంటీనా ప్రిక్వార్టర్‌కు చేరి ఊపిరిపీల్చుకుంది. గ్రూప్ దశలో స్పెయిన్, ఉరుగ్వే, సౌదీ అరేబియాలను నిలువరిస్తూ డ్రాలతో కాబో వెర్డే నాకౌట్‌కు వచ్చి అందర్నీ ఆశ్చర్యపరిచింది.


### పెనాల్టీ షూటౌట్‌లో...

ప్రపంచ కప్ ప్రిక్వార్టర్స్‌లోకి ఈజిప్ట్ అడుగు పెట్టింది. ఆస్ట్రేలియాపై పెనాల్టీ షూటౌట్‌లో 4-2తో విజయం సాధించింది. ఆట ఆరంభంలోనే ఇమామ్ ఆషౌర్ (11వ నిమిషం) గోల్ చేసి ఈజిప్ట్‌కు ఆధిక్యం ఇచ్చాడు. అయితే, రెండో అర్ధ భాగం తర్వాత ఆస్ట్రేలియా తరఫున మహమ్మద్ హానీ (55వ నిమిషం) గోల్ చేసి స్కోర్లను సమం చేశాడు. అనంతరం నిర్ణీత సమయంలోగా ఇరు జట్లూ గోల్స్‌ను సాధించలేదు. 1-1గోల్స్‌తో సమంగా నిలిచాయి. పెనాల్టీ షూటౌట్‌లో ఈజిప్ట్ 4-2 తేడాతో ఆసీస్‌ను ఓడించి తదుపరి రౌండ్‌కు చేరుకుంది. 92 ఏళ్ల తర్వాత ఈజిప్ట్ ప్రిక్వార్టర్స్‌లోకి అడుగు పెట్టింది. అర్జెంటీనాతో జులై 7న ఈజిప్ట్ తలపడనుంది.

### ఘనాపై కొలంబియా

ప్రి క్వార్టర్‌ఫైనల్లోఅడుగు పెట్టిన చివరి జట్టుగా కొలంబియా నిలిచింది. ఘనాపై ఏకైక గోల్‌తో నెగ్గింది. 14వ నిమిషంలోనే కొలంబియా ప్లేయర్ జాన్ అరియాస్ గోల్ కొట్టాడు. ఆ తర్వాత ఇరు జట్లూ గోల్ పోస్ట్‌ల వైపు గురిపెట్టినా ఫలితం రాలేదు. రెండుజట్లు గోల్స్ చేయడంలో విఫల మయ్యాయి. దీంతో ఘనాపై 1-0 గోల్స్‌తో కొలంబియానే విజయం వరించింది. జులై 8న స్విట్జర్లాండ్‌తో ప్రిక్వార్టర్స్‌లో కొలంబియా జట్టు తలపడనుంది.

## ఆరు బిలియన్ డాలర్లు క్షీణించిన
# భారత్ ఫారెక్స్ ఖజానా




**న్యూఢిల్లీ,జులై 4:** భారత విదేశీ మారక నిల్వలు మరోసారి తగ్గాయి. జూన్ 26తో ముగిసిన వారానికి దేశ విదేశీ మారక నిల్వలు 5.654 బిలియన్ అమెరికన్ డాలర్లు తగ్గి 666.933 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని భారతీయ రిజర్వు బ్యాంక్ వెల్లడించింది. అంతకుముందు వారంలో విదేశీ మారక నిల్వలు 963 మిలియన్ డాలర్లు పెరిగి 672.587 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 27తో ముగిసిన వారంలో దేశ విదేశీ మారక నిల్వలు చరిత్రాత్మక గరిష్ఠ స్థాయి అంటే 728.494 బిలియన్ డాలర్లను నమోదు చేశాయి. అనంతరం పశ్చిమాసియా ఉద్రిక్తతలు, రూపాయిపై ఒత్తిడి పెరగడంతో ఆర్‌బీఐ డాలర్ల విక్రయాల ద్వారా మార్కెట్లో జోక్యం చేసుకోవాల్సి రావడంతో నిల్వలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. ఇదిలా ఉండగా, విదేశీ మారక నిల్వలను పరిరక్షి ంచే దిశగా విదేశీ పర్యటనలను తగ్గించుకో వాలని, ఇంధన వినియోగాన్ని పరిమితం చేయా లని, ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను తగ్గిం చాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మే 11 నుంచి పలుమార్లు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం, విదేశీ మారక నిల్వ ల్లో ప్రధాన భాగమైన విదేశీకరెన్సీ ఆస్తులు 150 మిలియన్ డాలర్లు తగ్గి 541.067 బిలియన్ డాలర్లకు చేరాయి. డాలర్‌తో పాటు యూరో, పౌండ్, యెన్ వంటి ఇతర విదేశీ కరెన్సీల విలువల్లో చోటుచేసుకున్న మార్పుల ప్రభావం కూడా ఈ ఆస్తులపై ప్రతిబింబిస్తుంది. అదే సమ యంలో బంగారం నిల్వల విలువ 5.394 బిలి యన్ డాలర్లు తగ్గి 102.536 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు (ఎస్‌డీఆర్‌లు) 89 మిలియన్ డాలర్లు తగ్గి 18.558 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అలాగే అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వద్ద భారత రిజర్వు స్థానం కూడా 21 మిలియన్ డాల ర్లు తగ్గి 4.772 బిలియన్ డాలర్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించింది.

# 500మిలియన్ డాలర్ల విదేశీ నిధుల సేకరణలో ఐసిఐసిఐ

**ముంబయి,జులై 4:** ఐసీఐసీఐ బ్యాంక్ విదేశీ కరెన్సీ బాండ్ల ద్వారా సుమారు 500 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ నెల మూడో వారంలో ఏప్రిల్‌జూన్ త్రైమాసిక ఫలితాల ప్రకటన అనంతరం అధికారికంగా నిధుల సమీకరణ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ బాండ్ జారీతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టిన ప్రత్యేక విదేశీ కరెన్సీ స్వాప్ సౌకర్యాన్ని వినియోగించుకునే నాలుగో వాణిజ్య బ్యాంకుగా ఐసీఐసీఐ బ్యాంక్ నిలవనుంది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు ఇప్పటికే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని విదేశీ మార్కెట్లలో బాండ్లు జారీ చేశాయి. రిజర్వ్ బ్యాంక్ గత నెల ప్రవేశపెట్టిన ఈ స్వాప్ విండో వల్ల విదేశీ కరెన్సీ బాండ్ జారీలకు హెడ్జింగ్ వ్యయం తగ్గుతోంది. దీంతో బ్యాంకులకు తక్కువ వ్యయంతో డాలర్లలో నిధులు సమీకరించే అవకాశం లభిస్తోంది.



ఐసీఐసీఐ బ్యాంక్ చివరిసారిగా 2017లో 500 మిలియన్ డాలర్ల విలువైన అమెరికన్ డాలర్ బాండ్లను జారీ చేసింది.

దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత మరోసారి అంతర్జాతీయ బాండ్ మార్కెట్‌ను ఆశ్రయించేందుకు సిద్ధమవుతోంది. భారత బ్యాంకులు వరుసగా విదేశీ మార్కెట్లలో నిధులు సమీకరిస్తుండటంతో అంతర్జాతీయ ఇన్వెస్టర్లు అధిక ప్రీమియంను డిమాండ్ చేస్తున్నారు. గత వారం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఐదేళ్ల కాలపరిమితితో 750 మిలియన్ డాలర్ల బాండ్లను అమెరికా ట్రెజరీ దిగుబడిపై 90 బేసిస్ పాయింట్ల స్ప్రెడ్‌తో జారీ చేసింది. అనంతరం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ 300 మిలియన్ డాలర్లను 105 బేసిస్ పాయింట్ల స్ప్రెడ్‌తో సమీకరించగా, యాక్సిస్ బ్యాంక్ 300 మిలియన్ డాలర్లను 110 బేసిస్ పాయింట్ల స్ప్రెడ్‌తో సమీకరించింది.

మరోవైపు ఎస్‌బీఐ కూడా 300 మిలియన్ డాలర్ల ఫ్లోటింగ్ రేట్ నోట్లను విజయవంతంగా జారీ చేసింది. రూపాయి మారకపు విలువకు మద్దతు ఇవ్వడం, విదేశీ మూలధనాన్ని ఆకర్షించడం, అలాగే రుణాల వృద్ధి డిపాజిట్ల కంటే అధికంగా ఉన్న నేపథ్యంలో బ్యాంకుల నిధుల సమీకరణ వ్యయాన్ని తగ్గించడమే ఈ స్వాప్ విండో ప్రధాన ఉద్దేశమని ఆర్బీఐ తెలిపింది. ఈ పథకం ప్రకారం కనీసం మూడు సంవత్సరాల కాలపరిమితి ఉన్న విదేశీ కరెన్సీ రుణాలకు ఆర్బీఐ ఏడాదికి 1.5 శాతం స్థిర స్వాప్ రేటుతో సౌకర్యాన్ని అందిస్తోంది.




# కోటక్ మహీంద్రా బ్యాంక్ రుణాలు డిపాజిట్లలో రెండంకెల వృద్ధి

**ముంబయి,జులై 4:** ప్రైవేట్ రంగంలోని కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో రుణాలు, డిపాజిట్లలో బలమైన వృద్ధిని నమోదు చేసింది. శనివారం విడుదల చేసిన తాత్కాలిక గణాంకాల ప్రకారం, బ్యాంకు నికర అడ్వాన్సులు (రుణాలు) వార్షిక ప్రాతిపదికన 15 శాతం పెరిగి రూ.4.94 లక్షల కోట్లకు చేరాయి. గత త్రైమాసికంతో పోలిస్తే ఇవి 2.7 శాతం పెరిగాయి. బ్యాంకు మొత్తం డిపాజిట్లు కూడా ఏడాది క్రితం నమోదైన రూ.4.92 లక్షల కోట్ల నుంచి 13.6శాతం పెరిగి రూ.5.58 లక్షల కోట్లకు చేరుకున్నాయి. గత త్రైమాసికంలోని రూ.5.38 లక్షల కోట్లతో పోలిస్తే 3.38 శాతం వృద్ధి నమోదైంది. కరెంట్ అకౌంట్, సేవింగ్స్ అకౌంట్ (కాసా) డిపాజిట్లు కూడా 13 శాతం పెరిగి రూ.2.17 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో ఇవి రూ.1.92 లక్షల కోట్లుగా ఉండగా, గత త్రైమాసికంతో పోలిస్తే కూడా 2.4 శాతం పెరుగుదల కనిపించింది. సగటు నికర రుణాలు, సగటు కాసా డిపాజిట్లు, సగటు మొత్తం డిపాజిట్లలో కూడా బ్యాంకు వృద్ధిని నమోదు చేసినట్లు వెల్లడించింది.

2025-26 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం (జనవరి-మార్చి)లో కోటక్ మహీంద్రా బ్యాంక్ ఏకీకృత నికర లాభం 13శాతం పెరిగి రూ.4,027 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో లాభం రూ.3,552 కోట్లుగా నమోదైంది. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 8 శాతం పెరిగి 7వేల 875 కోట్లకు చేరగా, నిర్వహణ లాభం 7 శాతం పెరిగి రూ.5,855 కోట్లుగా నమోదైంది. నిరర్థక ఆస్తుల (ఎన్‌పీఏ) నిష్పత్తి కూడా మెరుగుపడింది. స్థూల ఎన్‌పీఏ 1.20 శాతానికి, నికర ఎన్‌పీఏ 0.25 శాతానికి తగ్గింది. ఇవి మార్కెట్ అంచనాల కంటే మెరుగ్గా ఉండటంతో బ్యాంకు పనితీరుపై విశ్వాసం పెరిగింది. 2025-26ఆర్థిక సంవత్సరానికి డివిడెండ్‌ను ప్రకటించిన బ్యాంకు వాటాదారుల ఆమోదం పొందాల్సి ఉంది.

## బ్యాంక్ ఆఫ్ బరోడాపై 63.6 లక్షలు, జీఐసీ హౌసింగ్ ఫైనాన్స్‌పై 3.10 లక్షలు
# ఆర్బీఐ జరిమానా

**ముంబయి, జులై 4:** నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించినందుకు ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ బరోడాపై రూ.63.60 లక్షల జరిమానాను విధించినట్లు భారతీయ రిజర్వు బ్యాంకు ప్రకటించింది. రుణదాతల కోసం అమల్లో ఉన్న ఫెయిర్ ప్రాక్టీసెస్ కోడ్‌తో పాటు నో యువర్ కస్టమర్ (కేవైసీ) నిబంధనలను పాటించడంలో బ్యాంకు విఫలమైనట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. కేవైసీ మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు జీఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌పై రూ.3.10 లక్షల జరిమానా కూడా విధించింది. ఆర్‌బీఐ తెలిపిన వివరాల ప్రకారం, 2025 మార్చి 31 నాటికి బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థిక పరిస్థితిపై నిర్వహించిన చట్టబద్ధ తనిఖీల అనంతరం బ్యాంకుకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. బ్యాంకు ఇచ్చిన వివరణను పరిశీ లించిన తర్వాత కొన్ని రుణ ఖాతాల్లో ఒప్పందంలో పేర్కొన్న వడ్డీ రేటుకంటే అధిక వడ్డీని వసూలు చేసినట్లు గుర్తించింది. కొంతమంది ఖాతాదారుల కేవైసీ వివరాలను నిర్దేశిత గడువులోగా సెంట్రల్ కేవైసీ రికార్డ్స్ రిజిస్ట్రీలో నమోదు చేయడంలో కూడా బ్యాంకు విఫ లమైనట్లు ఆర్‌బీఐ పేర్కొంది.




మరోవైపు, జీఐసీ హౌసింగ్ ఫైనాన్స్‌పై జాతీయ గృహ బ్యాంకు 2025 మార్చి 31 నాటి ఆర్థిక పరిస్థితిని ఆధారంగా చేసుకుని తనిఖీలు నిర్వహించింది. అనంతరం సంస్థకు కూడా షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. సంస్థ తనఖాతాల రిస్క్ వర్గీకరణను కనీసం ఆరు నెలలకు ఒకసారి సమీక్షి ంచే విధానాన్ని అమలుచేయడంలో విఫలమైనందున రూ.3.10 లక్షల జరిమానా విధించినట్లు తెలిపింది. ఈ రెండు సంస్థలపై విధించిన జరిమానాలు కేవలం నియంత్రణ నిబంధనల ఉల్లంఘనలకే సంబంధించిన వని, ఖాతాదారులతో సంస్థలు కుదుర్చుకున్న లావాదేవీలు లేదా ఒప్పందాల చెల్లుబాటుపై ఎలాంటి ప్రభావం ఉండదని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రుణాలు, డిపాజిట్లలో రెండంకెల వృద్ధి

**ముంబయి,జులై 4:** దేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తొలి త్రైమాసికంలో రుణాలు, డిపాజిట్లలో బలమైన వృద్ధిని నమోదు చేసింది. జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన తాత్కాలిక వ్యాపార గణాంకాలను బ్యాంక్ విడుదల చేసింది. బ్యాంక్ మొత్తం స్థూల అడ్వాన్సులు ఏడాది క్రితం ఇదే కాలంతో పోలిస్తే 15.4 శాతం పెరిగి 30 లక్షల 61 వేల కోట్ల రూపాయలకు చేరాయి. ప్రస్తుతం ఇచ్చిన అడ్వాన్సులు అంటే ఇంటర్‌బ్యాంక్ మొత్తం 31 లక్షల 27 వేల కోట్ల రూపాయలకు చేరింది. ఇది వార్షిక ప్రాతిపదికన 12.4 శాతం వృద్ధిని




నమోదు చేసింది. డిపాజిట్ల పరంగాకూడా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బలమైనవృద్ధిని నమోదు చేసింది.

జూన్ చివరి నాటికి మొత్తం డిపాజిట్లు 14.7 శాతం పెరిగి 31 లక్షల 71 వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. త్రైమాసిక ప్రాతిపదికన డిపాజిట్లు 2.1 శాతం పెరిగాయి. కరెంట్ అకౌంట్, సేవింగ్స్ అకౌంట్‌లను కలిపిన కాసా డిపాజిట్లు 9.4 శాతం పెరిగి 10 లక్షల 26వేల కోట్ల రూపాయలకు చేరాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటి టైమ్ డిపాజిట్లు వార్షిక ప్రాతిపదికన 17.4శాతం పెరిగి 21 లక్షల 45 వేల కోట్ల రూపాయలకు చేరాయి. గత త్రైమాసికంతో పోలిస్తే ఇవి దాదాపు 5 శాతం వృద్ధి నమోదు చేశాయి. దేశవ్యాప్తంగా బ్యాంకుల రుణాలు 17.7 శాతం పెరగగా డిపాజిట్లు 12 శాతం మాత్రమే పెరిగాయి. దీంతో రుణాల వృద్ధి డిపాజిట్ల వృద్ధికంటే 570 బేసిస్ పాయింట్లు అధికంగా ఉందని ఆర్‌బీఐ వెల్లడించింది.

## తొలి త్రైమాసికంలో
# వేదాంత భారీ వృద్ధి

**ముంబయి,జులై 4:** గనులు, లోహాల రంగ దిగ్గజం వేదాంతా లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కీలకవిభాగాల్లో ఉత్పత్తి వృద్ధిని నమోదు చేసింది. జింక్ ఇండియా విభాగంలో ఇప్పటివరకు ఎన్నడూ లేని స్థాయిలో తొలి త్రైమాసిక మైన్డ్ మెటల్ ఉత్పత్తి నమోదవగా, కాపర్, ఫెర్రో క్రోమ్ విభాగాలు కూడా స్థిరమైన వృద్ధిని నమోదు చేసినట్లు కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సమర్పించిన వివరాల్లో తెలిపింది. జింక్ ఇండియా విభాగంలో మైన్డ్ మెటల్ ఉత్పత్తి 2.68 లక్షల టన్నులకు చేరుకుని గత ఏడాదితో పోలిస్తే 1 శాతం పెరిగింది. అమ్మకానికి వీలున్న లోహ ఉత్పత్తి 4 శాతం పెరిగి 2.60 లక్షల టన్నులకు చేరుకోగా, శుద్ధి చేసిన జింక్ ఉత్పత్తి 6 శాతం వృద్ధిని నమోదు చేసింది. వెండి ఉత్పత్తి మాత్రం 149 టన్నుల వద్ద గత ఏడాది స్థాయిలోనే కొనసాగింది. చందేరియా, దరిబా ప్లాంట్లలో చేపట్టిన డీబాటిల్‌నెకింగ్ చర్యలతో ఉత్పత్తి సామర్థ్యం పెరగడం వల్ల శుద్ధి చేసిన లోహ ఉత్పత్తి మెరుగుపడిం దని కంపెనీ పేర్కొంది. వేదాంతా అనుబంధ సంస్థ ఫాకోర్‌లో ఫెర్రో క్రోమ్ ఉత్పత్తి 4శాతం పెరిగి 29వేల టన్నులకు చేరింది. అదే సమయంలో ఖనిజ ఉత్పత్తి 41 శాతం పెరిగి రికార్డు స్థాయిలో 1.53లక్షల టన్నులకు చేరింది. కాపర్ ఇండియాలో విక్రయాలు3శాతం పెరిగి 53వేల టన్నులకు చేరాయి. గత ఎనిమిదేళ్లలో తొలి త్రైమాసికానికి ఇది అత్యధిక విక్రయాలుగా కంపెనీ పేర్కొంది. అంతర్జాతీయ జింక్ వ్యాపారంలో గామ్స్‌బర్గ్ ఫేజ్1 ఉత్పత్తి గత త్రైమాసికంతో పోలిస్తే 10 శాతం పెరిగిందని, ఫేజ్2 ఉత్పత్తిని ఈ ఏడాది ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. తొలి త్రైమాసికంలో జింక్ ఇండియా చరిత్రలోనే అత్యధిక మైన్డ్ మెటల్ ఉత్పత్తి నమోదు చేయడంతో పాటు, ఫాకోర్ విభాగం కూడా ఇప్పటివరకు ఎన్నడూలేని స్థాయిలో త్రైమాసిక ఖనిజ ఉత్పత్తిని సాధించిందని వేదాంతా నివేదికలో పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.